
29-09Pg1exHMNWJQEBPR:Layout 1 1/1/02 5:56 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM




విశాఖపట్నం : fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 240, పేజీలు : 10+6 వెల : 6.50

నిత్యం లక్షలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నా,
తమ బతుకు బండి లాగడానికి మాత్రం ఇబ్బంది పడుతున్న డ్రైవర్ అన్నదమ్ములకు బాసటగా..

## వరుసగా ఐదో ఏడాది..

# వైఎస్సార్ వాహన మిత్ర

**2,75,931** మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.**10** వేల చొప్పున రూ. **275.93** కోట్ల ఆర్థిక సాయం..
నేడు విజయవాడ విద్యాధరపురంలో బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో
నేరుగా జమ చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..




"వైఎస్సార్ వాహన మిత్ర" క్రింద నేడు అందిస్తున్న రూ. **275.93** కోట్లతో కలిపి ఇప్పటివరకు మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ.**1,301.89** కోట్లు..

ఒక్కొక్క డ్రైవరన్నకు మన ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఈ 50 నెలల్లో అందించిన సాయం అక్షరాలా
**రూ. 50,000**

"ఎండీయూ ఆపరేటర్లు, ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ అన్నదమ్ములకు తోడుగా ఉంటూ వారు సకాలంలో ఇన్సూరెన్స్, అవసరమైన రిపేర్లు చేయించుకునేందుకు, వారి వాహనాలను మంచి కండీషన్‌లో ఉంచుకునేందుకు.. వారు క్షేమంగా ఉంటూ, వారిని నమ్ముకున్న ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు డ్రైవరన్నల కుటుంబాలకు అండగా ఉంటున్న జగనన్న ప్రభుత్వం..

**లబ్ధిదారుల వివరాలు (వర్గాల వారీగా)**
**(2023-24 సంవత్సరానికి)**

| వర్గం | లబ్ధిదారుల సంఖ్య |
|---|---|
| ఎస్.సి | 67,513 |
| ఎస్.టి | 11,497 |
| బి.సి | 1,51,271 |
| మైనార్టీలు (ముస్లిం, క్రిస్టియన్) | 5,100 |
| కాపు | 25,046 |
| ఇతరులు | 15,504 |
| మొత్తం | 2,75,931 |



**"వైఎస్సార్ వాహన మిత్ర" క్రింద ఇప్పటి వరకు అందించిన మొత్తం సాయం..**

| సంవత్సరం | లబ్ధిదారులు | లబ్ధి (రూ. కోట్లలో) |
|---|---|---|
| 2019-20 | 2,36,344 | 236.34 |
| 2020-21 | 2,73,476 | 273.47 |
| 2021-22 | 2,54,646 | 254.64 |
| 2022-23 | 2,61,516 | 261.51 |
| 2023-24 | 2,75,931 | 275.93 |
| మొత్తం | | 1,301.89 |




శ్రీ. పినిపే విశ్వరూప్, రాష్ట్ర రవాణా శాఖా మాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 29 సెప్టెంబర్, 2023 నాడు ఉదయం 10 గంటలకు "వైఎస్సార్ వాహన మిత్ర" క్రింద విజయవాడ విద్యాధరపురంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానెళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఎంఎస్ స్వామినాథన్‌తో ప్రధాని మోడీ (ఫైల్)

# స్వామినాథన్ ఇకలేరు

≫ పిజి చదివారు. పిజి పూర్తయిన తర్వాత స్వామినాథన్ యుపిఎస్సీ పరీక్ష రాసి ఐపిఎస్‌కు అర్హత సాధించారు. కానీ ఆ అవకాశాన్ని వదులు కుని యునెస్కో ఫెలోషిప్‌తో నెదర్లాండ్స్‌లోని అగ్రికల్చరల్ యూనివర్సిటీలో చేరారు. అక్కడ బంగాళదుంప జన్యుపరిణామంపై అధ్యయనం చేశారు. అక్కడి నుంచి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌లో చేరి పిహెచ్‌డి పూర్తిచేశారు. కొంతకాలం అక్కడ పనిచేసిన ఆయన, 1954లో భారత్‌కు తిరిగొచ్చి ఐఎఆర్‌ఐలో శాస్త్రవేత్తగా రీసెర్చ్ కొనసాగించారు. 1972-79 మధ్య ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్‌గా వ్యవహరించారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియాలో కీలక పాత్ర పోషించారు. 1979లో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను వ్యవసాయ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది. ఆ తర్వాత 1987లో చెన్నైలో ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చి ఫౌండేషన్‌స్థాపించారు. ఇందుకు ఆయన మొదటి ప్రపంచ ఆహార బహుమతి అందుకు న్నారు. 1971లో రామన్‌మెగసేసే అవార్డు, 1986లో అల్బర్ట్ ఐన్‌స్టీన్ వరల్డ్ సైన్స్ అవార్డును దక్కించుకున్నారు. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషన్, ఇందిరాశాంతి బహుమతి,ఇందిరా జాతీయ సమైక్యతా పురస్కారాలు కూడా స్వామినాథన్ సొంతం అయ్యాయి. స్వామినాథన్‌కు భార్య మీనా, ముగ్గురు కుమార్తెలున్నారు. వారి పేర్లు సౌమ్య స్వామినాథన్, మధుర స్వామినాథన్, నిత్యా స్వామినాధన్‌లు. హరిత విప్లవ పితా మహుడుగా పేరుపొందిన స్వామినాధన్ దేశ ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధికి ఎంతోకృషిచేసారు. వరి వంగడాల్లో ఎక్కువ దిగుబడి వచ్చే వాటిని సృష్టించారు. దీనితో ఆహారం కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం భారత్‌కు లేకుండా పోయింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినతర్వాత ఆహార ఉత్పత్తిలో చాలా వెనకబడి ఉంది. ఆ సమయంలోనే హరిత విప్లవం చేపట్టి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. ప్రయోగాలు పరిశోధనలతో సరికొత్త వంగడాలను సృష్టించిన స్వామినాధన్ వ్యవసాయ విధానాల్లో కూడా మార్పులు తెచ్చారు.

**30వ తేదీ చెన్నైలో అంత్యక్రియలు**

హరిత విప్లవ పితామహుడు, సుస్థిర ఆహార భద్రతకు కృషిచేసిన శాస్త్రవేత్త ఎంఎస్ స్వామి నాథన్‌కు పూర్తి అధికార లాంఛనలతో అంత్య క్రియలు జరుగుతాయని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ ఒక ప్రకటనచేస్తూ తన శాస్త్రవిజ్ఞాన పరిశోధనలతో సుస్థిర ఆహారభద్రతకు కృషిచేసినమహనీయునికి తమిళనాడు ప్రభుత్వం గౌరవ సూచకంగా పోలీసు లాంఛనాలతో అంతిమ నివాళులర్పిస్తుందని తెలిపారు.
ఈనెల 30వ తేదీ స్వామినాథన్ అంత్యక్రియలున ఇర్వహించనున్నట్లు స్వామినాథన్ రీసెర్చి ఫౌండేషన్ అధికారప్రతినిధిప్రకటించారు.

# రాష్ట్రంలో 175 స్కిల్ హబ్‌లు

≫ విద్యలో పాఠ్యప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం ద్వారా అదే ఊరిలోని 10మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి అధికారులతో ప్రస్తావించారు.ప్రతి గ్రామంలో వార్డులో 50 ఇళ్లకు ఒకరు చొప్పున సేవా దృక్పథం ఉన్న యువతీ, యువకులకు నెలకు రూ.5వేల గౌరవవేతనంతో వాలంటీర్లను నియమించామన్నారు.ఇందుకూడా 2.7లక్షల మందికి గ్రామ,వార్డు వాలంటీర్లను నియమించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 1.36లక్షల మంది గ్రామ సచివాలయ ఉద్యోగులను శాశ్వత ప్రాతిపదికన నియమించామన్నా రు. రాష్ట్రంలో చదువు పూర్తి చేసిన ఏ విద్యార్థి ఉపాధి లభించలేదనే ఆలోచనకు రాకుండా మనం అవకాశాలను అందుబాటులోకి తీసుకురా వాలన్నారు.ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాల అందుబాటులోకి వస్తోంది. వీటిల్లో స్థానికంగా అందుబాటులోకి వచ్చే పరిశ్రమలు,ఇతర సంబంధిత రంగాల్లో మానవ వనరుల వినియో గానికి అనుగుణంగా పాఠ్య ప్రణాళికను రూపొందించి శిక్షణ ఇస్తారు.ఒక వేళ నైపుణ్యాభివృద్ధి కళాశాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న వారు స్వయం ఉపాధి రంగంలోకి అడుగుపెడితే అందుకు బ్యాంకుల ద్వారా రుణ సహాయాన్ని ప్రభుత్వం రాయితీపై ఇప్పిస్తోంది. 10వ తరగతి,ఇంటర్లు ఉన్నవారికీ నహా ఇంకా ఆపై ఉన్నత విద్యా అర్హతలున్న వారికి అభిరుచులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు అందించే దిశలో చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 175 శాసనసభా నియోజకవర్గాల్లో స్కిల్ హబ్స్‌ను అందు బాటులోకి తీసుకుని వస్తోంది.మొదటి విడతలో ఇప్పటికే 66 హబ్‌లు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో మిగిలిన వాటిని రెండవ విడతలో అందుబాటులోకి తీసుకుని వస్తోంది.వీటితో పాటు నైపుణ్యాభివృద్ధి కళాశాలలను ఏర్పాటు చేస్తుంది.నూతన ఏర్పాటు అయ్యే పరిశ్రమల్లో స్థానికులకే అవకాశం కల్పించేందుకు వీలుగా ఈ కార్యచరణను పటిష్టంగా ఏర్పాటు చేస్తోంది. యువతలో సృజనాత్మకతను గుర్తించి,ఆయా నైపుణ్య రంగాల్లో వారిని ప్రోత్సాహం ఇవ్వడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది.మారుతున్న సాంకేతిక విజ్ఞానాన్ని రాష్ట్రీయ స్థాయిలో విద్యార్థులు అందిపుచ్చుకుని చదువు పూర్తయిన వెంటనే ఉపాధి కల్పించే దిశలో కార్యచరణ అమలు చేస్తోంది.ఇందుకు అనుగుణంగా డిగ్రీ విద్యావిధానంలోనూ,సాంకేతిక కోర్సుల్లోను మార్పులు చేస్తుంది. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచడంతో పాటు అంతర్జాతీయ పోటీ రంగంలో రాష్ట్ర విద్యార్థులు దీటుగా నిలిచేందుకు వీలుగా ప్రణాళికను అమలు చేస్తోంది.ఈ అంశాలకు సంబంధించి ఎప్పటికప్పుడు సిఎం జగన్మోహన్‌రెడ్డి స్వయంగా పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు.అధికారుల నుంచి తాజా సమాచారాన్ని తీసుకుని,అందుకు అనుగుణంగా పనులు వేగవంతంగా జరిగేందుకు వారికి మార్గదర్శకాలు అందజేస్తున్నారు.అనేకాంశాలకు సంబంధించి కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. విద్యార్థులకు విద్యతో పాటుగా ఉపాధి కల్పించే దిశలో చర్యలు ముమ్మురంగా సాగాలని లక్ష్యంతో ముందుకు సాగాలని సిఎం జగన్ అధికారు లకు సూచించారు.రాష్ట్రంలో ఈ విద్యాసంవత్సరం నుండే యువతకు,విద్యార్థులకు ఉపాధి,ఉద్యోగావకాశాలు కల్పించే క్రమంలో భాగంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలలను అందుబాటులోకి తీసుకుని రావాలని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఇందుకు ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినందున ఆ దిశలో అడుగులు ముందుకు వేయాలన్నారు.ఆ మేరకు సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు. ఇప్పటికే ఆయా ప్రముఖ కంపెనీలు,వ్యాపార,వాణిజ్యరంగాల్లో సృజనాత్మ కంగా వ్యవహరిస్తున్న సంస్థల సహకారంతో పాఠ్యప్రణాళికలను రూపొందించే కార్యక్రమం ఆరంభమైంద న్నారు. మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు.

# సిలిండర్

≫ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చినబాబు మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని అడిషనల్ ఎస్పి శ్రీనివాస్, పిఠాపురం సిఐ వైఆర్‌కె శ్రీనివాస్, ఎస్సై స్వామి నాయుడు, రెవెన్యూ, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాదయాత్ర వాయిదా

≫ కేసులో సిఐడి ఆయనను 14వ నిందితునిగా చేరుస్తూ న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. నారా లోకేష్ ఇందుకు తాను బెదిరేది లేదని ప్రకటించారు. హైకోర్టులో ముందస్తు బెయిల్‌కు దాఖలు చేసారు. ఈ నేపథ్యంలో ఆయనను పాద యాత్రను వాయిదా వేసుకోవాలని టిడిపి రాష్ట్ర నాయకత్వం ఆయనకు సూచనచేసింది. చంద్రబాబును ప్రభుత్వం ఇబ్బంది పడుతున్నందున ఢిల్లీలో న్యాయవాదులతో లోకేష్ సంప్రదిం పులు చేయాల్సిన అవసరం ఉందని పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆయనకు తెలిపింది.వారి వాదనలతో ఏకీభవించిన నారా లోకేష్ పాదయాత్రను వాయిదా వేసుకున్నట్లు ప్రకటించారు.



గురువారం హైదరాబాద్‌లో ఖైరతాబాద్ మహాగణపతిని సాగర్ జలాల్లో నిమజ్జనం చేస్తున్న దృశ్యం

# అసత్యాలే

≫ చెప్పింది విన్నాక ఆయన రాజకీయ నాయ కుడిగా కంటే డ్రామా ఆర్టిస్టుగా బాగా రాణిస్తారని అన్పించిందన్నారు. హెరిటేజ్ సంస్థ డైరెక్టర్‌గా ఉన్న నారా లోకేష్ కుట్రపూరితంగా కొన్ని కోట్ల రూపాయల లబ్ధిపొందాలనే దురాలోచనతోనే రాజ ధాని అమరావతి సమీపంలో ముందే భూములు కొని, ఆ తర్వాత పక్కగా ఇన్నర్ రింగ్‌రోడ్ వచ్చేలా లోకేష్ ఒక మ్యాప్ గీశారని ఇష్టమొచ్చినట్టు చెప్పుకొ చ్చారన్నారు. రాజకీయం జీవితంముగింపు దశలో ఉన్న పేర్నినాని నోటినుంచి ఇంతకంటేమంచి వ్యాఖ్యలు వస్తాయా? అని అన్నారు. నానికి ఇష్ట మైతే మా పార్టీ సాంస్కృతికవిభాగం సహకారంతో మంచి డ్రామా కంపెనీలో ఉద్యోగం కల్పిస్తానని అన్నారు. 2014లో హెరిటేజ్ సంస్థ 155 బోర్డు సమావేశంలో బయ్యవరం, ఉప్పల్, అనంతపురం, చిత్తూరు, విజయవాడ, గుంటూరుతోపాటు హర్యానా, రాజస్థాన్‌వంటి రాష్ట్రాల్లో తమ సంస్థ కార్యకలా పాల విస్తరణ కోసం భూములు కొనాలని బోర్డులని దాదాపు 15 మంది సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారని, 2014లో హెరిటేజ్ బోర్డు నిర్ణయం తీసుకునే సమయానికి ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి సిఎంగా ఉన్నారన్నారు.. నాటికి ఇంకా సార్వత్రిక ఎన్నికలు జరగలేదని, తెదేపా అధికారంలోకి వస్తుందోరాదో తెలియని పరిస్థితి అన్నారు. అలాంటి సమయంలో హెరిటేజ్ సంస్థ తరపున విజయవాడ-గుంటూరు మధ్యలో భూములు కొనాలని బోర్డు నిర్ణయం తీసుకుంటే అది లోకేష్ రాజధానిగా అమరావతే ఉంటుందనే ముందుచూపుతో చేసిన కుట్ర ఎలా అవుతుందని ప్రశ్నించారు. నాడు హెరిటేజ్ సంస్థ తీసుకున్న నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రెసిడెంట్ ఎం.సాంబశివరావు సిఐడి వారికి కూడ స్వయంగా లిఖితపూర్వకంగా 2022 డిసెంబర్ 31న తెలియజేశారని, ఈ ప్రభుత్వ ఆధీనంలోని సిఐడి విభాగం విచారణ పేరుతోహెరిటేజ్ సంస్థను సంప్రదించినపుడు సంస్థ అధ్యక్షుడు సాంబశివరావు తమ సంస్థ 2014 మార్చిలోచేసిన తీర్మానంకాపీని, భూముల కొనుగో లుకు సంబంధించిన ఇతర తీర్మాన పత్రులను స్వయంగా సిఐడికి అందించారన్నారు. మార్చి 2014లోనే తమ సంస్థ భూములు కొనాలని తీర్మానించిన కాపీని హెరిటేజ్ సంస్థ అందజేసినా, ఆ వాస్తవాన్ని సిఐడి ఎందుకు తొక్కిపెట్టిందని ప్రశ్నించారు. హెరిటేజ్ నిర్ణయాలు. ఆసంస్థ భూములు కొన్న వివరాలు తొక్కిపెట్టి కావాలనే సిఐడి సదరు సంస్థపై, లోకేష్‌పై వైకాపాతో బురద జల్లిస్తోందని దుయ్యబట్టారు.హెరిటేజ్ భూముల కొనుగోలు, ఇన్నర్‌రింగ్ అలైన్‌మెంట్ కుట్ర మొత్తం తనకు 2016లోనే తెలుసని కరకట్ట కమల్‌హాసన్ ఆళ్ల రామకృష్ణారెడ్డి, స్వయంగా సిఐడికి ఇచ్చిన ఫిర్యాదులో తెలియపరిచింది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం లేవంటున్న స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాలు మేం చూపిస్తాం... ఉంది అంటున్న ఇన్నర్ రింగ్‌రోడ్ ఎక్కడుందో పేర్ని నాని ప్రజలకు చూపించగలరా? అనినిలదీశారు. ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వాస్తవాలను తెలియజేస్తూ ఇవాళ 20 డాక్యు మెంట్లతో పూర్తిసమాచారం ప్రజల ముందుంచా మన్నారు. పేర్ని నాని అసెంబ్లీ సాక్షిగా రాష్ట్రంలో ఉంది అన్న ఇన్నర్‌రింగ్‌రోడ్ ఎక్కడుందో మాకు చూపిస్తే, నేనే స్వయంగా ఆయన వాహనం ఎక్కిమరీ ఆయనతో ఇన్నర్‌రింగ్ రోడ్‌పై చక్కర్లు కొడతాను అంటూ పట్టాభి ఎద్దేవా చేశారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:28/09/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 497223
2nd Prize Rs.7000/- 83308
3rd Prize Rs.3500/-
09583 22072 34517 40982 42510
44832 53292 57988 62674 89738
4th Prize Rs.200/-
0974 2489 2824 3596 5374 5706 8549
8555 9569 9662
5th Prize Rs.100/-
0827 4304 4848 6023 7472 7480 7683
7807 8173 9218
6th Prize Rs.50/-
0036 1142 2767 3910 5820 8218 9177
0108 1148 2826 3989 5836 8310 9238
0246 1154 2964 4142 6391 8312 9278
0308 1185 3001 4204 6796 8466 9567
0535 1220 3231 4248 6985 8473 9809
0622 1313 3304 4451 7103 8474 9841
0655 1430 3310 4621 7133 8516 9869
0808 1584 3388 4663 7160 8552 9886
0892 1620 3430 4855 7179 8615 9910
0905 1778 3503 4876 7345 8640 9938
0928 1906 3533 5402 7469 8969
1011 1910 3539 5484 7682 9086
1070 2276 3714 5496 7716 9117
1082 2523 3785 5719 7731 9167
1134 2601 3856 5808 8080 9171

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 374855
2nd Prize Rs.7000/- 88592
3rd Prize Rs.3500/-
01365 11210 11371 30569 36364
59526 65072 95531 96229 98234
4th Prize Rs.200/-
0247 0979 2426 2765 3943 4333 4985
5658 6693 6740
5th Prize Rs.100/-
0301 0461 2117 3174 3734 6064 7110
7227 8035 8925
6th Prize Rs.50/-
0286 1453 2887 4079 5607 7457 8841
0349 1605 2914 4313 5990 7760 9177
0453 1696 2992 4544 6474 7815 9320
0479 1705 3004 4854 6502 7992 9352
0554 1715 3140 4888 6567 8001 9385
0699 2045 3197 4995 6678 8039 9419
0725 2199 3235 5080 6727 8162 9549
0972 2240 3258 5141 6734 8288 9638
1010 2287 3384 5154 6810 8421 9694
1011 2343 3544 5192 7035 8514 9805
1194 2422 3632 5240 7225 8602
1208 2466 3682 5248 7236 8618
1230 2564 3686 5278 7253 8729
1417 2611 3823 5330 7268 8746
1443 2870 3842 5471 7271 8824

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:28/09/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 336760
2nd Prize Rs.7000/- 10504
3rd Prize Rs.3500/-
05663 08932 21481 22897 25835
41586 43833 53457 91286 97181
4th Prize Rs.200/-
0114 4501 5112 6016 7074 7342 7575
8395 9790 9979
5th Prize Rs.100/-
0389 2286 2606 2879 3055 3751 4863
8925 9373 9433
6th Prize Rs.50/-
0038 1930 3843 5203 6185 7674 8924
0181 2121 3845 5339 6202 7926 9048
0265 2378 3892 5479 6241 8043 9074
0316 2379 3946 5517 6258 8128 9559
0581 2408 4127 5635 6448 8144 9604
0734 2741 4187 5643 6499 8148 9646
0847 2792 4228 5673 6567 8229 9652
1083 2806 4341 5753 6762 8299 9756
1230 2908 4459 5847 6776 8460 9771
1555 2967 4693 5881 6795 8489 9991
1584 3171 4751 5883 6993 8528
1772 3274 5095 5919 7306 8570
1784 3309 5168 5988 7618 8815
1828 3562 5175 6035 7630 8824
1916 3755 5192 6049 7638 8850

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 573982
2nd Prize Rs.7000/- 24089
3rd Prize Rs.3500/-
19300 32732 75527 78528 80329
89061 89103 92057 94523 95517
4th Prize Rs.200/-
0585 1672 2316 2818 6003 7066 7508
8575 8816 9252
5th Prize Rs.100/-
0180 0462 0720 1217 3161 5827 7086
7632 9081 9357
6th Prize Rs.50/-
0067 1185 2853 4431 5553 7616 9208
0143 1302 2973 4491 5739 7635 9230
0149 1310 3033 4519 5755 7847 9381
0205 1312 3045 4526 6112 8082 9577
0520 1422 3109 4657 6136 8146 9680
0567 1549 3131 4722 6153 8153 9691
0580 1676 3163 4856 6240 8202 9725
0587 1739 3429 4869 6380 8348 9759
0704 2159 3494 4902 6457 8513 9806
0768 2314 3899 4916 6477 8522 9900
0873 2321 4088 5131 6494 8637
0882 2502 4274 5159 6813 8645
1039 2592 4323 5252 6873 8677
1118 2652 4363 5325 6909 9010
1167 2771 4390 5414 7511 9170

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:28/09/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 271312
2nd Prize Rs.7000/- 71732
3rd Prize Rs.3500/-
20950 22114 23686 34683 38856
43752 88061 89093 90969 94437
4th Prize Rs.200/-
1151 1218 4723 4733 5286 6462 6675
6958 6988 8382
5th Prize Rs.100/-
1427 1477 3589 3620 3788 4595 4726
8575 9072 9323
6th Prize Rs.50/-
0033 1106 2961 4720 6530 7664 9009
0260 1212 3013 4744 6771 7839 9048
0293 1216 3032 4877 6868 8045 9056
0302 1237 3089 4932 6878 8308 9121
0438 1648 3757 4935 6907 8485 9172
0469 1858 3786 5065 6928 8511 9316
0484 1930 4003 5474 7001 8578 9464
0497 2005 4034 5556 7162 8599 9710
0742 2074 4055 5629 7225 8653 9849
0982 2096 4152 5698 7305 8674 9910
0987 2264 4223 5832 7375 8725
1001 2293 4348 5909 7389 8736
1046 2354 4349 5984 7448 8830
1080 2816 4439 5987 7454 8906
1104 2853 4608 6007 7466 8958

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 187880
2nd Prize Rs.7000/- 07753
3rd Prize Rs.3500/-
00525 01378 03003 07825 15774
21153 31804 37944 42796 51272
4th Prize Rs.200/-
0867 2901 3386 3759 5798 7211 7810
8931 9417 9443
5th Prize Rs.100/-
1187 2309 3757 5360 6063 6440 7661
7777 9244 9753
6th Prize Rs.50/-
0040 1389 2673 4661 6258 7544 8897
0207 1503 2751 4720 6260 7560 9052
0228 1559 2785 4846 6273 7618 9159
0252 1622 2973 5066 6378 7642 9300
0264 1706 3050 5075 6547 7739 9344
0420 1711 3137 5114 6575 7756 9438
0556 1747 3184 5281 6577 7928 9474
0671 1888 3353 5378 6722 7940 9681
0769 1964 3442 5400 6728 7978 9740
0873 2017 3465 5479 6734 8005 9758
0942 2214 3610 5556 6801 8076
0959 2268 3740 5778 6812 8681
1079 2500 3875 5836 7016 8761
1104 2512 4606 6119 7348 8814
1368 2573 4615 6222 7368 8853

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:28/09/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 359319
2nd Prize Rs.7000/- 94490
3rd Prize Rs.3500/-
02591 36329 40003 47000 51542
53055 57027 62856 68636 74882
4th Prize Rs.200/-
0065 1398 2383 4654 5094 5882 6648
8719 8970 9204
5th Prize Rs.100/-
0211 0276 0334 2281 4576 4957 5935
6623 7409 7611
6th Prize Rs.50/-
0041 1543 3671 4549 5552 7087 9062
0300 1638 3779 4555 5798 7523 9206
0410 1838 3839 4615 5917 7638 9377
0446 1987 3913 4689 5924 7696 9408
0570 2038 3958 4758 6261 7797 9612
0623 2273 3997 4876 6316 7825 9798
0650 2496 4046 4885 6339 8318 9846
0785 2660 4123 4918 6397 8356 9878
1170 2820 4124 4945 6426 8373 9882
1291 3003 4229 4964 6761 8381 9983
1307 3008 4300 4995 6785 8444
1377 3052 4335 5242 6786 8522
1428 3394 4415 5299 6829 8699
1489 3490 4419 5458 6885 8720
1519 3513 4478 5463 7057 8899

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 468738
2nd Prize Rs.7000/- 96971
3rd Prize Rs.3500/-
13063 26692 31239 32055 42645
53660 70958 78922 97194 99133
4th Prize Rs.200/-
0600 1865 2297 3357 4224 4676 6535
7752 8737 9389
5th Prize Rs.100/-
1830 2726 5192 6026 6638 7522 7929
7941 8457 9731
6th Prize Rs.50/-
0133 1818 3550 4660 5957 7606 8670
0229 1846 3607 4696 5985 7632 8773
0282 2064 3710 4767 6114 7655 8838
0296 2114 3778 4790 6276 7701 9099
0423 2166 3844 4924 6505 7969 9250
0499 2271 3997 5064 6542 8009 9292
0633 2318 4060 5152 6558 8092 9395
0866 2775 4098 5179 6586 8107 9401
1056 2776 4099 5313 6748 8213 9677
1135 2993 4149 5378 6863 8275 9702
1254 3121 4188 5422 6943 8285
1485 3160 4233 5602 6970 8346
1643 3224 4280 5673 7323 8370
1729 3249 4312 5674 7408 8432
1792 3441 4319 5718 7504 8555

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:28/09/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 957213
2nd Prize Rs.7000/- 53396
3rd Prize Rs.3500/-
17939 41638 56429 63684 66977
72367 75902 87684 88556 90397
4th Prize Rs.200/-
0402 1717 2619 4531 5416 5659 6004
7332 7342 9303
5th Prize Rs.100/-
0509 6900 6972 7212 7472 8309 8791
9269 9866 9890
6th Prize Rs.50/-
0039 0870 2255 3980 5617 7222 9133
0254 0909 2352 3992 5749 7251 9138
0282 0961 2411 4072 5955 7550 9236
0291 1347 2708 4164 6145 8244 9248
0388 1395 2776 4473 6149 8377 9599
0435 1422 2898 4493 6268 8411 9601
0491 1538 2946 4580 6319 8413 9605
0598 1644 3036 4600 6401 8426 9705
0686 1648 3060 4675 6515 8478 9783
0701 1790 3066 4681 6582 8510 9802
0730 1793 3173 4922 6652 8583
0769 2068 3296 4938 6808 8594
0799 2100 3543 5010 6942 8744
0812 2167 3613 5220 7070 8852
0840 2221 3826 5540 7076 8899

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 265547
2nd Prize Rs.7000/- 84700
3rd Prize Rs.3500/-
08787 08999 09693 28823 37890
49791 52735 52834 78503 85791
4th Prize Rs.200/-
0525 1308 1437 2199 3966 4577 4995
6387 6880 8797
5th Prize Rs.100/-
0433 2775 2787 2799 3040 4853 5239
5876 5946 7650
6th Prize Rs.50/-
0385 1997 3122 4004 6464 8473 9473
0451 2011 3161 4117 6471 8502 9565
0482 2090 3197 4292 6485 8509 9599
0547 2461 3227 4520 6552 8736 9686
0604 2529 3255 4539 6630 8771 9706
1049 2673 3396 4618 6779 8805 9746
1061 2707 3525 4722 6878 8856 9788
1076 2742 3577 4760 6890 9026 9981
1396 2880 3666 5066 7127 9195 9990
1492 2999 3737 5200 7390 9241 9997
1511 3011 3870 5216 7391 9381
1523 3043 3888 5550 7941 9387
1610 3059 3912 5607 8182 9437
1725 3075 3947 6073 8337 9448
1729 3118 3995 6300 8448 9461

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:28/09/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 546546
2nd Prize Rs.7000/- 68619
3rd Prize Rs.3500/-
24500 35321 35720 46223 46947
57139 57802 79420 81346 92640
4th Prize Rs.200/-
0088 0493 1856 2153 3374 6224 7505
7744 8074 9285
5th Prize Rs.100/-
1969 2504 2619 2794 3918 5527 6939
7097 8553 9380
6th Prize Rs.50/-
0062 1838 3488 4781 6092 7542 8542
0202 1940 3521 4786 6200 7578 8571
0209 2001 3583 4787 6203 7631 8596
0269 2042 3689 4824 6314 7643 9167
0432 2528 3742 4957 6323 7733 9425
0581 2542 3770 5095 6345 7820 9505
0680 2591 3965 5174 6628 7850 9517
0703 2604 3966 5195 6719 7935 9774
0737 2733 4027 5337 7066 8044 9806
0838 2737 4242 5427 7079 8089 9855
0870 2834 4287 5658 7128 8128
0883 2948 4317 5673 7278 8159
0927 2969 4509 5859 7318 8193
1398 2982 4666 5865 7329 8327
1496 3104 4706 5866 7385 8518

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 434121
2nd Prize Rs.7000/- 56328
3rd Prize Rs.3500/-
12731 23688 34644 45380 45860
56729 67312 78742 89749 91793
4th Prize Rs.200/-
0421 1687 2042 2534 2545 4714 8169
8288 8598 8658
5th Prize Rs.100/-
1851 3414 3937 4900 5384 5785 7634
8222 9504 9837
6th Prize Rs.50/-
0343 1383 2834 4970 6402 7918 9448
0362 1424 2840 5120 6411 7970 9496
0366 1670 2924 5164 6494 8022 9516
0443 1703 3408 5167 6739 8064 9532
0510 1800 3635 5182 6827 8087 9619
0599 1964 3671 5224 6883 8209 9635
0675 2116 3708 5281 6925 8416 9711
0684 2165 3757 5290 7126 8435 9732
0831 2236 3967 5361 7187 8459 9773
0897 2593 4367 5408 7296 8702 9922
0923 2694 4540 5511 7508 9096
1017 2735 4648 5561 7535 9138
1069 2776 4722 5711 7642 9152
1249 2778 4724 5989 7694 9244
1307 2826 4801 6295 7865 9368

# సిఎం జగన్‌తో గౌతమ్ అదానీ భేటీ



**విజయవాడ,సెప్టెంబరు28, ప్రభాతవార్త ప్రతినిధి:** అదానీ గ్రూప్ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీ సిఎం జగన్‌తో బేటీ అయ్యారు. గురువారం సాయంత్రం అహ్మదాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో అదానీ విజయవాడ (గన్నవరం) విమానాశ్రయానికి చేరున్నారు. అక్కడి నుంచి నేరుగా రహదారి మార్గంలో సిఎం జగన్ క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. పలు కీలకంశాలపై సిఎం జగన్ , అదానీ చర్చించారు. అదానీ గ్రూప్ రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగంలోను, పోర్టుల అభివృద్ధిలో రూ.వేల కోట్లు పెట్టుబడులు పెడుతుంది.ఆయా అంశాలకు సంబంధించి అదాని గ్రూపులకు సంబంధించి ఇప్పటికే ఎంవోయిలు జరిగాయి. అంతేకాకుండా పోర్టుల అంశంలోను అదాని సంస్థలు ఏపీలో పెట్టుబడుకు ముందుకు వచ్చింది.రాష్ట్రంలో పరిశ్రమల్లో పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి ఎటువంటి రాయతీలు,స్థల సేకరణ, ఇతర రాయితీలను ప్రభుత్వ అందిస్తోందని తెలిపింది.ఇప్పటికే గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు దశ వారిగా అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని గౌతమ్ అదానీ సిఎంకు తెలిపారు.రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెడతామని స్పష్టం చేసారు.ఈ చర్చల పూర్తి సమాచారం వెలుగులోకి రావాల్సివుంది.భేటీ అనంతరం సిఎం జగన్, గౌతమ్ అదానీ డిన్నర్ చేసారు.అదానిని సిఎం జగన్ సత్కరించి జ్ఞాపికను అందజేసారు.

# ఇది 'ధర్మపోరాటం'

≫ ళ్లపల్లి, వెల్లలూరు, మనిపల్లె, పచ్చలతాడిపర్రు గ్రామాల్లో ఇన్‌చార్జి ధూళిపాళ్ల నరేంద్ర సైకిల్ యాత్రచేపట్టారు. పెనమలూరు నియోజకవర్గంలో ఇన్‌చార్జి బోడె ప్రసాద్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు.. కొనకళ్ల నారాయణ, కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు సంఘీభావం తెలిపారు..విశాఖపట్నం పార్టీ కార్యాలయంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, అనుబంధ సంఘాల నాయకులు,సంఘీభావం తలిపారు. పెనుగొండ నియోజకవర్గంలో సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షుడు బీకే పార్థసారధి పెనుగొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రిలేనిరాహార దీక్ష, అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలోని బుడగట్లపాలెంలో మత్స్యకారులతో కలిసి పొలిట్‌బ్యూరోసభ్యుడు కళా వెంట్రావు జలదీక్ష చేపట్టారు.గ్రామదేవతలకు ముర్రాటలు సమర్పించి మహిళలు పూజలుచేశారు.
పులివెందులలో బిటెక్ రవి ఆధ్వర్యంలోఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు మేదర రవికుమార్ గిరిజన వేషధారణతోవినూత్నంగా హాజరయ్యారు. దాసరి దేవేంద్ర అరగుండుతో నిరసన తెలిపారు. నర్సీపట్నంనియోజకవర్గంలో 24వవార్డు శివపురం, అయ్యన్నపాలెం తెలుగు మహిళలు తలుపు లమ్మతల్లికి పూజలు చేశారు.. పూతలపట్టులో అర్ధనగ్న ప్రదర్శనతోనిరసన తెలిపారు.. పలమనేరులో తలకిందులుగా నిలబడి వినూత్న నిరసన చేపట్టారు.ఆదోనిలోఇన్‌చార్జి మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో గాడిదలకు వినతిపత్రం ఇచ్చారు. మచిలీపట్నంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలోపార్టీ కార్యాల యంలో రిలేనిరాహార దీక్ష చేశారు.. 45 డివిజన్ ఇన్‌చార్జి పివి ఫణికుమార్, డివిజన్ అధ్యక్షుడు గంజాల రవికుమార్ అర్ధనగ్నప్రదర్శన, అరగుండు, అరమీసంతోనిరసన తెలిపారు. మచిలీపట్నంలో సిటీ లైట్ చర్చి ఆధ్వర్యంలోరాష్ట్ర కార్యదర్శి చర్చిఫాదర్ ఐపిసి కరుణకుమార్ అధ్యక్షతన ఉపవాసదీక్ష చేపట్టారు.. పత్తికొండలో కాకతీయ కమ్మవారి సేవా సంఘం ఆధ్వరనయంలోపత్తికొండ మార్కెట్ యార్డు ఎన్టీఆర్ సర్కిల్ నుంచి కర్నూరు రోడ్డు నందు అంబేద్కర్ సర్కిల్ వరకు నల్ల జెండాలతో ర్యాలీ చేశారు. కొత్తపేటలో ఇన్‌చార్జి బండారు సత్యానందరావు నిరసన తెలిపారు. పల్నాడు జిల్లా అధ్యక్షుడు జివి ఆంజనేయులు ఆధ్వర్యంలో వినుకొండలోనల్ల బ్యాడ్జీలు కట్టుకుని మౌనప్రదర్శన చేపట్టారు. మడకశిరలో ఇన్‌చార్జి గుండుముల తిప్పేస్వామి ఆధ్వర్యంలో రిలేనిరాహారదీక్ష చేపట్టారు. మాడుగులలోఇన్‌చార్జి పివిజి కుమార్ ఆధ్వర్యంలోకళ్లకు నల్ల రిబ్బన్ కట్టుకుని నిరసన తెలిపారు.

# జల నిమజ్జనం

≫ పండుగ వచ్చినా ఆ పండుగ మాదేనని అన్ని మతాల వారు జరపడం ఎంతో శుభసూచికమని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ తెలిపారు.

**భారీ ధర పలికిన హుండీ మరియు లడ్డూ వేలం :**

56 అడుగుల మట్టి వినాయకుడి వద్ద ఉన్న 180 కేజీల లడ్డూను భరత్‌సిద్దూ అనే ఉద్యోగి రూ.1.21 లక్షలకు వేలంపాటలో పోటీపడి గెలుపొందారు. అలాగే హుండీ వేలంలో గాజుల లావణ్య రూ.1.35లక్షలకు వేలంలో పాల్గొని హుండీని పొందడం జరిగింది.ఈ సందర్భంగా లడ్డూ మరియు హుండీ వేలంపాటలో గెలిచిన వారిని నాయకులు అభినందించారు.వినాయక భక్తబృందం ప్రతినిధి కల్యాణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలతో ఈ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని అయితే ప్రజల సహకారం చూసిన తరువాత ఆ కష్టమనేదది మరిచిపోయి మాకు ఎంతో ఆనందంగా ఉందని ప్రజలు మరియు భక్తుల సహకారం ఇలానే ఉంటే భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు.

## వారం - వర్జ్యం

29-9-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం,
దక్షిణాయనం, భాద్రపద మాసం,
వర్షఋతువు, బహుళపక్షం
పౌర్ణమి మ.3.27, ఉత్తరాభాద్ర రా.11.18,
వ.ఉ.10.24-11.50,
దు.ఉ.8.22-9.10,
2) మ.12.21-1.09,
శుభసమయం-ఉ.6.30-7.05,
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** వస్తువులను గానీ, నగలనుగానీ ఇచ్చి పుచ్చుకుంటారు. పనులు సాఫీగా జరుగుతాయి.

**వృషభం :** రహస్య ఒప్పందాలను చేసుకుంటారు. వ్యాపారపరమైన పురోగతి బాగుంటుంది.

**మిథునం :** వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు లాభిస్తాయి. నిదానమే ప్రధానమన్న సూత్రాన్ని పాటిస్తారు

**కర్కాటకం :** టీం వర్క్‌ను టీం స్పిరిట్‌తోనే పూర్తి చేస్తారు. ఆరోగ్యం నలతగా ఉంటుంది.

**సింహం :** సభలు, సమావేశాలకు ఆహ్వానాలను అందుకుంటారు. ఉద్యోగంలో స్థాయి పెరుగుతుంది.

**కన్య :** తాత్కాలిక ప్రయోజనముల కొరకు కొందరితో కలిసి పనిచేయుట తప్పక పోవచ్చు.

**తుల :** ఆర్థికమైన సర్దుబాట్లను నేర్పుగా చేయగలుగుతారు. లావా దేవీలలో అనుకూలత ఏర్పడుతుంది.

**వృశ్చికం :** వ్యాపార వృత్తి వ్యవహారములు క్షణం తీరిక లేకుండా చేస్తాయి.

**ధనుస్సు :** ఉన్నత విద్యా అవకాశాలు కలిసి వస్తాయి. ఆత్మీయులతో సమాలోచనలు సాగిస్తారు.

**మకరం :** రాజకీయాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. మీ శ్రమ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కుంభం :** ప్రమోషన్ లేక మీకు అనుకూలమైన బదిలీ లభించే సూచనలున్నాయి.

**మీనం :** విధుల నిర్వహణలో మీరు చూపే శ్రద్ధ పలువురి ప్రశంసలను అందుకుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 240, పేజీలు : 10+6 వెల : 6.50

**కావేరీ జలాల వివాదం: నేడు కర్ణాటక బంద్** 5లో

**డేటా ఉల్లంఘన జరిగితే రూ. 500 కోట్ల జరిమానా**

# రాష్ట్రంలో 175 స్కిల్ హాబ్‌లు

## ● అన్ని నియోజకవర్గాల్లోను ఏర్పాటు ● యువతీ యువకులకు ఉపాధి కల్పన లక్ష్యంగా కార్యాచరణ: సిఎం జగన్



**విజయవాడ, సెప్టెంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో యువతకు వారి,వారి అర్హతలు,వృత్తి నిపుణతను బట్టి ఉపాధి అవకాశాలను కల్పించాలని సిఎం జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ దిశలో ఏ ఒక్కయువతి, యువకుడు ఉపాధిలేదనే ప్రశ్న తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సిఎం జగన్ అన్ని కీలక ప్రభుత్వరంగాల అధికారులకు దిశా నిర్దేశనం చేసారు.ఆ క్రమంలో రాష్ట్రంలో మానవ వనరులను సద్వినియోగం చేసుకోవడానికి వీలుగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం కార్యచరణ చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో స్కిల్ హాబ్స్‌ను ఇప్పటి వరకు 66 స్కిల్ హాబ్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటుందన్నారు.ఇందులో భాగంగానే ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సి కంపెనీలను ఎపికి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఎపికి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన పారిశ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించామన్నారు. ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.మౌలిక సదుపాయాలు,నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు,మనకు ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుందాం,రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు నడిపిద్దామని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. టెక్నికల్‌గా పలు ఇన్నోవేషన్స్ జరగాలన్నారు.ఆ దిశలో విద్యార్థుల ఆలోచనా సరళిలో మార్పుకు కళాశాల ≫2

హరిత విప్లవ పితామహుడు

# స్వామినాథన్ ఇకలేరు



**మేలిమి వరివంగడ సృష్టికర్తగా ఖ్యాతి**

**84 డాక్టరేట్లు పొందిన 'పద్మభూషణు'డు**

**రామన్ మెగసెసె, ఐన్‌స్టీన్ వరల్డ్ సైన్స్ పురస్కారాలు అందుకున్న వ్యవసాయ శాస్త్రజ్ఞుడు**

**రేపు చెన్నైలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

**చెన్నై, సెప్టెంబరు 28:** భారత హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ (98) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో గురువారం ఉదయం 11 గంటలకు తన నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. సుస్థిర ఆహారభద్రతకోసం అవిరళకృషిచేసిన స్వామినాథన్ 1925 ఆగస్టు 7న అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోని కుంభకోణంలో జన్మించారు. ఆయన తండ్రి ఎంకె సాంబశివన్ సర్జన్. మెట్రిక్యులేషన్ పూర్తయిన తర్వాత స్వామినాథన్ కూడా తండ్రి బాటలోనే మెడికల్ స్కూల్లో చేరారు. కానీ 1943లో బెంగాల్‌లో చోటు చేసుకున్న క్షామన్ని కళ్లారా చూసిన ఆయన, తన మనసు మార్చుకుని వ్యవసాయ పరిశోధనల వైపు అడుగువేశారు. త్రివేండ్రం లోని మహారాజా కాలేజీలో జువాలజీ నుంచి డిగ్రీ పట్టా పొందిన ఆయన, ఆతర్వాత మద్రాసు అగ్రికల్చరల్ కాలేజీలో చేరారు. అగ్రికల్చరల్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత ఢిల్లీలోని భారతవ్యవసాయ పరిశోధనాసంస్థ (ఐఎఆర్ఐ)లో ≫2

# మహా గణపతి జల నిమజ్జనం

## కర్నూలులో భారీ ఫైరింజన్లతో విగ్రహం ఉన్నచోటే తుంగభద్ర నీటితో నిమజ్జనం

## 180 కిలోల లడ్డు రూ. 1.21 లక్షలు

**కర్నూలుకలెక్టరేట్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో గత నాలుగు సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వాహణ చేపడుతున్న 56అడుగుల భారీ మట్టి వినాయకుడు విశేష పూజలు అందుకుని 11వ రోజున తుంగభద్ర నదితీరంలో అగ్నిమాపకశాఖ సిబ్బందితో భారీ ఫైరింజన్లతో తుంగభద్ర నది నీటితో విగ్రహం ఉన్నచోటునే నిమజ్జన కార్యక్రమం చేయడం జరిగింది.

వేదపండితుల మంత్రోచ్చారణలతో సాంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలో 56 అడుగుల గజరాజ వినాయకుడు విశేష పూజలు అందుకుని గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు,అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం శ్రీ లక్ష్మినరసింహస్వామి భక్తబృందం వారు నిర్వహించడం జరిగింది.సాయంకాలం 4గంటల నుండి పూజా కార్యక్రమాలు,మహా మంగళహారతి నిర్వహించడం జరిగింది.ఈ కార్య క్రమానికి అతిథులుగా కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య,కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.మోహన్‌రెడ్డి,కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విజయమనోహరి, టీజీవీ గ్రూప్ సంస్థల అధినేత, టిడిపి నాయకులు టిజి భరత్, బిజెపి నాయకులు హరీష్,విశ్వహిందూ పరిషత్ నాయకులు, భజరంగదళ్ నాయకులు,కార్పొరేటర్లు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ మట్టి గణపతిని ప్రతిష్ఠించి కర్నూలు నగరానికి మంచి పేరు తెచ్చిన లక్ష్మినరసింహ వినాయక బృందాన్ని ప్రశంసించారు.వీరిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ప్రతిఒక్కరు కూడా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.ఈ భారీ వినాయకుడి ఆశీస్సులతో కర్నూలు ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని వినాయకుడిని ప్రార్థించారు.కర్నూలు నగరం మతసామరాస్యానికి ప్రతీక అని హిందు,క్రిస్టియన్,మైనార్టీ అనే బేధభావం లేకుండా ఏ ≫2



భారీ ఫైరింజన్లతో విగ్రహం ఉన్నచోటు తుంగభద్ర నీటితో నిమజ్జనం చేస్తున్న దృశ్యం



# లోకేష్ 'యువగళం' పాదయాత్ర వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర వాయిదా పడింది.ఈ నెల9వ తేదిన మాజీ సిఎం చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో నిందితునిగా చంద్రబాబు అరెస్ట్ అయ్యారు. దాంతో నారా లోకేష్ అదే రోజు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గంలో పాదయాత్ర నిలిపివేసారు.అనంతరం ఆయన ఢిల్లీలో మకాం చేసారు. అక్కడ వివిధ రాజకీయ పక్షాల మద్దతును చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా కూడకడుతున్నారు.రాష్ట్రపతిని కలిసి ఈ విషయంపై ఫిర్యాదు చేసారు.మరో పక్క తండ్రి విడుదల కోసం న్యాయపోరాట అంశాల్లోను ఆయన బిజీగా ఉంటూ వచ్చారు.ఈ క్రమంలో తాను నిలిపివేసిన పాదయాత్రను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. టిడిపి రాష్ట్ర పార్టీ ఆయన పాదయాత్రను ఈ నెల 29 రాత్రి 8.15గంటలకు ఆయన ఎక్కడ నుంచి పాదయాత్ర ప్రారంభిస్తారని షెడ్యూల్ ప్రకటించింది. ఈ పరిణామాల నడుమ అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు ≫2

# ఇది 'ధర్మపోరాటం'

## చంద్రబాబును విడుదల చేసేదాకా ఉద్యమిస్తాం

## 16వ రోజు నిరసనలో హోరెత్తిన టిడిపి శ్రేణులు



ఎచ్చెర్ల నియోజకవర్గంలోని బుడగట్లపాలెంలో మత్స్యకారులతో కలిసి పొలిట్‌బ్యూరోసభ్యుడు కళా వెంట్రావు జలదీక్ష చేపట్టిన దృశ్యం

**అమరావతి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలపాలని అనునిత్యం శ్రమించే చంద్రబాబును జైలులో పెట్టటం ద్వారా జగన్‌రెడ్డి తన ఫ్యాక్షన్ మనస్థత్వాన్ని మరోసారి బయటపెట్టుకున్నారని టిడిపి శ్రేణులు విమర్శించారు.. 40ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎటువంటి అవినీతి మచ్చలేని రాజకీయ నాయకుడు చంద్రబాబు మాత్రమే అన్నారు.. అలాంటి వ్యక్తిపై జగన్‌రెడ్డి ప్రజాక్షేత్రంలో ఎదురొడ్డి నిలవటం కష్టమని భావించే ఎన్నికల సమయంలో రాజకీయంగా వేధించేందుకు సిద్ధమయ్యారని టిడిపి నేతలు ధ్వజమెత్తారు. 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా 16వ రోజు రాష్ట్రవ్యాప్తంగా గురువారం రిలేనిరాహారదీక్షలు చేపట్టారు.. ప్రపంచంలో తొలిసారిగా ఒక నాయకుడి కోసం ప్రపంచం మొత్తం నిరసనలు చేయటం చూస్తున్నామన్నారు. చంద్రబాబు జగన్‌రెడ్డిలా బెయిల్ మీద బతికే వ్యక్తి కాదన్నారు.

ధర్మం కోసం తానుచేయని తప్పు కోసం చంద్రబాబు పోరాడుతున్నారని అన్నారు. తప్పు ఒప్పుకోండి శిక్ష తగ్గుతుంది అన్న సిఐడి అధికారుల మాటలకు నా తప్పేంటో ఆధారాలతో చూపించి ఎంత శిక్ష అయినా వేసుకోండని అధికారులకు ఛాలెంజ్‌చేసిన ఆయన నిజాయితీ జగన్‌రెడ్డికిఉందా అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా ఎన్నికుట్రలు చేసినా 2024లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయటం తథ్యమన్నారు. పొన్నూరు నియోజకవర్గం మామి ≫2



గురువారం ఇన్నర్‌రింగ్‌రోడ్‌పై వీడియో ప్రదర్శన నిర్వహించిన పట్టాభి

# 'ఇన్నర్'పై ప్రభుత్వం చెప్పేవన్నీ అసత్యాలే

## 2016లోనే కుట్రంతా తెలుసన్న 'కరకట్ట కమల్‌హాసన్' పొంతనలేని మాటలు

## ఇన్నర్‌రింగ్ రోడ్‌పై నాటి ప్రభుత్వ నిర్ణయాలు, వాస్తవాలు, ఆధారాలతో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ వీడియో చిత్ర ప్రదర్శన

**అమరావతి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** నాడు సిఎంగా ఉన్న చంద్రబాబు దూరదృష్టిలో భాగంగా రాజధానిలో అమలు చేయాలనుకున్న ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాజెక్టు నిర్మాణంపై ఈ దిక్కుమాలిన ప్రభుత్వం నీతిమాలిన వైఎస్సార్సీ నేతలు, మంత్రులు అసెంబ్లీ, మండలిలో ఇచ్చిమొచ్చినట్టు కారుకూతలు కూశారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు.. విభజన అనంతరం నూతన రాష్ట్ర రాజధానికి కీలకంగా ఉండేలా నాడు ఎపి సిఎంగా ఉన్న చంద్రబాబు ఇన్నర్ రింగ్‌రోడ్ నిర్మాణ ప్రతిపాదన తెరపైకి తీసుకొచ్చారన్నారు. మొత్తంగా మూడు రింగ్‌రోడ్లు రాజధాని నిర్మాణంలోభాగమయ్యేలా ఉండాలని సంకల్పించి, ఇన్నర్ రింగ్‌రోడ్ (ఐఆర్‌ఆర్)తోపాటు ఒక అవుటర్ రింగ్‌రోడ్ (ఓఆర్‌ఆర్), మరోరీజినల్ రింగ్‌రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్) నిర్మాణ దిశగా గొప్ప ఆలోచన చేశారని అన్నారు. గురువారం ఆయన ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో మీడియా సమావేశంలోఈమేరకు వీడియో ప్రదర్శన చేశారు. ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రతిపాదనసహా, నాటి ప్రభుత్వ నిర్ణయాలు, దానికి సంబంధించిన వాస్తవాలను ఆధారాలతోసహా ప్రజలకు, మీడియాకు వివరించారు. ఈసందర్భంగా పట్టాభి మాట్లాడుతూ, తాజాగా అసెంబ్లీలో పేర్ని నాని ≫2

# 'కొండవీడు'కు పర్యాటక కళ



గురువారం కొండవీడు కోట ప్రాంతంలో కట్టడాలను పరిశీలించిన సిఎస్ జవహర్‌రెడ్డి

## యాత్రికులకు మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు: సిఎస్ డాక్టర్ జవహర్ రెడ్డి

## పురాతన ఆలయాలు, కట్టడాల పరిరక్షణకు ప్రణాళికలు

**యడ్లపాడు(పల్నాడుజిల్లా), సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో చారిత్రక ప్రాంతాలు కట్టడాలు అనేకంగా ఉన్నాయని, ఒక్కో జిల్లాకు ఒక్కో ప్రత్యేకత ఉందని, చారిత్రక ప్రదేశమైన కొండవీడు కోట ఇప్పుడు మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజక వర్గం యడ్లపాడు మండల పరిధిలోని కొండవీడు కోట ప్రాంతాన్ని అయన గురువారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా కొండవీడు కోటపై మార్నింగ్ వాక్ నిర్వహించి కొండవీటి అందాలను తిలకించి ముగ్ధులైనారు. ఈ సందర్భంగా అయన పాత్రికేయులతో ముచ్చటిస్తూ ఈ కొండవీడు కోట ప్రాచీన చరిత్ర, ప్రకృతి సంపదలకు నిలువెత్తు సాక్ష్యం. కోట ప్రాంతములో మరింత ప్రత్యేకమైన బావులు, ఇంత ఎత్తైన కొండపై ఇంత లోతైన భావుల్ని ఎలా తవ్వించారన్నది నేటికి ఎవరూ చెప్పలేనటువంటివి. ఈ ప్రాంతములో ఉన్న అపార శిల్ప సంపద నాటి అద్భుత కళలకు ప్రతీకలు. ఎక్కడచూసినా రాతి శిల్పాలు, దేవతామూర్తుల విగ్రహాలు, విశిష్ట కట్టడాలు అకట్టుకుంటున్నాయి. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని, ఇందులో భాగంగా అటవీ, పర్యాటక, అర్కియాలజీకి సంబంధించిన శాఖల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహణ జరుగుతున్నాయని, గతంలో నిల్చిపోయిన కట్టడాలు వాటికి సంబంధించిన వివరాలను సేకరించి వాటిని పునరుద్దరణకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని, ప్రధానంగా ఇక్కడ అప్రోచ్ రోడ్డు, పర్యాటకులకు మౌళిక వసతులు కల్పనపై ప్రత్యేక దృష్టి సారించటం జరుగుతుందని, పర్యటకులకు అనువుగా ఉండేవిధంగా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయనతోపాటు అటవీ, పర్యాటక శాఖల అధికారులు, స్థానిక జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అలనాటి చరిత్రకు అనవాళ్లు నేటికి చెక్కు చెదరని విధంగా ఉన్నాయని, పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న కొండవీడుప్రాంతములో మార్నింగ్ వాక్ నిర్వహించటం మనసుకు ఎంతగానోఅహ్లాదకరంగాఉందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి పేర్కొన్నారు. కొండవీడు ప్రాంతములోని పురాతన కట్టడాలు, దేవతా మూర్తుల విగ్రహాలు, చెరువులు, పర్యాటకశాఖ నూతనంగా ఏర్పాటుచేసిన వివిధరకాల కార్యక్రమాలను పరిశీ లించారు.పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్‌రెడ్డి, అటవీశాఖ అధికారి రామచంద్రరావు, టూరిజం శాఖ అధికారి బిజె బెన్నీ, జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం జగన్‌తో గౌతమ్ అదానీ భేటీ 2లో

# పేలిన గ్యాస్ సిలిండర్ మృతి చెందిన బాలిక

## కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో యువకుడి మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** గ్యాస్ సిలిండర్ పేలుడు సంభవించిన ఘటనలో ఒక బాలిక మృతి చెందగా నలుగురికి గాయాలైన సంఘటన కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి వాకతిప్పలో గురువారం చోటు చేసుకుంది. పేలుడు ధాటికి గుమ్మాలు, కిటికీలు తలుపులు ఊడి పడటంతో పాటు గోడలు పగలిపోయాయి. బంధువులు, పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వాకతిప్ప ఉపసర్పంచ్ మామిడి మల్లిబాబు ఇంటిలో మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. మల్లిబాబు ఇంటివద్ద ఉండి చదువుకుంటున్న మనుమరాలు (కుమార్తె కూతురు) చేతి పువ్వు శ్రావణి 15 అక్కడికక్కడే మృతి చెందింది. మామిడి చినబాబు, మామిడి అమ్మాజీ, మామిడి అజయ్, చేతిపువ్వు భవానీలు గాయపడ్డారు. గాయాలైన వారిని హుటాహుటీన కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం చినబాబు పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ≫2

29-9Pg4 :Layout 1 1/1/02 5:57 AM Page 1



వార్త

మనిషి మృగంలా ప్రవర్తిస్తే
మృగం కంటే హీనుడౌతాడు.

–రవీంద్రనాథ్ ఠాగూర్

# బాలకార్మిక వ్యవస్థకు మూలం పేదరికమే!

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకుల మాట నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధి లేకపోవడమే. చట్టాలు చేసేటప్పుడు, నిబంధనలను విధించేటప్పుడు ఉన్న శ్రద్ధఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. ఇప్పుడే కాదు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండిబాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు చేయడం, ప్రకటనలు చేయడం, హార్షధ్వానాలు వ్యక్తం చేయడం, ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో అవి లక్ష్యానికి దూరమైపోతున్నాయి. ఇప్పటి ప్రభుత్వాలే కాదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇదే తంతు కొనసాగుతున్నది. ఫలితంగా ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. మొన్నటి కరోనా సమయంలో బాలకార్మిక వ్యవస్థ ఎంతగా వేళ్లూనుకుపోయిందో బయటపడింది. పరిశ్రమలు, హోటళ్లు, మరికొన్ని వ్యాపార సంస్థలు లాక్‌డౌన్ కారణంగా ఆనాడు మూతపడడంతో పెద్దఎత్తున బాలకార్మికులు బయటకువచ్చారు. సొంత గ్రామాలకు వెళ్లి తమ తల్లిదండ్రులను కలుసుకునేందుకు వారుపడిన ఆరాటం అంతాఇంతా కాదు. ఇప్పుడు మామూలు పరిస్థితులు ఏర్పడడంతో తిరిగి వారు ఆయా ప్రాంతాలకు వలసవెళ్లారు. మళ్లీ అదే వెట్టిలో మగ్గిపోతున్నారు. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు వచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవ విషయాలు పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. చాలామంది అధికారులకు ఈ వాస్తవాలు తెలిసినా కాగితాలమీదే రాసుకొని కాలం గడుపుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రధాని నెహ్రూ మొదలు నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్‌కలాం లాంటి పెద్దలెందరో బాలల పట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపిన వారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం వయసుకు మించిన పనుల్లో పసిపిల్లలను నియమించరాదని రాజ్యాంగం చెప్తున్నది. మరొకపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమలు, గనులు వంటి ప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరొకచట్టాన్ని తీసుకువచ్చారు. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోవడంతో బాలకార్మిక వ్యవస్థలో మార్పులు రాకపోవడం మరింత పెరుగుతుండడంతో 1986లో 57రకాల పనులకు సంబంధించి చిన్న పిల్లలతో చేయించకూడదని ఇంకో చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టాన్ని అతిక్రమించి బాలకార్మికులను పనుల్లో నియమించుకున్నవారిపై కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ప్రయోజనం చేకూరలేదు. 1994లో ఆందోళన చెందిన కేంద్రపాలకులు పటిష్టమైన చర్యలుఆదేశించారు. బాలకార్మిక వ్యవస్థను 2000 సంవత్సరం నాటికిపూర్తిగా నిర్మూలించగలమని ప్రకటించారు. అవి కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఉన్నచట్టాలతో బాలకార్మికుల వ్యవస్థను నిర్మూలించేందుకు 2006 అక్టోబరు పదిన మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేసే లక్షలాది మంది బాలకార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించి వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులను చేయాలని నడుం బిగించారు. ఈ చట్టం ప్రకారం హోటళ్లు, ఇళ్లు, బార్లు, ఇటుకబట్టీలు ఇలా వివిధ చోట్ల పనిచేసే కార్మికులకు విముక్తి కల్పించి ప్రత్యామ్నాయం చూపాలని ఆశించారు. బాలలనుపనిలో నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాలతో జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. అయినా ఇవేమీ ఈ వ్యవస్థను రూపుమాపలేకపోతున్నాయి. ఇతరరాష్ట్రాల నుంచి తెలుగు రాష్ట్రాలకు వచ్చి ఎంతో మంది బాలకార్మికులు వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న విషయం ఇప్పటికీ తరుచుగా బయటపడుతున్నది. ఆ బాలకార్మికులు వారి వారి స్వస్థలాలకు వెళ్లితే తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో ఇటుక బట్టీలు నడిచే పరిస్థితులులేవు. ఒకటేమిటి హోటళ్ల పరిస్థితిఅలాగే ఉంది. చట్టాలు తెచ్చామని సంబరపడిపోతే సరిపోదు అమలుకు అవసరమైన సిబ్బందిని, వాతావరణ పరిస్థితులను కల్పించాలి. అన్నింటికంటే ముఖ్యంగా ఒక విషయాన్ని విస్మరిస్తున్నారు. వీటన్నింటికి మూలం పేదరికమే. లేతవయసులో చదువుసంధ్యలతో ఆటపాటలతో కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతున్నారో ఒక్కసారి ఆలోచించాలి. పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థికపరిస్థితే అన్నది నగ్నసత్యం. ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే చదువులు మాన్పించి వెట్టిలోకి నెట్టేలా చేస్తున్నది. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలు వదిలి చట్టాలు తెచ్చుకొని సంబరపడడం మనలను మనం మోసం చేసుకోవడమే.

మనిషి ఘనత పడిపోకపోవడంలో గాక, పతనమైన ప్రతిసారి మరల లేవడంలో ఉన్నది.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

ప్రాచీన మూఢవిశ్వాసాలను అంటిపెట్టుకోక, నవ్యసత్యాల కోసం సంసిద్ధుడవై ఉండు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు

### కఠిన చర్యలు తీసుకోవాలి

**ఇటీవలి** కాలంలో అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఢిల్లీ మెట్రోరైళ్లు నిలుస్తున్నాయి. నిత్యంఏదో ఒక విచిత్రకరమైన సంఘటనలు అందులో చోటు చేసుకుంటున్నాయి. మెట్రోరైళ్లో ప్రయాణికులు ఉన్నారనే విషయాన్ని మరచిపోయి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ ప్రయాణికులందర్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రేమించుకున్న యువతీయువకులు కొంత మంది వారు ఇంట్లో, లేదా ఏదో పబ్లిక్ పార్కులోకి వెళ్లినట్లు కొన్ని చేయరాని పనులు చేస్తున్నారు. అలాగే మరికొంత మంది ధూమపానం చేస్తున్నారు. బస్సుల్లో, రైళ్లల్లో ధూమపానం చేయడం నేరం. ఇలా చేయడం వల్ల అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగి రైళ్లలో ప్రయాణించే వారంతా చనిపోయే ప్రమాదముంది. గతకొన్ని నెలలక్రితం ఒడిశా రాష్ట్రంలో రైలు ప్రమాదం జరిగి కొన్ని వేలమంది చనిపోయారు.

-కూరపాటి శ్రావణ్, జనగామజిల్లా

### పేద పిల్లల చెంతకు ఐబి చదువు

**ఒక వ్యక్తి** బాగుపడితే ఆ కుటుంబం బాగుపడుతుంది. అటువంటి కొన్నికుటుంబాలుబాగుపడితే గ్రామం అభివృద్ధి చెందుతుంది. అలాంటి కొన్నిగ్రామాలు అభివృద్ధి పథంలో నడిస్తే రాష్ట్రం అభివృద్ధిపరుగులు తీస్తుంది. ప్రతి పేద విద్యార్థి ఉన్నతంగా చదవాలనే ఆశయంతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లుగా విద్యకు ఎనలేనిప్రాధాన్యత కల్పించింది. 1వ తరగతి నుంచి 10వ తరగతివరకు అన్నిప్రభుత్వ పాఠశాలల్లోఇంగ్లీష్ మీడియం తీసుకువచ్చింది. నాడు, నేడు పనులతో సర్కారు బడులను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దింది. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి సిలబస్ ప్రవేశపెట్టడానికి నిర్ణయించింది. ఒకటవ తరగతి నుంచి ప్రారంభించి యేటా ఒక తరగతి చొప్పున పెంచుతూ ప్లస్ 2వరకు ఐబి బోధన అందించేందుకు చర్యలు తీసుకుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మహిళా రైతులను గుర్తించాలి

**తెలంగాణ** రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలి. రుణాలు, వ్యవసాయ పరికరాలు, రైతు సంఘాలలో ప్రధానమైన బాధ్యత కూడా అమలుచేయాలి. నిధుల కేటాయింపులో నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రత్యేకమైన మహిళ రైతు సదస్సు నిర్వహించాలి.

- వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### పర్యావరణాన్ని పరిరక్షించాలి

**వాతావరణంలో** సంవత్సరంసంవత్సరానికి విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎండ, వాన, చలి, అన్నీ సహజ స్వరూపాన్నికోల్పోయి విపరీతపరిణామాలు చూపిస్తున్నాయి. ప్రకృతివైపరీత్యాలు సంభవిస్తున్నాయి. కాలాలు, రుతువులు అన్నీ గతులు మార్చుకుంటూ మన గతిని, ప్రగతిని మార్చేస్తున్నాయి. ఒకరకంగా మాడ్చేస్తున్నాయి. పచ్చని చెట్టు, అనువైనవాతావరణం కరువై మేఘాలు నీరై వర్షించడం మానేసి నిప్పు మెరుపులతో పిడుగుల విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఉప్పెనలై ఊళ్లను ముంచేస్తున్నాయి. ప్రకృతి సమతుల్యాన్ని ప్రశాంతంగా కాపాడేనిశ్చల, నిర్మల సముద్రాలు సైతం అనేక జీవనదుల ద్వారా చేరిన అణు విధ్వంసపు ఆనవాళ్లను, సర్వమానవాళి విసర్జనల వ్యర్థాల వికృతాన్ని మురుగు కాలుష్యాన్ని చివరకు కాటికి చేరే కళేబరాలను సైతం ఉస్సూరంటూ మోస్తూ ఉప్పెనలుసృష్టిస్తూ ఊళ్లకుఊళ్లు నేలమట్టం చేస్తున్నాయి. ఈ విధ్వంసాలలో పశుపక్ష్యాదులు, అనేక జీవరాశులు కూడాప్రాణాలు కోల్పోతున్నాయి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### పేదలకు అవకాశం ఇవ్వాలి

నీతి నిజాయితీ సేవాగుణం గల పేదవారికే తెలంగాణ శాసన సభ ఎన్నికలలో పోటీచేసేందుకు అవకాశం కల్పించాలి. వీలయితే ఇలాంటి గుణాలున్న వారినే ముఖ్యమంత్రిని చేయాలి. ఇలాంటి వారు అధికార పదవుల్లో ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది. అన్ని వర్గాల వారు ప్రయోజనం పొందుతారు. అందరికి అవకాశాలు కల్పించే కాంగ్రెస్ పార్టీ గతంలో కూలిపని చేసుకుని బతికిన నిరుపేదను సిఎం సీట్లో కూర్చోబెట్టింది. అన్నిపార్టీల వారు దీన్నిఆదర్శంగా తీసుకోవాలి. కులం, మతం, ధనం వంటి వాటికి కాకుండా నీతి, నిజాయితీ సేవాగుణం గల వారికి ప్రాధాన్యతనివ్వాలి.

-ఎన్.రామకృష్ణ,నల్గొండజిల్లా

### చట్టాల్లో మార్పులు తేవాలి

**ప్రజాజీవితంలో** ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని, వారు మాట్లాడే విధానం వారు ప్రాతినిధ్యం వహించే ప్రజలపైనా ప్రభావం చూపుతుందన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలు నేటి రాజకీయ నాయకులకు సరిగ్గా వర్తిస్తాయి. ఈ మధ్యకాలంలో నేతలుఇష్టారాజ్యంగా మాట్లాడడం, అభ్యంతరకరమైన పదజాలంతో మాటల తూటాలు పేల్చడం సర్వసాధారణమైపోయింది. ఇటువంటి పదజాలాన్ని వాడేవారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు మార్చాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యావిధానంలో మార్పులు అవసరం

**కత్తులు దూసే విద్య వ్యాపారంలో బలవుతున్న బాలల జీవితానికి రక్షణ కల్పించాలి. విద్యార్థులకు విరామ సమయం, ఆటలాడుకునే హక్కు, తగిన సౌకర్యాలు విద్యాసంస్థలు కల్పించాలి. విద్యావేత్తలు సూచించిన విధంగా ఏ తరగతి సిలబస్ ఆ తరగతిలో మాత్రమే బోధించేలా చర్యలు తీసుకోవాలి.భావిభారత పౌరులకు నాణ్య మైన జీవనానికి గ్యారెంటీ ఇస్తూ పనిహక్కును అంటే ఉద్యోగ గ్యారెంటీని కల్పించి ఆపేరుతో జరుగుతున్న వ్యాపారాన్ని అరికట్టాలి. అప్పుడు మాత్రమే అత్యంత ఆనందదాయకమైన దేశాలసరసన మనదేశం చేరుతుంది. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన ఆనంద దాయక దేశాల జాబితాలో మనదేశం అన్నింటికన్నా చివరిన 136 దేశాలలో 126 వస్థానంలో ఉంది అంటే ఈ దేశంలోనే ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారో అర్థంచేసుకోవచ్చు.**

జి.వెంకటేశ్వరరావు

విద్య అనేది ఒక సామాజిక వస్తువు. ఇది సరుకు కాదు. దీనిని మార్కెట్లో అమ్మడం, కొనడం చేయకూడదు. ప్రైవేటీకరణ అనేది విద్యా హక్కును కుదిస్తుంది అంటారు నెల్సన్ మండేలా. 1990లో నూతన ఆర్థిక సంస్కరణల ప్రారంభమైన తర్వాత ప్రభుత్వాలు అన్నిరంగాలతోపాటు విద్యను కూడా తమ పౌరులకు అందించవలసిన సామాజిక బాధ్యత నుండి తప్పుకొని మార్కెట్ శక్తుల చేతిలోకి పూర్తిగా అప్పగించే దిశగా ప్రయాణం ప్రారంభించి ఇప్పటికే మూడు దశాబ్దాలు దాటింది. భారతదేశంలో 1978లోప్రైవేట్ విద్యా సంస్థలలో 3.4 శాతం ఉన్న విద్యార్థులు 1993 నాటికి 9.2 శాతంగా, 2021-22 యుడిఐఎస్ఇ ప్రకారం 2022 నాటికి ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు 33శాతానికి పెరిగారు. ప్రైవేట్ పాఠశాలల సంఖ్య 2.3శాతం నుండి నేడు 23 శాతానికి చేరాయి. ఈ గణాంకాలు గత మూడు దశాబ్దాల కాలంలో దేశంలో పాఠశాలవిద్యలో 90ల తర్వాత పెరిగిన ప్రైవేటీకరణ వేగాన్ని తెలియచేస్తుంది. దాదాపు 8కోట్ల 83లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. 35 లక్షల 41వేల మంది ఉపాధ్యాయులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు. వీరు మొత్తం ఉపాధ్యాయుల్లో 38శాతం ఉన్నారు. యునెస్కో వారి జిఇఎమ్-2022 నివేదిక ప్రకారం 2014 నుండి స్థాపించిన 97వేల పాఠశాలలో 67వేల పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలున్నాయి యునెస్కో గణాంకాల ప్రకారం 187దేశాలలో పాఠశాల విద్యను ప్రైవేట్‌పరం చేసిన దేశాల్లో 15వస్థానంలో ఉంది అంటే భారత్‌లో పాఠశాల విద్య ఎంతవేగంగా మార్కెట్‌పరం అవుతుందో అర్థంచేసుకోవచ్చు. చైనాలో ప్రాథమిక పాఠశాలలో 8.9శాతం సెకండరీ పాఠశాలలో 14.4 శాతం విద్యార్థులు మాత్రమే ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్నారు. మన పొరుగునే ఉన్న శ్రీలంకలో సైతం ప్రాథమిక స్థాయిలో 3.2 శాతం మంది విద్యార్థులు మాత్రమే ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారని యునెస్కో గణాంకాలు తెలియచేస్తున్నాయి. భారతీయ సమాజంలో పిల్లలను చదివించుకోవాలని ఆకాంక్ష పెరగడం ఒక సానుకూలం అంశం. గతంలో లాగా పిల్లలకు నాలుగు అక్షరముక్కలు వస్తే చాలు అనుకునే దశ నుండి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఈ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను స్థాపించి నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వం విఫలం కావడం విద్యార్థులు ప్రైవేట్ బాట పట్టడానికి ఒకప్రధాన కారణం. యునెస్కో జిఇఎమ్-2022 ప్రకారం ప్రైవేట్‌కు వెళుతున్న విద్యార్థుల్లో 73శాతం తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందటంలేదని, ఇంగ్లీషు మీడియం విద్య కోసం 12శాతం మంది, 10.2 శాతం ప్రభుత్వ స్కూలు అందుబాటులో లేకపోవడం వలన, 4.7 శాతం ఇతర కారణాలు ప్రైవేట్ బాటపడుతున్నారని తెలియచేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో ప్రతియేడు పాఠశాలలకు ఒక పాఠశాలలో ఐదు తరగతుల వరకు ఒకే ఒక ఉపాధ్యాయుడు బోధిస్తున్నాడు. కానీ ప్రైవేట్ పాఠశాలల్లో 81.4శాతంపాఠశాలలు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఉండకూడదు అని అనేక నివేదికలు, ఎన్ఇపి వంటివి సూచించిన ప్రభుత్వాలు ఉపాధ్యాయులపై బోధనేతర పనులతో బోధనా సమయం హరించుకుపోతుంది. ఇది ప్రభుత్వ పాఠశాలలో విద్యానాణ్యతను తీవ్రంగా దెబ్బతీస్తుంది. అందువల్ల ప్రభుత్వ పాఠశాలలు సామాన్య ప్రజలను నమ్మకాన్ని కోల్పోతున్నాయి. ఐదు తరగతులకు ఒకే ఒక ఉపాధ్యాయునిచే బోధించడం అంటే విద్యాహక్కును నిరాకరించడమే అవుతుంది. కేంద్ర విద్యాశాఖ గణాంకాల ప్రకారం ఇప్పటికే దేశవ్యాప్తంగా 1:30 నిష్పత్తిలో 10లక్షల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి మొత్తం ఉపాధ్యాయులు 15.7 శాతం అంటే ప్రభుత్వ విద్యపై ప్రభుత్వాల ప్రేమ అర్థమవుతుంది. జాతీయ విద్యావిధానం 1986 కూడా ప్రాథమికస్థాయిలో మాతృ



భాషలో బోధన క్రీడలకు వ్యాయామానికి సముచితస్థానం లౌకికత మానవత విలువలు పెంపొందించడం, విద్యలో సమాన కారకాలు కల్పించడం వంటి లక్ష్యాలను నిర్దేశించింది. నూతన విద్యావిధానం కూడా దాదాపుగా అదేలక్ష్యాలను సూచించింది. దాదాపుగా దేశంలో సగంమంది పిల్లలు చదువుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వహణ, బోధనా విధానాలపై పర్యవేక్షణ లేకుండా భవిష్యత్తు భారతాన్ని నిర్మించలేరు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు సామర్థ్యాలు ఆశించిన మేర లేవనేది అసర్ నివేదిక, యునెస్కో జిఇఎమ్ రిపోర్టుల ద్వారా స్పష్టం అవుతుంది. రెండవ తరగతి స్థాయి పాఠ్యపుస్తకాన్ని చదవగలిగిన 3వ తరగతి విద్యార్థులు 20.5శాతం, ఐదో తరగతి విద్యార్థులు 42.8శాతం, ఎనిమిదో తరగతి విద్యార్థులు 69.2 శాతంమంది మాత్రమే ఉన్నారు. అంటే ఈ విద్యాసంస్థల్లో నాణ్యతను అర్థం చేసుకోవచ్చు. విద్యా ప్రైవేటీకరణ విద్యారంగంలో నూతన సవాళ్లను ఎదుర్కోవాల్సివస్తుంది. ప్రైవేటీకరణ విధానాలు పాఠశాలలో పెట్టుబడి పెట్టి నిర్వహించడం వరకే పరిమితం కావడం లేదు. విద్య ప్రాథమిక లక్ష్యాన్ని మరిచిపోయేలా నూతన లక్ష్యాలను, నిర్వహణ విధానాలను ప్రవేశపెడుతున్నాయి. ఇవి మార్కెట్ విలువలను పెంచే విధంగా విద్యను మార్చి విద్యలో మాధుర్యాన్ని కోల్పోయేలా చేస్తున్నాయి. విద్యాసంస్థల మధ్య లాభాల పోటీలో భాగంగా పాఠశాలల పనివేళలను పెంచడం, పాఠశాల స్థాయిలోనే పోటీ పరీక్షలకు సంసిద్ధులు చేసే పేరుతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతున్నాయి. దేశంలో సంఘటిత రంగంలోపనిచేస్తున్న వారు ఆరుశాతం మాత్రమే ప్రస్తుతం ప్రతి సంవత్సరం 24 మిలియన్ల మంది ఉద్యోగాల కోసం సిద్ధం అవుతున్నారు. కానీ వారిలో అరమిలియన్ మంది మాత్రమే సంఘటిత రంగంలో ఉద్యోగం పొందగలుగుతున్నారు. ఈ సంఘటిత రంగంలో ఉద్యోగం కోసం తల్లిదండ్రులు నాణ్యమైన విద్య అందుతుంది అనే ఉద్దేశ్యంతో కార్పొరేట్ విద్యాసంస్థలలో లక్షల రూపాయల ఫీజులను చెల్లించి వారి పిల్లలను చేరుస్తున్నారు. కానీ ఈ విద్యాసంస్థలు విద్యార్థుల మానవ మేధస్సుగా కాకుండా ఒక రోల్ నెంబర్‌లాగా చూడడం, ర్యాంకుల యంత్రాలుగా భావించడంతో విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడి గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థుల ఆత్మహత్యలను కూడా చూడవలసి వస్తుంది. ఎన్‌సిఆర్‌బి గణాంకాల ప్రకారం 18 సంవత్సరాలలోపు విద్యార్థులు ఆత్మహత్యలు 2021 నాటికి మొత్తం ఆత్మహత్యలలో ఎనిమిది శాతానికి చేరాయి. 2017 నాటి కంటే 70శాతం పెరిగాయి. ప్రైవేట్ రంగంలో విద్యాసంస్థలను నియంత్రించడానికి ప్రతిరాష్ట్రంలో వేర్వేరు నిబంధనలున్నాయి. మన రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల నియంత్రణకు 1993 జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చారు. దాని ప్రకారం పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ నిష్పత్తి 1:20, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో 1:40 మించకుండా ఉండాలి. కానీ అనేక అధిక శాతం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యలో 1:30 ఇతర సెక్షన్‌లలో 1:60 అని వేదికలుతెలియచేస్తున్నాయి. 3.75 లక్షల కోట్ల డాలర్ల జిడిపితో ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం 2025 నాటికి చేరిప్రపంచంలో ఐదు ట్రిలియన్ల డాలర్లతో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆవిర్భవించబోతుందని ప్రధాని ఘనంగా చెప్పుకుంటున్న దేశంలో భావిభారత పౌరుల విద్యకోసం మూడు శాతంలోపు మాత్రమే ఖర్చు పెడుతూ విద్యను అందించవలసిన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ చేతుల్లో పెట్టడం దేశభక్తి అవుతుందా? విద్యార్థులకు అసమాన అవకాశాలను కల్పించే ఈ విద్యావ్యవస్థను మార్చి కొఠారి కమిషన్ సూచించిన విధంగా కామన్ స్కూల్ విధానాన్ని అమలుచేయాలి. కత్తులు దూసే విద్య వ్యాపారంలో బలవుతున్న బాలల జీవితానికి రక్షణ కల్పించాలి. విద్యార్థులకు విరామ సమయం, ఆటలాడుకునే హక్కు, తగిన సౌకర్యాలు విద్యాసంస్థలు కల్పించాలి. విద్యావేత్తలు సూచించిన విధంగా ఏ తరగతి సిలబస్ ఆ తరగతిలో మాత్రమే బోధించేలా చర్యలు తీసుకోవాలి. భావిభారత పౌరులకు నాణ్యమైన జీవనానికి గ్యారెంటీ ఇస్తూ పనిహక్కును అంటే ఉద్యోగ గ్యారెంటీని కల్పించి ఆపేరుతో జరుగుతున్న వ్యాపారాన్ని అరికట్టాలి. అప్పుడు మాత్రమే అత్యంత ఆనందదాయకమైన దేశాలసరసన మనదేశం చేరుతుంది. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన ఆనంద దాయక దేశాల జాబితాలో మనదేశం అన్నింటికన్నా చివరిన 136 దేశాలలో 126 వస్థానంలో ఉంది అంటే ఈ దేశంలోనే ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ●

# వ్యసనాలకు బానిసవుతున్న యువత

బుగ్గన మధుసూదనరెడ్డి

అతి చిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలు అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణాజ్ఞానం కోల్పోయి చెడు స్నేహాల బారినపడి ఇటు ధూమపానం, అటు మద్యపానం చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు, జననీజనకులకు పుట్టెడు దు:ఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటి యువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళన, ఆవేదన కలిగించే విషయం. కాయకష్టం చేస్తూ తాము తిని తినగానక తమ పిల్లల ఉన్నత, ఉజ్వల భవిష్యత్తు కోసం వారికి చక్కటి విద్యాబుద్ధులు చెప్పించడం కోసం పైసా పైసా కూడబెట్టి వారి చేతికి అందిస్తే వారు ఆ పైసలతో సినిమా, షికార్లు అంటూ ఎడాపెడా ఖర్చు చేస్తూ వారి విద్యాభ్యాసాన్ని అటకెక్కించడం ఏమేరకు భావ్యమో ఒకసారి యువత విచక్షణాజ్ఞానంతో ఆలోచించాలి. అలాకాకుండా చదువు మీద ఏమాత్రం ధ్యాస పెట్టకుండా ఆడింది ఆటగా పాడింది పాటగా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూపోతే మాత్రం ఇటు మీ బంగారు భవిష్యత్తు, అటు మీ తల్లిదండ్రులు వారి మీద పెట్టుకున్న కోటి ఆశలు ఆడియాశలుగా మారి బూడిదలో పోసిన పన్నీరులా మిగిలిపోవడం తథ్యం. ఏది



ఏమైనా మద్యపానం, ధూమపానం అనే ఈ అత్యంత ప్రమాదకరమైన విషసర్పాల వంటి దురలవాట్లు యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక శనిలా పట్టిన చీడపురుగులు, రాబందుల్లా, పిశాచుల్లా పీక్కుతినే అతి క్రూరమైన స్వభావం వీటి సొంతం. అలాగే పొరపాటున, దురదృష్టవశాత్తు ఈ రెండు శాపగ్రస్తం, కుదిబండ వంటి వీటికి లొంగిపోతే యువత తమతోపాటు ఈ ఆరోగ్యకరమైన సమాజాన్ని సైతం భ్రష్టుపట్టించిన వారవుతారు. వీటి బారిన పడినవారు తమ జీవితంలో కోలుకోలేని దెబ్బతింటారు. కాబట్టి ఇప్పటికైనా నిద్రాణావస్థలో ఉన్న యువత అతి తొందరగా మేల్కొని, ఒళ్లుదగ్గర పెట్టుకొని కాస్తంత బాధ్యతతో మెలుగుతూ ఈ రెండు భయంకరమైన విష సర్పాల, క్రూర మృగాల వంటి ధూమపానం, మద్యపానం వంటి వాటికి ఆమడదూరంలో ఉండాలి. వీటికి దూరంగా ఉంటూ తమ విలువైన కెరీర్‌ను అభివృద్ధి చేసుకుంటే మాత్రం నేటి యువత అటు తమ జీవితాలను చక్కబెట్టుకోవడంతోపాటు ఇటు మున్ముందు ఈ దేశాన్ని, వారి తల్లిదండ్రులను సైతం ఉద్ధరించిన వారవుతారు. తోటి వారిని కూడా ఈ అలవాట్లకు దూరంగా ఉంచేలా ప్రయత్నించాలి. తోటి స్నేహితులు ఇలాంటి అలవాట్లకు గురి అయితే వాటి నుండి దూరంగా ఉంచేలా వారిని ప్రోత్సహించాలి. వారి ఉజ్వల భవిష్యత్ అత్యంత తేజోవంతంగా ఒక వెలుగు వెలుగుతుంది. అందుకు ఈ సభ్యసమాజం యావత్తు తీవ్ర కృషి సల్పాలి. ●

# కార్మిక చట్టంలో సవరణలు చేపట్టాలి

వి.యస్.బోస్

స్వాతంత్ర్యానికి ముందు వలస పాలనలో కనీస వేతనాలు, సమగ్ర చట్టంలేక యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా కార్మికుల శ్రమను దోచుకునేవారు. అనేక పోరాటాల తర్వాత భారత ప్రభుత్వం 1948లో కనీస వేతనాల చట్టాన్ని తెచ్చింది. ఈ చట్టం ఉద్దేశం చట్టంలో నిర్దేశించిన వేతనాల కన్నా తక్కువ చెల్లించడం నేరం. యాజమాన్యాలు చెల్లించగల శక్తిని బట్టి ఎక్కువ వేతనం చెల్లించితే ఎలాంటి అభ్యంతరం ఉండదు. ఈ చట్టం లక్ష్యం చాలాస్పష్టంగా ఉంది. ప్రతి కార్మికుడు తన కుటుంబ జీవనానికి అయ్యే ఖర్చులు, పిల్లల చదువులు, వైద్యం, వినోదం, పెళ్లిళ్లు, వృద్ధాప్య అవసరాలకు కావల్సిన డబ్బులు కార్మికుడికి వేతనం ద్వారా యాజమాన్యాలు చెల్లించాలి. అందువలన ఉత్తమ జీవన ప్రమాణాలు కల్పించగలిగిన ఉపాధి కలుగచేయడం ప్రభుత్వానికి రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాలలో ఒకటి. అదేరకంగా యాజమాన్యాలు కార్మికులను తమ ప్రయోజనాల కొరకు శ్రమ దోపిడీ చేయకుండా నిరోధించడం ప్రభుత్వ బాధ్యత అని కూడా రాజ్యాంగం ప్రకటించింది. అందుకే కార్మికులకు సాంఘికన్యాయం కల్పించడానికి ఈ చట్టం తీసుకురావడం జరిగింది. ఈచట్టం అమలు కొరకు లేబర్ అధికారులను నియమించడం కూడా చట్టంలో చెప్పడం జరిగింది. కానీ కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం 29 కార్మిక చట్టాలతోపాటు కనీస వేతనాలచట్టాన్ని కూడా సమూలంగా ఎత్తివేసి వేతనాల పర్యవేక్షకులుగా ఉన్నలేబర్ అధికారులను తీసివేసింది. ప్రధాని చేసిన చట్టాలు ఇంకా మన రాష్ట్రంతోపాటుఅనేక రాష్ట్రాల్లో అమలు కాలేదు. ఒకవేళ ఈ చట్టాలు అమల్లోకి వస్తే వలస పాలనలో కార్మికులు అనుభవించిన బానిస వ్యవస్థను తలపించే కష్టాలను కార్మికులు చవిచూడవలసి వస్తుంది. గతంలో మూడు సంవత్సరాలకొకసారి కనీసవేతనాలు సవరించాలనే నిబంధన ఉన్నప్పటికీ దానిని ఐదు సంవత్సరాలకు పెంచారు. ఈ చట్ట ప్రకారం మన రాష్ట్రంలో గుర్తించబడ్డ 72 షెడ్యూల్ ఇండస్ట్రీలకు మాత్రమే కనీస వేతనాలు వర్తిస్తాయి. షెడ్యూల్‌లో లేని అనేక కొత్త పరిశ్రమలు, కార్ఖానాలు వచ్చినప్పటికీ అందులో పనిచేసే కార్మికులకు ఎలాంటి వేతనభద్రత లేదు. వారి పరిస్థితి దయనీయం. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి70 సంవత్సరాలు దాటినా కార్మికులకు డిఏతో కూడిన వేతనాలు చాలాచోట్ల లేవు. మన రాష్ట్రంలో కనీస వేతనాల పెంపుదలకు ఐదు సంవత్సరాల కాల పరిమితి పెట్టినా అమల్లో 12 సంవత్సరాలు దాటినప్పటికీ కనీస వేతనాల చట్టాల్లో ఎలాంటి మార్పులేదు. కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా 14 సంవత్సరాలకు తెలంగాణ ప్రభుత్వం ఐదు పరిశ్రమలకు సంబంధించి కనీసవేతనాలు సవరించింది. కానీ కొంత మంది పారిశ్రామికవేత్తలు అభ్యంతరాలు మూలంగా గజిట్‌లో ముద్రించి అమలు చేయకుండా నిలిపివేసింది. కనీస వేతన రంగంలో ఉన్న లక్షలమంది కార్మికులను ప్రభుత్వం లెక్కచేయకుండా పిడికెడు మంది పారిశ్రామికవేత్తల మాటలకు విలువ ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం శ్రమదోపిడీదారుల పక్షాన నిలబడింది అనేది స్పష్టమైంది. 5జిఒలకు ఈ గతి పడితే 72 షెడ్యూల్ ఇండస్ట్రీలో మిగిలిన వాటి పరిస్థితి అందులో పనిచేస్తున్న కార్మికుల గతి ఏమిటనేది కార్మిక వర్గం అర్థం చేసుకోవాలి. ఈ మొత్తం అస్తవ్యస్త వ్యవహారానికి ప్రభుత్వానిది బాధ్యతా కాదా? ఈ 14 సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేలు, ఎంపిలు మంత్రులు ఎన్నిసార్లు వేతనాలు పెంచుకున్నారో ఎంత పెంచుకున్నారో పరిశీలిస్తే వారి నైతికతను కార్మికులు ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. నిర్దిష్టమైన కనీస వేతనాలు లేక బాధపడుతుంటే ప్రభుత్వాలు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ స్కీం వర్కర్లు, పార్ట్‌టైం వర్కర్ లాంటి అనేక విధానాలు ప్రవేశపెట్టి కార్మికులకు భద్రతలేని ఉద్యోగం, తక్కువ వేతనాలు పొందే వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఇలాంటి కార్మికులు మన రాష్ట్రంలో సుమారు 2.5 లక్షల మంది దేశంలో కోట్లాది మంది ఒక అంచనా ప్రకారం ఉన్నారని తెలుస్తున్నది. 1970 కాంట్రాక్టు చట్టం ప్రకారం కూడా పర్మినెంట్ లక్షణాలు కలిగిన ఉద్యోగాల్లో కాంట్రాక్టు ఇతర పేర్లతో కార్మికులను నియమించడం నిషేధించబడింది. ఈ చట్టప్రకారం ఒక కార్మికుడు 240 రోజులు కాంట్రాక్టు విధానంలో పనిచేస్తే కచ్చితంగా పర్మినెంట్ చేయాలని చట్టం చెపుతుంది. కాంట్రాక్ట్ చట్టంలోని ఈ నిబంధనలు ఎక్కడా అమలు జరగడం లేదు. కార్మికులకు కనీస వేతనాలు సవరించకుండా, కాంట్రాక్టు విధానాన్ని విచ్చలవిడిగా అమలు చేస్తూ ప్రభుత్వాలురాజ్యాంగ స్ఫూర్తిని మంటకలిపి శ్రమదోపిడీకి పచ్చజెండా ఊపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన 10వ పేకమిషన్ సిఫార్సుల ప్రకారం కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 19వేలు కనీస వేతనం చెల్లించాలని, ప్రతి సంవత్సరం 10శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని, మూడు సంవత్సరాల తర్వాత పై గ్రేడ్‌కు ప్రమోషన్ ఇవ్వాలని సిఫార్సు చేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ కార్మికులకు పే కమిషన్ సిఫార్సులు అమలు చేసి కాంట్రాక్టు కార్మికులకు మొండిచేయి చూపించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను ఉపేక్షిస్తూ 2016లో సుప్రీంకోర్టు చెప్పినట్లు 1976చట్టం ప్రకారం సమానపనికి సమాన వేతనం చెల్లించకుండా కమిటీలు ఇచ్చినటువంటి సిఫార్సులు అమలు చేయకుండా న్యాయబద్ధమైన కనీస వేతనాలు పెంచకుండా కార్మికుల శ్రమను విశృంఖలంగా ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకుంటూ అటు పారిశ్రామికవేత్తలు దోచుకోవడానికి అవకాశాలు సృష్టించారు. దోచుకోవడానికి కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ లాంటి విధానాలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టివాటి అమలు కొరకు కార్మికులను నియమించుకున్నారు. వారికిపెట్టిన పేరు స్కీం వర్కర్లు. వారికి చెల్లించే వేతనం పేరు గౌరవ వేతనం. ఇది ప్రస్తుత కాలంలో ప్రజాప్రతినిధులు లక్షల జీతాలు తీసుకుంటూ వీరికి వేలల్లో జీతాలు చెల్లించడం హాస్యాస్పదం, అమానుషం. వీరందరు న్యాయమైన వేతనాల కోసం, పర్మినెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తూ రిటైర్మెంట్ దశకు చేరుకుంటున్నారు. రిటైర్మెంట్ అయిన స్కీం వర్కర్లకు1972 గ్రాట్యుటీ చట్టం ప్రకారం ఎలాంటి గ్రాట్యుటీ, పెన్షన్ లేకుండా ఉట్టి చేతులతో కన్నీళ్లతో ఇంటికి చేరవల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో ప్రజాసేవ చేస్తామని ముందుకు వచ్చిన రాజకీయ నాయకులు అప్పలంగా పెన్షన్ పొందుతున్నారు. ప్రజాసేవ పేరుతో రాజకీయాలు చేస్తున్న వారికి జీవనం కోసం స్కీం వర్కర్‌గా పనిచేస్తున్న వారికి ఉన్న వ్యత్యాసం పరిశీలిస్తే ఏ మానవ సమాజంలోనూ ఇలాంటి పరిస్థితులు ఉండవనేది వాస్తవం. ఇలాంటి పరిస్థితులకు కారణమైన రాజకీయ వ్యవస్థను చూస్తుంటే ఇది ప్రజాస్వామ్యమా లేక రాచరికమా అనే అనుమానం ప్రజలకు కలుగకమానదు. ఎన్నికల సమయంలో కాంట్రాక్టు విధానం రద్దు చేస్తామన్న ప్రభుత్వాలు రద్దు చేయకపోగా కొత్త నియామకాలు కూడా కాంట్రాక్టు పద్ధతిలో నియమించడం దురదృష్టకరం. నైపుణ్యం లేని కార్మికుల నుండి అతి నైపుణ్యం కలిగిన కార్మికుని వరకు ఇంజినీర్, డాక్టర్, టీచర్, ప్రొఫెసర్ అనే తేడా లేకుండా విద్య, వైద్యం, సేవా, ఉత్పత్తి లాంటి అన్ని రంగాలు అన్ని చోట్ల కాంట్రాక్టు విధానం దర్శనమిస్తూ తనవికృత రూపాన్ని ప్రదర్శిస్తూ సభ్య సమాజాన్ని ప్రశ్నిస్తున్నాయి. కార్మికులు ఎన్ని పోరాటాలు చేసినా వేతనాల్లో న్యాయమైన పెంపుదల పొందడం లేదు. వారు సృష్టించిన సమాజ సంపదలో సరైన వాటా పొందలేకపోతున్నారు. ప్రభుత్వాలు దోపిడీ విధానాలను విడనాడి సంక్షేమ విధానాలను అమలు చేయాలి. లేకపోతే ప్రభుత్వాలను మార్చవల్సిన సమయం ఆసన్నమైందని అర్థం చేసుకోవాలి. ●

29-09Pg5:Layout 1 1/1/02 5:59 AM Page 1



# తొలిప్రధాని నెహ్రూ కాదు నేతాజీ!



## కర్ణాటక ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

**బెంగళూరు, సెప్టెంబరు 28:** కర్ణాటక బిజెపి ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ తన వ్యాఖ్యలతో సంచలనం సృష్టించారు. భారత దేశ తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కాదని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ప్రకటించారు. కర్ణాటకలోనిర్వహించిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ మనదేశానికి నెహ్రూ తొలిప్రధాని కాదని, సుభాష్‌చంద్రబోస్‌ప్రథమ ప్రధాని అని చెపుతూ నేతాజీ బ్రిటిష్ వారికి భయం రుచిచూపించడంవల్లనే వాళ్లు దేశాన్ని విడిచి వెళ్లిపోయారన్నారు. భారతీయులు చేసే నిఆరాహార దీక్షలవల్ల లేదా సత్యం, ధర్మం అంటూ ఒక చెంపపై దెబ్బకోఒడితే మరో చెంప చూపించడంవల్ల కానీ స్వాతంత్ర్యం రాలేదన్నారు. నేతాజీ వంటినాయకులు బ్రిటిషర్లను భయపెట్టడం వల్లనే స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ అంశాన్ని అంబేద్కర్‌కూడా తాను రాసిన ఒక పుస్తకంలో ప్రస్తావించారన్నారు. రరెండోప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాతబ్రిటిష్ వాళ్లు భారత్‌ను వదిలి వెళ్లారని దేశంలోని కొన్ని ప్రాంతాలకు స్వాతంత్ర్యం ప్రకటించినట్లు చెప్పారన్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలకు స్వాతంత్ర్యం ప్రకటించినా అన్ని ప్రాంతాలవారికి సొంతకరెన్సీ, జెండా జాతీయ గీతం కూడా ఏర్పాటుచేసుకుఎన్నారని,అప్పటికి దేశప్రధాని ఆజాద్‌హింద్‌ఫౌజ్‌ను నడిపిస్తున్న నేతాజీ అని అన్నారు. అందుకే మన తొలిప్రధాని నెహ్రూ కాదని, నేతాజీ అని ఆయన ప్రకటించి మరో కొత్త వివాదాన్ని తెరపైకి తెచ్చాము.

# వృద్ధ భారత్‌గా మారుతున్న యువభారత్



## ఐక్యరాజ్యసమితి జనాభా నిధి వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ప్రస్తుతంప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న దేశంగా భారత్ రికార్డుల్లో ఉంది. యువభారతంగా ఉన్న మనదేశం ఈ శతాబ్దంచ ఇవరినాటికివృద్ధులతో నిండిపోతుందని తాజాగా ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో వృద్ధుల జనాభా 10శాతం ఉండగా అది 2099 నాటికి 36శాతానికి చేరుతుందని అంచనావేసింది. ఈక్రమంలోనే ఒకప్పుడు అత్యధిక యువజనాభా ఉన్న చైనా ప్రస్తుతం వృద్ధులతో నిండిపోయింది. భవిష్యత్‌లో భారత్‌లోకూడా అదేపరిస్థితి తలెత్తుతుందనిఐక్యరాజ్యసమితి జనాభా నిధి యుఎన్‌ఎఫ్‌పిఎ తాజాగా నివేదికవిడుదలచేసింది. యువశక్తి ఎక్కువ ఉన్నపుడు ఏదేశం అయిన అభివృద్ధిలో దూసుకుపోతుందని, అదేయువత కొన్నేళ్లుగడిచిన తర్వాత వృద్ధులుగా మారితే వారు దేశానికి భారంగా మారతారని నిపుణులు చెపుతున్నారు. ప్రస్తుతం అత్యధికవృద్ధులు కలిగి ఉన్న చైనాఅదే సమస్యతో బాధపడుతోంది. ఈక్రమంలోనే ప్రస్తుతం భారత్‌లో వయోధికుల సంఖ్య పెరగడం ప్రారంభం అయింది. ఐక్యరాజ్యసమితి జనాభా నిధియ ఉఎన్‌ఎఫ్‌పిఎ విడుదలచేసిన నివేదికప్రకారం 2021లో 60 ఏళ్లుపైబడిన వృద్ధులు భారత్‌లో 10.1శాంగా ఉన్నారు. అయితే ఈసంఖ్య 2036 నాటికి 15 శాతా నికి చేరు తుంది. 2050లో అయితే ఏకంగా 20.8శాతానికి ఎగబాకుతుందని సమితి నివేదిక అంచనావేసింది. ఇక ఈశతాబ్దం చివరినాటికఅ ంటే 2099 వరకూ ఇది దాదాపుగా దేశంలో ఉన్న జనాభాలో 36శాతానికి చేరుతుందని అంచనావేసింది. 2010 ఏడాదినుంచి 15ఏళ్ల అంతకంటే తక్కువ వయసున్న పిల్లలసంఖ్య క్రమంగా తగ్గింది. వయోధికులు పెరగడం ఆరంభం అయిందని తెలిపింది. ప్రస్తుతం భారత్ వృద్ధా ప్యంవైపు వెళుతోందని చెప్పడానికిఈ గణాంకాలే నిదర్శనమని సమితి నివేదికలో ప్రస్తావించింది.2050 నాటికి వయోధికుల సంఖ్య చిన్నపిల్లల సంఖ్యను దాటేస్తుందని అంచనా.

ఈప్రకారం 2046 నాటికి భారత్‌లో 14 ఏళ్లలోపు ఉన్న పిల్ల ల సంఖ్యకంటే వృద్ధుల జనాబా ఎక్కువగా ఉంటున్నదని వెల్లడించింది. దీనితోప్రస్తుతంయువభారత్‌గా ఉన్న దేశం కాస్తావృద్ధభారత్‌గా మారుతుందనియుఎన్‌ఎఫ్‌పిఎ తన నివేదికలో క్రోడీకరించింది. దక్షిణభారత్‌లోని అన్ని రాష్ట్రాలతోపాటు ఉత్తరభారతంలోని హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్‌లలో 2021 జాతీయసగటు కంటే ఆయా రాష్ట్రాల్లో వృద్ధుల సంఖ్య ఎక్కువ ఉందని తెలిపింది. ఈ సంఖ్య 2036నాటికి మరింత ఎక్కువవవుతుందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి అంచనాలు చెపుతున్నాయి. ఇక దేశంలో సంతాన సాఫ్యలరేటు ఎక్కువ ఉన్న బీహార్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో 2021 నుంచి 2036 మధ్య వృద్ధుల జనాభా శాతం జాతీయ సగటుకంటే తక్కువ ఉంటుందని తెలిపింది. 1961 నుంచి ప్రతి పదేళ్లకు వృద్ధు సంఖ్య సాధారణం నుంచి అధికంగా పెరుగుతోందని వెల్లడించింది. 2001 సంవత్సరానికి ముందు ఈ పెరుగుదల నెమ్మదించినా వచ్చే కొన్ని దశాబ్దాల్లో మరింతపెరుగుతుందని తెలిపింది. 2021 జనాభా అంచనాలప్రకారం దేశంలోప్రతి 100 మందిలో 39 మంది వృద్ధులున్నారని తెలిపింది. దక్షిణాది, పశ్చిమభారత ప్రాంతాలతో పోలిస్తే మధ్య, ఈశాన్య భారత ప్రాంతాల్లో యువత ఎక్కువగా ఉన్నారని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి వివరించింది.

# మేం చేసిన ఘోర తప్పిదం క్షమించండి: కెనడా ప్రధాని ట్రూడో

**టొరంటో, సెప్టెంబరు 28:** ఓ వైపు ఖలిస్థానీ' అంశంలో భారత్‌తో వివాదం జరుగుతున్న వేళ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడోకి నాజీ' అంశం తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. అది ఇప్పటికే తన ప్రభుత్వంలో స్పీకర్ రాజీనామాకు దారితీసింది. ఈ పరిస్థితుల్లో తాజాగా ట్రూడో బహిరంగ క్షమాపణ చెప్పాల్సి వచ్చింది. అలాగే ఉక్రెయిన్ ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పేందుకు ఇప్పటికే దౌత్యమార్గాల్లో చర్చలు జరిపారు. రష్యాతో యుద్ధం మొదలైన తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల కెనడాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గత శుక్రవారం పార్లమెంట్‌కు వచ్చారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ ఆంటోనీ రోటా ఉక్రెయిన్ నుంచి వలస వచ్చిన రెండో ప్రపంచ యుద్ధం మాజీ సైనికుడైన 98 యేళ్ల యారోస్లోవ్ హంకాను ఆహ్వానించారు. పార్లమెంట్‌లో జెలెన్‌స్కీ ప్రసంగం అనంతరం స్పీకర్ రోటా స్వయంగా అతడిని పరిచయం చేస్తూ, రెండో ప్రపంచ యుద్ధంలో రష్యా నుంచి ఉక్రెయిన్‌కు స్వేచ్ఛను అందించడానికి పోరాడిన యోధుడిగా కీర్తించారు. దీంతో అక్కడే ఉన్న ప్రధాని జస్టిస్ ట్రూడో, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సహా అందరూ చప్పట్లు కొడుతూ లేచి నిలబడ్డారు. పార్లమెంట్ గౌరవించిన హంకా రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ పక్షాన పోరాడిన '14వ వాఫన్ గ్రెనేడియర్ డివిజన్'కు చెందిన వ్యక్తి అని ఆ తర్వాత తేలింది. దాంతో ఈ ఘటనపై ట్రూడో ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. దాంతో మంగళవారం స్పీకర్ రోటా పదవికి రాజీనామా చేశారు. అయినా ఈ వివాదం చల్లారకపోవడంతో ట్రూడో తాజాగా బహిరంగ క్షమాపణలు చెప్పారు.' శుక్రవారం జరిగిన ఘటనకు ఈ సభ తరపున బేషరతుగా క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను. ఈ విషయంలో ఇప్పటికే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, ఆ దేశ ప్రతినిధి బృందాన్ని దౌత్యమార్గాల ద్వారా సంప్రదించాం. ఆ రోజున పార్లమెంట్‌కు వచ్చిన వ్యక్తిని గుర్తించడంలో ఘోర తప్పిదం జరిగింది. నాజీ పాలనలో తీవ్రంగా నష్టపోయిన వారి చేతు



జ్ఞాపకాలను విస్మరించినట్లయింది' అని ట్రూడో విచారం వ్యక్తంచేశారు. కెనడా పార్లమెంట్‌లో నాజీ సైనికుడికి జరిగిన సత్కారాన్ని రష్యా తీవ్రంగా నిరసించింది. 'ఉక్రెయిన్ లక్ష్యాన్ని తప్పుదారి పటినంచేందుకు రష్యా ఈ తప్పిదాన్ని రాజకీయం చేస్తోంది. ఇది నాకు ఇబ్బందిగా ఉంది' అని ట్రూడో ఇప్పటికే ఓ సారి విలేకర్ల వద్ద వాపోయిన విషయం విదితమే.

# మిమ్మల్ని ఇక నుంచి 'డొనాల్డ్ డక్' అంటారు

## ట్రంప్‌పై తోటి నేతల విమర్శలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 28:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం రెండోవిడత ప్రాథమిక బహిరంగ చర్చ జరిగింది. వలసలు, చైనా, అమెరికా ఆర్థిక వ్యవస్థ గురించి అభ్యర్థులు వాడివేడిగా చర్చించారు. ఏడుగురు అభ్యర్థులు తమ వాదనలను బలంగా వినిపించారు. ఈ సందర్భంగా వారు ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. రెండోసారి జరిగిన చర్చకు ఆయన గైర్హాజరు కావడాన్ని ఎత్తిచూపారు. ఈ సారి రిపబ్లికన్ పార్టీ తరపున పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం ఎనిమిది మంది పోటీ పడుతున్నారు. వారిలో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు వరుసలో దూసుకు పోతున్నారు. అయితే ఆయన



ఈ బహిరంగ చర్చలకు గైర్హాజరు కావడంపై న్యూజెర్సీ గవర్నర్ క్రిస్ క్రిస్టీ విమర్శలు చేశారు. ట్రంప్ తన గోల్ఫ్ క్లబ్స్ గోడల వెనుక దాక్కుంటున్నారు. మీరు ఈ చర్చా కార్యక్రమాలను పట్టించుకోవడంలేదు. తర్వాత మీకు ఏం జరుగుతుందో నేను చెప్పాను. మీరు ప్రతిసారి ఇలాగే చేస్తే మిమ్మల్ని ఇకముందు ఎవరూ డొనాల్డ్ ట్రంప్ అని పిలవరు. డొనాల్డ్ డక్ అని పిలుస్తాం అని విమర్శించారు.

ఇక ఈ చర్చ జరుగుతోన్న సమయంలో ట్రంప్ మిచిగాన్‌లో ఆటో ఇండస్ట్రీ కార్మికులను కలుసుకున్నారు. ఆయన ఈ రోజు ఈ వేదికపై ఉండాలి. కానీ ఆయన మిస్ అయ్యారు అంటూ మరో అభ్యర్థి ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిసాంటీస్ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ట్రంప్ పలు కేసుల్లో నేరాభి యోగాలు ఎదు ర్కొంటున్న సంగతి తెలిసిందే. అయినా సరే అభ్యర్థిత్వ రేసులో దూసుకు పోతున్నారు. తాను ఈ బహిరంగ చర్చలకు హాజు కానని ఇప్పటికే చెప్పేశారు.

# కోటాలో ఆగని ఆత్మహత్యలు 26కు చేరిన విద్యార్థుల మరణాలు

**జైపూర్, సెప్టెంబరు 28:** రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నామని చెప్తునప్పటికీ తాజాగా మరో మరణం వెలుగుచూసింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన విద్యార్థి కోటాలో సొంతంగానే నీట్ కోసం సిద్ధం అవుతున్నారని తెలిపారు. వివిధ ఎంట్రెన్స్ టెస్టులు, పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన కోటాలో పొరుగు రాష్ట్రం నుంచి ఏటా వేల మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఈ ఏడాది దాదాపు 2.5 లక్షల మంది అక్కడ శిక్షణ తీసుకుంటున్నట్లు అంచనా. ఈ క్రమంలోనే అక్కడ విద్యార్థులు ఆత్మహత్యలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది 15 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడగా, ఈ యేడాది ఆ సంఖ్య పెరుగుతూ వస్తోంది. తాజాగా యూపి విద్యార్థి మరణంతో ఆ సంఖ్య 26కు చేరింది. ఇదిలా ఉంటే ఈ బలవన్మరణాలను నిలువరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో రెండు నెలలపాటు కోటాలోని శిక్షణా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి టెస్టులు నిర్వహించకూడదని స్థానిక యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు సెప్టెంబరు, అక్టోబరులో విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఇంకోవైపు వసతి గృహాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భవనాల చుట్టూ ఇనుప వలలు, గదుల లోపల స్ప్రింగ్ కాయిల్ ఫ్యాన్లు అమర్చుతున్నారు. జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి వసతి గృహాల యజమానులు ఈ చర్యలు తీసుకొంటున్నారు. భవనాలపై అంతస్తు నుంచి దూకినా గాయ పడకుండా కింద ఆవరణల్లో వలలు కడుతున్నారు.




**వాషింగ్టన్, సెప్టెంబరు 28:** భారత్‌లో అమెరికా ఎంబసీ సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుత సంవత్సరంలో అన్నిరకాలు కలిపి మిలియన్ వీసాలను జారీ చేయాలన్న తమ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ ఏడాది ఇప్పటివరకు భారతీయులకు జారీ చేసిన వీసాల సంఖ్య 10 లక్షలు దాటింది. ఈ విషయాన్ని అమెరికా రాయబార కార్యాలయం తన అధికారిక సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.

# అమెరికా వీసాలు 10 లక్షలు.. భారత్‌లో యుఎస్ ఎంబసీ రికార్డ్

భారత్‌లో ఈ యేడాది వీసాల ప్రక్రియలో మేం పెట్టుకున్న మిలియన్ వీసాల జారీ లక్ష్యాన్ని దాటేశాం. అయితే ఇక్కడితో మేం ఆగిపోం. రాబోయే నెలల్లో మరింత వృద్ధి సాధిస్తాం. అమెరికాలో పర్యటించేందుకు మరింత మంది భారతీయులకు అవకాశం కల్పిస్తాం అని అమెరికా ఎంబసీ తమ పోస్ట్‌లో రాసుకొచ్చింది. దీనికి ఓ వీడియో కూడా జత చేసింది. ఆ వీడియోలో భారత్‌కు అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి మాట్లాడుతూ ఈ రికార్డుపై హర్షం వ్యక్తం చేశారు. మా ద్వైపాక్షిక సంబంధాల్లో ముఖ్యమైన దేశాల్లో భారత్ ఒకటి. ప్రపంచంలోనే అత్యంత కీలకమైన బంధం మాది. మా రెండు దేశాల మధ్య భాగస్వామ్యంమరింత బలోపేతమైంది. ఈ బంధాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు రాబోయే రోజుల్లో మరింత మంది భారతీయులకు రికార్డు స్థాయిలో వీసాలు అందచేస్తాం అని గార్సెట్టి తెలిపారు. 2022 ఏడాది మొత్తంలో జారీ చేసిన వీసాలను మించి ఈ యేడాది ఇప్పటికే వీసాలు జారీ అయ్యాయని యూఎస్ ఎంబసీ వెల్లడించింది. ఇక 2019 నాటితో పోలిస్తే ఇది 20 శాతం ఎక్కువ అని తెలిపింది. ప్రస్తుతం అమెరికా ప్రపంచవ్యాప్తంగా జారీ చేసిన వీసాల్లో 10 శాతం భారతీయులకే దక్కాయి. ఇక విద్యార్థి వీసాల్లో 20 శాతం హెచ్,ఎల్ కేటగిరీ ఉద్యోగ వీసాల్లో 65 శాతం భారతీయులకే జారీఅయ్యాయి.

# మణిపూర్‌లో మళ్లీ కల్లోలం

## పుల్వామా దర్యాప్తు ఐపిఎస్ అధికారికి పిలుపు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మరోసారి కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థుల హత్యతో ఆందోళనలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ ఎస్ఎస్పీ రాకేశ్ బల్వాల్‌ను తన సొంత కేడర్ అయిన మణిపూర్‌కు బదిలీ చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలో అల్లర్ల కట్టడి కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌కు చెందిన రాకేశ్ బల్వాల్ 2021 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. మణిపూర్ కేడర్‌లో ఐపిఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన, 2018లో ఎన్ఐఎలో ఎస్పీగా పదోన్నతి పొందారు. 2019లో పుల్వామాలో జరిగిన భీకర ఉగ్రదాడిలో 40మంది సీఆర్పీఎఫ్ జవాన్ల ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ ఘటనను దర్యాప్తు చేసిన ఎన్ఐఎ బృందంలో రాకేశ్ సభ్యుడిగా ఉన్నారు. ఆ తర్వాత 2021 డిసెంబరులో పదోన్నతిపై అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరం, కేంద్ర పాలిత ప్రాంతాలు కేడర్‌కు బదిలీ అయ్యారు. శ్రీనగర్ సీనియర్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా మణిపూర్‌లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయన తిరిగి సొంత కేడర్ పంపించాలని కేంద్ర హోంశాఖ నిర్ణయించింది. తాజాగా దీనిపై ఉత్తర్వులు వెలువడ్డాయి.

# భారీ అగ్నిప్రమాదం: 35 మందిని కాపాడిన స్థానికులు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** నగరంలోని ఒక భవనంలో మంటలు చెలరేగి భారీ అగ్నిప్రమాదం సంభవించడంతో స్థానికులు సాహసోతపేతంగా ముందు దిగి 35మందిని కాపాడారు. ఇరుకైన దారుల్లోవెళ్లడానికి అగ్నిమాపక యంత్రాలకు వీలుకాలేదు. స్థానికులు కాపాడిన వారిలో నాలుగేళ్లచిన్నారికూడా ఉంది. ఢిల్లీలోనిముఖర్జీనగర్‌లోనిమహిళల వసతిగృహంలో గురువారం మంటలు చెలరేగాయి. విద్యుత్‌మీటర్లు ఉన్న ప్రాంతంనుంచి ఆ మంటలు వచ్చాయి. అక్కడ పాత ఫర్నిచర్ ఇతర సామాన్లు ఉన్నాయని ఢిల్లీ మున్సిపల్‌కార్పొరేషన్‌ప్రకటించింది. అక్కడప్రారంభం అయిన మంటలు తర్వాతెగువ అంతస్తులకు దూసుకుపోయాయి. దీనిపై సమాచారం అందుకున్న ఫైరింఋన్లశాఖ 20 ఫైరింజన్లను పంపించింది. కానీ ట్రాఫిక్ అంతరాయాలవల్ల ఎనిమిది మాత్రమే అక్కడకు వచ్చాయి.పరిసిథతిని గమనించిన స్థానికులు తక్షణమే స్పందించారు. లోనల ఉన్నవారిని కాపాడేందుకు తమవంతు ప్రయత్నంచేసారు. ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఘటన దృశ్యాల్లో కొందరు వ్యక్తులు కలిసి లోపలివైపునుంచి తాళం వేసి ఉన్న భవనం గేట్లు తెరవడం కనిపించింది. అగ్నిమాపక సిబ్బందితోకలిసి వారుకూడా వసతిగృహంలోని మహిళలను కాపాడారు. మంటలు ఎగిసిపడుతున్నా భవనం అంతా దట్టంటమైన పొగ అలుముకున్నా వారు దేరిర్గగా ముందుకెళ్లారు. దాంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఈ ఘటననుంచి 35 మంది సురక్షితంగా బయటపడ్డారు. ముఖర్జీనగర్ ఢిల్లీయూనివర్సిటీకి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అక్కడ పేయింగ్ గెస్ట్ హాస్టల్స్, కోచింగ్‌సెంటర్లు పెద్ద సంఖ్యలో ఉంటాయి. ప్రస్తుతం వసతిగృహం నిర్వాహకులపై కేసునమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

# పంజాబ్‌లో మూడురోజులపాటు రైతుసంఘాల రైల్‌రోకో



**జలంధర్, సెప్టెంబరు 28:** పంజాబ్‌లోని వివిధ రైతు సంఘాల నాయకులు ఆధ్వర్యంలో తమ డిమాండ్ల పరిష్కారం కోసం వేరువేరుప్రాంతాల్లో రైల్ రోకో నిర్వహించారు. ఇటీవలి వరదల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, పంటలకు ఆహార ఉత్పత్తులకు కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని తమ డిమాండ్లలో కీలకమైనవిగాప్రకటించారు. అలాగే పంటనష్టం సంభవించినందుకు గాను రుణమాఫీని అమలుచేయాలని కోరారు. కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ఆధ్వర్యంలో వ ు నిర్వహించే రైల్‌రోకోను అమృత్‌సర్‌లో ప్రారంభించారు. కమిటీ ప్రతినిధి సర్వన్‌సింగ్ పాంధేర్ మాట్లాడుతూ పంజాబ్ రైతులపట్ల ఎవ్వరైనాసరే నిర్లక్ష్యం చూపిస్తే హర్యానుంచి కూడా రైతులు పంజాబ్‌రైతులతో కలిసి చేరి ఉద్యమిస్తారని, దేశవ్యాప్తంగా రైతులంతా సంఘటితం అవుతారని పేర్కొన్నారు. ఉత్తరభారతంలోని 18 యూనియన్లు ఈ ఆందోళనకు పిలుపునిచ్చాయి. హోంమంత్రి అమిత్‌షా అమృత్‌సర్‌కు వచ్చి ఎంఎస్‌పి గ్యారంటీకి చట్టభద్ధత కల్పిస్తామని, అయితే కమిటీ ఏర్పాటుచేయాల్సి ఉందని హామీ ఇచ్చారని, అయినా కూడా ఇప్పటికీ పూర్తికాలేదని పాంధేర్ వెల్లడించారు. అలాగే ఢిల్లీలో నిర్వహించిన రైతు అందోళనలపరంగా నమోదయిన కేసులను కూడా ఇప్పటివరకూ ఉపసంహారించలేదని ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రైతునేత పేర్కొన్నారు. అలాగే లఖింపూర్‌ఖేరి సంఘటనలో చనిపోయిన రైతు కుటుంబాలకు పరిహారం అందించాలని, ఇప్పటికీ హామీ నెరవేరలేదన్నారు. వరదల నష్టపరిహారం 50 వేలకోట్లు అందించాలని డిమాండ్‌చేసామని, డ్రోన్లద్వారా పంపిణీ అవుతున్న మాదకద్రవ్యాలరవాణాపై సరైన పర్యవేక్షణలేదని, సరిహద్దుల్లో మరింత నిఘా పెంచాలని వారు డిమాడ్‌చేసారు. తమ నిరసన మొత్తం కేంద్రంపైనేనని ఆయన పేర్కొన్నారు. తమ ఆందోళనకు హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్; రాజస్థాన్ రాష్ట్రాలనుంచి మద్దతు లభిస్తోందని అన్నారు. ఎంఎన్‌రేగా కింద 300 రోజులు పని కల్పించాలని తమ డిమాండ్లుగాపేర్కొంటున్నారు. తమ ఆందోళనలో భాగంగా మోగా, హోషియార్‌పూర్, గురుదాస్‌పూర్, బాటాలా రైల్వేస్టేషన్లలో రైల్‌రోకో నిర్వహించారు. జలంధర్‌జిల్లాలో కంటోన్మెంట్, తరన్‌తరన్ స్టేషన్లు, సంగ్రూర్, నభా స్టేషన్లలోను, ఫిరోజ్‌పూర్‌జిల్లాలోని బస్తీ ట్యాంక్‌వాలి, మల్లాన్‌వాలా, భటిండ ఆ జిల్లాలోని ఫిరోజ్‌పూర్, అమృత్ సర్‌లోని దేవాదాస్‌పురా స్టేషన్లలో రైల్‌రోకో నిర్వహించారు. ఆరు రాష్ట్రాలనుంచి 16 రైతు సంఘాలు ఈ నిరసనకు మద్దతు పలికాయి. పంజాబ్‌లో భగవంత్‌మాన్‌ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలను మానుకోవాలని, భారత్‌మాలా ప్రాజెక్టుకింద సేకరించిన భూములకు మార్కెట్ ధరలకు ఆరురెట్లు పరిహారం చెల్లించాలని, లఖింపూర్‌ఖేరి వాసులకు నష్టపరిహారం ఇవ్వాలని ధోషులను చట్టపరంగా శిక్షించాలని రైతు సంఘాలు తమ డిమాండ్లుగా పేర్కొంటున్నాయి.

# డ్రగ్స్ కేసులో కాంగ్రెస్ ఎమ్మెల్యే అరెస్ట్

**ఛండీగఢ్, సెప్టెంబరు 28:** కాంగ్రెస్ ఎమ్మెల్యేను పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు. ఓ డ్రగ్స్ సంబంధిత కేసులో భోలాత్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరాను గురువారం ఉదయం ఛండీగఢ్‌లోని ఆయన నివాసంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా నార్కోటిక్స్ డ్రగ్స్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డిపిఎస్) చట్టం కింద గతంలో నమోదైన కేసులో భాగంలో జలాలాబాద్ పోలీసులు గురువారం ఉదయం ఎమ్మెల్యే నివాసంలో సోదాలు జరిపారు. పోలీసుల తనిఖీల సమయంలో ఎమ్మెల్యే ఖూఐరా ఫేస్‌బుక్‌లో లైవ్ ఏర్పాటు చేశారు. ఈ విడియోలో తనను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని పోలీసులతో సుఖ్‌పాల్ సింగ్ వాగ్వాదానికి దిగారు. అరెస్ట్‌కు సంబంధించి వారెంట్ చూపించాలని అడగటం కూడా కనిపిస్తోంది. అనంతరం పోలీసులు ఎమ్మెల్యే ఖైరాను అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యే అరెస్ట్‌ను అతని కుటుంబ సభ్యులు అడ్డుకోగా బలవంతంగా పోలీసులు తమ వాహనంలోకి ఎక్కించారు. అనంతరం జలాలాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే అరెస్ట్‌పై జలాలాబాద్ డీఎస్పీ అర్చు రామ్ శర్మ మాట్లాడుతూ, పాత ఎన్‌డిపిఎస్ కేసులో ఖైరాను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే ఈ కేసును సుప్రీంకోర్టు కొట్టివేసిందని, అరెస్టును వ్యతిరేకిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.



# చైనాపై నిరసనల హోరు జిన్‌పింగ్ దిష్టిబొమ్మ దహనం

**ఇటానగర్, సెప్టెంబరు 28:** ఉషు ఆటగాళ్లను ఆసియా క్రీడల్లో పాల్గొనకుండా చేసినందుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు అరుణాచల్ ప్రదేశ్‌వాసులు. తమ రాష్ట్రానికి చెందిన ముగ్గురు క్రీడాకారులకు చైనా వీసాలు నిరాకరించడాన్ని నిరసించారు. అఃల భారత విద్యార్థి పరిషత్ లోని లోహిత్ యూనిట్, ఆల్ అరుణాచల్ ప్రదేశ్ యూత్ ఆర్గనైజేషన్ తిరప్, చాంగ్లాంగ్,లాంగ్డింగ్ స్టూడెంట్స్ యూనియన్ సహకారంతో రాష్ట్రంలో ఆందోళన నిర్వహించారు. ముగ్గురు క్రీడాకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముగ్గురు క్రీడాకారులు ఒనిలుతేగా, నేమన్‌వాంగ్సు, మెపుంగ్ లాంగులకు చైనా వీసాలను రద్దు చేయ డంతో చైనాలో జరిగిన ఆసియా క్రీడలలో పాల్గొనలేక పోయారు.

# కావేరి జలాల విడుదలపై నేడు కర్ణాటక బంద్

**బెంగళూరు, సెప్టెంబరు 28:** కావేరి జల వివాదం రెండు దక్షిణాదిరాష్ట్రాలమధ్య ముదురుతోంది. పదివేల క్యూసెక్కుల నీటిని విడుదలచేయాలన్న ఉత్తర్వులపై కర్ణాటకలో రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. రెండు దశల బంద్‌ను పాటించాలని కన్నడఒక్కుట అన్న సంస్థ ఇచ్చినపిలుపుమేరకుశుక్రవారం మొత్తంకర్ణాటక బంద్‌కు ఏర్పాట్లుచేస్తున్నారు. కర్ణాటక రక్షణ వేదికే, కన్నడ చలవాలి వివిధ రైతు సంఘాలు సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. టౌన్ హాలునుంచి ఫ్రీడమ్ పార్క్‌వరకూ మార్చ్‌ను నిర్వహించాలని ఈ సంఘాలు నిర్ణయించాయి. ప్రజలు, రైతులు, మేధావులు విరివిగా ఈ ర్యాలీలో పాల్గొనాలని సంఘాలు పిలుపునిచ్చాయి. రాష్ట్ర వ్యాప్త బంద్‌కావడంతో హైవేలు, టోల్‌గేట్‌లు, రైలు సర్వీసులు, ఎయిర్‌పోర్టులు కూడా స్తంభింపచేస్తామని పేర్కొంటున్నారు. కర్ణాటకలోప్రస్తుతం ప్రతిపక్షాలుగా ఉన్న బిజెపి, జెడిఎస్‌లు ఈ ంబద్‌కు తమ మద్దతుప్రకటించాయి. అలాగే హోటళ్లు, ఆటోరిక్షాల సంఘాలు, వివిధ ప్రైవేటు రవాణా సంస్థలు కూడా బంద్‌లో పాల్గొనేందుకు ముందుకువచ్చాయి. నయందహళ్లినుంచి ఫ్రీడమ్ పార్కువరకూ ర్యాలీ తీస్తామని ఆటోరిక్షా డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు తన్వీర్‌పాషా వెల్లడించారు. అలాగే బృహత్ బెంగళూరు హోటల్ అసోసియేషన్ కూఎడా బంద్‌కు నైతిక మద్దతునుప్రకటించింది. ఇక రాష్ట్ర రవాణాశాఖ అన్ని కార్పొరేషన్లకు సర్క్యులర్‌జారీచేసి యధావిదిగా సర్వీసులు నడపాలని ఆదేశించింది.

# డేటా ఉల్లంఘనకు పాల్పడితే రూ.500 కోట్ల జరిమానా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** కేంద్ర ప్రభుత్వం ఇన్‌ఫర్మేషన్ చట్టాలు, డేటా పరిరక్షణ నిబంధనలు ఉల్లంఘనులకు రూ.500 కోట్లవరకూ జరిమానా విధించే ప్రతిపాదనను తీసుకువస్తోంది. డిజిటల్ ఇండియా బిల్లులో ఈ అంశాన్ని ప్రత్యేకించి పొందుపరిచారు. కేంద్రం ఈ బిల్లుకు సంబ్ధంఇంచి ఏదిని ప్రభుత్వ ఏజెన్సీకి పర్యవేక్షణబాధ్యతలు అప్పగిస్తుందని తెలుస్తోంది. డిజిటల్ డేటా సేకరణ, రద్దీ, రిసీవ్‌చేసుకున్న ట్రాన్స్‌మిట్‌చేసిన గణాంకాలను పరిశీలించి ఉల్లంఘన జరిగితే 500 కోట్లవరకూ కూడా జరిమానా విధించే అవకాశం ఉన్ధఇ. అలాగే ముందుగా మొత్తం డిజిటల్ డేటాను నిల్వచేయాల్సిన అవసరం ఉందని తెలుస్తోంది. దీనివల్ల దేశవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీని పెంచినట్లవుతుంది. అలాగే మాల్‌వేర్ చొరబాటును కూడా నియంత్రించేందుకు వీలుకలుగుతుంది. ఎలక్ట్రానిక్స్, ఐటి (మైయిటీ)శాఖ డిజిటల్ ఇండియా బిల్లుకు సంబంధించి ముసాయిదానురూపొందిస్తోంది. ప్రస్తుతం ఉన్న ఐటి చట్టాన్ని సవరించి కొత్తగా డిజిటల్ డేటా బిల్లును తెస్తోంది. ఇంటర్నెట్ వచ్చిన తొలినాళ్లలో అంటే 22 ఏళ్లక్రితం ఐటి చట్టాన్ని అమలుచేసారు. ఈ జరిమానా మొత్తం డిజిటల్ ఇండియా బిల్లులోప్రతిపాధించిన అధికారిక అమలు ఏజెన్సీ నిర్ణయిస్తుంది. అయితే జరిమానా విధించేముందు ఉల్లంఘించిన అంశాలను నిశితంగాపరిశీలిస్తుంది. ఉల్లంఘున తీవ్రత, ఎంతమంది వినియోగదారులపై ఈప్రభావం పడింది, ఎంత వ్యవధిలోపు ఎంతమందిపై ఈ ప్రభావం చూపించిందని మదింపుచేస్తుంది. చివరిగా వీటన్నింటినీ మదింపుచేసి జరిమానా మొత్తం నిర్ణయిస్తుంది. ఈ చట్టంపై ఉన్న వివాదాల విచారణపరిధి సివిల్‌కోర్టుల్లో ఉండదని తేలింది. డిజిటల్ ఇండియా అధారిటీ చేసిన తీర్మానాలు సంతృప్తికరంగా లేకపోతే వాటిని సుప్రీంకోర్టులో మాత్రమే సవాల్‌చేసుకోవాల్సి ఉంటుంది. సైబర్ ఉల్లంఘనలను డాక్సింగ్, సైబర్ స్క్వాటింగ్, ఆస్ట్రోటర్ఫింగ్, డాగ్ విజ్లింగ్ వంటి పేర్లను ఈనేరాలకు సూచించారు. ఇవన్నీ కూడా శిక్షార్హమైన ఉల్లంఘనలకిందకే వస్తాయి. ఇటీవల వృద్ధిలోకి వచ్చిన కృత్రిమమేధ ద్వారా వచ్చినసవాళ్లను అధిగమించేందుకు వీలుగాను,సైబర్ చొరబాట్లను నియంత్రించేందుకు ఈ డేటా పరిరక్షణ బిల్లు దోహదంచేస్తుందని కేంద్ర మైయిటీ వెల్లడించింది.




గురువారం విశాఖలో నిర్వహించిన ఆరిట్ -2023 జాతీయ సదస్సు దృశ్యం

## ఎయులో మెడికల్ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

### ఆరిట్ జాతీయ సదస్సు ప్రారంభం

**విశాఖపట్నం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏయులో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు ఏయు విసి ఆచార్య పీవీజీడి ప్రసాద్ రెడ్డి వెల్లడించారు. బీచ్ రోడ్డు ఏయు సాగరిక కన్వెన్షన్లో రీసెంట్ ట్రెండ్స్ ఆన్ అప్లికేషన్స్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియషన్ టెక్నాలజీస్ అంశంపై న్యూక్లియర్ పిజిక్స్ విభాగం, నేషనల్ అసోషియేషన్ ఫర్ అప్లికేషన్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ ఇన్ ఇండస్ట్రీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరిట్ -2023 జాతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఏయులో జరుగుతున్న ప్రగతిని వివరించారు. రేడియే షన్ టెక్నాలజీ ద్వారా అద్భుతమైన సాంకేతిక ప్రగతి సాకారంఅవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ -2020 భాగంగా అన్ని అంశాల్లోను విద్యావ్యవస్థలను భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. ఎయులో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో మెడికల్ కోర్సులను కూడా వర్సిటీలో అందుబాటులోకి తేవాలని భావిస్తున్నామన్నారు. ఆవిష్కరణల రంగంలో ప్లాష్ టెక్నాలజీని పరిశోధకులు అందిపుచ్చుకోవాలన్నారు. రేడియో ఐసోటోప్స్, రేడియోషన్ టెక్నాలజీ ప్రాధాన్యత పెరుగుతుందన్న, ఆయన అందుకు అనుగుణంగా యువ పరిశోధకులు ఆవిష్కరణలు ఉండాలన్నారు.

ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ రేడియేషన్ టెక్నాలజీలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ అవకాశాలు అందిపుచ్చుకొని ఆవిష్కరణలు, నూతన పోకడలు దిశగా యువ శాస్త్రవేత్తలు కృషి చేయాలన్నారు. సర్ సీవి రామన్, ఆచార్య సీఆర్ రావులు ఈ రంగంలో చేసిన పరిశోధనలను వివరించారు. వారి స్ఫూర్తితో యువత మరిన్ని ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు.

## 'జనసేన' గల్ఫ్‌దేశాల కన్వీనర్ల నియామకం

### అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ వెల్లడి

అమరావతి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి: జనసేన పార్టీకి విదేశాల్లో ప్రవాస భారతీయులు చేస్తున్న సేవలుఎంతో విలువైనవిగా భావిస్తున్నానని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో స్థిరపడిన తెలుగువారు జనసేన పార్టీ బలోపేతానికి తమవంతు కృషి, మద్దతును నిరంతరంగా కొనసాగించటం ఆనంద దాయకమని అన్నారు. ఆయా దేశాల్లోని జనసైనికులు పార్టీ అభివద్ధికి మరింతగా దోహద పడేలా కన్వీనర్లను ఈసందర్భంగా నియమిస్తున్నానని ప్రకటించారు.

అనాదిగా పార్టీకి సేవలు అందిసూఐనత నాయకత్వ లక్షణాతో ముందుకు వెళ్లినవారిని గుర్తించి ఈ కమిటీల్లో నియమించామని తెలిపారు. పార్టీ బలోపేతానికి ఈ కన్వీనర్లు చేసే కృషికి ప్రతిఒక్కరూ తమ సహాయ సహకారాలు అందిస్తారని ఆశిస్తున్నానని పవన్ పేర్కొన్నారు. నూతన నియామకమైన కన్వీనర్ల వివరాలిలా ఉన్నాయి.

గల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్లుగా కేసరి త్రిమూర్తులు, చందక రాందాసు, కాంచన శ్రీకాంత్‌బాబు, మొగళ్ల చంద్రశేఖర్, బాణావత్ రాచంద్రనాయక్ ఉన్నారు. కువైట్ ప్రాంతీయ కన్వీనర్లుగా.. ఆకుల రాజేష్, అంజన్‌కుమార్ పగడాల, సూర్యనారాయణ బిరడ. ఒమన్ ప్రాంతీయ కన్వీనర్లుగా... పోలసాని లింగయ్య, డాక్టర్ హరికృష్ణ కర్రి, మొసళ్ల దుర్గాప్రసాద్, కొండేపూడి సారంగ. ఖతార్ ప్రాంతీయ కన్వీనర్లుగా మేడిది సత్యం, చవ్వాకుల నరేష్‌కుమార్(బద్రి), జికె దొర. సౌదీ అరేబియా ప్రాంతీయ కన్వీనర్లుగా గుండాబత్తుని సూర్య భాస్కరరావు, కసిరెడ్డి శ్రీనగేష్, అమీర్‌ఖాన్, సీతారామమూర్తి చింతల. బహ్రాయిన్ ప్రాంతీయ కన్వీనర్లుగా రాయుడు వెంకటేశ్వరరావు, యండమూరి భరత్‌కుమార్, రెడ్డి ప్రసాద్ గుగ్గుళ్ల, పితాని బాబ్జీ. యుఏఈ ప్రాంతీయ కన్వీనర్లుగా .. కెడి విఎస్ నారాయణ, ఉదయ్‌కిరణ్ కోసూరి, యుగంధర్ ఉప్పాడ, నాగవీరప్రసాద్ మావూరి, అడ్డాల వీరవెంకట తాతాజీ, నాగలీలా సత్యనారాయణ రావి, విజయ్‌కుమార్ నామన, వెంకటేష్ యర్రంశెట్టి, చంద్రశేఖర్ అబ్బూరి, పెనుమాల జాన్ బాబు, మనేశ్వరరావు బొబ్బిలి, దంపనబోయిన గోపీకృష్ణదాస్. గల్ఫ్ జనసేన వీర మహిళా విభాగంలో సునీత కొమరవోలు, వాసవి బొబ్బిలి, మోగళ్ల మంజులాదేవి, కె.లక్ష్మి రజిత, కడిముండ్ల లక్ష్మీదేవి, ఎ.మానస గౌతమి నియమితులైనారు.

## స్వచ్ఛమైన న్యాయకవి గుర్రం జాషువా

### టిడిపి జాతీయ కార్యాలయంలో ఘనంగా నివాళులు



గురువారం గుర్రం జాషువా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

**అమరావతి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా సాహిత్యాన్ని నేటితరం చదవాల్సిన అవసరం ఉందని ఆయన గొప్పకవి అని టిడిపి నేతలు కొనియాడారు. గుర్రం జాషువా జయంతి సందర్భంగా గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో నేతలు జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి నేతలు మాట్లాడుతూ, కుల భావన ఉన్న భారతదేశంలో ఆర్థిక, రాజకీయ విప్లవం కంటే ముందుగా సాంఘికవిప్లవం రావాల్సి అవసరం ఉందని జాషువా చెప్పారన్నారు.. సాంఘిక విప్లవం రాకుండా ఆర్థిక, రాజకీయ విప్లవం వచ్చినా అది నిలవదని జాషువా భావనగా వివరించారు.. జాషువా కోరుకున్నట్టు కుల, మతాలకు అతీతంగా దేశం పునర్నిర్మాణం జరగాల్సిన అవసరం ఉందన్నారు. జాషువా శ్రామికులు, దళితులు, మహిళలు, నష్టపోయినవారి పక్షపాతి అని అన్నారు. స్వచ్ఛమైన న్యాయ కవి అని నేతలు కొనియాడారు. కార్యక్రమంలో టిడిపిఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్‌రామకృష్ణ, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, ఎవి రమణ, పరుచూరి కృష్ణ, దేవినేని శంకర్‌నాయుడు, హసన్‌బాషా, వందనా దేవి, ప్రసాద్, ఎస్పీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య అని నమ్మించి పరార్

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మంత్రి జోగి రమేష్ ఫోటోగ్రాఫర్ ఆదినారాయణ ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఓ లేఖ రాసి తీవ్ర సంచలనం సృష్టించాడు. అతను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు లేఖ రాసిన తరువాత రెండురోజులుగా కన్పించకుండా పోయాడు. అతను నమ్మించి పరారయినట్లు పోలీసులు తాజాగా గుర్తించారు.. పెడన నియోజకవర్గంలో ఆదినారాయణ మంత్రి రమేష్‌కు వ్యక్తి ఫోటోగ్రాఫర్‌గా ఉన్నాడు. అతను సుసైడ్ నోట్ రాసి అదృశ్యం కావడంతో అతని కుటుంబసభ్యులు, జోగి రమేష్ అనుచర వర్గంలోను కలవరం కలిగించింది. తీరా పోలీసు విచారణలో ఆదినారాయణ అందరిని నమ్మించి పరారైనట్లు స్పష్టమైంది. ఆదినారాయణ తాను చనిపోతున్నట్లు, తన శవం కూడా కన్పించకుండా మరణిస్తానని సూసైడ్ నోట్ రాసాడు. దీంతో ఆదినారాయణ అదృశ్యంపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది. పెడన, కోడూరు పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. సిసి పూటేజీ పరిశీలనలో ఆదినారాయణ అదిరిపోయే ట్విస్ట్ ఇచ్చాడు. చిన్నాపురం సీసీ పూటేజీలో అతను మోటారుసైకిల్‌కు బ్యాగ్ తగిలించుకుంటూ నవ్వుతూ కన్పించాడు. ద్విచక్ర వాహనాన్ని ఉల్లిపాలెం వంతెన దగ్గర ఉంచి. అక్కడ సూసైడ్ నోట్ రాసాడు. అక్కడ నుంచి ఆటో ఎక్కి కోడూరు గంగానమ్మ సెంటర్ వద్దకు చేరుకున్నాడు. అక్కడ నైట్ టీషర్టు, షార్ట్ బ్యాగు క్యాప్‌తో పాటు, కనపడకుండా ఉండటానికి మాస్క్ తగిలించుకుని నడుచుకుంటున్న ఆటో కోసం నుంచున్న సిసి పూటేజీ వీడియో సంచలనంగా మారింది. అతను అనేక మంది దగ్గర అప్పులు చేసాడని, అప్పులు ఇచ్చిన వారి నుంచి తప్పించుకోవడానికి ఆత్మహత్య నాటకం ఆడాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఆ దిశలో దర్యాపు చేస్తున్నారు.

# జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి

# డిప్యూటీ సిఎం రాజన్నదొర వేధింపులు

## నాలుగున్నరేళ్లలో గిరిజనులకు ఏంచేశారో సిఎం చెప్పగలరా?

### ఏకలవ్య గురుకుల పాఠశాలల కేంద్ర నిధులు రూ.16 కోట్లు ఏమయ్యాయి?

### మీడియా సమావేశంలో టిడిపి ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారు నాయక్ డిమాండ్



**అమరావతి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** పదవి కోసం గిరిజనులకు ద్రోహం చేస్తూ, వారికి దక్కాల్సిన సొమ్మును, రాజ్యాంగం ప్రకారం దక్కాల్సిన ప్రయోజనాలను వారికి దక్కకుండా చేస్తున్న ఉపముఖ్యమంత్రి రాజన్న దొరను వదిలిపెట్టమని రాష్ట్ర టిడిపి ఎస్టీసెల్ అధ్యక్షుడు ధారు నాయక్ అన్నారు. ఈ ప్రభుత్వం తమ జాతికి చేస్తున్న అన్యాయం, ద్రోహంపై మాట్లాడుతున్నాననే అక్కసుతోనే రాజన్న దొర తనపై అక్రమ కేసులు పెట్టించి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గురువారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో నాయక్ మీడియాతో మాట్లాడారు.. డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రా?; లేక కేవలం తన నియోజకవర్గానికా?అనే అనుమానం గిరిజన జాతికి కలుగుతోందని అన్నారు. ఈప్రభుత్వం తమ జాతికి చేస్తున్న అన్యాయం, ద్రోహంపై మాట్లాడుతున్నాననే తనపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. ఈ కేసుల గురించి తాను జాతీయ ఎస్టీ కమిషన్‌కు తెలియజేయటంతోపాటు రాజన్నదొర అవినీతిని, గిరిజనులకు ఆయన చేస్తున్న ద్రోహాన్ని ఆధారాలతో సహా ప్రజాక్షేత్రంలోఎండగడతానని స్పష్టం చేశారు. నాపై కుట్రపూరితంగా రాజన్నదొర పెట్టించిన అక్రమ కేసులను జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళతానని అన్నారు. నా ఇంటికి సాలూరు పోలీసులను పంపించి 41ఏ నోటీసులు ఇప్పించిన రాజన్నదొర, నాలుగేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వం గిరిజనులకు ఏం చేసిందోచెప్పగలరా అని ప్రశ్నించారు.

టిడిపి ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రత్యేకంగా అమలు చేసిన 16 సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి అన్యాయంగా ఎత్తేస్తే.. ఇంతవరకు నోరెత్తని అసమర్థుడు రాజన్నదొర అన్నారు. తన అసమర్థత, చేతగానితనాన్ని ప్రశ్నించటంపై ఆయన ఓర్చుకోలేక పోతున్నారని అన్నారు.. తన సొంత గ్రామంలో గిరిజన విద్యార్థుల కోసం పాఠశాల పెట్టించలేని వ్యక్తి.. గిరిజనులకు న్యాయంచేస్తాడా? అని ప్రశ్నించారు.. రాజన్నదొర నాపై సాధిస్తున్న కక్షసాధింపులు, గిరిజనులపై సాధిస్తున్నవే అని అన్నారు. గిరిజన గురుకులాల్లో పనిచేసే ఎఎన్‌ఎం పోస్టుల భర్తీ వ్యవహారంలోమంత్రి పేషీ చేతివాటం ఉంద నేది నిజం కాదా? అని ప్రశ్నించారు.

ఏకలవ్య గురుకుల పాఠశాలలకు కేంద్రం కేటాయించిన రూ.16 కోట్ల నిధులు ఏమయ్యాయో డిప్యూటీ సిఎం సమాధానం చెప్పాలన్నారు.. రాజన్నదొరక కేవలం సాలూరు నియోజకవర్గానికి మాత్రమే ఉప ముఖ్యమంత్రా? అని ప్రశ్నించారు. గిరిజన జాతికి తీవ్ర అన్యాయం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని సమర్థిస్తూ తన పదవిని కాపాడుకుంటున్న రాజన్నదొర మంత్రిగా ఉన్నా, లేకున్నా ఒకటే అన్నారు. ఇందుకు నిజంగా రాజన్నదొర సిగ్గుపడాలన్నారు. గిరిజనుల సంక్షేమంపై ఏనాడైనా రాజన్నదొర గానీ, సిఎం జగన్‌గానీ సమీక్షించారా? అని నిలదీశారు. నాడు ఉచిత విద్యుత్ ఇస్తానని చెప్పి, నేడు 200 యూనిట్లు దాటితే గిరిజనులు బిల్లులు చెల్లించాల్సిందే అని సిఎం అంటున్నారని అన్నారు. ఇప్పటికీ గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్యసేవలు అందటం లేదన్నారు. గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో సిబ్బంది నియామకానికి రాజన్నదొర ముడుపులు తీసుకుంటున్నారనే సమాచారం ఉందని, దానిపై వాస్తవాలు బయటపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.. చంద్రబాబును అక్రమంగా జైలుకు పంపిన ఈ సిఎంకు వచ్చే ఎన్నికల్లో టిడిపి ఎస్టీ విభాగం గట్టిగా బుద్దిచెబుతుందని తెలిపారు.. ఈ దుర్మార్గపు ప్రభుత్వం. ఈ అవినీతి పాలన పోవాలన్నదే గిరిజనుల నినాదం అని అన్నారు.

## వర్షంలోనే నిమజ్జనానికి కదలిన వినాయకుడు



**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు మిన్నుముట్టుతున్నాయి. ముఖ్యంగా వినాయక చవితిని పాతికేళ్ల ముందు ఒక్కరోజు నిర్వహించే వారు. అయితే 1994 తరువాత ఇక్కడ వినాయక చవితి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. హైదరాబాదు తరహాలో నిర్వహిస్తున్నారు. అయితే వినాయక చవితి సంబరాలను కొంత కాలం శ్రీకాళహస్తి దేవస్థానమే నిర్వహించాలని కూడా యోచించారు. నాలుగుమాడ వీధుల్లో దేవస్థానంకు సంబంధించిన నవసంధి వినాయకుల ఆలయాలు ఉన్నాయి. కాబట్టి ఆలయం నుంచి సారె అందించే సత్ సంప్రదాయాన్ని కూడా ప్రవేశ పెట్టారు. పండగలంటే శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక వాతావరణం చోటు చేసుకుంటుంది. గురువారం పట్టణంలోని పెండ్లిమండపం, ముత్యాలమ్మ గుడివీధిలోని నాలుగైదు స్థావరాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను నిమజ్జనానికి వర్షంలోనే తరలించారు. వర్షంలోనే యువకులు ఆనందోత్సాహాలతో బ్యాండుమేళాలు, తప్పెట్ల మోతతో నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు.

**రాహుకేతుదోష నివారణ వినాయకుని సంబరాలు:**

శ్రీకాళహస్తి పట్టణంలోని పెండ్లి మండపంవద్ద వెలసిన రాహుకేతుదోష నివారణ వినాయకుడు గురువారం సాయంత్రం వర్షం కురుస్తుండగా మేళ తాళాలతో నిమజ్జనానికి కదిలింది. వినాయకుని కైకాల మండపం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న వినాయకుని గురువారం నిమజ్జనానికి తరలించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. విశేషంగా సేవలందించారు. ప్రతి రోజూ సంబరాలు జరుపుకున్నారు. నిమజ్జనం కార్యక్రమాలకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి, తండ్రి గోవిందరెడ్డిలు హాజరయ్యారు. మేళ తాళాలతో మంగళవాయిద్యాలతో పాటు పోలీసులు నిబంధనల మేరకు ఎస్‌ఐ రియాజ్‌బాషా వెంటరాగా నాలుగుమాడావీధుల్లో ఊరేగింపు జరిగింది. అలాగే ముత్యాలమ్మగుడి వీధిలో వెలసిన వినాయకుని నిమజ్జనానికి తరలిలించారు. కమిటి సభ్యులు అధ్యక్షుడు ఈశ్వరయ్య, హరి, మధు, వెంకటముని, 14 గ్రామాల కమిటి సభ్యులు హాజరు కాగా సలహాదారు పొలస్వామి స్వర్ణమూర్తిల పర్యవేక్షణలో నిమజ్జనానికి బయలుదేరారు.

## గురువుకు ప్రత్యేక పూజలు, హోమాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తి ఉత్సవం

### సాయిబాబాకు అభిషేకాలు

### ప్రత్యేక అలంకారాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని చెన్నై రోడ్డులో వెలసిన సాయిబాబా, కర్నాలవీధిలో బాబాగుడిలో భక్తులు బాబా విగ్రహానికి విశేష సేవలు, పాలాభిషేకాలు నిర్వహించారు. గురువారం ఆలయాలకు భక్తుల తాకిడి పెరిగింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్‌ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## గుర్రం జాషువాకు నివాళులర్పించిన సిఎం జగన్



**విజయవాడ. సెప్టెంబరు28, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు సాహిత్యంలో నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా కవిత్వం చైతన్య పూర్తి భావజలానికి నాంది పలికిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వ్యాఖ్యా నించారు. ఆయన నవయుగ కవిచక్రవర్తి జయంతి సందర్భంగా ట్వీటరు వేదికగాను చేసిన ప్రకటనలోను, సిఎంఒ నుంచి విడుదల చేసిన ప్రకటనల్లో ఆయన గుర్రం జాషువాకు నివాళిని అర్పించారు. తెలుగుసాహిత్యంలో జాషువా సాధించిన విజయాలు ఎవ్వరు సాధించలేదన్నారు. ఆయన సాహిత్యంలో హేతువాద దృక్పథంతో పాటుగా ఆలోచించే శక్తిని కలిగించాయన్నారు. మూఢాచారాలతో నిండిన సమాజంలో అవమానాలు చీత్కారాలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఆయన రచనల్లో గబ్బిలం ఎంతో సర్వోత్తమైనదని కొనియాడారు. ఆలయాల్లోకి దళితులకు ప్రవేశం లేదు. కానీ గబ్బిలానికి అడ్డులేదనేది ఆ రచన సారంశమని గుర్తు చేశారు. రుక్మిణీ కళ్యాణం, కోకిల, ధృవ విజయం తదితర రచనలు చేసి ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని కలిగించారని తెలిపారు. మనిషిని మనిషి కించపరచి, అసహ్యించుకొని అధ:పాతాళానికి తొక్కే సమాజ పరిస్థితులున్నంత వరకు దేశంలో ఎన్ని ఆర్థిక సంస్కరణలు వచ్చినప్పటికి ఆ సమాజం అభివృద్ధి చెందట్లేనని జాషువా భావించేవారనిపేర్కొన్నారు. జాషువా సరళ గ్రాంధికానికి ప్రాచీన పద్య చందస్సును స్వీకరించి పద్యానికి కూడా జవజీవాలు కల్పించి ప్రజల్లోకి తీసుకెళ్లగలమని నిరూపించిన మహాకవి అన్నారు. ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి అన్నారు. జాషువా గబ్బిలంతో సహా ప్రతి రచనా సామాన్యులు భావోద్వేగాలకు ప్రతీక నిలిచాయన్నారు. కులం మతం పేరుతో అవమానించి బేధభావాలు చూపకుండా ప్రతి ఒక్కరికి సమన్యాయం జరిగేలా ముందుకు సాగనున్నట్లు చెప్పారు, ఇక జాషువా జయంతి సందర్భంగా ఎపి అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు, ఎంఎల్ఏలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం వద్ద జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఎంఎస్ స్వామినాధన్ మృతికి

## గవర్నర్, సిఎం తీవ్ర సంతాపం

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాధన్ మృతి పట్ల గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు. వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాధన్ గ్రామీణ రూపు రేఖలను సమూల రీతిలో మార్పు చేసారన్నారు. పద్మ విభూషణ్, మెగసెసె అవార్డు గ్రహీత స్వామినాధన్ వ్యవసాయరంగంలో అద్భుతాలు చేసారన్నారు. ఈ రంగానికి ఆయన అవందించిన కృషి అభినందనీయమన్నారు. స్వామినాధన్ వ్యవసాయరంగంలో చేసిన కృషి దేశాన్ని ఆహార ఉత్పత్తి రంగంలో బలోపేతం చేసిందన్నారు. తద్వారా గ్రామీణ, ఆర్థిక వ్యవస్థను సుసంపన్నం చేసిందన్నారు. దేశంలో ఆహార కొరతను ఎదుర్కోవడానికి మేలైన వంగడాలను స్వామినాదన్(98) సృష్టించారన్నారు. ఆహారాభివృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందు స్వామినాధన్ ఎనలేని సేవచేసారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాజ్‌భవన్ నుంచి స్వామినాధన్ మృతికి సంతాపం తెలుపుతూ ప్రకటన విడుదల చేసారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విడుదల చేసిన ప్రకటనలో స్వామి నాధ్ మృతిపట్ల విచారం వ్యక్తం చేసారు.

## స్వామినాధన్ మృతి

## వ్యవసాయ రంగానికి తీరనిలోటు

### -అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త, పద్మభూషణ్ డాక్టర్ ఎంఎస్ స్వామినాధన్ మృతి భారతదేశానికి తీరనిలోటని, వ్యవసాయ రంగంలో సంస్కరణలు చేపట్టేందుకు ఆయన చేసిన సిఫారుసలు అన్ని రాజకీయపార్టీలు ఆమోదించటం ఆయన నిబద్ధతకు అద్ధంపడుతుందని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నివాళులర్పించారు. తక్కువ వ్యయంతో ఎక్కువ ఉత్పత్తి సాధించేందుకు జీవితాంతం పరిశోధనలు చేసిన వ్యక్తి స్వామినాథ్ అని అన్నారు.. అధిక దిగుబడినిచ్చే వంగడాల రూపకల్పనకు విశేషమైన కృషిచేశారన్నారు. ఆయన మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటని, స్వామినాధన్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అచ్చెన్నాయుడు ప్రకటన చేశారు.

## వ్యవసాయ రంగంపై స్వామినాధన్ చెరగని ముద్ర

### - పయ్యావుల



**అమరావతి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతనిధి:** భారత హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాధన్ మృతి బాధాకరమని టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ నివాళులర్పించారు. స్వామినాధన్, మొక్కలపై, వ్యవసాయరంగంపై వివిధ పరిశోధనలు చేసి వ్యవసాయ రంగంపై చెరగని ముద్ర వేశారన్నారు.. ఆయన విధానాలు, కొత్త వంగడాలు, గోధుమలో కొత్త రకాలను, హైబ్రిడ్ రకాలనుకొనుగొనటం ద్వారా భారత దేశం 1960 నాటి కరువు పరిస్థితులను ఎదుర్కోగలిగిందన్నారు. ప్రపంచ దేశాలకు ఆహార ధాన్యాలను ఎగుమతి చేసేస్థాయికి భారత్ ఎదిగిందంటే దాని వెనుక స్వామినాధన్ కృషి ఎంతో ఉందన్నారు.. ఆయన మృతి వ్యవసాయరంగానికి తీరనిలోటని, ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని దేవుడ్ని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానభూతిని తెలిపారు.

# గ్యారంటీ పెన్షన్ స్కీంతో ఉద్యోగులకు భద్రత



విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ఉద్యోగుల సంక్షేమం రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జగన్మోహ న్‌రెడ్డి ప్రభుత్వం గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ రూపకల్పన చేసిందని, జీపీఎస్ ద్వారా ఉద్యోగులకు పలు రకాలుగా మేలు జరుగుతుందని రాజ్యసభ సభ్యు లు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా గురువారం ఆయన పలు అంశాలపై స్పందించారు. జీపీఎస్ ద్వారా గ్యారెంటీ పెన్షన్ కుటుంబానికి భద్రత ఆరోగ్య భద్రత, జీవిత బీమా మిగతా 10లో

# వచ్చే ఏడాది మెట్రో రైలు పనులు ప్రారంభం

## జనవరి 15న సీఎం శంకుస్థాపన



10లో

# అన్నసమారాధనలో పాల్గొన్న మేయర్



ఆరిలోవ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

గణనాధుని స్మరిస్తే సకల పాపాలు తొలగిపోవడంతో పాటు అన్ని విఘ్నములు తొలగిపోతా యని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు. ఈ మేరకు గురువారం మేయర్ దంపతులు ఆరిలోవ పార్వతీనగర్ లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అన్న ప్రసాద వితరణ చేయడంతో పాటు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గణనాధుని అన్న సమారాధనలో పాల్గొని అన్న ప్రసాద వితరణమిగతా 10లో

# జగనన్న చావిడికి డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు వరాల జల్లు

## గృహ నిర్మాణాలకు 25వేలు చొప్పున ఆర్థిక సహాయం

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

గతంలో మాడుగులలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటనలో భాగంగా జగనన్న చావిడిలో పర్యటించిన మంత్రి స్థానికంగా నివాసం ఉంటున్న వారి పరిస్థితిని చూసి జగనన్న ఇల్లు మంజూరు చేసిన ఇంకా ఎందుకు నిర్మాణం చేపట్టలేదని ఆరా తీశారు. అందుకు వారు అత్యంత పేదరికం అనుభవిస్తున్నామని రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్నామని జగనన్న ఇల్లు మంజూరు చేసిన ఇల్లు కట్టుకునే స్థాయిలో తాము లేమని మంత్రికి తెలిపారు. వారి గోడు విన్న మంత్రి వెంటనే స్పందించి తన వంతుగా ఒక్కొక్క కుటుంబానికి 25వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని వారికి మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం మంత్రి 17కుటుంబాలకు ఒక చీర సహా 25వేల రూపాయల నగదు అందజేశారు. అదనంగా ఇంకొక కుటుంబ ఉండిపోవడంతో స్థానిక వైసీపీ నాయకులు చేతులు కలిపి వైసీపీ నాయకులు చేతులు కలిపి ఉన్నపాటున 25వేలు జమ చేశారు. మొత్తంగా 18కుటుంబాలకు 4.50లక్షల నగదు స్థానిక వైసీపీ నాయకులు చేతుల మీదుగా అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ సత్యవతి గృహప్రవేశం అయిన వెంటనే సంబంధిత కుటుంబాలకు అవసరమైన గృహోపకరణాలను సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా అందజేస్తామని హామీమిగతా 10లో



# ఎక్సైజ్ శాఖ గోడౌన్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి కాకాని



10లో



## భీమిలి నియోజకవర్గానికి

# భారీగా పెట్టుబడులు

జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేయాలి -ఎక్సైజ్ కాంప్లెక్స్ శంకుస్థాపన సభలో వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి. వెల్లడి -హాజరైన ఎక్సైజ్‌శాఖ మంత్రి నారాయణస్వామి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్



10లో

## కాశ్మీరీ యూత్ ఎక్స్చేంజ్ కార్యక్రమం

# గోడపత్రిక ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం



విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడలు మంత్రిత్వ వాఖ నెహ్రూ యువ కేంద్రం విశాఖపట్నం ఆధ్వర్యంలో అక్టోబర్ 2 నుంచి 7వరకు కాశ్మీరీ యూత్ ఎక్స్చేంజ్ మిగతా 10లో

# ఏయులో మెడికల్ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

ఆరిట్ జాతీయ సదస్సు ప్రారంభం -రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ టెక్నాలజీ అంశంపై విస్తృత చర్చ -ఎయు వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి






10లో

# మంత్రి అమర్నాధ్‌తో మంత్రి నారాయణస్వామి భేటీ



10లో



## మనుషులంతా ఒక్కటే అని చాటి చెప్పే

# మహావేడుక మిలాద్ -ఉన్-నబి

## గాజువాక వైకాపా ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి



విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

మనుషులంతా ఒక్కటే అని చాటి చెప్పే మహావేడుక మిలాద్ ఉన్ నబి అని గాజువాక వైకాపా ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి స్పష్టం చేశారు మహ్మద్ ప్రవక్త రుసూలుల్లాన్ష్ పుట్టినరోజు సందర్భంగా గాజువాక ముస్లిం కమిటీల ఆధ్వ ర్యంలో మిలాద్-ఉన్ -నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు కొత్త గాజు వాక నుంచి పాతగాజువాక వరకు పాదయాత్రగా శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి పాల్గొని మిగతా 10లో

## హరిత విప్లవ పితామహుడు

# ఎంఎస్ స్వామినాధన్ కన్నుమూత

## వైసీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి సంతాపం



విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

హరిత విప్లవ పితామహుడు వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాధన్ కన్నుమూశారు 98ఏళ్ల వయసులో ఆయన చెన్నైలో తుదిశ్వాస విడిచారు గురువారం ఉదయం 11 గంటలకు ఆయన కన్నుమూసినట్లు తెలిసింది. ఆహార వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు స్వామినాధన్ వరి వంగడాలు సృష్టించారు. పద్మశ్రీ పద్మభూషణ్, పద్మవిభూషణ్ రామన్ మెగసెసె లాంటి ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. ఆయన మృతి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి సంతాపం తెలియజేశారు ఆయన కుమార్తె సౌమ్య స్వామినాధన్‌తో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు.

# మిలాద్-ఉన్-నబిలో శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి






విశాఖపట్నం, సెప్టెంబర్28, ప్రభాతవార్త

మహ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా గాజువాక ముస్లిం కమిటీల ఆధ్వర్యంలో మిలాద్-ఉన్-నబి పండుగ కొత్త గాజువాక నుంచి పాతగాజువాక వరకు పాదయాత్రగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 66వ వార్డు వైఎస్సార్సీపీ కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎస్ఎండి గౌస్ పాల్గొన్నారు. అనంతరం శాసనసభ్యులు నాగిరెడ్డి మాట్లాడుతూ ఈద్ మిలాద ఉన్ నబీ అనేది ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని సూచిస్తుందని ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముస్లిలు రాత్రంతా మసీదులలో ప్రార్ధనలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటారని మిగతా 10లో

## తనపై ఉద్దేశపూర్వక 'కక్ష'..స్థానిక వైసిపి నేతల'వివక్ష'..!

**తీరుమారకుంటే రాజీనామాచేస్తా : ఎంపిపి చైర్మన్ రాజులమ్మ**

**కొయ్యూరు, సెప్టెంబర్28, ప్రభాతవార్త**



కొంతమంది మండలప్రజాప్రతినిధులు తనపై వివక్షచూపుతూ, ఉద్దేశపూర్వకంగా కక్ష కట్టారని, ఆ వైసిపినేతల తీరుమారకుంటే పార్టీకి తీరనినష్టమని, పదవులు తనకు శాశ్వతంకాదని, అవసరమైతే రాజీనామాచేస్తానంటూ మండల వైసిపిమహిళా విభాగనేత, చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ హెచ్చరించారు. ఈ బుధవారం మండలంలోని నల్లగొండ పంచాయితీలో కొప్పుకొండకొత్తవీధి, మంగళపాలెం గ్రామాల మధ్య రూ.50లక్షలతో కాజ్‌వే నిర్మాణానికి ఎంపిపి బడుగురమేష్, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు తదితరులు స్థానిక సర్పంచ్ జంపారాజకుమారితో కలిసి శంఖుస్థాపన చేసారు. ఈ శంఖుస్థాపన మండలవైసిపిలోని విభేదాలను మరోసారి బట్టబయలు చేసినట్టయింది. కారణం ఈ శంఖుస్థాపనకు స్థానికనేత, చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మను పిలవకపోవడమే. దీనితో తీవ్రాగ్రహావేశాలకు గురయ్యారు. ఈ సందర్భంగా రాజులమ్మ విలేకరులతో మాట్లాడుతూ మండల వైసిపినేతలు కొంతమంది తనపట్ల వివక్ష చూపుతున్నారని, తను చేసిన నేరమేమిటన్నారు. స్థానికంగా సర్పంచ్ రాజకుమారితో కలిసి శంఖుస్థాపన చేసేస్తే సరిపోతుందా?అన్నారు. తాను గెలిపించిన సర్పంచ్ ఎక్కువైందా?అని ప్రశ్నించారు. ప్రజాబలం ఉన్న తనపట్ల కక్ష ఎందుకన్నారు. కొంతమంది ప్రజాప్రతినిధులు వారి స్వగ్రామాల్లో వారే కార్యక్రమాలు నిర్వహించేసుకుని, తమ గ్రామాలువచ్చికూడా వారే కార్యక్రమాలు నిర్వహించేస్తారా?అంటే తామంటే అంతా సులకనా?అని అన్నారు. ఇదేతీరుకొనసాగితే రానున్న ఎన్నికల్లో గ్రామస్థాయిలో పార్టీ బలహీనపడటం ఖాయమన్నారు. వైసిపినేతల తొందరపాటు చర్యవల్ల రెండుగ్రామాల మధ్య వివాదం నెలకొందని, తమ భూముల్లో తమ అనుమతిలేనిది కాజ్‌వే నిర్మాణానికి చెట్లు ఎలా నరికేస్తారంటూ? రైతులు ప్రశ్నిస్తున్నారని, శంఖుస్థాపనచేసిన ఎంపిపి బడుగురమేష్, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు ఈ సమస్యను పరిష్కరించగలరా? స్థానిక సర్పంచ్ పరిష్కరించగలదా?అని ఆమె సవాల్ విసిరారు.ఇప్పటికైనా వైసిపిప్రజాప్రతినిధులు,నేతలు ఏకతాటిపై వెళ్లే పార్టీకి,మనకు మంచిదని, లేదంటే అంతేసంగతులని ఆమె ఎద్దేవాచేసారు.

## సిపిఎస్ .. ఉద్యోగుల పాలిట చీకటిరోజు

**యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు దాసరినాగేశ్వరరావు-టిఆర్ అంబేద్కర్**

**నక్కపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**

ఉద్యోగ, ఉపాధ్యాయ ఆకాంక్షలకు వ్యతిరేకంగా జిపిఎస్ బిల్లును శాసనసభలో ఆమోదించడం దుర్మార్గపుచర్య అని సిపిఎస్ ఉద్యోగులకు చీకటిరోజు అని విశాఖపట్నం జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు దాసరినాగేశ్వరరావు, టిఆర్అంబేద్కర్ ఆవేదన వ్యక్తంచేసారు. విశాఖపట్నంలో ఈసందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వీరు మాట్లాడారు.తాము అధికారంలోనికి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్నకాంట్రిబ్యూటరీ ఫెన్షన్ విధానాన్ని వారంలోపే రద్దుచేస్తామని హామీ ఇచ్చి ఉద్యోగుల అండదండలతో అధికారంలోనికి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి సర్కార్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన మాట తప్పినాలుగున్నరేళ్ళ తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు భిన్నంగాశాసనసభలో జిపిఎస్ బిల్లును ఆమోదించి ఉద్యోగులకు ఇచ్చిన హామీని శాసనసభ సాక్షిగా అపహాస్యం పాలు చేసారన్నారు. జిపిఎస్ బిల్లును ఆమోదించడం ద్వారా సిపిఎస్ ఉద్యోగుల ఆశలను రాష్ట్రప్రభుత్వం చిదిమేసిందని ఆరోపించారు. ఈరోజు సిపిఎస్ ఉద్యోగులందరికీ చీకటిరోజు, దుర్దినం అని వారు పేర్కొన్నారు. జిపిఎస్ వద్దని పాతఫెన్షన్ విధానాన్నే పునరుద్దరింపచేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులుపోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా ఏకపక్షంగా జిపిఎస్‌బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. గ్యారెంటీ లేని ఫెన్షన్‌స్కీమ్‌కు గ్యారంటీఫెన్షన్ అనిపేరు పెట్టడం ఉద్యోగ, ఉపాధ్యాయులను వంచించడమేనని అన్నారు. ఏరాష్ట్రంలో లేని కొత్తవిధానం దేశానికే ఆదర్శం అని ప్రభుత్వం చెపుతుందని ఉద్యోగినుండి కంట్రిబ్యూషన్ కట్టించుకునే విధానం దేశానికే ఆదర్శమెలా అవుతుందని వారు ప్రశ్నించారు. ఇచ్చిన హామీని అమలుచేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులఆకాంక్షలకు భిన్నంగా చర్యలు చేపడుతున్న ఈప్రభుత్వం తగు మూల్యం చెల్లించక తప్పదన్నారు.భవిష్యత్‌లో జిపిఎస్ చట్టం రద్దు, పాతఫెన్షన్ సాధించడం కోసం కలిసివచ్చే ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘాలను కలుపుకుని పోరాటాన్ని కొనసాగిస్తామని వారు తెలిపారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థులు

**పాయకరావుపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**



ఈనెల 27న స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిఫల్ స్టేడియంలో జరిగిన అండర్-19 బాలుర అలాగే బాలికల హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలనందు శ్రీప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభకనపరచి బాలికల జట్టుకు ఐదుగురు అలాగే పదిమంది ఎంపికయ్యారు. వీరు త్వరలో కర్నూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లాజట్టు తరుపున పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్ఎస్ భానుమూర్తి తెలియచేసారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, కోచ్‌లు సురేష్, బాలరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు దుర్గబాబు అభినందించారు.

## తొలగించిన 13 వేల ఉపాధి జాబ్‌కార్డులపై ఇంటింటా సర్వే చేయండి

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త**

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలంలో ఉపాధిహామీ పథకంలో 2007సం. నుండి నేటివరకూ పనుల కోసం జాబ్‌కార్డులను పొందిన పిదప తొలగించబడిన 13,500 జాబ్‌కార్డులపై ఇంటింటా సర్వే చేసి నివేదికను ఇవ్వాలని ఫీల్డ్‌అసిస్టెంట్లుకు రాజవొమ్మంగి యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు సూచించారు. 27 తేదీన రాజవొమ్మంగి వెలుగు మీటింగు హాలులో ఫీల్డ్‌అసిస్టెంట్లు, టిఏలకు సమావేశం ఏపిఓ సురేష్‌కుమార్ అద్యక్షతన జరిగింది. యంపిడిఓ మాట్లాడుతూ ఇంటింటా సర్వేలో జాబ్‌కార్డు తొలగించబడినవారు తిరిగి పనులకు వస్తారా లేదా వివరాలపై నివేదికను ఇవ్వాలన్నారు. ఉపాధిహామీ వేతనదారుల సంఖ్య 2,700 పూర్తి కావాలన్నారు.ఉపాధిహామీ జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానంలో ఇంకా 210 మందికి చేయాల్సి ఉందన్నారు. బ్యాంక్ ఎన్‌పిసిఐ లింక్ చేయాల్సిన 678 మందిని బ్యాంక్‌లకు తీసుకుని వెళ్ళి ఆన్‌లైన్ పని పూర్తి చేయించాలని యంపిడిఓ అన్నారు. కార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాసరావు, టిఏలు దుర్గశ్రీను, పెంటన్నదొర, లక్ష్మమ్మ, లోవకుమారి, రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**బయ్యవరం నుంచి కశింకోట వరకు ముస్లిం సోదరుల ర్యాలీ**

**కశింకోట,సెప్టెంబరు 28 ప్రభాతవార్త:**



మండలం లోని బయ్యవరం గ్రామంలో మహ్మమద్ ప్రవక్త జన్మదిన వేడుకల్ని గురువారం అన్సర్ మదిని జౌలియా దర్గా నుండి ముస్లిం సోదరులంతా గ్రామ పురవీధుల నుండి ఊరేగింపుగా కశింకోట నూరి మసీదు వరకు మహ్మద్ ప్రవక్త మీలాదున్నబి.ఉత్సవము వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా మైనార్టీ సెల్ అధ్యక్షులు యస్.కే బాబర్,మత పెద్దలు మాట్లాడుతూ ఈ పండుగ మత సామరస్యానికి ప్రతీక అన్నారు.మహ్మద్ ప్రవక్త శాంతి ప్రబోధం విశ్వ మానవాళిక ఆచరణ యోగ్యం అన్నారు.ప్రజలందరికీ మీలాదున్నవి శుభాకాంక్షలు ముస్లిం సోదరుల తెలిపారు.అనంతరం కశింకోట నూరి మసీదు లో కశింకోట అబ్దుల్ అజిషా ఖాదరి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా మైనార్టీ జిల్లా సెల్ అధ్యక్షులు ఎస్కే బాబర్,అబ్దుల్ కలాం ఆజాద్,మౌలానా నసీం,మక్బూల్,మౌలానా జాఫర్,ఎస్.కే బుఖారి,సయ్యద్ సలీం,సయ్యద్ తాజుద్దీన్,అబ్దుల్ మజీద్,నూర్ నబి,సయ్యద్ రహమతుల్లా,ఎస్ఎంఎస్ ఆలీ,ఎంఎ రబ్బాని ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## 62వ వార్డులో ఘనంగా అన్నసమారాధన

**ములగాడ,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త**



విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీయంసీ 62వ వార్డు దుర్గానగర్‌లో శ్రీశ్రీశ్రీ గణేష్ నవరాత్రి పూజ మహోత్సవాల సందర్భంగా స్టార్ దుర్గ యూత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 62వ వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జి మాలినాయుడు పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను, వాటి ఔన్నత్యాన్ని భావి తరాలకు అందించాలని కోరారు. యువత ఆధ్యాత్మిక చింతన కల్గి వుండాలని కోరారు. కమిటీ సభ్యులు నర్సింగరావు, ఈశ్వరరావు, రమణ, వెంకటస్వామి, సునీల్, స్థానిక మహిళలు వరలక్ష్మి, నాగమణి, యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ కరపత్రాల పంపిణీ

**గాజువాక,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త**



స్కిల్ డవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, జాతీయ తెదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆద్వర్యంలో గురువారం గాజువాక కూడలిలో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులో వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమమని, అమానుషం అని అన్నారు. ఇది పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ చేసిందని అన్నారు. ఇది ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికలలో సైకో పాలనకు,ముఖ్యమంత్రికి జగన్‌మోహన్‌రెడ్డికి రిటర్న్ గిఫ్ట్ తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజువాక తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రభుత్వం పెద్దపీట

**అనకాపల్లి ఎంపి సత్యవతి**

**ఎలమంచిలి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



ప్రభుత్వం దివ్యాంగులకు పెద్దపీట వేసిందని ఎలమంచిలి పరిధిలో రిజిస్ట్రేషన్లు అలాగే అర్హులైన దివ్యాంగులకు సంభందించిన ఉపకరణాలు ఉచితంగా అందచేస్తారని ఈ అవకాశం దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవలసిందిగా అనకాపల్లి ఎంపి సత్యవతి కోరారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల వద్ద గురువారం దివ్యాంగులకు ఎంపిసత్యవతి చేతులమీదుగా ఉపకరణాలను, సహాయపరికరాలను అందచేసారు. పరీక్షలలో, ఉద్యోగాలలో అలాగే దివ్యాంగులకు సంభందించిన అనేక అంశాలను అవకాశాలను ఎంపి తెలియచేసారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్, ఎంపిపి బోదుపుగోవింద్, మున్సిఫల్ వైస్‌చైర్మన్ గుప్తా, తహసిల్దార్ రాణిఅమ్మాజీ, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్ కొండలరావు, ఎలమంచిలి పట్టణ వైసిపి అధ్యక్షులు దొర, రూరల్ అధ్యక్షులు త్రినాథ్, వైద్యశాఖ అధికారులు, అనేకమంది దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఏపిలో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని నిరాహార దీక్ష

**జగదాంబ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**




నేనుసైతం బాబుకోసం 48 దీక్ష తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ ఎపిలో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరుతూ గురువారం రాష్ట్ర తెలుగు విద్యార్థి ఆధ్వర్యంలో అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్ జిలాల తెలుగుదేశం పార్టీ కార్యాలయలో 48 గంటలు నిరాహారదీక్షలో పాల్గొన్నారు. టిడిపి విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లాశ్రీనివాసరావు పూలమాల వేయడంతో దీక్ష మొదలుపెట్టిన ప్రణవ్ గోపాల్ దీక్షకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్సీ దువ్వారపురామారావు, శాసనసభ మాజీ శాసనసభ్యులు పల్లాశ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి గండిబాబ్జి, జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శి పాశర్లప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్,జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, జిలాల క్రిస్టియన్‌సెల్ అధ్యక్షుడు ఉరుకూట డేవిడ్, పొడుగుకుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కెఎల్ శాటిలైట్ ప్రయోగం

**జగదాంబ, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త**

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి రూపొందించిన కెఎల్‌శాట్-1 విజయవంతం అయ్యింది. దీంతో ఆ యూనివర్శిటీలో విజయోత్సవాలు జరిగాయి. విశ్వవిద్యాలయం చైర్మన్ కోనేరు సత్యన్నారాయణ శాటిలైట్‌ను నింగిలోకి వదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు రూపొందించిన శాటిలైట్‌ను తాను లాంచ్‌చేయడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. గన్నవరం, చెన్నై ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్ అనుమతితో ఈ ప్రయోగం చేసినట్టు పేర్కొన్నారు. సర్వత్ర ఉత్కంఠ నడుమ కొనసాగిన ఈ ప్రక్రియ ఎట్టకేలకు విజయవంతం కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పరిశోధకులు ముందుగా చెప్పినట్టుగానే సుమారు గాలిలో గంటన్నరపాటు ప్రయాణించిన ఎల్‌శాటిలైట్-1 భూమి గరుత్వాకర్షణ దాటుకుని సుమారు 35 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంది. గురువారం ఉదయ 10.30- గంటలకు శాటిలైట్ పంపిన సిగ్నల్స్ ప్రకారం సత్తెపల్లి సమీపంలో ట్రాక్ అవుతున్నట్టు రూపకర్త డాక్టర్ కె.శరత్‌కుమార్ వెల్లడించారు.

## సీత రాముడి కట్న కథానికం ప్రారంభం

**ఆరిలోవ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

ఆసక్తికరమైన కథ, కథనంతో అత్తాకోడళ్ల మధ్య సాగే సీతే రాముడికట్నం సీరియల్ అక్టోబర్ 2 సోమవారం నుండి శనివారం వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ సీరియల్లో అత్తాకోడళ్ల మధ్యనున్న ప్రత్యేకమైన బంధాన్ని కొత్త కోణంలో చూపించనున్నారన్నారు. అనుకోకుండా ముడిపడే సీతారాముల బంధం, సహజమైన అందంతో ఆత్మ సంతృప్తికి ప్రాధాన్యమిచ్చే కోడలు, ఆకర్షించే బాహ్యసౌందర్యమే ప్రధానమైనదని భావించే అత్త మధ్య సాగే ఈ కథలోని మలుపులు సీరియల్ని మరింత ఆసక్తికరంగా మారుస్తాయన్నారు. నిరాడంబరత, నిష్కల్మషమైన మనసుతో నిజాయితీగా జీవించే సీత అనే సాధారణ అమ్మాయి చుట్టూ తిరుగుతుందన్నారు. సీతే రాయుడి కట్నం సీరియల్ ప్రారంభంతో మిగతా సీరియల్స్ ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయి తెలిపారు.

## గెలాక్సీ ఎం.ఎఫ్‌పై శాంసంగ్ ప్రత్యేకమైన ధరలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

తమ విస్తృతంగా ప్రసిద్ది ప్రసిద్ది చెందిన గెలాక్సీ ఎం , గెలాక్సీ ఎఫ్ సీరీస్ నుంచి ఎంపిక చేసిన స్మార్ట్ ఫోన్స్ పై సాంసంగ ఉత్తేజభరితమైన ప్రత్యేకమైన ధరలు ప్రకటించింది. కస్టమర్స్ ఇప్పుడు గెలాక్సీ ఎం ఓ 4 మరియు గెలాక్సీ ఎఫ్ ఓ 04 గెలాక్సీ ఎఫ్ ఓ 04ను రూ. 6499 ఆరంభపు ధరకు కొనుగోలు చేయవచ్చు గెలాక్సీ ఎం ఓ 4, గెలాక్సీ ఎఫ్ఓ 04ను సాటిలేని స్టైల్లో లభిస్తున్నాయి జెన్ జెడ్ వినియోగదారులు అవసరాలను తీర్చిడానికి సాటిలేని అనుభవం నిరంతరంగా సామర్థ్యాన్ని అందిస్తున్నాయి. వివిధ పనులు చేసి మరియు అందరి కంటే తమను ప్రధమ స్థానంలో ఉంచే సమర్ధవంతబమైన డివైజ్‌ను కోరుకునే వినియోగదారులు కోసం గెలాక్సీ ఎంఓ 4 రూపొందించబడింది. శక్తివంతమైన స్మార్ట్‌ఫోన్ అనుభవం అందిస్తోంది.

## ఏడబ్ల్యూ 23 ప్రచారాన్ని ప్రారంభించిన మోచి ఘూస్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

మెట్రో బ్రాండ్ లిమిటెడ్ నుంచి ఉన్న అద్భుతమైన ఉత్పత్తి మోచి ఘూస్ నాణ్యత శైలికి పర్యాపదంగా ఉంది మోచి ఇప్పుడు మోచి నుంచి ఆటమ్న 2023కు సంబంధించిన సరికొత్త కలెక్షన్ ను అందించింది. మోచీలో ఉత్పత్తుల్ని కొనుగోలు చేసేందుకు ఎల్లప్పుడూ మంచి సమయమే ఎందుకంటే నేటి యువత ఎల్లప్పుడూ జెన్ జెడ్ సరికొత్త ఫ్యాషన్ వైపు మొగ్గు చూపుతున్నారు. వారు తమసహజ శైలిలో జీవితాన్ని సంపూర్ణంగా జీవించాలని అనుకుంటున్నారు. ఇప్పుడు కలెక్షన్ అన్ని సందర్భాలలో బహుముఖ ఫ్యాషన్ ఫార్వర్డ్ స్టైల్‌ను అందించడంలో మోచి నిబద్ధతను ప్రతి సందర్భాన్ని తగ్గట్లుగా అనుగుణంగా రూపొందించబడ్డాయి. ప్రతి క్షణాన్ని ఆనందించండి ఎందుకంటే ఇది ఎల్లప్పుడూ మంచి సమయం నేటి యువత జెన్ జెడ్ కోసం ఫ్యాషన్ ఫార్వర్డ్ స్టైల్ రంగంలో మోచీ అల్టమేట్ డెస్టినేషన్‌గా నిలిచింది.

## పేదలకు గృహాలను అందుబాటులోకి తేవాలన్నదే ఎస్ఎఫ్ఎంజి లక్ష్యం

**జగదాంబ, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త**

దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అందబాటు ధరల గృహ రుణ కంపెనీలలో ఒకటైన ఎస్ఎఫ్ఎంజీ గృహశక్తి ,ఏలూరులో తమ మొదటిశాఖతో ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది రాష్ట్రంలో 9వ శాఖ. రాష్ట్ర మంతటా వీలైనంత ఎక్కువ మందికి సరస మైన ధరల్లో గృహాలను అందుబాటులోకి తీసుకురావలనే సంస్థ ధృడమైన లక్ష్యంను ప్రదర్శిస్తుందని ఎస్ఎంఎఫ్‌జి గృహశక్తి ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీపక్ పాల్కర్ చెప్పారు. గతంలో ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీగా గుర్తింపు పొందిన ఎస్ఎంఎఫ్‌జి గృహశక్తి, తమ విస్తృతమైన అనుభవం, బలమైన పేరెంటేజ్, దేశవ్యాప్తంగా డిస్ట్రిబ్యూషన్, బలమైన రిస్క్ మేనేజ్‌మెంట్ ఫ్రేమ్ వర్క్‌తో గృహ, గృహాభివృద్ధి చేసే గృహ నిర్మాణంతో పాటుగా తనఖా రుణాలు, మధ్యస్థాయి డవలపర్‌లకు కొత్త లేదా పున:వియం వాణిజ్య ఆస్తి వాణిజ్య ప్లాట్లు, నిర్మాణ ఫైనాన్స్‌కోసం రుణాలుసహా విస్తృతమైన రుణాల ఫోర్ట్‌ఫోలియోను కలిగి ఉందని తెలిపారు.

## ఘనంగా భగత్‌సింగ్ 116వ జయంతి



**జగదాంబ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

విప్లవకారుడు, స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ 116వ జయంతి వేడుకలనుశ్రీస్వామి వివేకానంద సంస్థ ఆవరణలో ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంస్థ గౌరవాధ్యక్షుడు, సంఘసేవకుడు డాక్టర్ జహీర్‌అహ్మద్, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మకుసద్ అహ్మద్ పాల్గొని, ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ బ్రిటిష్‌వారికి వ్యతిరేకండా పోరాడి, అతి చిన్నవయసులోనే ఉరితీయ బడ్డాడన్నారు. భారతదేశ స్వాతంత్ర్య కోసం ప్రణార్పిచిన ప్వసమరయోధుడ భగత్‌సింగ్ అని పేర్కొన్నారు. అనంతరం వృద్ధులకు,మహిళలకు చీరలు, పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ అద్యక్షుడు సూరాడ అప్పారావు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ఐడియా కనెక్టడ్‌ను ఆవిష్కరించిన పాలీక్యాబ్ ఇండియా

**విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

భారతదేశంలో అతిపెద్ద వైర్లు , కేబుల్స్ తయారీదారు, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎఫ్ ఎం ఈ జీ కంపెనీలలో ఒకటైన పాలిక్యాబ్ ఇండియా దాని భవిష్యత్తు వ్యాపార రోడ్‌మ్యాప్‌కు మర్గానిర్దేశం చేసే దాని పునరుద్ధరించిన బ్రాండు గుర్తింపు తత్వశాస్త్రాన్ని ఆవిషకరించింది. కేబుల్స్ వైర్ల తయారీలో దాని శ్రేష్టతకు ప్రసిద్ధి చెందినప్పటికీ పాలిక్యాబ్ ఆధునిక గృహాల కోసం సమగ్రమైన విద్యుత్ పరిష్కారాలను అందించడానికి దాని పరిధులను సత్వైతం విస్తిరించింది. కొత్త బ్రాండ్ గుర్తింపునున ఆవిష్కరించిన సందర్బంగా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇందర్ జైసింఘాని మాట్లాడుతూ ఒక ఎలక్ట్రికల్ స్టోర్‌గా ప్రారంభమైనప్పటి నుంచి కేబుల్స్ వైర్ తయారీలో అగ్రగామిగా నిలపటం వరకూ పాలిక్యాబ్ అదుభుతమైన ప్రయాణాన్ని ప్రతిభింబిస్తున్నామన్నారు. భవిష్యత్తు ఉత్పత్తులు సేవల ద్వారా మా కస్టమర్లను ఆకట్టుకోవటానికి మారాల్సిన అవసరం ఉందని గ్రహించాము. మేము ఎల్లప్పుడూ ఆవిష్కరణ స్థిరత్వం కస్టమర్ కేంద్రీకృతమై దృష్టి సారించడం ద్వారా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు.

## 1వ తేదీన ఫ్రెండ్స్ కామెడీక్లబ్ వినోదాల విందు

**జగదాంబ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

అక్టోబర్ 1వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 9 గంటలవరకు ఫ్రెండ్స్ కామెడీక్లబ్ (విశాఖపట్నం -హైదరబాద్) ఆధ్వర్యంలో 'వినోదాల విందు) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు వ్యవస్థాపక అధ్యక్షుడు , ఫ్రెండ్స్ కామెడీక్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఫ్రెండ్స్ కామెడీక్లబ్ యం.వి.సుబ్రహ్మణ్యం తెలిపారు. ముఖ్యఅతిధులుగా కళావేదిక వ్యవస్థాపకులు డా.నందూరి రామకృష్ణ, టాక్స్ కన్సల్టెంట్,ఎన్‌రీచ్ ప్రెసిడెంట్ తిలక్‌పట్నాయక్, రంగసాయి గ్రంథాలయం వ్యవస్థాపకుడు బాదంగీరుసాయి, ప్రఖ్యాత ఎస్ట్రాలజిర్ జి.శివప్రసాద్, స్టీల్‌ప్లాంట్ జిఎం.బి.మాల్యాద్రి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## అలరించిన హిందీ, తెలుగు సినీ సంగీత విభావరి




**జగదాంబ, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త**

సత్య సుమధుర స్వరాలు కల్చరల్ అసోసియేషన్ పదో వార్షికోత్సవంను పురస్కరించుకుని గురువారం సాయంత్రం డాబాగార్డెన్స్‌లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రంలో 'చాంద్ మేరా దిల్' శీర్షికన హిందీ,తెలుగు మెగా మ్యూజికల్ నైట్ అందరి మన్ననలను అందుకుంది. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్ సెక్రటరీ పి.బి.ఖాన్ అద్భుత గానంతో సహచర గాయనీమణులతో హిందీ, తెలుగు చిత్రాల్లోని పాటలను మృధుమధురంగా ఆలపించి అందరి మన్ననలు అందుకున్నారు. గాయనీ, గాయకులు సత్యవతి,కిరణ్‌కుమార్,షబీహా,సబీనా,కీర్తి,లావణ్య, రమేష్‌కుమార్ పట్నాయక్,సమీర్‌లు పలు చిత్రాల్లోని పాటలను ఆలపించారు. సంగీతాభిమానులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.







## ఘనంగా మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలు



గాజువాక సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

బిసి రోడ్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారుదుపూడి పరదేశి ఆధ్వర్యంలో నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గుర్రం జాషువా గుంటూరు జిల్లాలో జన్మించే అంచలంచలుగా విద్యాభ్యాసించి ఈ రాష్ట్రం ఈ దేశం గర్వపడే విధంగా అనేక కవిత్యాలు, కావ్యాలు, సత్య హరిచంద్రుని పద్యాలు, కురుక్షేత్రం లో పద్యాలు, తెలుగు వారికి ఉపయోగపడే విధంగా వందలాది నవలు, కావ్యాలు రాసి ప్రజలకు అందించారాని కొనియాడారు. చనిపోయిన కొన్ని సంవత్సరాలైనా వారి జయంతులు, వర్ధంతులు జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తిప్పల దేవన రెడ్డి, మాజీ డిసిఎం చైర్ పర్సన్ పల్లా చిన్న తల్లి, గంట్యాడ గురుమూర్తి, గంగులూరి రోజా రాణి, సంపంగి ఈశ్వరరావు, ములకలపల్లి వెంకటేష్, పిట్టారెడ్డి, ధనాల ఉమా, కాకినాడ పెంటారావు, పల్లా పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

## మహా ప్రవక్త హజ్రత్ మహమ్మద్ పుట్టినరోజు సందర్భంగా భారీ ర్యాలీ

గొలుగొండ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



మహా ప్రవక్త హజ్రత్ మహమ్మద్ పుట్టినరోజు సందర్భంగా ఏఎల్ పురం గ్రామంలో మసీదు నుండి ముస్లిం సోదరులు అందరూ అంబేద్కర్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్తల గురించి విపులంగా మసీదు గురువైన కరీం వివరించారు. ర్యాలీలో మత పెద్దలు పిల్లలు పెద్దలు విరిగా పాల్గొని ప్రచారం చేశారు.

## గుర్రం జాషువా జయంతి కార్యక్రమం



చోడవరం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ప్రసన్న భారతి అంబేద్కర్ షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్క్ ప్రసాద్ సమన్వయం తో నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి కార్యక్రమం చోడవరం సిటిజెన్ కాలనీ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో అంబేద్కర్ భవన్ అధ్యక్షులు ఎన్.దేముడు మాస్టారు అధ్యక్షతన ముఖ్యవక్తగా ప్రాత రాజశేఖర్... వక్తలుగా.. టివి రమణ మాస్టారు, గురుజాడ ఫౌండేషన్ కన్వీనర్ నూకాచారి, ఏంవి స్వామి మాస్టారు, రిటైర్డ్ ఆర్‌జెడి తిరుపతి రావు అతిథులుగా అడ్వకేట్ జాన్ బాబు, దేముడు టీచర్, వజ్జుల ప్రకాశరావు, రెడ్డి గంగరాజు, ఏ.రవిశంకర్ టీచర్ పాల్గొన్న కార్యక్రమం లో ఇంటర్, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా ఏఆర్‌డి బైరా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి భషీర్ పాల్గొన్నారు. ముఖ్య వక్త రాజశేఖర్ ఏంతో స్ఫూర్తిదాయకంగా జాషువా జర్నీ, సాహిత్యం, అభ్యుదయ కవిగా రచయితగా నేటికీ కూడా సమాజంపై అతని ప్రభావం తిరుగులేదని, ఫిరదౌసి, గబ్బిలం, స్మశాన వాటికలో అద్భుతమైన పద్యాల్ని రచనల్ని ఉటంకిస్తూ ఏంతో రంజింప చేశారు. విద్యార్థులలో ఒక పుత్తేజం తీసుకువచ్చారు. రాజశేఖర్‌కి వసతి గృహం వార్డెన్ ఈశ్వర రావుకి ప్రసన్న భారతి, అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు బైరా సంస్థ ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ భవన్ సభ్యులు వర ప్రసాద్ వందన సమర్పణ చేశారు. గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

హుకుంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామ సర్పంచ్ వెంకటపూర్ణిమ కోరారు. పంచాయితీలో గల డిచింతల వీధి గ్రామమైన బంధ వీధిలో జ్వరాలతో బాధపడుతున్న జరపీడుతులను పరామర్శించారు. గతవారం రోజులుగా జ్వరాలతో బాధపడుతున్నారని గ్రామస్తులు తమదృష్టికి తీసుకు రావడంతో వెంటనే స్పందించి స్థానిక మెడికల్ ఆఫీసర్ డా.గాయత్రి దృష్టికి తీసుకెళ్లి సత్వర వైద్య సేవలు అందించామని ఆమె తెలిపారు. తరచుగా వర్షాలు పడుతుండడంతో నీరు బురదగా ఉంటుందని మీరు తాగేటప్పుడు వేడి చేసుకుని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పూర్ణిమ కనక వాలంటరీ ఈశ్వరమ్మ, ఆసవర్కర్ రాము లమ్మ, వైఎస్ఆర్సిపి నాయకులు అనిల్, గ్రామస్తులు రామయ్య, త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

### తారకరామ రిజర్వేయర్ నూతన గేట్లు నిర్మాణానికి

## 12.50 లక్షలు మంజూరు : డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు



మాడుగుల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

మండలంలో తారక రామా ఆయకట్టు రైతులతో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గురువారం సమావేశం నిర్వహించారు. రిజర్వాయర్ గేట్లు మర మ్మతులకు గురి కావడం వల్ల రిజర్వాయర్‌లో నీరు నిల్వ ఉండకుండా రైతులు ఇబ్బంది పడుతున్నారని, నూతన గేట్లు ఏర్పాటుకు జలవనుల శాఖ అధికారుల ద్వారా ప్రతిపాదన పంపి, ఈ గేటు నిర్మాణం పూర్తయితే రిజర్వాయర్‌లో నీటి నిలువ ఉండి సకాలంలో రైతులకు నీరు అందించగలమని మంత్రి సీఎం జగన్‌కి తెలిపారు. వెంటనే స్పందించిన సిఎం కావాల్సిన నిధులను తక్షణం మంజూరు చేశారు. సీఎం జగన్ నూతన గేట్లు ఏర్పాటు కోసం రూ.12.50 లక్షలు మంజూరు చేశారని రైతులకు మంత్రి తెలిపారు. త్వరితగతిన ఈ గేట్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధి శాఖ అధికారులకు మంత్రి సూచించారు. రిజర్వేయర్ అభివృద్ధి పనుల పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## లక్ష రూపాయల సీఎం సహాయనిధి చెక్ అందజేసిన డిప్యూటీ సిఎం

మాడుగుల,సెప్టెంబర్28, ప్రభాతవార్త

మండలానికి చెందిన చింతా కాళేశ్వరి ఆరోగ్య పరి స్థితి బాగోకపోవడంతో ఆమె ఇటీవల ప్రైవేట్ ఆస్ప త్రిలో వైద్య సేవలు పొందారు. వైద్య సేవలు నిమి త్తం అయిన ఖర్చు కోసం సీఎం సహాయ నిధికి ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుండి దరఖాస్తు చేసు కోగా ఆమెకి లక్ష రూపాయల నగదు మంజూరు అయింది. ఈ చెక్కను సదరు వ్యక్తి కుమారుడు వెంకటనారాయణమూర్తికి మంత్రి ముత్యాల నాయుడు గురువారం అందజేశారు. సీఎం వల్ల పొందుకున్న లబ్ధిపట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు డుంబ్రిగూడలో స్పందన


పాడేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ఈనెల 29వ తేదీ శుక్రవారం డుంబ్రిగూడలో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రకటించారు. డుంబ్రిగూడ ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించే స్పందనకు జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమం ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం శాఖాధికారులు సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. డుంబ్రిగూడలో స్పందన ఉన్నందున పాడేరులో స్పందన రద్దు చేశామని ఎవరూ పాడేరుకు రావద్దని కలెక్టర్ సూచించారు.

## ఐక్యంగా గెలుపునకు కృషి

### వైవి సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డిలను కలిసిన నియోజకవర్గ నేతలతో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు,సెప్టెంబర్28, ప్రభాతవార్త



కార్యకర్తల ఐక్య కృషితో 2024 సార్వత్రిక ఎన్నికల్లో అల్లూరి సీతారామరాజు జిల్లాలో మళ్లీ వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేస్తామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త, టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డిని గురువారం పాడేరు నియోజకవర్గం నేతలతో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో పార్టీ స్థితిగతులపై ఇద్దరి నేతలు ఆరా తీశారు. అల్లూరి జిల్లాలో ముఖ్యంగా పాడేరు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ఢోకా లేదని ఆమె తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు అంతా ఐక్యంగా పనిచేస్తున్నారని 2024లో మళ్ళీ వైఎస్సార్సీపి జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేసేందుకు సంసిద్ధంగా ఉన్నార న్నారు. పార్టీలో ఎటువంటి విభేదాలు లేకుండా అంతా కుటుంబ సభ్యులాగే పని చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజలకు జరిగిన మేలు గురించి వివరిస్తూ... ఇంకా చాలా గ్రామాలకు రహదారి సౌకర్యాలు లేని పరిస్థితులతో పాటు మరికొన్ని సమస్యలను వివరించారు. గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాను వెళుతున్నప్పుడు ప్రజలు తెలియజేసినటువంటి సమస్యలను ఇద్దరి నేతల దృష్టికి భాగ్యలక్ష్మి తీసుకొచ్చారు. ఆమెను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నర్సింగరావు, కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్, మండల అధ్యక్షులు జల్లిబాబులు, సచివాలయ మండల కన్వీనర్ బండి సుధాకర్, సీనియర్ నాయకులు గాడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆయన సేవలకు సత్కారం...



నక్కపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఆయాచోట్ల ఆయన అందిస్తున్న సేవలకు గ్రామస్తులు వారిని అభినందిస్తున్నారు. మండల కేంద్రమైన నక్కపల్లిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు కార్యక్రమాల్లో టైప్ మాస్టర్‌గా పేరు పెట్టు పిలిచే నవర నూకరాజు శర్మను వివిధ కాలనీలో ఘనంగా సత్కరిస్తున్నారు. ఈ మేరకు గురువారం బండారు పేటలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో గ్రామ పెద్దలు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు శర్మను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ తనపై చూపిస్తున్న ఆదరణకు ఏమిచ్చిన రుణం తీర్చుకోలేనని అన్నారు. అనంతరం బండారు పేటలో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బండారు పేటకు చెందిన పెద్దలు ,కమిటీ సభ్యులు చేనేత సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాథ్‌ను కలిసిన ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు....

నక్కపల్లి,సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అనకాపల్లి జిల్లా ప్రతినిధులు గురువారం తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రిడేషన్ మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇల్లు నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేయాలని, కోరుతూ పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లి చర్చించారు. అనకాపల్లి జిల్లాలో ఉన్న జర్నలిస్టులందరకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికయిన పెంటకోట జోగినాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయిన ఆళ్ళ వెంకట అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎన్నికయిన వి.డి.వి కొండల రావు, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోయిలాడ చంద్ర శేఖర్‌లను అభినందించారు. జిల్లా అభివృద్ధి కోసం సహకరించాలని మంత్రి గుడివాడ అమర్నాథ్ పాత్రికేయులకు సూచించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పందించి త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నభి వేడుకలు... శాంతి ర్యాలీ.. తరలి వచ్చిన ముస్లిం పెద్దలు...



నక్కపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ప్రవక్త మహమ్మద్ జయంతి సందర్భంగా గురువారం మండలంలోని ముస్లిం గ్రామాల్లో ప్రజలు ఆ గ్రామాలను కలుపుకొని భారీ ఎత్తున శాంతి ర్యాలీ నిర్వహించారు. నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లో కలుపుకొని ప్రత్యేకంగా వాహనాల్లో కుటుంబాలతో సైతం ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పెద్ద బోధి గల్లం మసీదు వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ నక్కపల్లి వెదులపాలెం గ్రామాలతోపాటు జాతీయ రహదారితో పాటు గ్రామాలను కలుపుకొని ర్యాలీ సాగింది. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఈ కార్యక్రమం సందర్భంగా జెండాలు ఎగురవేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, ఎంపిటిసి కోల్నాటి బుజ్జిలు ప్రార్థనలో పాల్గొన్నారు. ముస్లిం పెద్దలు మహమ్మద్ ప్రవక్త ఈ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు వారి సంక్షేమానికి ఇప్పుడు ఎప్పుడు కట్టుబడి ఉంటాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 9 గ్రామాలకు చెందిన ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులు సరే ఉపాధ్యాయులేరి?

### పాఠశాలలు తెరచి నాలుగు నెలలు కావస్తున్న ఉపాధ్యాయుడు జాడలేక విద్యాభ్యాసానికి నోచుకోని గిరి బాల బాలికలు -గిరి బిడ్డల చదువులు గాలికొదిలేసిన అధికారులు- ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



వేసవి సెలవులు ముగిసి నాలుగు నెలలు కావస్తున్న ఇప్పటికీ ఉపాధ్యాయుడు పాఠశాలకు రాలేదంటే నమ్ముతారా? ఇది ముమ్మాటికి నిజం జీకేవీధి మండలం అమ్మవారి దారకొండ గ్రామంలో నాలుగు నెలలుగా ఉపాధ్యాయుని జడ కనిపించుట లేదు పాఠాలు నేర్పించే ఉపాధ్యాయుడు ఎప్పుడొస్తాడోనని పాఠశాల ఎప్పుడు తెరుస్తారోనని ఎదురుచూస్తూ కాలం వెలదీస్తున్నారు. ఆ గ్రామంలో గిరి బాలబాలికలు ఈ విషయంపై అధికారులకు ప్రజాప్రతినిధులకు స్థానిక సర్పంచ్ ఎంపీటీసీలకు పలుమార్లు సమాచారం అందించి తమ గోడును వివరించినప్పటికీ ఎవరు స్పందించలేదని ఆ గిరి బాలబాలికల తల్లిదండ్రులు వాపోతున్నారు. కార్పొరేట్ తరహా విద్యా అందిస్తున్నామని అన్ని వసతులను అందించి ఉపాధ్యాయులను నియమిస్తున్నామని ప్రచారాలతో సరిపెడుతున్నారే తప్ప మారుమూల ప్రాంత సమస్యలపై విద్యా విధానాలపై ఉపాధ్యాయుల నియామకాలపై ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించడం లేదని బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్లే పాఠశాలలు తెరిచి నాలుగు నెలలవు తున్న మా గ్రామానికి ఉపాధ్యాయుడు కొరత ఉందని గ్రామస్తులు అన్నారు. విద్యానభ్యాసించాల్సిన విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయుడు లేక ఎలా విద్యనభ్యసించాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారని నాలుగు నెలలుగా ఒక గ్రామంలో ఉపాధ్యాయుడు లేకపోతే అధికారులకు చీమకుట్టినట్లు లేకపోవడం మమ్మల్ని ఎంతో బాధిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ఉపాధ్యాయుడిని నియమించి గిరి బాలబాలికలకు విద్యానందించే ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఎస్ఎఫ్ఎస్ఐ ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ భగత్ సింగ్ జయంతి



నర్సీపట్నం, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త

నర్సీపట్నం బిసి బాలుర వసతి గృహాల్లో ఎస్ఎఫ్ఎస్ఐ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఎస్ఐ డివిజన్ సెక్రటరీ జి.గీతాకృష్ణ మాట్లాడుతూ భగత్ సింగ్ స్వాతంత్ర్యం కొరకు చిన్న వయసులో ఉరికంబాన్ని ముద్దాడుకున్నారు. అలాగే అనేక గంద్రాలు చదివి జీవితాంత మతవిశ్వాలకు బిన్నంగా ఉన్నారని చెప్పారు. సమాజంలో నిజమైన సమసమాజం మార్క్సిజంతోనే సాధ్యమని నమ్మిన విప్లవవీరుడు అని కొనియాడారు. కావున భగత్ సింగ్ స్ఫూర్తితో చదువుతో పాటు, దేశంలో విద్యా కాషాయకరణకు, స్టీల్ ప్లాంట్, బియస్ఎన్ఎల్, ఎస్ఐసి వంటి ప్రభుత్వ పరిశ్రమలు ప్రైవేటీకరణలకు ఉద్యమించాలన్నారు. అప్పుడే భవిష్యత్ తరాలకు ఉపాధి కలిగి సామాజిక న్యాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సభ్యులు పి.రాజు, పి.భూషణరావు, గంగాధర్ పాల్గొన్నారు.

## సీతం, సి.ఎస్.సి అకాడమీ ఆఫ్ మెయిటీ భారత ప్రభుత్వ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం

మాధవధార, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



సీతం ఇంజనీరింగ్ కళాశాల, సి.ఎస్.సి అకాడమీ, భారత ప్రభుత్వ సంస్థ మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా ఈ సంస్థ విద్యార్థులు, అధ్యాపకులలో నైపుణ్యాభివృద్ధికి శిక్షణను ఇస్తారు. విజయనగరం జిల్లాలోని సి.ఎస్.సి అకాడమీతో మొదటిగా అవగాహన ఒప్పందాన్ని విద్యా సంస్థ సీతం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఎస్సీ, ఎస్టి విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో శిక్షణ పొందేందుకు ఉచితంగా కోర్సులు నేర్పిస్తూ సి-డాక్, ఐఈఈఈ సర్టిఫికేట్ జారీ చేస్తుంది. అలాగే కళాశాలలోని అధ్యాపకులు, విద్యార్థుల కోసం ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ ప్లాట్‌ఫారమ్‌లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం ద్వారా 1,500 మంది విద్యార్థులు, అధ్యాపకులు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో స్వావలంబనను పెంపొందించుకోవడానికి వీలు కల్పిస్తుందని తెలియ జేశారు. సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు సమక్షంలో ఎంఓయూపై కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి, సిఎస్.సి.అకాడమీల వి.ఎల్.ఇ.వై రామ్మోహన రావు సంతకాలు చేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.డి.వి.ఎ నాయుడు, సి.ఎస్.సి అకాడమీల వి.ఎల్.ఇ.వై రామ్మోహనరావు, సి.ఎస్.సి అకాడమీ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్‌లు పి.సౌజన్య పాల్గొన్నారు.



మిలాద్ ఉన్ నబి సందర్భంగా మహమ్మద్ ప్రవక్త జయంతిని పట్నంలో జరిగిన శాంతి ర్యాలీలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌తోపాటు పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్న దృశ్యం... (నక్కపల్లి, ప్రభాతవార్త)

## విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



నర్సీపట్నం, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, సతీమణి కళావతిలు గురువారం విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు.

## చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్ష

యలమంచిలి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



నియోజకవర్గంలో ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్ష 16వ రోజు యలమంచిలి నియోజకవర్గ నాయకులచే జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ పప్పల చలపతి రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పప్పల చలపతిరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులకు వ్యతిరేకంగా ప్రతీ కార్యకర్త ప్రతి గ్రామాలలో ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వివరించాలని చెప్పారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎప్పుడు కూడా ఇలాంటి కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదని ఈ ప్రభుత్వం కావాలనే ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చెప్పిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు వాళ్ళ కుటుంబంపై ఈ ప్రభుత్వం కావాలనే బురద జల్లుతుందని, చంద్రబాబు నాయుడు మచ్చలేని వ్యక్తిని అలాంటి వ్యక్తిపై ఈ ప్రభుత్వం కావాలనే అక్రమ కేసులు బనాయిస్తుందని తెలిపారు. ఈ అక్రమ కేసులపై జాతీయ పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో బాబుతో నేను అనే కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని, ఈ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను వారికి వివరించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయబాబు, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి సూర్య నాగేశ్వర రావు, మండల అధ్యక్షులు జనపరెడ్డి నరసింగరావు, వసంతవాడ దిన్ బాబు, ఇత్తం శెట్టి రాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రటరీ ఆడారిరమణ బాబు, ఎంపీటీసీ నీరుకొండ నరసింగరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కసిరెడ్డి ప్రసాద్, రాష్ట్ర అంగన్వాడి సంఘం ఉపాధ్యక్షురాలు రాజన నారాయణమ్మ, జనసేన నాయకులు రాజాన సోమనాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి యాంద్ర అప్పల నాయుడు, ఆదిమూర్తి, శ్రీనివాసరావు, మహశక్తి కమిటీ సభ్యులు లాలం శాంతి, లా శాంతి యూనిట్ ఇంఛార్జి రమణ, కరణం రవి, చిన్నారావు, తెలుగు యువత నాయుకులు కాళ్ళ రాజు, బూత్ ఇన్‌చార్జులు, గ్రామ శాఖ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 65వార్డ్‌లో ప్రధాన కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన



గాజువాక, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

జీవీఎంసీ 65 వ వార్డు కెఎల్ రావు నగర్‌లో రూ.కోటి వ్యయంతో చేపట్టనున్న ప్రధాన కాలువ నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ వార్డుల్లో అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. వర్షాల పడేటప్పుడు ప్రధాన కాలువలు, గెడ్డల ద్వారా నీరు సజావుగా పారేందుకు గాను ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం కుంటుపడిందని, వైసీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్ పాలనా పరమైన సేవలను ప్రజలకు చేరువ చేస్తూనే అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. వార్డ్ కార్పొరేటర్ బి నరసింహపాత్రుడు, జోన్-6 డీఈ ఎంఆర్ఎస్ అప్పారావు, ఏఈ శివ, వర్క్ ఇన్‌స్పెక్టర్ గోపాల్, నాయకులు పాల్గొన్నారు.

## విశాఖలో డీజేల బేజారు

### అమ్యామ్యాల మత్తులో ఖాకీలు..! -భారీ ఎత్తున బాణాసంచా కాలుస్తూ ప్రజలను బెంబేలెత్తుస్తున్న వైనం -80 డెసిబుల్స్ దాటితే అత్యంత ప్రమాదకరమంటున్న వైద్యులు -చూసీచూడనట్టు వదిలేస్తున్న పోలీసులు - పోలీస్ కమిషనర్ శివశంకర్ అయ్యన్నార్ దృష్టి సారించాల్సిందే

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో డీజేల మోత హోరెత్తిస్తుంది. వినాయక చవితి ఉత్సవాల్లో కర్ణబేరులు పగిలిపోయేంత విపరీతమైన శబ్దాలతో డీజేలను మ్రోగిస్తూ గుండెలు అగేలా చేస్తున్నారు. పోలీస్ కమిషనర్ శివశంకర్ అయ్యన్నార్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ వినాయక చవితు ఉత్సవ నిర్వాహకులు విపరీతమైన శబ్దాలతో డీజేలను పెడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీనికి తోడు వినాయక చవితు ఊరేగింపు ల్లో భారీ ఎత్తున పెద్ద పెద్ద శబ్దాలతో బాణాసంచా పేలుస్తూ ప్రజలను బెంబేలెత్తుస్తున్నారు. ముఖ్యంగా భీమిలి, ఆనందపురం, ఆరిలోవ, పిఎంపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో విపరీతంగా డీజేల పేరిట ప్రజలను బెంబేలెత్తుస్తున్నారు. ఇదేమి ఘోరమని ప్రశ్నించిన వారిపై నిర్వాహకులు తిరగబడే పరిస్థితులు విశాఖలో దాదాపు అనీ ప్రాంతాల్లో కనపడుతుంది. సాదరంగా వినాయక చవితు ఉత్సవాలను నిర్వహించాలంటే పోలీసుల అనుమతులు తప్పనిసరి. పోలీసులు తెలిపిన షరతుల మేరకే ఉత్సవాలను నిర్వహించాల్సి ఉంది. కానీ కొందరు అనుమతులు పొందిన తర్వాత పోలిసుల షరతులను పక్కన పెట్టి ఇష్టానుసారం డీజేల మోతతో కోలనీలను హోరెత్తిస్తున్నారు. ఇంత జరుగుతున్న చర్యలు చేపట్టాల్సిన స్థానిక పోలీసులు అమ్యామ్యాల మత్తులో జోగుతూ ఉత్సవ నిర్వాహకులకు అండగా నిలుస్తునట్టు తెలుస్తుంది. పోలీసులే పట్టించుకోకపోవడంతో వినాయక చవితు ఊరేగింపులు పేరిట డీజేలను మ్రోగిస్తూ ప్రజలు అనారోగ్యం బారిన పడేలాచేస్తున్నారు.

### పెద్ద శబ్దాలు ప్రమాదకరం...

డీజే లేదా లౌడ్ స్పీకర్ల పెద్ద శబ్దం కొన్నిసార్లు ప్రజల ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని వైద్యులు వెల్లడిస్తున్నారు. అకస్మాత్తుగా పెరుగుతున్న శబ్దం కారణంగా హృదయ స్పందనను పాడు చేస్తుందని స్పష్టం చేస్తున్నారు. దీని కారణంగా రక్తం గడ్డకట్టడం, స్ట్రోక్, గుండె వైఫల్యం వంటి సమస్యలు కూడా సంభవించవచ్చని వైద్యులు చెబుతున్నారు.

### 80 డెసిబుల్స్ దాటితే ప్రమాదమే....

శబ్ద తీవ్రతను డెసిబుల్స్‌లో కొలుస్తారు. మనం వినే శబ్దాలు 80 డెసిబుల్స్ వరకు వుంటే ఎటువంటి ఇబ్బందీ ఉండదు. 85 డెసిబుల్స్ దాటితే ప్రమాదంగా భావించాలి. 85 డెసిబుల్స్ దాటిన శబ్దాలను 8గంటలపాటు వింటే కొద్దిరోజుల్లోనే చెముడు వచ్చే అవకాశముందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. 88 డెసిబుల్స్ దాటి నాలుగు గంటలు వింటే అత్యంత ప్రమాదమని, 91 డెసిబుల్స్ దాటితే తీవ్రమైన ప్రమాదంగా భావించాలని వైద్యులు పేర్కొంటున్నారు. ఇదే రకంగా విశాఖలో వినాయక చవితు ఉత్సవాల ఊరేగింపుల్లో విపరీతమైన శబ్దాలతో డీజేలను మ్రోగిస్తూ ప్రజలు ఇబ్బంది పడేలా చేస్తున్నారు.

### విపరీతమైన డీజే శబ్దాలతో ఎన్నో సమస్యలు..

విశాఖలో పోలీసుల షరతులను బేఖాతరు చేస్తూ విపరీతమైన శబ్దాలతో డీజేలతో ప్రజలను ఇద్దందులు పెడుతున్నారు. పరిధికి మించి శబ్దాలను వినడం వల్ల వినికిడి సమస్యతోపాటు ఇతర సమస్యలు వచ్చే అవకాశముందని వైద్యులు చెబుదుతున్నారు. భారీ శబ్దాల వల్ల గుండెపోటు రావచ్చు. (గుండె దడ ఉన్నవాళ్లు డీజే శబ్దాలను వినడం వల్ల తీవ్రమైన ఒత్తిడికి గురవుతారని అంటున్నారు. నీరసంతో బాధపడే వారికి కార్డియాక్ అరెస్టు కావచ్చునని నిపుణులు చెబుతున్నారు. విపరీతమైన శబ్దాలు విన్నప్పుడు గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలు ముడుచుకుపోతాయని, దీనివల్ల గుండెకు రక్త సరఫరా ఆగిపోయి గుండెపోటు రావచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అలాగే నెర్వ్ సిస్టమ్ దెబ్బతినే అవకాశముందని పేర్కొంటున్నారు. చెవిలో వుండే కాక్లియా అనే భాగం శబ్ద తరంగాలను మెదడుకు చేరుస్తుందనీ, పరిధికి మించిన శబ్దాలను వినడం వల్ల కాక్లియాలో వుండే నరాలు ఒత్తిడికి గురై డ్యామేజీ అయి వినికిడి కోల్పోయే ప్రమాదం ఉందని వైద్యులు పేర్కొంటున్నారు. పెద్ద శబ్దాలు వినడం వల్ల కొందరికి కళ్లు తిరగడం, వాంతులు కావడం, తలనొప్పి, చిరాకు రావడం జరుగుతుంది. ఇంకా గర్భిణుల్లో అధిక శబ్దాలు అబార్షన్‌కు కారణమవుతాయని కావున ఉత్సవాల్లో విపరీతమైన డీజీ సౌండ్స్‌కు అనుమతులు ఇవ్వొదంటూ పోలీసులను ప్రజలు కోరుతున్నారు.

## వైఎస్ఆర్ వాహన మిత్ర సమగ్ర సమాచారం

మాధవధార, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ఆర్ధిక సహాయం చేయడం ద్వారా ఆటో, టాక్సీ, మ్యాక్సీ ఓనర్ కమ్ డ్రైవర్లకు రూ.10వేలు ఆర్ధిక సహాయం చేయడం ద్వారా వారి వాహనం ఫిట్నెస్ ఇతర రిపేర్లు చేసుకోవడానికి అవకాశం కల్పించ బడిందని జీవో ఎంఎస్ నెం.34 టి.ఆర్, రోడ్స్, బిల్డింగ్స్ డిపార్ట్మెంట్ తేది.09.09.2019 ద్వారా ఈ పథకం అమలు చేయబడిందని 2019-2020సం.కు గాను 32,778 మంది లబ్దిదారులకు 32.77 కోట్ల ఆర్థిక సహాయం అందించడం ద్వారా విశాఖపట్నం జిల్లా ఈ పథకం అమలులో రాష్ట్రంలో మొదట స్టానంలో నిలిచిందని 2020-2021 సంవత్సరమునకు గాను 38,001 మంది లబ్దిదారులకు 38.01 కోట్ల ఆర్థిక సహాయం అందించడం ద్వారా విశాఖపట్నం జిల్లా ఈ పథకం అమల్లో రాష్టం మొదటి స్థానంలో నిలిచిందని 2021 -2022 సంవత్సరమునకు గాను 34,059 మంది లబ్దిదారులకు 34.05 కోట్ల ఆర్థిక సహాయం అందించడం ద్వారా విశాఖపట్నం జిల్లా ఈ పథకం అమలులో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది.

**జిల్లాలు విడిపోయిన తర్వాత విశాఖపట్నం జిల్లాలో వాహన మిత్ర పథకం ద్వారా అర్హత పొందిన లబ్దిదారులు...**

2022 -2023సం.కు గాను 20711 మంది లబ్ధిదారులకు 27.71 కోట్ల ఆర్థిక సహాయం అందించిన ద్వారా విశాఖపట్నం జిల్లా ఈ పథకం అమలులో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని జివో ఎంఎస్ నెంబర్ 45టి.ఆర్, రోడ్స్, బిల్డింగ్స్ డిపార్ట్‌మెంట్ తేదీ.05.08.2023 ద్వారా ఈ పథకం అమలు చేయబడిందని 2023-2024 సంవత్సరమునకు గాను 21,134మంది లబ్దిదారులకు రూ.21.13 కోట్ల ఆర్దిక సహాయం అందించడం ద్వారా విశాఖపట్నం జిల్లా ఈ పథకం అమలులో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని ఈ పథకం ద్వారా గత 5 సం.లో విశాఖ జిల్లాలో 146.67 కోట్ల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు.

## జగనన్న చావిడికి డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు వరాల జల్లు

7వ పేజీ తరువాయి..

ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం గృహ నిర్మానంలో మంత్రి ఆర్థిక సహకారం ఎనలేనిది కాలనీ వాసులు కొనియాడారు. ఈకార్యక్రమంలో అనంతరం నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించి పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని సూచన చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు స్థానిక వైసీపీ నాయకులు అధికారులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ గోడాన్స్ నిర్మాణంకి శంకుస్థాపన చేసిన మంత్రి కాకాని

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తోడ్పాటుతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కృషితో ఆనందపురం మండలం కణమాం పంచాయితీ గోరింటలో 5ఎకరాలు భూమిలో 20కోట్లు రూపాయలు నిధులతో విశాలవంతమైన ఏపీ భేవరీస్ డిపో నిర్మాణంకి శ్రీకారం చుట్టి అవంతి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె నారాయణస్వామి చేతుల మీదుగా శంకుస్థాపన గుడివాడ అమర్నాథ్ వైవి సుబ్బారెడ్డి స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు భూమి పూజ చేయడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోనే 3లక్షలుకు పైగా ఓట్లు కలిగిన అతిపెద్ద నియోజకవర్గం అయిన భీమిలిలో సంక్షేమం అభివృద్ధి క్రింద వేయి కోట్లు వచ్చిస్తే అందులో భాగంగా ఒక్క ఆనందపురం మండలం కే 400కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేయడం జరిగిందని పరిపాలనా రాజధానిగా విశాఖ వస్తున్న తరుణంలో అన్ని రకాల వనరులు ఉన్న భీమిలిలో ఉండి పాలన అందించడానికి భీమిలి ఎంపిక చేసుకోవడం సంతోషించ దగ్గ విషయం అని అలాగే ఇదే ఆనందపురంలో గత ప్రభుత్వాలు వేములవలసలో పేదవారికి వేములవలసలో పేదవారికి ఇళ్లు ఇవ్వకపోగా కోర్టులో కేసు వేస్తే కోర్టులో జయంచి పదలు అందరికి నా పాలనలో అందించడం జరిగింది అని గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం పరిష్కారం చేయడం జరిగిందని కంపెనీలు కూడా రావడం పార్కులు నిర్మాణంతో భవిష్యత్తులో ఉన్నవమైన ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని ఇక్కడ ఏదైతే భూమిని సేకరించారో ఇక్కడే ఎంఎస్ఎన్ లే అవుట్ నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కి చెప్పడంతో పాటుగా అంచెలంచెలుగా భీమిలి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని చెప్పారు. అనంతరం నారాయణస్వామి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా పైసా లంచం లేకుండా వాలంటీర్లు ద్వారా పాలన అందిస్తూ నూతన పాలన కు శ్రీకారం చుట్టి పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా పాలన చేసి పేదల మనసుల్లో ఉన్నారని ఈరోజు ఇక్కడ నేను మంత్రిగా ఉన్న సమయంలో ఇక్కడ ఏపి భేవరిస్ డిపో రావడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. వై.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ పేదల కళ్ళలో ఆనందమే చూడటమే జగనన్న లక్ష్యం అని పేదలకు సేవలు అందించడంలో తండ్రి ఒక అడుగు వేస్తే ఆయన కుమారుడైన జగనన్న పది అడుగులు వేసి రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యం అనేలా పాలన అందించారని భూమలు ఇచ్చిన రైతులకు గతంలో నా చేతులు మీదుగా చెక్కు అందించడం జరిగింది అని మిగతా వారికి త్వరలో అందివ్వడం జరుగుతుంది అని మిగతా వారికి త్వరలో అందివ్వడం జరుగుతుంది అని అలాగే సోదరుడు అవంతి భీమిలి నియోజకవర్గం అభివృద్ధికై ఎంతో కృషి చేసారని రాబోయే ఎన్నికల్లో భీమిలిలో అవంతిని బాధ్యతతో గెలిపించుకునే బాధ్యత మీపై ఉందని అవంతి భీమిలి నియోజకవర్గంలో ఉన్న సమస్యలునా దృష్టికి తీసుకువస్తే పరిష్కారంకి చేయడానికి ముందు ఉంటానని చెప్పారు. ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ముత్తంశెట్టి ఎప్పుడూ అసెంబ్లీ సమావేశాలుకి వచ్చినా ముఖ్యమంత్రిని కలిసిన ప్రతీ సారి భీమిలి నియోజకవర్గం సమస్యలు ప్రస్తావిస్తూ సీఎం దృష్టిలో పెట్టి పట్టువదలని విక్రమార్కుడులా సాధిస్తారని ఐటీ శాఖ మంత్రిగా శాఖ పరంగా నావంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు మండలం వైసీపీ శ్రేణులు, సచివాలయం కన్వీనర్లులు గృహ సారథులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నసమారాధనలో పాల్గొన్న మేయర్

7వ పేజీ తరువాయి..

చేయడం ఎంతో సంతోషమని, ఇంతటి భారీ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసిన గణేష్ యూత్ సభ్యులను ప్రత్యేకంగా మేయర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బొని శ్రీను, సూరిబాబు, బుజ్జి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యారంటీ పెన్షన్ స్కీంతో ఉద్యోగులకు భద్రత

7వ పేజీ తరువాయి..

మినిమం పెన్షన్ మొత్తం 5రకాల ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు.

### సాక్ష్యాలు చెరిపేయగల సమర్థుడు చంద్రబాబు

రాష్ట్రపతి ప్రధాని పదవులు ఎవరికెళ్లాలో నిర్ణయించిన వ్యక్తి ఢీల్లీలో చక్రాలు తిప్పిన వ్యక్తి స్వయం ప్రకటిత సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కర్త ఆద్యుడు సంపద సృష్టికర్తగా చెప్పుకునే చంద్రబాబు స్కాంలు చేసి బెయిల్‌పై బయట ఉంటే సాక్షాలు ఇట్టే చెరిపేయడం ఆయనకు ఎంత మాత్రము కష్టం కాదని అన్నారు. చంద్రబాబు బయటకు వస్తే న్యాయం సత్యం, ధర్మాన్ని బతకనిస్తారా అని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

## మనుషులంతా ఒక్కటే అని చాటి చెప్పే ...

7వ పేజీ తరువాయి..

ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా దేవన్‌రెడ్డి మాట్లాడుతూ ఈద్ మిలాద్ ఉన్ నబీ అనేది ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని సూచిస్తుందని ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముస్లింలు రాత్రంతా మసీదులలో ప్రార్థనలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటారని అన్నారు. పలు చోట్ల ఊరేగింపులు కూడా నిర్వహిస్తూ ఒకరికొకరు సోదరభావాన్ని చాటుకుంటారని తెలియజేశారు ప్రపంచ వ్యాప్తంగా మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని ఈ రోజు ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగ మిలాద్-ఉన్-నబీ అని అన్నారు. 66వ వార్డు వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ రాష్ట్ర మైనార్టీ సెక్రెటరీ ఎస్ఎండి గౌస్ మైనార్టీ నాయకులు ఇర్ఫాన్, లుక్మన్, దుబాయ్ భాషా ఇక్బాల్ నసీర్, మేతి, ఖాజా, భాషా షాహిద్, బాబా పర్వేజ్, సమీర్, అలీ, ముస్లిం కమిటీలు యూత్ కమిటీలు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది మెట్రో రైలు పనులు ప్రారంభం

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖ వాసుల చిరకాల స్వప్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వచ్చే ఏడాది జనవరి నుంచి పనులు ప్రారంభంకానున్నాయి. ఏపీలోనే తొలిసారి జనవరి 15న సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మొదట విడతగా 76.90 కిలోమీటర్ల లైట్ మెట్రో నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. మొదటిగా 42 స్టేషన్లతో కూడిన మూడు కారిడార్లనిర్మాణం జరగనున్నది. 9.699 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుంది. ఇందుకు వీలుగా నిధుల సమీకరణ వేగవంతం చేయాలని మెట్రో రైల్ కార్పొరేషన్ ను ప్రభుత్వం ఆదేశించింది. అదే విధంగా బీచ్ రోడ్డులో ట్రామ్ కారిడార్ ఒక మణిహారంగా రాబోతోంది. ముఖ్య జంక్షన్ల నుంచి బీచ్ రోడ్డు ప్రాంతాలకు కూడా ట్రామ్ ని నాలుగు కారిడార్లను గుర్తించారు. కోస్టల్ బ్యాటరీ నుంచి భీమిలి వరకు ట్రామ్ కారిడార్ ఏర్పాటు చేస్తారు. స్టీల్‌ప్లాంట్ నుంచి అనకాపల్లి, ఎన్ఏడీ జంక్షన్ నుంచి పెందుర్తి వరకు ట్రామ్ కారిడార్ ఏర్పాటు ప్రతిపాదన ఉంది.

## ఏయులో మెడికల్ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి

ఏయులో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు ఏయు వీసీ ఆచార్య పీవీజీడి ప్రసాద్ రెడ్డి వెల్లడించారు. బీచ్ రోడ్డు ఏయు సాగరిక కన్వెన్షన్ లో రీసెంట్ ట్రెండ్స్ ఇన్ అప్లికేషన్స్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ టెక్నాలజీస్ అంశంపై న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగం, నేషనల్ అసోసియేషన్ ఫర్ అప్లికేషన్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ ఇన్ ఇండస్ట్రీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ఆర్-2023 జాతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఏయు లో జరుగుతున్న ప్రగతిని వివరించారు. రేడియేషన్ టెక్నాలజీ ద్వారా అద్భుతమైన సాంకేతిక ప్రగతి సాకారం అవుతున్నాదన్నారు. ఈ దిశగా యువత పరిశోధకులు ఆవిష్కరణ లు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ -2020 భాగంగా అన్ని అంశాల్లోను విద్యావ్యవస్థను భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. ఇందులోభాగంగా ఏయు గత నాలుగేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఏయులో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కళాశాలకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే వర్సిటీలో ఫార్మసీ, బయో కెమిస్ట్రీ, మైక్రో బయోలజీ, సైకాలజీ వంటి అనుబంధ కోర్సులను అందిస్తున్నాం అన్నారు. ఈ నేపథ్యంలో మెడికల్ కోర్సులను కూడా వర్సిటీలో అందుబాటులోకి తేవాలని భావిస్తున్నామన్నారు. స్టార్టప్ సిలికాన్ వ్యాలీ మాదిరిగా ఇన్నోవేషన్స్, ఆవిష్కరణల దిశగా యువతను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆవిష్కరణల రంగంలో ఫ్లాష్ టెక్నాలజీని పరిశోధకులు అందిపుచ్చుకోవాలన్నారు. రేడియో ఐసోటోప్స్, రేడియేషన్ టెక్నాలజీ ప్రాధాన్యత పెరుగుతుందన్నారు, ఆయన అందుకు అనుగుణంగా యువ పరిశోధకులు ఆవిష్కరణలు ఉండాలన్నారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ అజిత్ వర్గీస్ మాట్లాడుతూ రేడియేషన్ టెక్నాలజీలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ అవకాశాలు అందిపుచ్చుకొని ఆవిష్కరణలు, నూతన పోకడల దిశగా యువత శాస్త్రవేత్తలు కృషి చేయాలన్నారు. సర్ సీవీ రామన్, ఆచార్య సీఆర్ రావులు ఈ రంగంలో చేసిన పరిశోధనలను వివరించారు. వారి స్ఫూర్తితో యువత మరెన్ని ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు. ఈ సదస్సులో ఏయు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస రావు తదితరులు ప్రసంగించారు. అనంతరం వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన రేడియేషన్ టెక్నాలజీ ఆధారిత ఉత్పత్తుల ప్రదర్శనను వీసీ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్రిట్ సీఈ ఎగ్జిక్యూటివ్ ప్రదీప్ ముఖర్జీ, నారీ ప్రధాన కార్యదర్శి పీజే ఛాండీ, సదస్సు చైర్మన్ ఆచార్య ఏ.దుర్గాప్రసాద రావు, న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగాధిపతి ఆచార్య వీవీ లక్ష్మీనారాయణ తదితర్లు పాల్గొన్నారు.

## మిలాద్-ఉన్-నబి కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి

7వ పేజీ తరువాయి..

ఈ సందర్భంగా పలు చోట్ల ఊరేగింపులు కూడా నిర్వహిస్తూ ఒకరికొకరు సోదరభావాన్ని చాటుకుంటారని తెలియజేశారు. కార్పొరేటర్ ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఈ రోజు మహ్మద్ ప్రవక్త వచ్చిన రోజుని ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని అలాగే మనుషులంతా ఒక్కటేనని చాటిచెప్పే గొప్ప పవిత్రమైన పండుగ మిలాద్-ఉన్-నబి అని అన్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇర్ఫాన్, లుక్మాన్, దుబాయ్ భాషా ఇక్బాల్ నసీర్ మేతి, ఖాజా, భాషా షాహిద్, బాబా పర్వేజ్ సమీర్, అలీ ముస్లిం కమిటీలు యూత్ కమిటీలు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి నియోజకవర్గానికి....

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



విజయదశమి నాటికి పరిపాలన రాజధాని భీమిలి నియోజకవర్గానికి తరలి రానున్నదని దీంతోపాటు ఈ నియోజకవర్గంలో ప్రభుత్వం సుమారుర 100కోట్లు రూపాయలు పెట్టుబడి పెట్టబోతోందని వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డిగనేటర్ వై.వి.సుబ్బారెడ్డి చెప్పారు ఆంధ్రప్రదేశ్ బేవరేజ్ కార్పొరేషన్ ఆద్వర్యంలో ఆనందపురం మండలం గోరింటా గ్రామంలో సుమారు 5ఎకరాలలో 20కోట్ల రూపాయలు వ్యయంతో ఎక్సైజ్ కాంప్లెక్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి వై.వి.సుబ్బారెడ్డి ఉపముఖ్యమంత్రి ఎక్సైజ్ శాఖ మంత్రి నారాయణస్వామి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సభలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో రానున్న మూడు నాలుగు నెలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేప్టటబోతున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ ప్రాంత సర్వతోముఖా భివృద్ధిపై దృష్టి సారించారని తెలియజేశారు. ఏపిఐఐసీకి భూములు ఇచ్చిన రైతులకు 28కోట్ల రూపా యలు నష్టపరిహారంగా చెల్లించామని ఆయన చెప్పారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉపముఖ్యమంత్రి గా చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ విశాఖ చుట్టుపక్కల ప్రాంతాలలో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి వివిధ పరిశ్రమలతో చేయించిన ఘనత మంత్రి గుడివాడ అమర్నాధ్కు దక్కిందని కొనియాడారు. జగనో మ్మహన్‌రెడ్డి తన ప్రభుత్వంలో పేదవాడు ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశంతో వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేదల తలరాతలు మార్చేందుకు వారి పిల్లలకు నాణ్యతతో కూడిన ఆంగ్ల విద్యను అందిస్తున్నారని చెప్పారు. తాను మీ కుటుంబానికి మేలు చేశాను అన్న భావన కలిగితే తనకు ఓటేయాలని జగన్మోహన్‌రెడ్డి ధ్యేరంగా చెప్పగలుగుతున్నారని దేశంలో ఏ ముఖ్యమంత్రి అయినా ఇటువంటి ప్రకటనల చేయగలిగారా అని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి దేశ చరిత్ర నేమార్చారని మంత్రి నారాయణస్వామి కొనియాడారు. చంద్రబాబునాయుడుపై అన్యాయంగా కేసులు బనాయించారని తెలుగుదేశం పార్టీ ఆరోపిస్తోందని అయితే జనం వాటిని నమ్మకుండా వాస్తవాలు తెలుసుకున్నారని అన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ మాట్లాడుతూ ఎక్సైజ్ కాంప్లెక్స్ ఈ ప్రాంతానికి రావడం వలన స్థానికులకు ఉపాధి లభిస్తుందని అన్నారు. సీఎం విశాఖకు వస్తున్న నేపథ్యంలో భీమిలి ప్రాంతానికి ప్రాముఖ్యత పెరిగిందని అమర్నాధ్ చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూడా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు దృష్టి సారిస్తున్నారని ఆయన వివరించారు. సభకు అధ్యక్షత వహించిన మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గ స్వరూపం పూర్తిగా మారబోతుందని దీంతోపాటు ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించబోతున్నాయని తెలియజేశారు. విశాఖపట్నం పోర్టు నుంచి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ వరకు ఆరు లైన్ల రహదారి రానున్నదని చెప్పారు.

## కాశ్మీరీ యూత్ ఎక్సేంజ్ కార్యక్రమం...

7వ పేజీ తరువాయి..

ప్రోగ్రామ్ నిర్వహించటం జరుగుతుంది. ఈ యువ సమ్మేళనానికి సంబంధించిన గోడపత్రికను తారువలోని ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ గ్రామీణ భివృద్ధి మంత్రి బూడి ముత్యాలనాయుడు ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సంప్రదాయాలు మనం తెలుసుకోవడం ఈకార్యక్రమం ముఖ్య ద్దేశమని జిల్లా యువ అధికారి జి మహేశ్వరరావు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభ్రద మండల జెడ్పీటీసీ కర్రీ సత్యం, పలువురు నాయకులు జిల్లా యువ అధికారి జి.మహేశ్వరరావు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహిత ఆర్ లీలా ప్రసాద్‌రెడ్డి జాతీయ యువ వాలంటీర్ గుంపాన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాథ్‌ని భేటీ అయిన మంత్రి నారాయణస్వామి

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కె నారాయణస్వామి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్‌తో గురువారం భేటీ అయ్యారు. విశాఖపట్నంలో జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం నగరానికి చేరుకున్న మంత్రి నారాయణస్వామి మిందిలోని అమర్నాధ్ క్యాంప్ కార్యాలయానికి చేరుకుని ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ ఆథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్ కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు కసింకోట మండల పార్టీ అధ్యక్షుడు మలసాల కిషోర్ బుచ్చయ్యపేట జడ్పిటిసి దొండా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుపై రాష్ట్రపతి, ప్రధానమంత్రికి ఫిర్యాదు

జగదాంబ, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకునిరసనగా చంద్రబాబునాయుడు సతీమణినారా భువనేశ్వరిని తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ కలుసుకున్నారు. ఈ సదరళీంగాభువనేశ్వరిని రామ్‌కలిసి ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. చంద్రబాబు అరెస్టు తర్వాత ఢిల్లీ వెళ్ళి రాష్టపతి,ప్రధానమంత్రి, హోంశాఖ మంత్రని కలిసి ప్రస్తుత పరిస్థితులపై లిఖితపూర్వకంగా ఫిరాయదుచేసానన్నారు. అంతేకాకుండా జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కూడా కలిసి ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగతుతున్న అరాచకపాలనను, పోలీసుల తీరుపైనా ఫిర్యాదు చేసినట్టు బివిరామ్ తెలిపారు.

## 13వ వార్డులో అన్నసమారాధన



ఆరిలోవ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

స్థానిక 13వ వార్డు ఆరిలోవ దుర్గానగర్‌లో గురువారం నగరంలో వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా యువ చైతన్య యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ పార్గమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ఆయన చేతులు మీదుగా భక్తులు ప్రసాద వితరణ చేశారు. ఆయనతో పాటు వార్డు ఇంచార్జు కెల్ల సత్యనారాయణ, మహిళ అధ్యక్షురాలు కె. శిరీషా, డాక్టర్ నాయుడు, సచివాలయం కన్వనర్లు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## సాగర్‌నగర్‌లో వ్యక్తి అనుమానాస్పద మృతి

ఆరిలోవ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

ఓ వ్యక్తి అనుమానస్పదంగా మృతిచెందిన ఘటన సాగర్‌నగర్ చేపల మార్కెట్ వద్ద చోటుచేసుకుంది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు అరుకు జయంతివలస గ్రామానికి చెందిన సిరిగం ఆనందరావు(38) అనే వ్యక్తి బుధవారం సాయంత్రం తన స్నేహితులతో కలిసి వినాయకుని నిమర్జనానికి బీచ్‌కు వెళ్ళాడు. బీచ్‌కు వెళ్ళిన ఆనందరావు తెల్లవారే సరికి శవమై సాగర్‌నగర్ చేపల మార్కెట్‌లో ముఖంపై, శరీరంపై గాయాలతో అనుమానస్పదంగా మృతిచెంది ఉండడంతో స్థానికులు పోలీసులుకు సమాచారం అందజేశారు. దీంతో ఆరిలోవ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతిచెందిన ఆనందరావు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కెజిహెచ్ ఆసుపత్రి తరలించి, చుట్టు ప్రక్కల ఉన్నవారి నుండి ఆధారాలు సేకరించారు. ఆనందరావుది హత్య లేక మద్యం ఎక్కువగా సేవించి మృతిచెంది ఉంటాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో ఎస్.ఐ. జి.అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దారపాలెంలో రోడ్డు ప్రమాదం .. ఇద్దరికి గాయాలు

ఆరిలోవ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :



బీఆర్‌టీఎస్ దారపాలెం హైవే రోడ్డులో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయాలపాలయ్యారు. వివరాల్లోకి వేళ్తే దారపాలెం రోడ్డు వద్ద అగి ఉన్న పాలవ్యాను నుండి ఒక్క సారిగా డ్రైవరు డోర్ తీయడంతో వెనుక నుండి వస్తున్న కారు పాలవ్యాను డోను ఢీకొని ఎదురుగా ఉన్న బైకు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. దీంతో పాలవ్యాను డ్రైవరు కాలకి బలమైన గాయమవ్వడంతో పాటు బైక్ ఉన్న వ్యక్తి తలకి గాయమయింది. దీంతో ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాయాలపాలైన ఇద్దరిని చికిత్స నిమిత్తం దగ్గరిలో ఉన్న ఆసుపత్రికి తరలించారు.

## వర్సిటీలలో అంతరిక్ష పరిశోధనలకు ఇస్రో సహకారం

### - గీతంలో ఇస్రో శాస్త్రవేత్త ప్రదీప్‌కుమార్

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



విద్యార్థులు యువ పరిశోధకులు చంద్రయాన్ వంటి అంతరిక్ష ప్రయోగాల విజయాల నుంచి స్ఫూర్తి పొందుతున్నారని వారిని ప్రోత్సహిం చడానికి విశ్వ విద్యాలయాలలో అంతరిక్ష శాస్త్ర పరిశోధనలకు ఇస్రో సహకారం అందించడానికి సిద్ధంగా ఉందని ఇస్రో అట్మాస్ఫియరిక్ అండ్ స్పేస్ సైన్స్ ఏవియానిక్స్ చెక్ ఔట్ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కెరీర్ గైడెన్స్ సెంటర్ మరియు ఇఇసిఇ విభాగం సంయుక్తంగా గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు ప్రపంచంలోని వివిధ దేశాలు వందకు పైగా అంతరిక్ష ప్రయోగాలు జరిపినప్పటికి చంద్రుడిపై నీటి జాడలను గుర్తించిన ఘనత మాత్రం భారత్‌కే దక్కిందని పేర్కొన్నారు. ఈ ఏడాది రష్యా జపాన్ తదితర దేశాలు చేసిన ప్రయోగాలు విఫలం కాగా ఇస్రో చంద్రయాన్ విజయం సాధించడం వెనుక వైఫల్యాల నుంచి నేర్చుకున్న పాఠాలు కారణం అన్నారు. భారత అంతరిక్ష ప్రయోగాలు విజయవంతం కావడంతో ఇతర దేశాలు సహకారం కోరుతూ ముందుకు వస్తాన్నాయని తద్వారా పెద్దఎత్తున ఆర్థిక వనరులు లభిస్తాయన్నారు. అంతరిక్ష ప్రయోగాలలో ఉపగ్రహాల బరువును నిర్ధేశించడంలో ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానం గురించి ఆయన వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విక్రమ్ సారాబాయ్ వేసిన పునాది ఫలితంగా భారత దేశం అందరిక్ష రంగంలో దూసుకువెళుతోందని అన్నారు. కార్యక్రమంలో ఇఇసిఇ విభాగం అదిపతి ప్రొఫెసర్ బి సెవెన్‌త్‌లైన్ గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జిసిజిసి) డైరెక్టర్ వంశీకిరణ్ సోమయాజుల డాక్టర్ ఉమాదేవి, డిప్యూటీ డైరెక్టర్ ఎ. అనిల్‌కుమార్, కాంపిటెన్స్ డవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ రోజినా మాథ్యూస్, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం వివిధ విభాగాల అధ్యాపకులతో సమావేశం అయ్యారు.

## ఎమ్ఎస్ స్వామినాధన్ మృతికి గీతం సంతాపం

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



ప్రఖ్యాత శాస్త్రవేత్త భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎమ్ ఎస్ స్వామినాధన్ మృతి పట్ల గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు వ్యవసాయ రంగంలో సంస్కరణలతో పాటు పరిశోధనల ద్వారా ఆహార ఉత్పత్తుల వృద్ధి సాధించడం సాధ్యమని ఎమ్ఎస్ స్వామినాధన్ చాటిచెప్పారని తన ఫౌండేషన్ ద్వారా వ్యవసాయ పరిశోధనలను ప్రొత్సహించారని కొనియాడారు డాక్టర్ ఎమ్ ఎస్ స్వామినాధన్ సేవలను గుర్తిస్తూ 2012సంవత్సరంలో గీతం ఫౌండేషన్ యువతో స్ఫూర్తిని నింపిన డాక్టర్ ఎమ్ఎస్ స్వామినాధన్ మృతి తీరని లోటని ఆయన కుటుంబ సభ్యులకు గీతం తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## భారతీయ సంస్కృతుల వస్త్ర ప్రదర్శన

ఆరిలోవ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :



స్థానిక బీచ్ రోడు నోవాటేల్ నందు భారతీయ సంస్కృతులు వస్త్ర ప్రదర్శన సూత్రా ఎగ్జిబిషన్ రెండు రోజులు పాటు ఈ నెల 30, అక్టోబర్ 1 తేదీల్లో ప్రత్యేకించి దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భారతదేశంలోని వివిధ నగరాలలో ప్రదర్శనలు నిర్వహించటం ద్వారా విభిన్నమైన ఫ్యాషన్ వస్త్రాలను అందిస్తుందని వేర్వేరు డిజైనర్ ఉత్పత్తులు డ్రెస్సులు, గౌనులు, చీరలు, పాదరక్షలు, వివిధ ఉపకరణాలు ఇంకా అనుకమైనవి ప్రదర్శించబడతాయని, ఖాతాదారులు కోసం అంతర్జాతీయ మిళితమైన భారతీయ సంస్కృతులను మేళవించి సృష్టించిన అద్భుతమైన వస్త్రాల ను అందించుటకు మేము చొరవ చూపుతామన్నారు. ఈ ఎగ్జిబిషన్ సందర్శకులు విశ్వవ్యాప్తమైన ఫ్యాషన్ సున్నితత్వాన్ని భారతీయ వస్త్రాల శ్రేణి సౌలభ్యతనను స్వయంగా చూసే అవకాశం కలుగు తుందని, దేశం నలుమూలాలు నుండి తెచ్చిన నూతన వినూతనమైన ఉత్పత్తులను పరిచయం చేయు టకు కొనుగోలుదారులను ఆహ్వానించటం సూత్రా ఎగ్జిబిషన్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## అన్నసమారాధకు రూ.50,000 వేలు విరాళం

కశింకోట,సెప్టెంబరు 28 ప్రభాతవార్త

ముధవారం అనగా పరవాడపాలెం గ్రామం గంగు నాయుడు పాలెం కాలనీ లో వినాయక మహోత్సవాలులో భాగంగా అన్న సమారాధన కార్యక్రమంకి విచ్చేసిన కొత్తూరు కాలేజ్ జంక్షన్ వాస్తవ్యులు మొల్లి నాగు గంగునాయుడు పాలెం కాలనీ లో నర్మాణం లో ఉన్న శ్రీకృష్ణుడి ఆలయం కోసం 50,000 రుపాయిలు విరాళం అందిచారు.ఈ సందర్భంగా ఆయనని ఘనంగా సన్మానించిన చిన్న కృష్ణ యూత్ గంగునాయుగు పాలెం కాలనీ,మరియు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు ఉగ్గిన రమణ మూర్తి,వైసిపి నేతులు గొల్లవిల్లి శ్రీనువాసు,మొల్లి రమణ,పలా చిరంజీవి,సారిపల్లి శ్రీను,గోంతిన గంగాధర్, జనసేన పార్టీ నేతలు గొంతిని ఈశ్వర రావు,సారిపల్లి జిరంజీవి,ఇంకా యూత్ పాల్గొన్నారు.

## 'పిడుగుపాటు'కు గిరిజనుడు మృతి!

### లబోదిబోమంటున్న భార్య, పిల్లలు

కొయ్యూరు, సెప్టెంబర్28, ప్రభాతవార్త:

వెదురు కొక్కులకని వెళ్తే, ప్రాణముప్పు ఎదురైంది. పిడుగుపాటుకు ఒక గిరిజనుడు మృతిచెందిన సంఘటన వివరాలిలా ఉన్నాయి.మండలంలోని మారుమూల బూదరాళ్లపంచాయితీ, గరిమండ గ్రామానికిచెందిన కిల్లోభీమరాజు(39) తన బావమరిదితో కలిసి ఈ బుధవారం గ్రామానికిదరిలోని అటవీప్రాంతానికి వెదురుకొక్కులకోసంవెళ్లి చెరొక వెదురుపొదలవద్ద కొక్కులు సేకరిస్తుండగా, ఆ సమయంలో కురిసిన భారీవర్షసమయంలో కూతవేటు దూరంలో పడ్డ పిడుగువల్ల భీమరాజు అక్కడికక్కడే మృతిచెందాడు. దీనితో ఇతని భార్య, ఆరుగురు పిల్లలు లబోదిబోమంటూ విలపిస్తున్నారు. అయితే వైఎస్ఆర్‌బీమా కుటుంబంలో ఒకరికే ఉండటం, అది భార్యపేరుతోనే నమోదుకాబడి ఉండటంతో ప్రభుత్వం ద్వారా బీమా కూడా ఈ కుటుంబానికి వర్తించబడనట్టు తెలుస్తోంది. కాగా కుటుంబపెద్దను కోల్పోయిన ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ సాగినముత్యాలమ్మ, ఆమె తనయుడు వార్డుమెంబరు సాగినసంజీవ్ కోరుతున్నారు.

## పదకొండో రోజు 'భారీ'వినాయక ఊరేగింపులు..!

కొయ్యూరు, సెప్టెంబర్28, ప్రభాతవార్త



వినాయకచవితి జరిగి పదకొండవరోజైన గురువారం మండలంలో పలు గ్రామాల్లో వినాయక నిమజ్జన ఊరేగింపులు భారీగా నిర్వహించారు. మండలంలోని కొయ్యూరులో జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, టిడిపినేత అనిశెట్టి చిరంజీవి,సర్పంచ్ మాకాడ బాలరాజు, మేడిబోయినచిన్నా, విగ్రహదాత కర్రిసత్యనారాయణ, మాకాడబూర్గులయ్య, మొట్టడం నాగార్జున, ఉబ్బలరాజేష్, వి.ప్రసాద్ తదితర ఉత్సవకమిటిసభ్యుల నేతృత్వంలో వినాయక నిమజ్జన భారీఊరేగింపు ఆట పాటలతో బాణాసంచాతో నిర్వహించారు. అంతకుముందు నిర్వహించిన లడ్డూ వేలంపాటలో వినాయక లడ్డూను గ్రామానికిచెందిన అరిగట్ల నాగరాజు పాడుకున్నారు. రాజేంద్రపాలెంలో వినాయకగర్భగుడి వద్ద కూడా కమిటిసభ్యులు అనిశెట్టిరమణ, ఫోటోలబుజ్జి, కరాచిరామకృష్ణ, కొంకుపూడి అప్పారావు, కిరణ్, బగ్గుచంద్ర, దుర్గాప్రసాద్, శేషు తదితరులు భారీనిమజ్జన ఊరేగింపు నిర్వహించారు. ఆడాకులలో వినాయకనిమజ్జన ఊరేగింపు ఆడంబరంగా నిర్వహించారు. ఇక్కడ లడ్డూ వేలంపాటలో గ్రామానికిచెందిన యల్లంకి అప్పారావు(చిత్రం) రూ.35వేలకు పాడుకున్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో గురువారం వినాయకనిమజ్జన ఊనేగింపులు ఆడంబరంగా సాగాయి. కాగా ఊరేగింపుల్లో ఎటువంటి అల్లర్లు జరక్కుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

29-09Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:01 AM Page 1



# తెలుగు రాష్ట్రాల్లో కోటి మంది విద్యార్థులకు భగవద్గీత పుస్తకాల పంపిణీ



**తిరుమల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి :** "సనాతన హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత పెద్ద ఎత్తున నిర్వహించడంలో భాగంగా భగవద్గీతను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో రాయించి పుస్తకాలుగా ముద్రించి తెలుగు రాష్ట్రాల్లో కోటి మందికి పంపిణీ చేస్తామని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రకటించారు. తమిళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా భగవద్గీతను ముద్రించి ఆయా రాష్ట్రాల్లో విద్యార్థులకు అందించే ఆలోచన చేస్తామని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి పట్ల అచంచల భక్తి విశ్వాసం, దాన గుణం ఉన్న శేఖర్ రెడ్డిని స్వామి అనుగ్రహం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశంతో ఎల్ఏసీ చైర్మన్‌గా నియమించామన్నారు. చెన్నై స్థానిక సలహా మండలి చైర్మన్ శ్రీ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ చెన్నైలోని శ్రీవారి ఆలయం, పరిసరాలు ప్రస్తుతం 5.5 గ్రౌండ్ల స్థలంలో ఉన్నట్లు చెప్పారు. ఆలయాన్ని విస్తరించడానికి ఆలయాన్ని ఆనుకుని ఉన్న 3.5 గ్రౌండ్ల స్థలాన్ని కొనుగోలు చేశామని, మరో 1.5 గ్రౌండ్ల స్థలం కనుగోలు కోసం ఇప్పటి వరకు రూ. 19 కోట్లు విరాళం వచ్చిందని తెలిపారు. మిగిలిన మొత్తం దాతల నుండి సమీకరించడానికి భూదాన పథకం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. చెన్నైలోని రాయపేటలో 1.5ఎకరాల స్థలంలో పేదలు ఉచితంగా వివాహాలు చేసుకోవడానికి లక్ష్మణ మండపం పనులు త్వరలో భూమి పూజ చేయనున్నామన్నారు. కన్యాకుమారి, తిరుచ్చి, మదురై, కోయంబత్తూరులలో శ్రీవారి కళ్యాణోత్సవాలు నిర్వహిస్తామన్నారు. వేలూరులోని శ్రీ వారి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ శంకర్, మాజీ బోర్డు సభ్యులు కుమారగురు, డిప్యూటీ ఈవో విజయకుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అంతకు ముందు శ్రీ వారి ఆలయం వద్దకు చేరుకున్న భూమన కరుణాకర్ రెడ్డికి పలువురు ప్రముఖులు, అర్చకులు, అధికారులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం కరుణాకర్ రెడ్డి ఆలయ విస్తరణకు అవసరమయ్యే స్థలాన్ని పరిశీలించారు. ఆ తరువాత పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

**- రూ. కోటి విరాళం..** చెన్నైలోని శ్రీ వారి ఆలయ విస్తరణకు అవసరమైన భూమి కొనుగోలు కోసం ట్రూ వ్యాల్యూ హోమ్ సంస్థ తరపున వారి ప్రతినిధి రవిచంద్రన్ కోటి రూపాయల చెక్కును టిటిడి చైర్మన్ కరుణాకర్ రెడ్డికి అందజేసారు.

# ఆర్బీకేల ఏర్పాటుతో వ్యవసాయ విప్లవం

## ఆంధ్రకు తరలివస్తున్న విదేశీ పరిశీలకులు - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**పుంగనూరు,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రైతుభరోసాకేంద్రాల ఏర్పాటు తరువాత వ్యవసాయ విప్లవం మొదలైందని,రైతుల విలువైన కాలం కాపాడటంతో పాటూ,రైతువద్దకే ప్రభుత్వసంస్థలను,సేవాలను అందడం వల్ల ఊహించని ఫలితాలు సాధ్యమౌతున్నాయని రాష్ట్ర విద్యుత్,అటవీ,భూగర్భశాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మొత్తం ఆయన తన నియోజకవర్గంలోని పుంగనూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మండలంలోని పలుసచివాలయకేంద్రాలు,గ్రామాలలో రైతుభరోసాకేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ సెంటర్లు ప్రారంభించి వాటర్‌షెడ్ ఎక్విప్‌మెంట్ పంపిణీలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి విజన్ ఉన్న నాయకుడన్నారు. నాలుగేళ్లలో ఆయన పరిపాలనతో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు వెడుతోందన్నారు. విద్యవైద్యం ఆరోగ్యంతో పాటూ ఆయన వ్యవసాయం,రైతు సంక్షేమానికు ప్రాధాన్యత ఇవ్వారన్నారు. సిఎం చొరవతో పుంగనూరులో పెద్దఎత్తున రైతుభరోసాకేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ సెంటర్లు ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోనికి తీసుకువచ్చామన్నారు. పదిహేనేళ్ళ తరువాత ఫలాలు ఇచ్చే విద్యా వ్యవస్థను, ఏనాటికి ఆనాడే ప్రజలను కాపాడే వైద్యరంగాన్ని, ఇంతకాలం నష్టపోయిన వ్యవసాయ రంగాన్ని పూర్తి స్థాయిలో ఆదుకునేందుకు ఇచ్చిన వాగ్దానం మేరకు నాడునేడు, రైతు సంక్షేమపథకాలు,ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు వంటి విప్లవాత్మకమైన మార్పులు రాష్ట్రప్రగతిని మార్చాయన్నారు. ఇంతకాలం దోచుకుతిన్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఇప్పడు తాము చేసిన తప్పిదాలకు ఊచలు లెక్కపెడుతున్నారన్నారు. ఆయన పుంగనూరు నియోజకవర్గంలో గత 30ఏళ్లకాల వ్యవధిలో పాలన సాగించిన ఒకే కుటుంబం ఎటువంటి అభివృద్ది సాధించలేదన్నారు. ఈసందర్భంగా ఆయన మండలంలోని 520 మంది రైతులకు రూ.1.20 కోట్ల విలువైన పరికరాలు పంపిణీచేశారు. కురప్పల్లి, ఆరడిగుంట, కీలకిర, బసివినాయనిపల్లి, మాగాండ్లపల్లి,మేలుందొడ్డి,శాంతినగర్,రాంపల్లి,ఎంసిపల్లి,సుగాలిమిట్ట,పాలెంపల్లి,చదళ్ల,ఎ.ఎస్‌కుంట,ఏతూరు,నల్లగుట్లపల్లి, ఇటుకనెల్లూరు గ్రామాలలో 14 వాటర్‌షెడ్లు, ఆరు వైఎస్సార్ హెల్త్ సెంటర్లు, నాలుగు రైతుభరోసా కేంద్రాలు,ఒక సచివాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపి ఎన్.రెడ్డెప్ప,ఎంపిపి ఆకి స్వాని భాస్కరరెడ్డి,పి.ఎంశ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, రాష్ట్ర జానపదకళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి, రాష్ట్రవైకాపా ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి,తితిదే సభ్యులు పోకల అశోక్,జడ్పీ ఛైర్మన్ గోవిందప్పగారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల ది సెవెన్ హిల్స్ ఆఫ్ సాల్వేషన్ పుస్తకాన్ని ఆవిష్కరించిన టిటిడి చైర్మన్

**తిరుమల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి :** తిరుమల ది సెవెన్ హిల్స్ ఆఫ్ సాల్వేషన్ పేరుతో ది హిందూ ఆంగ్ల దినపత్రిక ముద్రించిన పుస్తకాన్ని గురువారం చెన్నై సమాచార కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆవిష్కరించారు. తిరుమల చరిత్ర విశేషాలతో ఈ పుస్తకం (కాఫీ టేబుల్ బుక్) ముద్రించారు. చెన్నై స్థానిక సలహా మండలి చైర్మన్ శేఖర్ రెడ్డి, ది హిందూ సిఈవో నవనీత్, బిజినెస్ లైన్ ఎడిటర్ రఘువీర్ శ్రీనివాసన్, మ్యాగజైన్స్, ప్రత్యేక ప్రచురణల విభాగం హెడ్ ఆర్. శ్రీనివాసన్, తమిళనాడు సర్క్యులేషన్ విభాగం సీనియర్ జనరల్ మేనేజర్ బాబు విజయ్ పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో తిరిగే రైళ్ల రద్దు అక్టోబర్ 9 వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్‌లో యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన రోలింగ్ కారిడార్ బ్లాక్‌సాంకేతిక పనుల నేపథ్యంలో ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను ఇప్పటికే రైల్వే శాఖ రద్దు చేసిన రైళ్ల రద్దును అక్టోబర్ 09 వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 08 వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్ రైలును రద్దును అక్టోబర్ 09 వరకు పొడిగించారు. గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్‌ను, అక్టోబర్ 08 వరకు, డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 09 వరకు పొడిగించారు. గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 08 వరకు, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 09 వరకు, మెదక్-కాచిగూడ-మెదక్‌ల మధ్య తిరిగే నెంబర్ 07578/77 ప్రత్యేక రైళ్లను అక్టోబర్ 09 వరకు, గుంటూరు-సికింద్రాబాద్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54 ఎక్స్‌ప్రెస్‌లను అక్టోబర్ 08 వరకు, కాచిగూడ-నడికూడి- కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07791/92 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను అక్టోబర్ 08 వరకు, విజయవాడ- గుంటూరు- విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07464/65 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ల రైళ్ల రద్దును అక్టోబర్ 08 వరకు పొడిగించారు. అలాగే ఇప్పటికే పాక్షికంగా రద్దు చేసిన రేపల్లే-మార్కాపురం- రేపల్లెల మధ్య తిరిగే నెంబర్ 07889/90 ప్రత్యేక రైళ్లను అక్టోబర్ 08 వరకు గుంటూరు-మార్కాపురం-గుంటూరు మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# ఇస్తున్నదెంత? దోచుకుంటున్నది ఎంత?

## బిసిలంతా బాబుకు బాసటగా :పనబాక లక్ష్మీ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** రాష్ట్రంలో నిరుపేదల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని మాజీ మంత్రి పనబాక లక్ష్మి గురువారం ఇక్కడ ధ్వజమెత్తారు. ఇక్కడి పార్టీ కార్యాలయం ఎదురుగా గురువారం బిసిలు చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆందోళన కార్యక్రమాలు చేపాట్టారు. బిసి సంఘాలు రిలేదీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా పనబాక లక్ష్మీ మాట్లాడుతూ నేడు ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరుపేదల గుండెల్లో గూడుకట్టుకున్న నాయకుడ అని అధికార పార్టీ నాయకులు చెబుతుంటారని అయితే నిరుపేదలకు ప్రభుత్వం ఇస్తున్నది ఎంత? నిరుపేదల నుంచి వివిధ మార్గాల్లో దోచుకుంటున్నది ఎంత? అని ప్రశ్నించారు. ఓ వైపు ఖాతాల్లో సొమ్ములు వేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం నిరుపేదల రక్తం పీల్చుతూ మద్యం విక్రయాల ద్వారా దోచుకుంటూ తమ జేబులు నింపుకుంటున్నారని ఇసుక దోపిడి మాటేమిటి? ఎక్కడ ఖాళీ కనబడితే అక్కడ వేసేయ్ పాగా అన్నట్లు మారింది. మరి ఇదేనా నిరుపేదల అభివృద్ధి అని ప్రశ్నించారు. ధరల మీద నియంత్రణ పూర్తిగా కొఎరవడిందన్నారు.ఇక బిసిలకు గతంలో వారి చేతి వృత్తులకు అనుగుణంగా తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకుంటే నేడు బిసిలకు సంబంధించి పట్టించుకునే దిక్కులేదన్నారు.అందుకే రాబోవు ఎన్నికల్లో బిసిలంతా బాబుకు బాసటగా ఉంటామన్నారు.ఈ సందర్భంగా బిసిలు రిలే దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా బిసి నాయకులు కుట్టుమిషన్లు, రాట్నం, ఐరన్ బాక్సులు,కుండల తయారి రాట్నం,తదితర చేతి తయారి వస్తువుల పరికరాలతో నిరసన తెలిపారు. తెలుగుదేశం హయాంలో ఈ పరికరాలు బిసిలకు సబ్సీడీలతో అందించే వారని సుధీర్‌రెడ్డి వివరించారు. మరి నేడు ఏం జరుగుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎప్పటికి చంద్రబాబునాయుడును ఎలా వేధించాలి? దేశం కార్యకర్తలను ఎలా దళిత,గిరిజన వేధింపు కేసుల్లో ఇరికించాలనే తలంపే తప్ప బిసిల అభివృద్ధికి చేపడుతున్న పథకాలేమిటో జనానికి చెప్పాలన్నారు.వీరికి మద్దతుగా జనసేన నాయకురాలు వినూత కోట, చంద్రబాబు కోట మద్దతు తెలిపారు.కార్యక్రమాల్లో మాజీ సత్రవాడ మునిరామయ్య,రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతి నాయుడు,దశరధాచ్చారి, పార్టీ నాయకులు ఎస్‌సివి దిలీప్,పోతుగుంట రాజేష్,మిన్నల్ రవి, ఉమేష్‌రావు,కాసరం రమేష్, దొరైరాజు రెడ్డి, మునిరాజా యాదవ్, పోలూరు శ్రీనివాసులురెడ్డి, బుజ్జి, పొన్నారావు,చక్రాల ఉష,బి.రేణుకాదేవి, ప్రకాష్‌నాయుడు, చెంచయ్యనాయుడు, మల్లికాం ‹ఉజ్జన్ నాయుడు,కన్నావరం హరిబాబు కెవి ప్రతాప్, భాస్కర్, డివి నారాయణ, గుర్రప్పశెట్టి, కంఠా రమేష్ పాల్గొన్నారు.

## తిరుమల రెండవ ఘాట్ రోడ్డులో కొండను ఢీకొట్టిన బస్సు

**తిరుమల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి :** తిరుమల రెండవ ఘాట్ రోడ్డులో గురువారం ఉదయం పెనుప్రమాదం తప్పింది. 4వ కిలో మీటరు రాయి వద్ద ఆర్టీసీ బస్సు అదుపు తప్పి కొండను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న పలువురు భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

డ్రైవర్ అతివేగంగా బస్సును నడపడమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. తిరుపతి నుంచి తిరుమలకు వస్తుండగా తిరుమలకు సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ స్తంభించింది.

## చంద్రబాబు తన తప్పులను గుర్తించడం లేదు ఎమ్మెల్యే అనిల్

**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 28, ప్రభాతవార్త** నిబంధనలకు విరుద్ధంగా ప్రజాధనాన్ని దోపిడి చేయడమే కాకుండా ఈ వయసులో తనను అరెస్టు చేయడం సరికాదని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని నెల్లూరు సిటీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు సిటీ మూడో డివిజన్ సింహపురి కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్కిల్ డవలప్‌మెంట్ స్కామ్‌లో కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారన్నారు. తాము చేసిన పనికి ముఖం చూపించుకోలేక లోకేష్‌రాష్ట్రంలో అడుగుపెట్టడం లేదని, తండ్రిని విడిపించేందుకు ఢిల్లీలో తిరుగుతున్నారని విమర్శించారు. స్కిల్ స్కాంపై చర్చకి రమ్మంటే అసెంబ్లీలో టీడీపీ నేతలు పరారయ్యారని ఎద్దేవ చేశారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కొందరు చంద్రబాబు అరెస్టుపై హడావుడి చేస్తున్నారన్నారు. నెల్లూరుకు చెందిన ప్రముఖ నేత స్కిల్ డవలప్‌మెంట్ స్కామ్‌లో ఉన్నారని, త్వరలోనే ఆధారాలతో అరెస్టు అవుతారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంక్రాంతి అశ్విని, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి పలువురు సంఘీభావం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** టిడిపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి గురువారం పలువురు సంఘీభావం తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు, దివ్యాంగులు భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపారు. చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రంలో అశాంతి నెలకొందని ప్రతీ కుటుంబం నేడు బాధపడుతుందని పేర్కొన్నారు. న్యాయం చంద్రబాబు వైపే ఉందని, కడిగిన ముత్యంలా బయటకు వస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన వారిని భువనేశ్వరి ఆప్యాయంగా పకలరించి, తమకు అండగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ముళ్ళపూడి రేణుక, పలువురు వైద్యులు భువనేశ్వరిని కలిసిన వారిలో ఉన్నారు.

# కుమార్తెను చంపి తల్లి ఆత్మహత్య

**గన్నవరం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతున్న కుమార్తెను కడతేర్చితల్లి ఆత్మహత్యకు పాల్పడిన దుర్ఘటన ఎన్.టి.ఆర్ జిల్లా విజయవాడ శివారు ప్రసాదంపాడులో కలకలం సృష్టించింది. పడమట పోలీసులు తెలిపిన వివరాల మేరకు ప్రసాదంపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివశిస్తున్న తగరం జ్యోతిరాణి(35) గురువారం తన ఇంట్లోనే కుమార్తె మేరి జేస్సి(3)ను పీకపిసికి చంపేసింది. అనంతరం చాకుతో పీకకోసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికుల సమాచారం మేరకు పడమట పోలీసులు సంఘటనస్థలికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈఘటనకు సంబందించిన పూర్తివివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.



## చంద్రబాబు అక్రమ అరెస్టు రిమాండ్‌పై కాగడాల ప్రదర్శన

### మా అధినేత బాబు విడుదలయ్యే వరకు పోరాటం ఆగదు - టిడిపి సీనియర్‌నేత పిజెఆర్

**అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్టు రిమాండ్‌పై నిరసిస్తూ, గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు పిజెఆర్ ట్రస్టు అధినేత పెరుమాళ్లజీవానందరెడ్డి ఆధ్వర్యంలో కాగడాల, కొవ్వొత్తులు ప్రదర్శన గుత్తి మండలం తురకపల్లి గ్రామంలో నిర్వహించారు. భారీగా హాజరై మహాశక్తి మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తమ మద్దతు తెలిపి సైకో సీఎం జగన్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నారా చంద్రబాబునాయుడుని వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం తురకపల్లి గ్రామ పురవీధుల్లో కొవ్వొత్తులు, కాగడాల ప్రదర్శనలతో తిరిగారు. పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. కరోనా వైరస్ కన్నా డేంజర్‌గా ఉన్న సైకో వైరస్ సీఎం జగన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని, వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతున్న ప్రతిపక్షాలపై గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే నారా చంద్రబాబునాయుడుని అరెస్టు చేశారని యువగళానికి వచ్చిన ప్రజా ఆదరణని చూసి ఓర్వలేక లోకేష్‌బాబుని కూడా అరెస్టు చేసే ప్రయత్నంలో ఉన్నారని నాలుగున్నర సంవత్సరాలుగా సైకో వైరస్ జగన్‌రెడ్డి ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టడంలోనే పరిపాలిస్తున్నారని వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జగన్ తానా అంటే తన ఎమ్మెల్యేలు తందానా అంటున్నారని ఇసుక మాఫజయా లిక్కర్ మాఫియా భూదందాలు మహిళలపై అత్యాచారాలు ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎక్కువ అయ్యాయన్నారు. జగన్‌రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారన్నారు. బాబుతోనే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలవుతుందన్నారు. గత మూడు రోజులుగా రిలే దీక్షలు అనంతపురం తపోవనంలో తేదేపా కార్యాలయంలో రిలే నిరాహార దీకలు చేసున్నామన్నారు. బాబు విడుదల అయ్యే వరకు రిలే దీకలు ఆపేదే లేదనారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పిజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కప్ టోర్నీలో భారత్ విజయావకాశాలు శ్రీ వారి సేవలో గౌతమ్ గంభీర్

**తిరుమల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి :** టీమిండియా మాజీ క్రికెటర్, బిజెపి ఎంపి గౌతమ్ గంభీర్ గురువారం ఉదయం తిరుమలకు వచ్చారు. తిరుమల శ్రీవారిని దర్శించుకుని సుప్రభాత సేవలో సతీసమేతంగా పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేద ఆశీర్వాదం అందించారు. ఆలయ అధికారులు స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసారు. పలువురు క్రికెట్ అభిమానులు గంభీర్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపారు. శ్రీ వారి దర్శనం అద్భుతంగా జరిగిందన్నారు గంభీర్. వచ్చే నెలలోప్రారంభం కానున్న క్రికెట్ ప్రపంచ కప్ టోర్నీలో విజయం సాధించేందుకు భారత్‌కు మంచి అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

గంభీర్ 140 కోట్ల మంది భారతీయుల ప్రార్థనలతో వరల్డ్ కప్‌ను భారత్ కచ్చితంగా గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. భారత వేదికగా వచ్చే నెల 5 నుంచి వన్డే వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. అహ్మదాబాద్ వేదికగా తొలిమ్యాచ్‌లో ఇంగ్లండ్ - న్యూజిలాండ్ జట్టు తలపడ నున్నాయి.

# టిడిపి నేత జఖీవుల్లా పాదయాత్ర

**అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం అర్బన్ టిడిపి నేత కెఎం జకీవుల్లా అనంతపురం నుంచి పెనుకొండలోని దర్గా వరకు నాలుగు రోజులపాటు నిర్వహించిన పాదయాత్ర గురువారం పూర్తి చేశారు. సోమవారం అనంతపురంలో ప్రారంభమైన యాత్ర నాలుగు రోజులపాటు 76 కిలోమీటర్లు సాగింది. అనంతపురం పాతూరు మాసూంబి దర్గా నుంచి పెనుకొండ బాబయ్య దర్గా వరకు పాదయాత్ర నిర్వహించారు. తెలుగుదేశం మైనార్టీ నాయకులు జకీవుల్లా పాదయాత్ర పెనుకొండకు చేరుకోగానే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాక కార్యదర్శి సవిత సాదర ఆహ్వానం పలికారు. అనంతరం తన కార్యాలయంలో పాదయాత్రలో పాల్గొన్న రాష్ట్ర కాపు కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్, టీడీపీ నగర మాజీ అధ్యక్షులు బోయ కృష్ణకుమార్, మైనార్టీ నాయకులు ఫిరోజ్ అహ్మద్, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మోహన్‌కుమార్, నాగభూషణగౌడ్, లక్ష్మినాయుడమ్మ తదితరులను దుశ్యాలువాలతో ఆమె సన్మానించారు. ఈ సందర్భంగా జక్కీవుల్లా మాట్లాడుతూ.. జగన్ 16 నెలలు జైలు జీవితం గడిపాడని అందరినీ జైల్లో పెట్టాలని దురుద్దేశ్యంతోనే చంద్రబాబును అక్రమంగా జైలుకు పంపారన్నారు. జగన్ ఎన్నిక కుట్రలు కుతంత్రాలు పన్నిన చంద్రబాబునాయుడు కడిగిన ఆణిముత్యంలో బయటికి వస్తారన్నారు. రాబోవు కాలంలో జగన్‌రెడ్డి జీవిత కాలం పాటు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఈ పాదయాత్రలో చంద్ర దండు రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్‌నాయుడు, రాష్ట్ర కాపు కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మిపతి, సింగవరం రవీందర్ నాయుడు, అనంతపురం మాజీ నగర అధ్యక్షులు బోయ కృష్ణకుమార్, మైనార్టీ నాయకుడు ఫిరోజ్, అహ్మద్, మహిళా నాయకురాలు నాయుడమ్మ, చల్లా ఉమా తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. 4వ రోజు కియా ఫ్యాక్టరీ దగ్గర హెచ్‌పి పెట్రోల్ బంక్ క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమవగా పెనుకొండ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర కార్యదర్శి సబిత, మంగమ్మ, మాధవనాయుడు, బోయ చంద్రబాబుల్‌రెడ్డి, వెంకటేష్‌నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న దీక్షా శిభిరానికి వెళ్లి సంఘీభావం తెలియజేసి బాబయ్య దర్గా దగ్గరికి చదార్ తీసుకెళ్లి దర్గాలో చాదర్‌ని సమర్పించి బాబు ఆరోగ్యంగా ఉండాలి త్వరగా బయటికి రావాలని ప్రార్థనలు చేయడం జరిగింది.

## భారత వ్యవసాయ రంగానికి తీరనిలోటు: పవన్‌కల్యాణ్

**అమరావతి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో హరిత విప్లవానికి ఆద్యుడైన ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్‌ఎంఎస్ స్వామినాధన్ తుదిశ్వాస విడిచారని తెలిసి చింతించానని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పరమేశ్వరుడ్ని ప్రార్థిస్తున్నానని ప్రకటనచేశారు. పెరుగుతున్న మన దేశ జనాభా అవసరాలకు సరిపడా ఆహార ధాన్యాలను సమకూర్చేందుకు అవసరమైన వంగడాలను తీసుకురావటంలో సామినాధన్ చేసిన కృషిని దేశ రైతాంగం, వ్యవసాయ రంగ నిపుణులు ఎపుడూ మర్చిపోరని అన్నారు. అధిక దిగుబడి ఇచ్చే వరి, గోధుమ వంగడల రూపకల్పన చేయటం వల్లే ఆ దిశగా ఎన్నో ప్రయోగాలు నేటికీ మన దేశంలోసాగుతున్నాయన్నారు. తన పేరిట ఉన్న రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో పరిశోధనలు చేయటమే కాకుండా వాతావరణ మార్పులపై అధ్యయనాలు చేయటం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మడ అడవులను సంరక్షించటంలో స్వామినాధ్ ఎంతోకృషిచేశారన్నారు. ఆయన మరణ భారత వ్యవసాయ రంగానికి తీరనిలోటని, స్వామినాధన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ పేర్కొన్నారు.

## రైల్వే క్వార్టర్ల నిర్వహణపై డిఆర్‌ఎం ప్రత్యేక దృష్టి

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** రాయలసీమ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల పరిధిలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో రైల్వే సిబ్బంది నివాస గృహాలు, కాలనీల నిర్వహణలపై డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్ ప్రత్యేక దృష్టి సారించారు. రైల్వే డివిజన్ పరిధిలో స్బింది నివాస గృహాలలో రూఫ్ లీకేజీలు, డ్రైనేజీలు, నీటి, విద్యుత్ సరఫరాకు అనేక ఫిర్యాదులు ఉండటంతో వీటి పరిష్కారానికిగాను, నిర్వహణ నిమిత్తం సరైన పర్యవేక్షణ వ్యవస్థను, కాలనీల నిర్వహణ నిమిత్తం కాలనీ సంరక్షణ కమిటీలను, కాలనీ తనిఖీ గ్రూపులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సభ్యులు నిత్యం తనిఖీలు నిర్వహించి వాటి పరిష్కారానికి సమావేశాలు ఏర్పాటు చేసి అధికార యంత్రాంగానికి, ఎప్పటికప్పుడు తెలియజేయాల్సి ఉంటుంది. వీటిని సంబంధిత అధికారులు, డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌కు నివేదించాల్సి ఉంటుందని సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. ఈ మేరకు సంబంధిత ఉన్నతాధికారి డివిజన్ పరిధిలోని అన్ని విభాగాల సంబంధిత ఉన్నతాధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేసిన సిఎం జగన్

## మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు - బాబుతో నేను సైతం అర్ధనగ్న ప్రదర్శన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేసి జగన్ రెడ్డి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తుందని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో బాలాజీ చెరువు సెంటర్ నందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 15వ రోజుకు చేరుకున్నాయి. నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు నలుపు కండువాలు వేసి దీక్షను ప్రారంభించగా సాయంత్రం వనమాడి కొండబాబు దీక్షపరులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప జేశారు. బాబుతో నేను సైతం అంటూ అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను జగన్ ప్రభుత్వం రెడ్డి హరింప చేస్తుందని, వైసిపి ప్రభుత్వ అవినీతిపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, జగన్ అరాచక పాలనతో జనం విసిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని భయపడి చంద్రబాబు నాయుడును అక్రమంగా జైల్లో పెట్టారని, వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా తెలుగుదేశం పార్టీ భయపడేదే లేదని, ఇటువంటి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలు ఆశీస్సులతో వైసిపి అరాచక పాలనను అంతమొందించి చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాబోయే కాలంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సుపరిపాలనను అందించడం జరుగుతుందని, లోటు బడ్జెట్ నుండి సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరిగిందని, పరిశ్రమలను ఆహ్వానించి ఉద్యోగాలను తయారు చేసేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 2.11 లక్షల మందికి శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు కల్పించడం

29-9Pg 9cheli:Layout 1 1/1/02 6:13 AM Page 1





యవ్వనాన్ని తిరిగి ఇవ్వడంలో సహకరిస్తుంది. చర్మాన్ని తాజాగా మారుస్తుంది. ఈ టూల్‌లోని రోలింగ్ బాల్ కళ్లు, ముక్కు వంటి భాగాల్లోని సున్నితమైన మూలల్లో బాగా పని చేస్తుంది. చేరుకోలేని చిన్నచిన్న భాగాల్లో అది చక్కగా ఉపయోగపడుతుంది. ఈ ట్రీట్‌మెంట్‌ని దినచర్యలో భాగం చేసుకుంటే చర్మం మీద చిన్నచిన్న గీతలు, ముడతలు తగ్గి చర్మం మృదువుగా మారుతుంది.

# ఇలా చేస్తే యవ్వనంగా..

వయసు పెరిగే కొద్ది ముఖమైనా, శరీరమైనా తగిన కొలతలతో, నాజూగ్గా కనిపించాలంటే.. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోక తప్పదు. చర్మం వదులుగా మారిపోకుండా.. బుగ్గలు, మెడ భాగాల్లో కొవ్వు పేరుకుపోకుండా, డబుల్ చిన్ ఏర్పడకుండా కళ్లచుట్టు ముడతలు, వలయాలు పెరిగిపోకుండా జాగ్రత్త వహించాలంటే ఈ స్కిన్ రోలర్ మీ పర్సనల్ బ్యూటీ కిట్‌లో భాగం కావాల్సిందే ! టూల్‌ని గువా షా ఫేషియల్ రోలర్ అని కూడా పిలుస్తారు. గువా షా అంటే చైనీస్ సంప్రదాయ సౌందర్య సాధనం. తేలికపాటి టూల్‌తో ఫేస్ లేదా బాడీ మీద ఆక్యుప్రెజర్ పాయింట్స్‌ని ఉత్తేజపరిచే పద్ధతి. ఈ రోలర్ అలాంటిదే! ఇన్నోవేటివ్ షేప్ డిజైన్‌తో, అల్ట్రా-స్మూత్ జింక్ అల్లాయ్ మెటీరియల్‌తో రూపొందిన ఈ టూల్.. చర్మ ఆకృతిని బిగుతుగా చేస్తుంది. పోగొట్టుకున్న అనవసరమైన కొవ్వు పేరుకుపోదు.

కండరాల్లో ఒత్తిడి కూడా తగ్గి ఉపశమనంగా ఉంటుంది. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టుకుని, అవసరమైనప్పుడు తీసి మసాజ్ చేసుకుంటూ ఉండాలి. పని పూర్తి కాగానే క్లీన్ చేసి మళ్లీ ఫ్రిజ్‌లో భద్రపరచుకోవచ్చు. ఈ రోలర్‌లో గుండ్రటి బాల్ 300 డిగ్రీలు రొటేట్ అవుతుంది. మధ్యభాగంలో ఒకవైపు వీపు వెనుక, నుదుట మీద మసాజ్ వేసుకోవడానికి.. మరోవైపు బుగ్గలు, మెడ, కాళ్లు, చేతులు వంటి ఒంపులున్న భాగాల్లో మసాజ్ చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇక కింది భాగంలో చేప తోకలా కనిపిస్తున్న ఆ భాగంతో గడ్డం చుట్టు మసాజ్ చేసుకోవచ్చు. ❑

# వహీదాను వరించిన 'దాదా ఫాల్కే'

డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యాను.. సాధారణంగా సెలబ్రిటీల విషయంలో తరచూ వినిపించే మాట ఇది! అలనాటి అందాల తార వహీదా రెహమాన్ కూడా తన కెరీర్ ఇలాగే మలుపు తిరిగిందని ఓ సందర్భంలో పంచుకున్నారు. తండ్రి మరణంతో తప్పని పరిస్థితుల్లో సినిమాల్లోకి అడుగుపెట్టిన ఆమె. తన నట ప్రతిభతో అగ్ర తారగా పేరుతెచ్చుకున్నారు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు చిత్రపరిశ్రమ ఏలిన ఈ నటి హీరోయిన్‌గానే కాదు. తల్లిగా, ప్రియురాలిగా, మరదలిగా..ఇలా విభిన్న పాత్రల్లో సినీ ప్రేక్షకుల్ని అలరించారు. ఇలా సుదీర్ఘ కాలం పాటు సినీ రంగానికి సేవలందించిన ఆమె ఖాతాలో మరో అరుదైన అవార్డు చేరింది. చిత్ర రంగంలోనే ప్రతిష్టాత్మకంగా భావించే 'దాదా సాహెబ్ ఫాల్కే జీవిత సాఫల్య పురస్కారానికి తాజాగా ఎంపికయ్యారు వహీదా. ఈ నేపథ్యంలో లెజెండరీ నటి గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం...

**వైద్య విద్యను పక్కనపెట్టి ...** తమిళనాడులోని చెంగల్‌పట్టులో 1938లో పుట్టారు వహీదా. ఆమెకు ముగ్గురు అక్కలు, డ్యాన్స్‌పై మక్కువతో చిన్నతనం నుంచి భరతనాట్యంలో శిక్షణ తీసుకున్నారామె. తన తండ్రి ఉద్యోగ రీత్యా విశాఖపట్నంలో చదువుకున్న వహీదా.. భవిష్యత్తులో వైద్య వృత్తిలో స్థిరపడాలని కలలు కన్నారు. కానీ ఆమె తండ్రి చనిపోవడం, తల్లి అనారోగ్య సమస్యల కారణంగా.. ఆర్థికంగా కుటుంబానికి అండగా నిలవడానికే ప్రాధాన్యమిచ్చారామె. ఈ క్రమంలోనే డ్యాన్స్‌లో మరిన్ని మెలకువలు నేర్చుకొని వివిధ వేదికలపై ప్రదర్శనలిచ్చేవారు. ఇలా నృత్యంలో ఆమె నైపుణ్యాలు చూసి ఓ తమిళ చిత్రంలో డ్యాన్సర్ పాత్రలో తొలి అవకాశమొచ్చింది. కానీ 1955లో తెలుగులో ఆమె నటించిన రోజులు మారాయి సినిమా ముందుగా విడుదల కావడంతో కెరీర్‌లో ఇదే తన తొలి చిత్రంగా నిలిచింది. ఇందులో ఏరువాకా సాగారో రన్నో చిన్నన్న పాట ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఇలా 16 ఏళ్ల వయసులో సినిమాల్లోకి అరంగేట్రం చేసిన వహీదా.. అసలు చిత్ర రంగంలోకి రావాలని, నటిని కావాలని నేనెప్పుడూ అనుకోలేదు. వైద్య విద్యనభ్యసించడమే నా లక్ష్యంగా పెట్టుకున్నా. కానీ నాన్న చనిపోవడం, కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించక నా కలను పక్కన పెట్టేశాను అంటూ ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు.

**పేరు మార్చుకోనన్నారు...** వహీదా నటించిన తొలి చిత్రం 'రోజులు మారాయి' చిత్ర ప్రిమియర్ చూడ్డానికి హైదరాబాద్ వచ్చారు ప్రముఖ దర్శకనిర్మాత, నటుడు గురుదత్. ఇందులో వహీదా నటన చూసి ముగ్ధులైన ఆయన. తన చీఫ్ అసిస్టెంట్ రాజ్ ఖోస్లా దర్శకత్వం వహించిన 'సిఐడి' చిత్రంలో అవకాశమిచ్చారు. ప్రముఖ నటుడు దేవానంద్ సరసన ఆమె నటించిన ఈ సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారామె. అయితే ఇదే సమయంలో ఈ ఇద్దరు దర్శకులు వహీదాను పేరు మార్చుకోవాల్సిందిగా సూచించారు. కానీ అందుకు ఆమె ససేమిరా అన్నారట! తన తల్లిదండ్రులు తనకు పెట్టిన పేరుతోనే తెరపై కొనసాగుతానని తేల్చి చెప్పేశారట! ఇక గురు దత్‌ను మెంటార్‌గా భావించిన వహీదా ఆయన దర్శకత్వంలో 'ప్యాసా', 'కాగజ్ కే ఫూల్, 'సాహిబ్ బిబి ఔర్ గులామ్', 'ఫుల్ మూన్'.. వంటి సినిమాల్లో నటించారు. ఇవన్నీ ఆమె కెరీర్‌లో హిట్ చిత్రలుగా నిలిచాయి.



**దుస్తుల్లోనూ సింప్లిసిటీ !..** సాధారణంగా చాలామంది సినిమాల్లో పేరుప్రఖ్యాతులొచ్చాక.. తమ ఆహార్యాన్ని, లైఫ్‌స్టైల్‌ని మార్చుకోవడం చూస్తుంటాం. ఈ క్రమంలో మోడ్రన్ దుస్తులకు ప్రాధాన్యమిస్తుంటారు. కానీ సినిమాల్లోకి రాకముందు, వచ్చాక, పాపులర్ అయ్యాక కూడా సింప్లిసిటీకే ప్రాధాన్యమిచ్చారు వహీదా. తెర వెనుకే కాదు. తెరపైనా పాత్రలకు తగ్గట్లుగా స్లీవ్‌లెస్ దుస్తులు వేసుకోవడానికి ఆసక్తి చూపేవారు కాదామె. ఇలా ఆమె ఇష్టాయిష్టాల్ని అర్థం చేసుకున్న దర్శక నిర్మాతలూ ఈ విషయంలో ఆమెను ఇబ్బంది పెట్టేవారు కాదట! ఇలా తన ప్రతిభతోనే కాదు.. ఆహార్యంతోనూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్న విషయాన్ని చెప్పకనే చెప్పారీ లెజెండరీ నటి. ఇప్పటికీ సందర్భమేదైనా సింప్లిసిటీగా చీరకట్టులోనే దర్శనమిస్తుంరామె.



**విలక్షణ నటి ? ...** వహీదా బాలీవుడ్ నటుడు శశి రేఖిని 1974లో వివాహం చేసుకున్నారు. ఈ జంటకు ఇద్దరు పిల్లలు. ప్రస్తుతం వీరిద్దరూ సినీ రచయితలుగా కొనసాగుతున్నారు. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్ల పాటు సినిమాలకు దూరమైన వహీదా.. ఆపై తిరిగి సినిమాల్లోకి వచ్చారు. ఆ సమయంలో నటిగానే కాదు. తల్లిగా, ప్రియురాలిగా, మరదలిగా.. ఇలా విభిన్నమైన పాత్రలో నటించారామె. 'రేష్మా ఔర్ షీరా' సినిమాలో అమితాబ్ మరదలిగా నటించిన ఆమె.. అదాలత్‌లో ఆయన ప్రియురాలిగా, 'త్రిశూల్'లో బిగ్‌బీ తల్లిగా పాత్రలు పోషించారు. ఇలా తెరపై విభిన్నమైన పాత్రలు చేస్తూ తనలోని విలక్షణమైన నటనను నిరూపించుకున్నారు వహీదా. ఆమె దేవానంద్‌తో కలిసి నటించిన గైడ్‌తో పలు చిత్రాలు హిట్లుగా నిలిచాయి. దీంతో తెరపై వీరిద్దరూ హిట్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ❑


# జలుబు, దగ్గుతో బాధపడుతున్నారా?



మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా దగ్గు, జబులు వంటివిసర్వ సాధారణం. ఈ సమస్య అంత ప్రమాదకరమైనది కానప్పటికీ, ఇది ఒకరి నుంచి మరొకరి అంటుకునే అవకాశం ఉంటుంది. తరచుగా దగ్గు, జలుబు నుంచి వంటింటి చిట్కాలతో సత్వర ఉపశమనం పొందొచ్చు.

- తులసి ఆకుల రసంలో అంతే మొత్తంలో తేనె కలిపి తీసుకుంటే దగ్గు తగ్గుతుంది.
- ఓ నాలుగైదు తమలపాకులను వెచ్చచేసి, వాటిని నూరి రసం తీసి, దానిలో అంతే మొత్తంలో తేనె కలిపి తీసుకుంటే దగ్గు తగ్గుతుంది.
- ఓ రెండు చెంచాల నూనెను కాచి, ఒక పెద్ద చెంచాడు కర్పూరాన్ని పొడిచేసి నూనెలో కలిపి ఒక సీసాలో నిల్వ ఉంచాలి. దీనిని ఛాతీకి, తొంతుకకూ రాస్తే దగ్గు, జలుబు తగ్గుతాయి.
- గుప్పెడు జోయిలు (యూకలిప్టస్) ఆకుల్ని రెండు గ్లాసుల నీళ్లల్లో పోసి అవి మరిగి ఒక గ్లాసు అయ్యేదాకా మరగబెట్టాలి. అనంతరం ఆ నీటిని వడగట్టి అందులో కొంచెం పంచదార కలిపి, రోజుకు మూడుసార్లు తాగితే దగ్గు, జలుబు తగ్గుతాయి. ❑

# పప్పులకు పురుగు పట్టిందా?



ఈ కాలంలో ఆహార పదార్థాలను నిల్వ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వాటికి ఇట్టే పురుగు పట్టేస్తుంది. ముఖ్యంగా వాతావరణంలో తేమ కారణంగా ఈ సమస్య తలెత్తుతుంది. ఈ ఇబ్బందిని అధిగమించాలంటే..

- ◆ పప్పులూ, పిండ్లూ, మసాలా పొడులు వంటివాటిని గాలి చొరబడని డబ్బాలో పెట్టాలి. వీటిని అందులో పోసే ముందు లోపల తేమ లేకుండా చూసుకోవాలి. గాజు సీసాలు తేమను లోపలికి చేరనీయవు. వీటి ఎంపిక మేలు.
- ◆ వంటగది కిటికీలు, సింకులు, ట్యాప్‌లకు దగ్గరగా పప్పులు, సుగంధ ద్రవ్యాలు ఉంచకూడదు. ఇవి తేమకు గురయ్యే అవకాశం ఎక్కువ. బదులుగా సూర్యరశ్మి పడని, తేమ చేరని పొడి ప్రదేశాల్లో వీటిని నిల్వ చేయాలి.
- ◆ ఏదైనా పదార్థాలను నిల్వ చేసే ముందు అడుగున ఓ బ్లాటింగ్ పేపర్‌ని వేయండి. అలానే. వాటిని ఓ సారి బాగా ఎండలో ఆరనిచ్చి పెట్టుకుంటే సరి. ఎండ తక్కువగా ఉన్నప్పుడు నూనె లేకుండా కాస్త వేడి చేసి ఆపై దాచేయండి. వీలైనంతవరకూ వర్షాకాలంలో వస్తువుల్ని నిల్వచేయడం అంత మంచిది కాదు.
- ◆ సుగంధద్రవ్యాలు, బియ్యప్పిండి, గోధుమ పిండివి తీసుకోవడానికి ప్రత్యుకంగా ఒక పొడి గరిటె ఉంచుకోవాలి. ఒకవేళ పురుగులు పట్టినా, తేమగా అనిపించినా పై భాగాన్ని తొలగించి మిగిలిన కింది బాగాన్ని కాసేపు ఎండలో ఆరబెట్టి వేరే డబ్బాలో భద్రపరచాలి.
- ◆ మసాలాలు, పప్పులు, చక్కెర మొలులైనవి డబ్బాలో జాగ్రత్తగా భద్రపరచాలి. ❑

# అందానికి రోటీ ప్యాక్..




ఉదయం అల్పాహారం లేదా డిన్నర్ కోసం రోటీ తయారుచేసు కొన్నప్పుడు ఒకట్రెండు మిగులుతూ ఉంటాయి. ఈ రోటీలతో ఆరోగ్యాన్నే కాదు, అందాన్నీ.. సంరక్షించుకోవచ్చు.

రెండు లేదా మూడు రోటీలను ముందుగా మిక్సీలో పొడిగా చేసుకోవాలి. ఇందులో అరచెంచా పసుపు, రెండు మూడు చెంచాల పెరుగు, అరచెక్క నిమ్మరసం వేసి బాగా కలపాలి. ముఖాన్ని మురికి లేకుండా శుభ్రపరిచి, ఈ మిశ్రమాన్ని మాస్క్‌లా వేయాలి. మెడకూ రాసి నాలుగైదు నిమిషాలు మృదువుగా రుద్దాలి. పావుగంట తర్వాత చన్నీళ్లతో కడగాలి. వారానికి రెండు మూడు సార్లు ఈ ప్యాక్‌వేస్తే ముఖం మెరుస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, సెలీనియం సహా పలు పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మృతకణాలను తొలగించడమే కాకుండా ముడతలు, మచ్చలను ఇది మటుమాయం చేస్తుంది. కంటి కింద నల్లని వలయాలను పోగొడుతుంది. తేమని అందించి మృదువుగా మారుస్తుంది.

**గులాబీ నీటితో...** రెండు చపాతీలను మిక్సీలో వేసి మెత్తని పొడి చేసుకోవాలి. ఇందులో చెంచా రోజ్‌వాటర్, పాల మీగడ, పసుపు, తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మెడకు రాసి రెండుమూడు నిమిషాలు మృదువుగా రద్దాలి. ఆపై పావుగంట సేపు చన్నీళ్లతో కడిగి, మాయిశ్చరైజర్ రాస్తే చాలు. యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్న పెరుగు చర్మ రంధ్రాల్లోని మురికిని శుభ్రం చేస్తుంది. గులాబీ నీరు చర్మానికి మృదుత్వాన్నిస్తుంది. నేచురల్ ఎక్స్‌ఫోలియంట్‌గా పనిచేసే రోటీ పొడి ముఖానికి సహజసిద్ధమైన కాంతిని అందిస్తుంది. ❑

# ఓట్స్, యాపిల్ లడ్డూలు



**కావలసినవి :** యాపిల్- 3 మీడియం సైజ్ (తొక్క, గింజలు తీసి గుజ్జులా చేసుకోవాలి) కొబ్బరి కోరు – 2 కప్పు (నెయ్యితో దోరగా వేయించుకోవాలి) కొబ్బరికోరు-2 కప్పులు, పంచదార-2 టేబుల్ స్పూన్లు, మిల్క్ పౌడర్-3 టేబుల్ స్పూన్లు, కొబ్బరిపాలు-1టేబుల్ స్పూన్ యాలకులపొడి- అర టీస్పూన్, డ్రై ఫ్రూట్స్ పౌడర్ - గార్నిష్‌కి కొద్ది (అభిరుచిని బట్టి), నెయ్యి-2 లేదా 3 టేబుల్ స్పూన్లు.

**తయారీ :** ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో యాపిల్ గుజు , కొబ్బరి కోరు పంచాదార, మిల్క్ పౌడర్ వేసుకుని బాగా కలుపుకోవాలి. తర్వాత కొబ్బరి పాలు, ఓట్స్ పౌడర్, యాలకుల పొడి, నెయ్యి వేసుకుని మరోసారి బాగా కలుపుకోవాలి. తర్వాత చిన్న చిన్న లడ్డూలు తయారు చేసుకోవాలి. వాటిపైన డ్రై ఫ్రూట్స్ పౌడర్ కొద్దికొద్దిగా పెట్టుకుని సర్వ్ చేసుకోవాలి. ❑

## చెలిచిట్కా



స్వీట్‌కార్న్ ఉడికించాక చెంచా నిమ్మరసం వేస్తే గింజలు రంగుకోల్పోకుండా ఉంటాయి. ❑

# మెరిపించే ఇంటి ఫర్నిచర్

ఎండల నుంచి చినుకుల చిత్తడిలోకి వాతావరణం మారిపోయింది. ఇంటి మేకోవర్‌నూ మర్చాల్సిన సమయం వచ్చింది. సో.. వానాకాలంలో మీ ఇల్లు ఆహ్లాదంగా ఉండేందుకు ఇంటీరియర్ డిజైనర్స్ ఇచ్చే సూచనలు కొన్ని..



- బయట వాతావరణం డల్‌గా ఉంటుంది కాబట్టి బ్రైట్‌గా ఉండే ఫర్నిషింగ్ ఎంచుకోవాలి. అంటే, దిండ్లు, కర్టెన్లు, రగ్గులు వంటి వాటిని ముదరు రంగుల్లో తీసుకుంటే ఇంటి వాతావరణం ఉల్లాసంగా ఉత్తేజంగా ఉంటుంది.
- ఈ కాలంలో వుడెన్ ఫర్నిచర్‌తో జాగ్రత్తగా ఉండాలి. ఏ కొద్ది తడిసినా, తేమ చేరుకున్నా సమస్యలు తలెత్తుతాయి. అందుకని వానా కాలంలో. ఇంట్లో వీలైనంత వరకు వుడెన్ ఫర్నిచర్‌ను తగ్గిస్తే మంచిది.
- గోడలకు వాల్ పేపర్ లేదా వాల్ ఆర్ట్‌తో ప్రయోగాలు చేయవచ్చు.దీని వల్ల గ్లూమీగా ఉండే వాతావరణం ఒక్కసారి ఆసక్తిగా మారిపోతుంది.
- తేమ ఎక్కువ ఉండే రోజులు కాబట్టి.. ఒక రకమైన తడి వాసన ఇల్లంతా వ్యాప్తిస్తుంది. సువాసన గల కొవ్వొత్తులను ఉంచాలి. లేదా సిట్రస్, లావెండర్ వంటి సువాసనలతో కూడిన ఎసెన్షియల్ ఆయిల్ డిఫ్యూటర్‌లను ఉపయోగించాలి. తాజా వాసన కోసం వార్డ్ రోబ్‌లలో ఎండిన పువ్వులు లేదా సుగంధ మూలికలతో నింపిన సాషేలను వేలాడదీయాలి.
- సువాసనలు గల కొవ్వొత్తులను లివింగ్ రూమ్.. దాని పక్కనే ఉన్న గదుల మధ్యలో ఉంచినట్లయితే అవి మరింత ఆహ్లాదంగా మార్చేసాయి. ❑



# అష్ట ఐశ్వర్యములు ఇచ్చే కల్పవల్లి



లక్ష్మీదేవి క్షీర సాగరంలో జనియించిన పుత్రిక కోరిన వరాలు ఇచ్చే కల్పవల్లి అష్ట ఐశ్వర్యములు ప్రసాదించే అపురూప సౌందర్యలహరి శ్రీ లక్ష్మీదేవి లక్ష్మీదేవి కరుణా కటాక్షా లు ఉంటే చాలు.



మనిషికి సకల సౌభాగ్యములు సిద్ధించగలవు. శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలిచిన వారికి, అష్టఐశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. కోట్లానుకోట్ల భక్తులకు కొంగుబంగారం. శ్రీ లక్ష్మీదేవి, పరమ నిష్టతో ఆదరిస్తే శ్రీలక్ష్మి ప్రసన్నం కాగలదు. సుఖ సంతోషాలతో తులతూగే వారింట నిత్యం లక్ష్మీదేవి నివసిస్తుంది. తొలి సంధ్య, మలిసంధ్య నిదురపోకుండా, వుంటూ శాంత స్వభావంతో మాట్లాడేవారింట శ్రీలక్ష్మీదేవి నివసిస్తుంది.

ఉదయం లేవగానే సూర్యోదయం కాక మునుపే వాకిట్లో ముగ్గు వేసి గడపకు పసుపు, కుంకుమ పెట్టి పరిశుభ్రత పాటించాలి. నెమ్మదిగా మాట్లాడే వారి ఇంట, సత్య ధర్మ పాటించే వారి ఇంట, ధనమును గౌరవించే వారికీ శ్రీ లక్ష్మీదేవి కరుణిస్తుంది కనుక అష్ట లక్ష్మి ప్రత్యేక పూజలు చేసి భక్తి శ్రద్దలతో కొలిస్తే లక్ష్మి దేవి కరుణాకటా క్షంబు లభించగలవు. గోమాతను పూజించే వారింట, బంగారంలోను, లక్ష్మీదేవి నివసిస్తుంది. శుక్రవారం, మంగళవారం లక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరం దసరా పండుగ దేవి నవరాత్రి సమయాలతో దుర్గా, లక్ష్మి, సరస్వతి దేవతలను ముగ్గురినీ రోజూ ఆరాధిస్తారు.

ఈ పండుగలలో లక్ష్మీదేవి ఆరాధన ప్రధాన ఆచారం అష్టలక్ష్మి దేవి ప్రతిరూపంలో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, విద్యాలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి, సంతానలక్ష్మిలు కలవు. కొత్తగా శుభకార్యములలో శ్రీలక్ష్మీదేవిని పూజిస్తారు. ఆరాధిస్తారు. అదేవిధంగా అక్షయ తృతీయ పండుగనాడు సైతం శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. సత్య వంతుల యందు, తామర పువ్వులు, ఏనుగు దీపములు మంగళ కరమైన వస్తువుల యందు, తెల్లని వస్తువులు, సువర్ణ ఆభరణములు యందు ప్రతి నిత్యం సంతోషం వెల్లి విరిసే ఇంట లక్ష్మీదేవి నివసిస్తుంది.

**ఎల్. ప్రఫుల్ల చంద్ర**

ఆధ్యాత్మికం

## చంద్రబాబు రాజకీయం చేస్తే నువ్వు పాదయాత్ర చేసేవాడివి కాదు : కోళ్ల



శృంగవరపుకోట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి నువ్వు పాదయాత్ర చేసే సమయంలో చంద్రబాబు రాజకీయం చేస్తే నువ్వు ఎక్కడ ఉండేవాడవో తెలుసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టు రిమాండ్‌లను ఖండిస్తూ ఎస్.కోటలోని గాంధీబొమ్మ జంక్షన్ సమీపంలో దారగంగమ్మ పంక్షన్‌హాల్ వద్ద నిర్వహిస్తున్న నిరసన రిలే నిరాహారదీక్షల శిబిరం గురువారంతో 16వ రోజుకు చేరుకుంది. ముందుగా ఎస్.కోట శివారు అలంకార్ సమినామా హాల్ వద్ద నుంచి దీక్షల శిబిరం వరకు మండలానికి చెందిన సుమారు 300 మంది తెలుగు మహిళలు నాయకులు కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ జగన్ పాదయాత్ర చేసే సమయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉనన పాదయాత్రను ఎప్పుడూ అడ్డుకోలేదని ఎటువంటి ఆంక్షలు పెట్టలేదని కానీ చంద్రబాబు నిర్వహించిన ర్యాలీ, సభలను అడుగడుగునా అడ్డుకున్నారని అంతేకాకుండా ఈ రోజు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడం ఇది ఎంతవరకు సమంజసమని ఆమె సైకో జగన్‌ను ప్రశ్నించారు. ఎవరికైనా అధికారం శాశ్వతం కాదని ఒక్క చాన్స్ అంటూ ప్రజలను అనిన విధాలుగా మోసం చేశానని రానున్న ఎన్నికలే నీకు చివరి ఎన్నికలని అందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పలబాలాజీ రాంప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్ నాయుడు, బీశెట్టి అరుణ ఇందుకూరి శ్రీనురాజు నియోజకవర్గ టీడీపీ శ్రేణులు తెలుగు యువత మహిళలు పాల్గొన్నారు.

## దేశాభివృద్దే ధ్యేయంగా మోడీ పాలన

లక్కవరపుకోట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు గాను పారిశ్రామిక అభివృద్దే ధ్యేయంగా బీజేపీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని విశాఖస్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించే చర్యలు బీజేపీ ప్రభుత్వం ఆపేసిందని బీజేపీ పార్టీ విశాఖ రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్ నరసింగరావు తెలిపారు. గురువారం ఎల్.కోట మండలం శ్రీరాంపురంలో గల స్టీల్ ఎక్స్చేంజ్ ఇండియా లిమిటెడ్ గురుదేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యలో భారత్ ప్రదాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్బంగా రక్తదాన శిబిరాన్ని కంపెనీ హాస్పటల్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎంపి ప్రారంభించి రక్తదానంలో పాల్గొన్న వారికి ప్రశంసా పరతాలను అందజేశారు. ఈ సందర్బంగా దేశంలో గ్రోత్ హబ్స్ ఏర్పాటులో భాగంగా విశాఖను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని దీని ద్వారా వివాఖ నగరం మరింత అభివృద్ది చెందుతుందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆలోచన కేంద్రం పూర్తిగా పక్కన పెట్టి కంపెనీ అభివృద్ధిపై దృష్టి పెట్టిందని దుష్ప్రచారాలు నమ్మి కార్మికులు ప్రజలు మోసపోవద్దని అభివృద్ధికి 23 వేలు, 22,500 కోట్లను కేటాయించి ఖర్చు చేస్తున్నారని ఇవ్వని మోడీకి ఆంధ్రపై ఉన్న అపారమైన ప్రేమకు నిదర్శనమన్నారు. భారత్‌ని ప్రపంచ దేశాలలో 2వ పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిలవడమే లక్ష్యంగా మోడీ పని చేస్తున్నారన్నారు. ఎస్.కోట నియోజకవర్గం విశాఖకు దగ్గరలో ఉండి కూడా అభివృద్ధికి నోచుకోకపోవడం విచారించదగిన విషయమని ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. స్టీల్ ఎక్స్చేంజ్ కంపెనీ చేస్తున్న సోషల్ సర్వీస్‌ని కొనియాడారు. పారిశ్రామిక వేత్తలు యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలుతీసుకోవాలని మీకు మోడీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కంపెనీ ఎం.డి బండి రమేష్‌కుమార్ మాట్లాడుతూ కంపెనీ ఇ.ఎస్.ఆర్ కార్యక్రమాలలో భాగంగా వైద్య శిబిరాలు మంచినీటి సరఫరా ఇతర అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నామని చుట్టూ పక్కల గ్రామాలలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా తాము ముందుంటన్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంటి అధినేత బండి సరేష్, మా మహామాయ ఎం.డి అశోక్ అగర్వాల్ స్టైయిన్ ఎచ్.ఆర్.మేనేజన్ బాలకృష్ణ, మోహిత్ కుమార్, ఝూనీ ్ర ధర్, కృష్ణారావు, జెపి నాయకులు సూర్యారావు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జె.కె.పి వినతులు పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా తీసుకోండి

గరుగుబిల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



ప్రజల నుంచి వచ్చిన జగనన్నకు చెబుదాం వినతులను ప్రతిష్టాత్మకంగా తీసుకుని నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. గురుగుబిల్లి మండల పరిషత్ కార్యాలయం లో మండల స్థాయి ప్రత్యేక జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని పలువురు అర్జీదారుల నుంచి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, ఆర్డీవో కె.హేమలత వినతులను స్వీకరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 78 వినతులు అందాయి. భూ సమస్యలు పర్కిరించాలని, సామాజిక పింఛణ్లు పునరుద్దరించాలని, ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని పలువురు ఆర్జీలను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన వినతులను క్షేత్రస్థాయిలో చిత్తశుద్దితో సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులను అందించేందుకు జిల్లా కేంద్రానికి వచ్చిన అర్జీదారులు రావాల్సిన పరిస్థితి తలెత్తకుండా మండల స్థాయిలో పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి.జగన్నాథం, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్‌కుమార్, జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.రామచంద్రరావు, జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారి ఒ.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరికి రక్తదానం నలుగురికి ప్రాణదానం : సిఐ

సాలూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



భరతమాత ముద్దుబిడ్డ భగత్‌సింగ్ జయంతి సందర్బంగా పట్టణంలో ఉన్న సీతారామ కల్యాణ మండపంలో మీకై మేము వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇప్పిలి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథులుగా పట్టణ సి.ఐ శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ జరజాపు దీప్తి, నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్ మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు (శాంతి) జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. సి.ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశం కోసం అతి చిన్న వయస్సులో ప్రాణాలు అర్పించిన మహనీయుడు భగత్‌సింగ్ జయంతి సందర్బంగా రక్తదాన శిబిరం ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ శిబిరంలో విజయనగరం ఎస్.ఆర్.వి వైద్య సిబ్బంది సుమారు 11 మంది యువకుల వద్ద నుంచి బ్లడ్ యూనిట్‌లను సేకరించారు. డాక్టర్ శివకుమార్, పండు, గౌరమ్మ చారిటబుల్ ట్రస్టు మీకై మేము స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు నిర్వహించాలి

పాచిపెంట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మండల కేంద్రమైన పాచిపెంట జగనన్న కాలనీలో అక్రమాలపై తక్షణమే విజిలెన్స్ దర్యాప్తు నిర్వహించాలని సచివాలయ కన్వీనర్ మజ్జి వెంకటరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విలేఖర్లతో మాట్లాడుతూ పేద ప్రజలకు నీడ కల్పించే విధంగా ప్రభుత్వం ప్రైవేటు స్థలాన్ని కొనుగోలు చేసి 250 మందికి పట్టాలు పంపిణీ చేశారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి నమ్మి కట్టిన డిప్యూటీ సీఎం రాజన్నదొర, పాచిపెంట సీనియర్ నాయకులు, వైసిపి జిల్లా నాయకులు దోల బాబ్జిలను అప్పట్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బాబ్జికి సన్మానం చేశారు. అయితే ఒక నాయకుడు జగనన్న కాలనీలో అక్రమాలు పాల్పడుతున్నారని ఆరోపణలు చేశారు. మండల కేంద్రమైన పాచిపెంట గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ గౌరీశ్వరరావు చేసిన అవినీతి అక్రమాల కారణంగా అర్హులైన పేదలకు అన్యాయం జరిగిందని, సుమారు 50 ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరులో తనతో పాటు సొంత మనుషులకు, కుటుంబీకులకు కట్టబెట్టారని ఆరోపించారు. మళ్ళీ ఆ స్థలాలను వారి దగ్గర నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతరులకు క్రయ విక్రయాలు జరిపి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. అతడి కారణంగా పాచిపెంట పంచాయతీ ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకుందని ఓడిపోయిందన్నారు. వెంటనే జగనన్న కాలనీపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని చేయాలని సచివాలయ కన్వీనర్ మజ్జి వెంకటరావు ప్రభుత్వాన్ని కోరారు.

## సిపిఎం ఎస్ ఉద్యోగులు పెద్దఎత్తున నినాదాలు

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త




ప్రభుత్వం అమలు చేసిన జిపిఎఫ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగులంతా విజయనగరం జిల్లా కలెక్టరేట్ వద్ద ఎపిసిపిఎస్‌ఇఎ ఆధ్వర్యంలో జిపిఎస్ బిల్లు కాపీలను సిపిఎస్ ఉద్యోగులు దగ్ధం చేసి పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఉద్యోగులు మోకాళ్ళపై నిలబడి పాత పెన్షన్ హామీ నమ్మి అధికారం ఇచ్చినందుకు మాకు తగిన శాస్తి జరిగిదంటూ ఉద్యోగులు చెప్పులతో కొట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆర్.శివకుమార్ మాట్లాడుతూ సిపిఎస్ విధానం కన్నా జిపిఎస్ విధానం మరింత లోపం భూయిష్టమైందన్నారు. సిపిఎస్ ఉద్యోగులు డబ్బులు తీసుకుని వారికి పెన్షన్ ఇవ్వడం కాదు ప్రభుత్వమే వారికి పెన్షన్ ఇవ్వాలి అది వారి హక్కు అని అన్నారు. సిపిఎస్ ఉద్యోగులు డబ్బు తనఖాగా చూపి ప్రతి సంవత్సరం తీసుకొస్తున్న నాలుగు వేల కోట్ల రూపాయలు అప్పును ప్రజాస్వామ్యంగా వాడుకుంటున్నది ఈ ప్రభుత్వం ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎంతకీ స్పందించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం సంఘ ప్రదాన కార్యదర్శి కె.ధనుంజయ మాట్లాడుతూ సిసిఎస్ జిపిఎస్ రెండు వద్దు హామీ ఇచ్చిన పాత పెన్షన్ మాత్రమే కావాలని మేము కోరుతునా ్నం బలవంతంగా మాపై జిపిఎస్ విధానం సరైంది కాదని ఇది నిరుంకుశంగా ఉందనానరు. ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించకపోతే మా ఉద్యమాన్ని ఇంకా తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిసిపిఎస్‌ఇఎ జిల్లా నాయకులు కంది ఈశ్వరరావు, గంటా త్రినాద్, శైలాడ అప్పలనాయుడు, కె.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ స్పూర్తితో ఉద్యమిస్తాం




విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

విప్లవవీరుడు భగత్‌సింగ్ 116వ జయంతిని జనసేన కార్యాలయంలో గురువారం నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వహద్ భగత్‌సింగ్ ఆశయాలను పరిరక్షించేందుకు, సామరస్య, సామనత్వ సమాజాన్ని తీర్చిదిద్దేందుకు జనసన పార్టీ కట్టుబడి ఉందన్నారు. వహీద్‌భగత్‌సింగ్, వహీద్ రాజ్‌గురు, వహీద్ సుఖ్‌దేవ్‌ల బలిదానం ఎప్పటికీ అన్యాయం, దౌర్జన్యం, అణిచివేతలకు వ్యతిరేకంగా ఎదగడానికి స్పూర్తినిస్తుందని ఆయన అన్నారు. సమాజంలో నెలకొన్న అన్ని రకాల సామాజిక రుగ్మతలపై యుద్ధం చేయడం యువత నైతిక బాధ్యత అని అన్నారు. ఈ కార యక్రమంలో జనసైనికులు ఆడబాల వెంకటేష్‌నాయుడు, వజ్రపు నవీన్‌కుమార్, ఎం.పవన్‌కుమార్, పృధ్వీ బార్గవ్, హేమంత్, కొంకిపాటి రాజు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీల అభివృద్ధి కృషి

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



ముస్లిం మైనారిటీల అభివృదిధకి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ముస్లిం, మైనార్టీల ఆధ్వర్యంలో గురువారం నగరంలో పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదారులు చేపట్టిన సంఘీభావ యాత్రలో తాను పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. విజయనగరంలో ముస్లిం సోదరులు ఏ పండగ జపుపుకొన్నా తాను ఖచ్చితంగా హాజరవుతున్నట్లు గుర్తు చేశారు. ప్రతి పండుగను కుల మతాలకు అతీతంగా అన్నదమ్ముల లాగే జరుపుకోవడం విజయనగరం ప్రజల ప్రత్యేకత అన్నారు. ఈ సంఘీభావ యాత్ర యావత్ ప్రపంపచం అంతా కలిసి మెలిసి ఉండాలన్న సందేశం ఇస్తుందన్నారు. ముస్లిం సోదారులకు తాము ఎప్పుడూ అండదండగా ఉంటామని చెప్పారు. దివంగత రాజశేఖర్‌రెడ్డి ముస్లిం మైనారిటీలకు అన్ని విధాలా సముచిత స్థానం కల్పించేవారని అనంతరం ఊరేగింపులో పాల్గొన్న వారికి చల్లని పానీయాలు, ఖర్జూర పండ్లను కోలగట్ల పంపిణీ చేశారు. నగరంలో ప్రధాన కూడళ్ల మీదుగా ఈ ఊరేగింపు సాగింది. కార యక్రమంలో ముస్లిం, మైనారిటీల ప్రతినిదులు, పలు డివిజన్ కార్పొరేటర్లు, వైసిపి యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం

మెంటాడ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని లోతుగెడ్డ గ్రామంలో బాలికపై అత్యాచారం సంఘటన చోటు చేకుంది. అదే గ్రామానికి చెందిన నలుగురు అత్యాచారానికి పాలుపడ్డారు. ఈ దారుణమైన కుటుంబ సభ్యులు చెప్పడంతో ఆలస్యంగా వెలుగు చూసింది ఆంద్ర పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం లోతుగెడ్డ దళిత కోసలి చెందిన పదోతరగతి విద్యార్థిని స్థానిక యువకులు కొందరు కొంతకాలంగా లైంగికంగా వేస్తున్నారు. బెదిరించి లొంగదీసుకున్నారు. ఏడాదిగా ఆ బాలికపై లైంగిక దాడికి పాల్పడుతున్నారు. ఆ బాలిక తల్లిదండ్రులు గొడవపడి కొన్నాళ్ళుగా విడిగా ఉంటున్నారు. దీంతో బాలిక అమ్మమ్మ సంరక్షణలో ఉంటుందని కొద్ది రోజులుగా ఆ బాలిక ప్రవర్తనలో మార్పులు అమ్మమ్మ గమనిస్తుంది. అమానుషం వచ్చి అమ మ్మమ్మ ప్రశ్నించడంతో బాధ్యత బాలిక విషయం చెప్పింది దీంతో అమ్మమ్మ ఈ విషయాన్ని కుల పెద్దలు గ్రామ పెద్దలు దృష్టికి తీసుకెళ్లగా వారు ఆ నలుగురు యువకులు తల్లిదండ్రులకు చెప్పి హెచ్చరించారు. బాదితురాలు రెండు రోజుల క్రితం ఆంద్ర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో బొబ్బిలి డీఎస్పీ శ్రీధర్, సి.ఐ అప్పలనాయుడు, మంగళవారం దర్యాప్తు చేపట్టినట్లు బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించి నివేదిక వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిందితులైన ఆ నలుగురు యువకులు 16 సంవత్సరాలు వయస్సు కావడం గమనార్హం పోలీసు నలుగురిలో ముగ్గురు దొరకగా ఒకరు పరారీలో ఉన్నారు.

## మరమ్మతులకు గురైన రహదారితో ఇబ్బందులు

దత్తిరాజేరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మండల పరిధిలో గల పాచలవలస రహదారి మరమ్మతులకు గురికావడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామానికి తారు రోడ్డు ఉన్నప్పటికీ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు తారు రోడ్డు పోవడం గోతులు పడటం వల్ల గ్రామస్తులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారుల గోతులు పడి రాళ్ళు తేలిపోయి ఎనిమిదేళ్ళు దాటుతున్న ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులంటున్నారు. మండలంలో కొన్ని గ్రామాలలో మరమ్మతులు గురైన తారు రోడ్డు బాగు చేసిందుకు నిధులు మంజూరు చేసినప్పటికీ ఈ రహదారి బాగు చేసేందుకు నిధులు కేటాయించక పోవడం అన్యాయమని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా అదికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రగామానికి అవసరైన తారు రోడ్డును బాగు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మహమ్మద్ ప్రవక్త జన్మదినం



కురుపాం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా కురుపాం జమియా మసీద్ కమిటీ ముస్లిం మత గురువు షేక్ సర్థార్ మాలీం ఆధ్వర్యంలో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. గురువారం ఈ సందర్భంగా మహమ్మద్ ప్రవక్త సూక్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని మసీద్ నుంచి సివ్వననపేట, కురుపాంలలో ర్యాలీ నిర్వహించారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసన

గరివిడి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకి నిరసనగా చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కిమిడి నాగార్జున ఆదేశాలు మేరకు గరివిడి పట్టణంలో మండల దేశంపార్టీ అధ్యక్షుడు సారేపాక సురేష్ ఆధ్వర్యంలో బాబుతో నేను అనే కార్యక్రమం నిర్వహించారు. అలాగే సంతకాలు సేకరణ చేపట్టారు. చంద్రబాబు అరెస్టుపై ఇంటింటికి వెళ్ళి వివరించారు. టీడీపీ మండల ఉపాధ్యక్షుడు యజ్జిపురపు సత్యం, పట్టణ దేశం నాయకులు గొట్టి ముక్కల సత్తిరాజు, తూట శ్రీను, మహంతి రమణమూర్తి, శానపతి సన్యాసి, ముదునూరు వెంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఏన్నాళ్ళు బయటపెట్టలేరు



శృంగవరపుకోట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేసి ఏన్నాళ్ళు బయటపెట్టలేరని విశాఖ టీడీపీ పార్టీమెంటు ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట టీడీపీ కార్యదర్శి గొంపకృష్ణ ఆధ్వర్యంలో ఎస్.కోటలోని ఆకులడిపో వద్ద నిర్వహిస్తున్న రిలేనిరాహారదీక్షలు కార్యక్రమం గురువారం 16వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక సైకో సీఎం జగన్ అ్రకమ అరెస్టులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు నిజాయితీగా బయటకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న టీడీపీ నాయకులు కార్యకర్తలు మహిలలు యువత పాల్గొన్నారు.

## వైకాపా నుంచి యాభై కుటుంబాలు టీడీపీలోకి చేరిక

గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మండలంలోని తాడికొండ పంచాయతీ పరిధిలో గల కప్పకొల్లు గ్రామానికి చెందిన 50 గిరిజన కుటుంబాలు కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి సమక్షంలో గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరినట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి పోలూరు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జగదీశ్వరి సమక్షంలో గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరినట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి పోలూరు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జగదీశ్వరి పార్టీలో చేరిన వ్యక్తులకు పార్టీ కండువాలను వేసి ఆహ్వానించినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు పాడి సుదర్శనరావు, అరుకు పార్లమెంటరీ ఎస్.టి సెల్ అధికారి ప్రతినిధి ఎస్.కృష్ణబాబు, కురుపాం నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రదాన కార్యదర్శి ఎ.నరేష్, టీడీపీ నాయకులు కామేష్, జయంతు, జయమ్మ, ఆరుద్రమ్మ, జానకి త్రినాద్‌దొర, నాగేశ్వరరావు, రామారావు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## మురుగు కంపు కొడుతున్న మున్సిపల్ పాలన

పార్వతీపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



ఎక్కడైనా భారీగా వర్షం పడితే చెరువులు పొంగి ఊర్లు మూలగడం చూశాం గాని పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం పార్వతీపురంలో మురుగు కాలువలలో నీరు ప్రవహించే దారి లేక కాలువలు పొంగి మెయిన్ రోడ్డు, వీధులు మంచేత్తుతున్న పరిస్థితులు ఉన్నాయని ఇది పేరుకే జిల్లా కాని మునిసపాలిటీ పాలన మాత్రం మురుగు కంపు కొడుతుందని స్థానికులు అంటున్నారు. వివరాల్లోకి వెళితే... పట్టణ మెయిన్ రోడ్డులోని మురుగు కాలువలపై ఆక్రమణలు తొలగించి మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాల్సి ఉండడగా మున్సిపల్ అధికారులు దీనిపై నిమ్మకు నీరత్తినట్లు అది తమకు సంబంధించిన పని కాదననట్లు ప్రవర్తించడంపై దీనిపై నిమ్మకు నీరెత్తినట్లు అది తమకు సంబంధించినవి కాదన్నట్లు ఉపవర్తించడంపై పురప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి నుంచి సంబందిత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే జగనన్నఏకు చెబుదాం కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు, పట్టణ పౌర సంఘం తరపున పలుమారుల ఫిర్యాదు చేయడం కూడా జరిగిందన్నారు. అయినప్పటికీ జిల్లా అదికారులు సైతం చేతులెత్తేశారన్నారు. పట్టణ మెయిన్ రోడ్డులో ఇరువైపులా ఉన్న మురికి కాలువలపై అక్రమణలు చోటు చేసుకోవడంతో వాటిలో ఉన్న మురుగు తీత పనులు చేపట్టకపోవడంతో ఏ మాత్రం వర్షం పడితే వర్షం నీరు మురుగు కాలువల్లో ప్రవహించలేక రోడ్డుపైకి వస్తోందన్నారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత జిల్లా అధికారులకు, మునిసపాలిటీలలో పురపాలన మురుగుకంపు కొడుతోందన్నారు. మెయిన్ రోడ్డుతో పాటు పలు వీధుల్లో మురుగు కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టకపోవడంతో దోమలు, ఈగతలు పెరిగి వర్షపు నీరు కూడా నిల్వ ఉండి ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా ఏ మాత్రం వర్షం పడినా మెయిన్‌రోడ్డు, సౌందర్య సినిమా హాల్ ప్రాంతం నెల్లి చెరువుగట్టు, జనశక్తి కాలనీ, బైపాస్ కాలనీ తదితర ప్రాంతాలు చెరువులగా మారుతున్నాయన్నారు. అయినప్పటికీ సంబంధిత మున్సిపల్ యంత్రాంగం గాని జిల్లా యంత్రాంగం గాని తీసుకునన చర్యలు శూన్యం అన్నారు. ఒకపక్క స్థానిక ఎమ్మెల్యే అలజంగిజోగారావు పారవ్తఈపురం అభివృద్ధికి ఎంతో కష్టపడి నిధులు సమకూరుస్తూ అభివృద్ధి పనులు శరవేగంగా చేస్తున్న మున్సిపల్ అధికారుల ఈ చర్యల వల్ల అబాసుపాలవడమే తప్ప చేసిన మంచికి ఫలితం దక్కట్లేదని జిల్లావాఉలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు స్పందించి పట్టణ మెయిన్ రోడ్డు, వీధుల్లో ఉన్న మురుగు కాలువల పూడిక తీత పనులు చేపట్టి వర్షపు నీరు మెయిన్ రోడ్డులో వీధుల్లో నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని పురవాసులు కోరుకుంటున్నారు.

## ఉద్యోగస్తుల సహాయ సహకారాలు మరువలేనివి

### జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



స్థానిక జడ్పీ కౌన్సిల్‌లో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) పాల్గొని ప్రసంగించారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు సహచరులతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సేవలలో పంచాయతీరాజ్‌శాఖ విశిష్టమని ఉద్యోగస్తులు సహాయ సహకారాలు మరువలేనివని ప్రస్తావిస్తూ ముఖ్యంగా మన విజయనగరం జిల్లా పరిషత్ ఉద్యోగస్తులందరూ చాలా అంకితభావంతో పని చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో విజయనగరం జిల్లా పరిషత్ ఆదర్శవంతంఆ ఉందని ఈ విషయాన్ని నా సహచరులు ప్రస్తావించినప్పుడు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో రాజ్‌కుమార్, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## మార్లాపల్లిలో సామూహిక కషాయాల తయారీపై అవగాహన

లక్కవరపుకోట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మండలంలోని లింగంపేట క్లస్టర్ పరిధిలోగల మార్లపల్లి, లచ్చంపేట గ్రామాల్లో గురువారం సామూహికంగా కషాయాలు సభల సంస్థ ఆధ్వర్యంలో తయారు చేసినట్లు కోఆర్డినేటర్ ఈశ్వరరావు తెలిపారు. ఈ కషాయాలు ద్వారా వరి పంటకి సోకే తెగుళ్ళు పురుగులను నివారించడానికి కషాయాలను ఉపయోగపడతాయని పంటకు వచ్చే తెగుళ్ళు అవసరానికి అనుగుణంగా కషాయాలు తయారు చేయడం రైతుకు లాభదాయకమన్నారు. తూటికాడ కషాయం వావిలకు కషాయం, జిల్లేడు ద్రావణం, పలు ప్రాంతాల కషాయం తయారు చేయించడం జరిగిందన్నారు. ఈ విధంగా కషాయాలు చేసి రైతులందరికీ సామూహికంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతులు రసాయన ఎరువులు పిచికారి చేయడం వల్ల అధిక ఖర్చుతో పాటు పంటపైన రసాయనిక అవశేషాలు ఉండటం వల్ల ఆ పంటని మళ్ళీ తినడం వల్ల అనేకరకమైన క్యాన్సర్లు జబ్బులు వస్తున్నాయని కనుక రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం చేయడానికి ముందుకు రావాలని ప్రకృతిలో లభ్యం అయ్యే ఆకులతో తోను అదేవిధంగా ఇతర పదార్థాలతో కషాయం తయారు చేసుకుని పిచికారి చేయడం వల్ల రైతుకు పెట్టుబడి తగ్గడంతో ప్రకృతి వ్యవసాయం జరిగే ప్రతి గ్రామాల్లో కూడా ఎన్‌పిఎం షాప్ ద్వారా కషాయాలు అమ్మడం పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు బి.జానకి, బి.లక్ష్మి, ఆ గ్రామానిక చెందిన ఐసిఆర్‌పిలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబును ఎదుర్కొనలేకే అక్రమ కేసులు

### టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు



నెల్లిమర్ల, సెప్టెంబరు 28 ప్రభాతవార్త

సిఎం జగన్మోహనరెడ్డి రాజకీయంగా చంద్రబాబు నాయుడును ఎదుర్కొనలేకే ఆయనపై తప్పుడు కేసులు నమోదు చేసి జైలులో పెట్టారని టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నెల్లిమర్లలో 16వ రోజు గురువారం కూడా రిలే నిరాహార దీక్ష శిబిరం కొనసాగింది. ఈ శిబిరంలో బుధవారం పద ్మశాలి సాధికారిత కమిటి సభ్యులు దీక్ష వహించారు. శిబిరంలో నెల్లిమర్ల నగర పంచాయితీ ఆరో వార్డు కౌన్సిలర్ లెంక హైమావతి, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడుల అధ్వర్యంలో వందలాది మంది మహిళలు, కార్యకర్తలు శిబిరానికి వచ్చి దీక్ష వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించి బంగార్రాజు మాట్లాడుతూ ఓటమి భయంతో జగన్ అప్రజాస్వామిక పద్దతులను అనుసరిస్తున్నారని ఆరోపించారు. అయినప్పటికి అంతిమ విజయం చంద్రబాబే సాధిస్తారని అన్నారు. ప్రజల ఆశీస్సులు, మద్దతు చంద్రబాబుకు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, భోగాపురం మండల కమిటి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, యువజన నాయకుడు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తెలుగు యువత మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి, పద్మశాలి సాధికారిత కమిటి జిల్లా కన్వీనర్ వానపల్లి వీరభద్రరావు, మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, బయిరెడ్డి కళ్యాణ్, కాళ్ల రాజశేఖర్, పొడుగు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

VIZIANAGARAM MUNICIPAL CORPORATION

e-Proc.short NIT No.456/13/E/TO/2023-24, Dt.26-09-2023

CCRoads, Drains, Construction of Kettle and Cup theme Magic Fountain, Bund Formation, Power Bore, Sintex tank Taps, Community Toilets, Cleaning of Gurrapu Dekka silt, Providing Pipe Lines etc., under GGMP, BPS & General Funds.

| | |
|---|---|
| Approx. No.of works & Est.cost | 13 Works, Rs.73.24 Lakhs. |
| Download start date & time | 29-09-2023 from 3.30 P.M. |
| Download end date & time | 07-10-2023 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | 07-10-2023 upto 4.00 P.M. |
| Bid opening date & time | 07-10-2023 after 4.30 P.M. |

Contact Nos.9849906481, 9849908296. Further details can be seen at www.apeprocurement.gov.in.

COMMISSIONER

# పూరి జగన్నాథ్‌కు 'డబుల్ ఇస్మార్ట్' బర్త్‌డే విషెస్

సెన్సేషనల్ డైరెక్టర్ పూరీజగన్నాథ్ రేసీ స్క్రీన్‌ప్లేతోమాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించటంలో దిట్ట... ఉస్తాద్ రామ్ పోతినేనితో ఆయన తెరకెక్కిస్తున్న చిత్రం 'డబుల్ ఇస్మార్ట్'..మాస్, యాక్షన్‌నుఇష్టపడే ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇస్తుంద.. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌షూటింగ్ శరవేగంగాజరుగుతోంది.. పూరి జగన్నాథ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



చెబుతూ,డబుల్ ఇస్మార్ట్ టీం పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదలచేసింది.. పోస్టర్‌లోదర్శకుడు, హీరో రామ్ , విలన్ సంజయ్‌దత్‌తో కలిసి చేతిలోడబుల్ బ్యారెల్ గన్‌లు పట్టుకుని కన్పించారు.. ఇందులో రామ్, సంజయ్‌దత్ ట్రెండీ దుస్తుల్లో కన్పించారు. పూరి జగన్నాథ్ తన నటులను అత్యంత స్టైలిష్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తారు.. రామ్, సంజయ్‌దత్ ఇద్దరూ ఇక్కడ స్టైలిష్ బెస్ట్ గెటప్‌ల్లో కన్పిస్తున్నారు.. రామ్, పూరిల కాంబినేషన్‌లోబ్లాక్‌బస్టర్ ఇస్మార్ట్ శంకర్‌కు ఇది సీక్వెల్‌గా రాబోతోంది..పూరి కనెక్ట్స్ బ్యానర్‌పైపూరి జగన్నాథ్, చార్మి కౌర్ నిర్మిస్తున్నారు.యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ జియాని జియానెల్లి పనిచేస్తున్నారు. వచ్చేఏడాది మార్చి 8న మహాశివరాత్రికి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'పాపం పసివాడు'కు బిగ్‌బి అండ

యంగ్అండ్ టాలెంటెడ్ సింగర్ శ్రీరామ చంద్ర నటించిన 'ఆహా' ఒరిజినల్ వెబ్‌సిరీస్ 'పాపం పసివాడు' సెప్టెంబర్ 29న స్ట్రీమింగ్ అవుతోంది.. .సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్ ఈసిరీస్ మీద ప్రేక్షకుల చూపు పడేలా చేశారు. ఒక్క పోస్టుతో సోషల్‌మీడియాలోసంచలనం సృష్టిం చారు.. ఈ సిరీస్ టీజర్‌ను అమితాబ్ బచచన్ ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ఖాతాల్లో షేర్ చేశారు. దీంతో పాపం పసివాడుపై అంచనాలు మరింత పెరిగాయి.. ఆహా ఓటీటీలో ఈనెల 29న ప్రీమియర్ కానుంది.. ది వీకెండ్ షో నిర్మించిన ఈ సిరీస్‌లో 5 ఎపిసోడ్స్ ఉన్నాయి. క్రాంతి అనే 25ఏళ్ల యువకుడు ఎదుర్కొనే హృదయ విదారక సంక్లిష్టతలు, ప్రేమచుట్టూ కథ సాగుతుంది.. అతని జీవితం



అల్లకల్లోలంగా , అస్తవ్యస్తంగా మారినపూఉడు, వీక్షకులు ఊహించని మలుపులతో కథ సాగుతూ, వినోదం పంచుతుంద.. అతని జీవితంలో ముగ్గురు అమ్మాయిలు ఎవరు? అనేది ఆసక్తికరం.. పాపం పసివాడులో రాశీసింగ్, శ్రీవిద్య మహర్షి తదితరులు నటించారు.







# రణబీర్ కపూర్ 'యానిమల్' టీజర్

రణబీర్ కపూర్, సందీప్‌రెడ్డి వంగా క్రేజీ యాక్షనర్ 'యానిమల్'. టీజర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ప్రీటీజర్‌తో ఆశ్చర్యపరిచిన మేకర్స్ గురువారం రణబీర్ కపూర్‌పుట్టిన రోజు ప్రత్యేక సందర్భంలో ఈసినిమా టీజర్‌నువిడుదల చేశారు.. పవర్‌ఫుల్ డైలాగులు, అద్భుతమైన విజువల్స్, బ్రిలియంట్ సోకర్,.. వండర్‌ఫుల్ పెర్ఫామెన్స్‌లతో అలరించింది. టీజర్ సినిమా కథకి ఒక గ్లింప్స్‌గా ఉంది.. ఇది తండ్రీ కొడుకులపాత్రల్లో కన్పించిన అనిల్ కపూర్, రణబీర్‌కపూర్‌ల కథ.. వారిమధ్య చాలా సంక్లిష్టమైన సంబంధం ఉన్నట్టు అన్పిస్తోంది.. తండ్రి తనపై చేయి చేసుకున్న ప్పటికీ హీరో తన తండ్రిని ప్రపంచంలోని ఉత్తమ తండ్రి అని నమ్ముతాడు.. హీరో గ్యాంగ్‌స్టర్‌గా ఎదిగి వెరీ సైలెంట్‌గా మారతాడు.. బాబీ డియోల్ క్లిప్ చివరిలో విలన్‌గా పరిచయమయ్యారు.. పిల్లల గురించి రణబీర్, రష్మిక మందన్నల చర్చతో టీజర్ స్టార్ట్ అవుతుంది.. ఆమె అతనిని ఏదైనా అడగవచ్చు.. అతను నిజాయితీగా ఉంటాడు. కానీ తనతండ్రి గురించి ఎపుడూ మాట్లాడొద్దని చెబుతాడు.. వీరి సంభాషణ జరుగుతున్నపుడు చూపించిన రక్తపాతం, కారు ఛేజింగ్‌లు, ఇంటెన్స్ ఎలిమెంట్స్ చాలా ఎక్స్‌యిటింగ్‌గా ఉన్నాయి. యానిమల్‌ను భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ టి.సిరీస్, ప్రణయ్ రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్ నిర్మించాయి.. ఈచిత్రం డిసెంబర్ 1న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయళ భాషల్లో విడుదల కానుందఇ.



# 'తంతిరం' పాటకు అనూహ్య స్పందన

కొంత కాలంగా చిన్న సినిమా పెద్ద సినిమా అని లేకుండా కంటెంట్ ఉంటే చాలా కలకలం సృష్టిస్తున్నాయి.. ఈ క్రమంలోనే రూపొందిన చిత్రం 'తంతిరం'.. తాజాగా ఈచిత్రంనుంచి ట్రైలర్‌ను విడుదలచేశారు..దీనికి అద్భుతమైన స్పందన వస్తోంది.. ఈ తంతిరం హారర్ అంశాలతో కూడిన కుటుంబ కథాచిత్రంగా. భార్య, భర్త మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే వారి దాంపత్య జీవితం ఎలా అనేది ఒక అందమైన ప్రేమకథతో తెరకెక్కించారు.. సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందించారు. ఈసినిమా



నుంచి తాజాగా రాసాను.. చూడు కన్నీటి పాట ఒకటి.. ను విడుదలచేశారు. మంచి లిరిక్స్‌తో ఈ పాట సాగుతుంది. హృదయం హత్తుకునేలా అజయ్‌అరసడ ఈపాటను కంపోజ్ చేశారు.. భాస్కరభట్ల సాహిత్యం అందించారు. హరిచరణ్ గాత్రం అందించారు. నవతరం నటీనటులతో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా సినిమా బండి బ్యానర్‌పై ఈసినిమాను తెరకెక్కించారు. అక్టోబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుందని తెలిపారు.

# 'భగవంత్ కేసరి' షూటింగ్ కంప్లీట్

గాడ్ ఆఫ్ మాసస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భగవంత్ కేసరి'.. దసరా కానుకగా విడుదల కానుంది.. కాగా సినిమా షూటింగ్ పూర్తయింది.. భగవంత్ కేసరి ప్రయాణం ఒక క్లిప్‌లో చూపించారు. పూజా కార్యక్రమం నుంచి .. నిర్మాణ పనులకు సంబంధించిన కీలక వివరాలను చూపిం చారు. ప్యాషనేట్ టీం 8 నెలలపాటు తీవంగా శ్రమించారు.. 24 అద్భుతమైన ప్రదేశాల్లో , 12 మాసివ్ సెట్లలో షూటింగ్ జరిగింది.. బాలకృష్ణ కొన్ని పవర్‌ప్యాక్డ్ డైలాగులు చెబుతున్నట్టు కూడ వీడియోలో ఉంది.. అనిల్ రావిపూడి, బాలకృష్ణను మునుపెన్నడూ లేని క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేస్తున్నారు.. గెటప్ కూడ పూర్తిగా కొత్తగా ఉంది. గణేష్ చతుర్థి వేడకల్లో సంచలనంగా మారి గణేష్



సాంగ్‌తో ఈసినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌నుస్టార్ట్ చేశారు.. ఆ పాటలో బాలయ్య , శ్రీలీల కలిసి డ్యాన్స్ చేయటం కనులపండువగా ఉంది. సాహు గారపాటి, హరీష్‌పెద్ది ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. ఇందులో బాలయ్య సరసన కాజల్ అగర్వాల్ నటిస్తోంది.. జాతీయ అవార్డు గ్రహీత అర్జున్ రాంపాల్ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. 'భగవంత్ కేసరి' అక్టోబర్ 19న థియేటర్లలో సందడి చేయనుంది.

**యంగ్ టాలెంటెడ్ విరాట్ కర్ణ హీరోగా సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందిన న్యూఏజ్ థ్రిల్లర్'పెదకాపు-1'.ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈచిత్రం ఈనెల29న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో దర్శకుడు శ్రీకాంత్ అడ్డాలతో ఇంటర్వ్యూ విశేషాలు..**

# ఛాలెంజ్‌గా చేసిన మూవీ

**పెదకాపు-1 లాంటి రా రస్టిక్ సినిమా చేయటానికి కారణం నారప్ప ప్రభావం అనుకోవచ్చా?**
పెదకాపు ఎపుడో చేసుకున్న కథే.. పెద్ద హీరోలతో కొన్ని... కొత్తవాళ్లతో కొన్ని కథలు చేసుకోవటం నాకు మొదటి నుంచి అలవాటు.. ముకుందలో కూడ కొంచెం ఈ షేడ్ ఉంటుంది.. అయితే ఇంతకుముందే నారప్ప చేయటం వలన కొంచెం ఆ ప్రభావం అన్పించి ఉంటుంది.

**ఈ సినిమాకు స్ఫూర్తి ఏంటి?**
1982లో రామారావుగారు పార్టీ పెట్టినపుడు మా నాన్నగారు ఊర్లో చాలా క్రియాశీలకంగా ఉండేవారు.. ఒక కొత్తపార్టీ వస్తుందంటే జీవితాల్లో ఏదో కొత్త మార్పు వస్తుందనే ఆశ అందరిలో ఉంటుంది.. .దాదాపు 294 మందిని కొత్తవారిని ఎంపిక చేశారు.. అపుడు వచ్చిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో కొన్ని సంఘటనల ఆధారంగా ఫిక్షన్ జోడించి చేసిన కథ ఇది.. ఒక విధంగా చెప్పాలంటే దీనికి సూర్ఫి మా నాన్నగారే.

**ఈచిత్రానికి హీరోగా ముందు ఎవరినైనా అనుకున్నారా?**
కొత్తవాళ్ల కోసం కొన్ని కథలు రాసుకుంటాను.. అలా రాసుకున్న కథే ఇది.. మల్టీస్టారర్‌గా అన్నయ్ చేద్దామని సన్నాహాలు చేస్తున్నారు.. దానికి ఇంకా సమయం పడుతుంది.. ఇంతలో నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డిగారు పెదకాపు కథ చేద్దామని అన్నారు.. సమయం కూడ కుదురుతుంది కాబట్టే ఈ సినిమా చేయటం జరిగింది... .కొత్తవాళ్లకు సరిపోయే కథ ఇది.. ఈ కథ అనుకున్నపుడే రెండు పార్టులు చేయాలని అనుకున్నాం.. పెదకాపు యూనిక్ స్టోరీ.. ఇందులో వెయిలెన్స్ కాస్త ఎక్కువగానే ఉంటుంది.



**ఇంత మంది కొత్తవాళ్లతో చేయటం సవాల్‌గా అన్పించిందా?**
కొత్తబంగారు లోకం.ముకుందా ఇలా కొత్తవాళ్లతో సినిమా అనుభవం ఉంది.. కొత్తవాళ్లతో చేయటం ఫ్రెష్‌గా బావుంటుంద.. ఒక సవాల్‌గా చేయొచ్చు.

**ఇందులో నటుడిగా కూడ చేశారు.. ఆ పాత్ర చేయటానికి కారణం? అదే పాత్ర ఎందుకు చేయాలని అన్పించింది?**
నిజానికి ఈ పాత్ర కోసం ఒక కేరళ నటుడిని అనుకున్నాం.. అయితే ఆయన ఏవో కారణాల వల్ల రాలేదు.. మరో రోజు వెయిట్ చేశాం.. ఆయనకు కుదరలేదు.. ఇలా ఎదురుచూస్తే ప్రొడక్షన్ ఖర్చు, అప్పటికే నాగబాబుగారు, రావు రమేష్‌గారు చాలా మంది ఆర్టిస్టులతోన కాంబినేషన్ ఉంది.. అందరి డేట్స్ ఇబ్బందిలో పడతాయి. ఇక ఆ పాత్ర నేను చేసేయాలని అనుకున్నాను.. .ఒకసారి అనుకున్న తర్వాత మళ్లీ ఆలోచించలేదు.. ఆ పాత్ర చేయటం చాలా నచ్చింది.. ప్రిమియర్ చూస్తున్నపుడు చాలా ఎంజాయ్ చేశాను.. అలాగే అందులో తనికెళ్ల భరణిగారి పాత్రతో పాటు అన్ని ప్రధాన పాత్రలకు నా వాయిస్‌తో ఇంట్రో వీడియోలు చేసి విడుదల చేశాం.. వాటికి కూడ స్పందన వచ్చిం ది.. ఇందులో రావు రమేష్, అనసూయ గార్ల పాత్రలు కూడచాలా బలంగా ఉంటాయి.

**సామాన్యుడి ప్రతినిధిగా విరాట్ కర్ణ ఎలా నటించారు?**
విరాట్‌కు ఇది తొలి సినిమా.. మొదటి సినిమాకి కొన్ని కష్టాలు ఉంటాయి.. అయితే తనతో నటింపజేసే బాధ్యత నాది. తనకి ఎలా కావాలో అలా చెప్పించి మంచి నటన రాబట్టుకున్నాను.. తను కూడా చాలా కష్టపడ్డాడు.

**నిర్మాత రవీందర్‌రెడ్డి సపోర్ట్ ఎలా ఉంది?**
కొత్తవాళ్లతో ఇంత భారీ బడ్జెట్ రెండు పార్టులుగా సినిమా చేయటం దర్శకుడిగా నాకు ఒక ఛాలెంజ్.. ఇంత ఖర్చుచేస్తున్నారు.. కాబట్టి తను ఇంకా బాగా చేయాలనేది విరాట్‌కు ఒక ఛాలెంజ్.. ఇన్ని సవాళ్ల మధ్య సినిమా అంత సజావుగా హ్యాపీగా సాగిందంటే కారణం నిర్మాత రవీందర్‌రెడ్డిగారు. ఎక్కడా ఇబ్బంది లేకుండా చాలా చక్కగా చేశారు.. అలాగే ఈసినిమాకు పనిచేసిన కెమెరామెన్ చోటా.కె.నాయుడుగారు మిగతా టెక్నీషియన్లు , నటీనటులు చాలా సహకరించారు. కథ దానిపని అది చేసుకుంటూ వెళ్లిపోతుందని అన్నారు. అలా ఈ కథే కావాల్సిన అందరినీ సెలెక్ట్ చేసుకుంది.

**తదుపరి చిత్రాలు?**
గీతాఆర్ట్స్‌లో ఒక సినిమా ఉంటుంది.

# 'అలా నిన్నుచేరి..' నుంచి సాంగ్

యంగ్ హీరో దినేష్ తేజ్, అందాల తార హెబ్బాపటేల్ జంటగా నటించిన చినరతం 'అలా నిన్నుచేరి..'. ఈసినిమాతో ఆడియెన్స్‌కు కొత్త అనుభూతిని ఇవ్వాలని మేకర్స్ ప్రయత్నిస్తున్నారు. విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీతో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రానికి కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. సినిమాను త్వరలోనే విడుదల చేయబోతున్న క్రమంలో ప్రమోషన్స్‌ను యూనిట్ పెంచింది.. ఇప్పటికే ఈసినిమా నంచి రిలీజ్ చేసిన పోస్టర్, గ్లింప్స్, హీరో బర్త్‌డే స్పెషల్ పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. ఆ మధ్యన రిలీజ్ చేసిన అలా నిన్నుచేరి.. టైటి



ల్ సాంగ్ యూట్యూబ్‌లో బాగా ట్రెండ్ అయ్యింది. తాజాగా ఈమూవీ నుంచి మాస్ బీట్‌ను తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విడుదలచేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. యంగ్ టీం అంతా కలిసి ఈ సినిమాను నిర్మించారని తెలిపారు.. యంగ్ టాలెంట్‌ను ప్రేక్షకులు ఎపుడూ ఎంకరేజ్ చేస్తుంటారని తెలిపారు.. కొత్త సినిమాలను ఆడియెన్స్ ఆదరిస్తుంటారని చెప్పారు. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని అన్నారు. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత, దర్శకుడు మాట్లాడుతూ, అతిత్వరలో ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

## చుక్కల భూమిలుపై బిల్లు ఆమోదం - ఎమ్మెల్యే



బొబ్బిలి, సెప్టెంబర్ 28ప్రభాతవార్త

చుక్కల భూముల బిల్లులు ఆమోదం తెలియ జేయడం జరిగిందని అన్నారు. గురువారం స్థానిక పార్టీకార్యలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఈటీవల అసెంబ్లీలో 18బిల్లులు పై ఆమోదం తెలియజేసారు. జగన్న ఆరోగ్య సురక్షకార్యక్రమాలు ఆమోదం తెలియజేసామన్నారు. చంద్రబాబుపై వేసిన కేసు రాజకీయనాయకులకు ఆదర్శ ప్రాయంగా తీసుకొని ఏరాజకీయనాయకులు తప్పచేయడానికి వెనకాడవలసి వస్తుందని అన్నారు. అవుట్‌స్పోరింగ్ ఉద్యోగులు క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందని అన్నారు. చంద్రబాబునాయుడు కేసులో తెలుగు దేశం పార్టీనాయకులు అసెంబ్లీలో నాయకులు చిలపిచేష్టలు చేసి సభనుంచి భయటుకు వెల్లిపోయారు. చంద్రబాబునాయుడును జగన్‌మోహన రెడ్డి అరెస్ట్ చేయంచులేదు, ఈడి చేయించింది ప్రజలను మోసపూరిత మాటలు చెప్పి ప్రజలను పక్కదారి పట్టంచుచున్నారు. ఎవరికైనా చట్టం ఒక్కటే అని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, ఇంటిగోపాలరావు, చోడి గంజి రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో కాపు శంభాం విద్యార్థులు

గరివిడి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో కాపుశంభాం ఉన్నత పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించి పాఠశాల కీర్తిని, జిల్లాఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేశారు. ఎన్టీఆర్ జిల్లాలో జరిగిన అండర్-14,17 క్రీడల పోటీల్లో కాపుశంభాం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా తరపున పాల్గొని కుస్తీ (రెజ్లింగ్)లో సత్తా చాటారు. ఈ పాఠశాలకు చెందిన లంక శ్వేత, రఘుమండల అనూష, కిల్లంశెట్టి శివ, గొర్లె స్వాలు కాంస్య పతకాలు సాధించారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో ఒకే పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు కాంస్య పతకాలు సాధించడం పట్ల పాఠశాల ప్రదానోపాధ్యాయులు డి.రాము, ఎస్.ఎం.సి చైర్మన్ చందక దుర్గారావు, సరపంచ్ లెంక సుశీల పిఎసిఎస్ చైర్మన్ లెంక శ్రీరాములునాయుడు, మాజీ ఎంపిపి పైల బలరాంలు అభినందించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌ల స్వర్ణ పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. జాతీయ పోటీలకు ఎదగాలని వారికి అభిలాషించారు.

## చిరస్మరణీయుడు స్వామినాథన్

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

వ్యవసాయరంగానికి, ఆహారభద్రతకు దేశ స్వావలంభనకు విశేష కృషి చేసిన ఎస్.స్వామినాథన్ మృతి చెందడం బాధకరమని పార్వతీపురం మాజీ ఎం.పి డాక్టర్ డి.వి.జి.శంకరరావు అన్నారు. స్వామినాథన్ చిరస్మరణీయుడని వ్యవసాయ కమిషన్ చైర్మ న్‌గా ఆయన చేసిన సిఫార్సులు రైతులకు ఎంతో మేలు చేశాయని ముఖ్యంగా పంటకు మద్దతు ధర అందించేందుక ఉపయోగించాల్సిన ఫార్మలా, కేంద్రం, రాష్ట్రాలు గమనంలో ఉంచుకోదగ్గవని డాక్టర్ శంకరరావు అన్నారు. పద్మవిభూషణ్ సత్కారం పొందిన ప్రపంచ స్థాయిశాస్త్రవేత్తను కోల్పోవడం దేశానికి తీరని లోటని అన్నారు. స్వామినాథన్ మృతిపట్ల డాక్టర్ శంకరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనకు న్యాయవాదుల సంఘీభావం

ఆమదాలవలస,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని టీడీపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. గురువారం చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్‌కు టీడీపీ కార్యాలయం ఎదుట 18వ రోజు నిరసనకు మద్ధతుగా ఆమదావలస బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మాజీ విప్ కూన రవికుమార్ మాట్లాడుతూ నేటికి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో 18 రోజులు అవుతున్నా ఒక్క ఆధారం చూపలేదన్నారు. ఎటువంటి కేసులు అయిన ఆధారాలతో అరెస్ట్ చేస్తారని కాని చంద్రబాబునాయుడు కేసులో ఒక్క ఆధారం లేకుండా తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం దారుణమన్నారు. టీడీపీతో ప్రజాదరణ చూసి ఓర్వలేక చంద్రబాబుపై, లోకేష్‌పై తప్పుడు కేసులు బనాయించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో జగన్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తమ్మినేని గీత, కె.వి.రాజ్యలక్ష్మి, సాధు, ధనుంజయరావు, పి.వి.నర్సింహులు, కె.వి.రమణమూర్తి, కిల్లి మార్కండేశ్వరరావు, బొనిగి రమణారావు,కూన గణపతిరావు, బగాది గోవిందరావు, హనుమంతు అచ్చెన్నాయుడు, డోల రమణమూర్తి, బోర అనిల్, ధర్మాన నరేంద్ర, డాక్టర్ చాపర సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎంఎఫ్‌జీ గృహశక్తి విస్తరణ

బలగ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అందుబాటు ధరల గృహరుణ (హౌసింగ్ ఫైనాన్స్) కంపెనీలలో ఒకటైన ఎస్ఎంఎఫ్‌జీ గృహశక్తి ఏలూరులో తమ మొదటి శాఖతో ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది రాష్ట్రంలో సంస్థకు 9వ శాఖ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటా ఈ విస్తరణ, రాష్ట్రమంతటా వీలైనంత ఎక్కువ మందికి సరసమైన ధరల్లో గృహాలను అందుబాటులో తీసుకు రావాలనే సంస్థ యొక్క దృఢమైన లక్ష్యంను ప్రదర్శిస్తుందని ఎస్ఎంఎఫ్‌జీ గృహశక్తి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీపక్ పాట్కర్ చెప్పారు.

## చంద్రబాబు వెంటే మేము...

### కళ్లకు గంతలు కట్టి తెలుగు తమ్ముళ్లు నిరసన

వీరఘట్టం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



నారా చంద్రబాబునాయుడు అక్రమ రిమాండ్‌కు నిరసనగా గురువారం వీరఘట్టంలో తెలుగు తమ్ముళ్లు కళ్లకు గంతలు కట్టి మోకాళ్లతో నడిరోడ్డుపైనే వినూత్నంగా నిరసన తెలిపారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా నారా కుటుంబానికి అండగా ఉంటామని, ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలుగుదేశం శ్రేణులు ఆత్మ స్థైర్యంతో ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడుని ఆధారాలు లేకుండా కేసులో అరెస్ట్ చేసి 19 రోజులు కావస్తుంది. ఇప్పటికీ తప్పు చేశారని ఎటువంటి ఆధారాలు లేకపోయినా ఇన్ని రోజులు రిమాండ్‌లో ఉంచడం రాజకీయ కక్ష సాధింపునకు ఒక ఉదాహరణగా భావించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం టీడీపీ మండల అధ్యక్షులు ఉదయాన భాస్కర్, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పొన్నాడ నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి చింత ఉమా, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు, సీనియర్ టీడీపీ నాయకులు బల్ల హరిబాబు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాయపల్లి రత్నాకర్, కొరికాన అసిరినాయుడు, అలబల్లి కుమారస్వామి, నివర్తి నాగభూషణ్, పాలకొండ చిన్న, టీడీపీ ప్రవీణ్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేతికి చిక్కిన భారీ చేప



సంతకవిటి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలో గరికపాడు గ్రామంలో భారీ చేప చేతికి చిక్కింది. మీసాల హరి గ్రామ వాలంటీర్ పొలంకి నీరు కట్టడానికి వెళ్తుండగా పిల్ల కాలువలో ఒక్కసారిగా గట్టి నీటిలో శబ్దం వచ్చింది. ఏమయిందని చూడగా అది ఒక పెద్దపాము ఏమో అని అనుకున్నాడు. ఇద్దరిని పిలవగా వాళ్ళు వచ్చి పరిశీలించగా దీనిని మలుం మార్పని, ఒక జాతికి చెందిన చేప అని గుర్తించారు. దానిని ఐదుగురు హతమార్చారు. ఇది తినవచ్చని కొందరు చెప్పడం వల్ల 8 మంది ఆ చేపను పంచుకున్నారు. ఇది సుమారు ఏడు కేజీల బరువు ఉంది. ఐదు అడుగుల పొడవు సుమారుగా ఉంది.

## జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు

టెక్కలి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు అండర్ 14, అండర్ 17 విభాగాల్లో శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ అధికార పరిధిలో కె.వెంకటేశ్వరరావు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ బి.వి.రమణ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరుగుతున్నాయి. జిల్లా నలుమూలల నుంచి 125 పాఠశాలల నుంచి ఐదు గేమ్స్‌కు సుమారు 650 మంది హాజరయ్యారు. వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, నెట్‌బాల్, రగ్బీ, రూప్ స్కిప్పింగ్‌కు హాజరైన బాలబాలికలు రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొంటారు. ఇప్పటి వరకు జరిగిన పోటీల్లో ఎంత మంది క్రీడాకారులు ఎన్నుడు పాల్గొనలేదు. ఈ పోటీలకు హాజరైన వ్యాయామ ఉపాధ్యాయులు మీట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాడాన నారాయణరావు, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఉపాధ్యక్షులు వై.శేఖర్‌బాబు, పి.తిరుపతిరావు, జి.శ్రీనివాసరావు, ఎస్.రమేష్, కె.ప్రకాష్, రాజా, పి.వి.రమణ, వై.వి.రమణ, సిహెచ్ వాసుదేవరావు, నాగరాజు, పావని దివ్యవాణి, ఉష, కాపుల రఘునాధరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు ఆరోగ్యమే దేశ సౌభాగ్యం



### కోరమండల్ జెడ్.ఎం.ఎం. లక్ష్మీప్రసన్న

బూర్జ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

అందరికీ అన్నం పెట్టే రైతన్న సంపూర్ణ ఆరోగ్యమే దేశ సౌభాగ్యమని కోరమండల్ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మీ ప్రసన్న అన్నారు. మండలంలోని గుత్తావల్లి గ్రామంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మన గ్రోమోర్ సెంటర్ ఆమదాలవలస బ్రాంచ్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో గురువారం నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ప్రముఖ వైద్య నిపుణులతో 150 మంది రైతులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ప్రాంతాల్లో రైతుల కోసం వారి సంక్షేమం కోసం అనేక రకాల కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ వై.శ్రీనివాస్, సంతకవిటి బ్రాంచ్ మేనేజర్ ఐ.సత్యన్నారాయణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డేపల్లి నాగరాజు, ఆమదాలవలస బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన చింతాడ

ఆమదాలవలస, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



వైసీసీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ బుధవారం అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే అన్నీ పరిష్కరించబడతాయని భరోసా ఇచ్చారని ఈ సందర్భంగా రవికుమార్ తెలిపారు.

## సీతే రాముడు కట్నం కథానికం ప్రారంభం

అరసవిల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ఆసక్తికరమైన కథ, కథనంతో అత్తా కోడళ్ల మధ్య సాగే సీతే రాముడి కట్నం సీరియల్ అక్టోబర్ 2 సోమవారంనుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12.30 గంటలకు జీతెలుగులో ప్రసారం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ సీరియల్‌లో అత్తా కోడళ్ల మధ్య నున్న ప్రత్యేకమైన బంధాన్ని కొత్తకోణంలో చూపించనున్నారన్నారు. అనుకోకుండా ముడిపడే సీతారాముల బంధం, సహజమైన అందంతో ఆత్మ సంతృప్తికి ప్రాధాన్యమిచ్చే కోడలు, ఆకర్షించే బాహ్య సౌందర్యమే ప్రధానమైనదని భావించే అత్త మధ్య సాగే ఈ కథలోని మలుపులు సీరియల్‌ను మరింత ఆసక్తికరంగా మారుస్తాయని నిరాడంబరత, నిష్కల్మషమైన మనసులతో నిజాయితీగా జీవించే సీత అనే సాధారణ అమ్మాయి చుట్టూ తిరుగుతుందన్నారు. సీతే రాముడి కట్నం సీరియల్ ప్రారంభంతో మిగతా సీరియల్స్ ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

### ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు

ఎచ్చెర్ల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. ఎచ్చెర్ల మండలంలోని ఎచ్చెర్ల, కుశలపురం గ్రామాల్లో బుధవారం వినాయక నవరాత్రుల పురస్కరించుకుని సూర శ్రీనివాసరావు అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందించి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో మెలగాలని, అటువంటప్పుడే క్రమశిక్షణ అలవడుతుందని చెప్పారు. ముఖ్యంగా వినాయక చవితి ఉత్సవాలను అందరూ కలిసి ఐక్యంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వినాయకున్ని భక్తిశ్రద్ధలతో కొలిచిన వారికి అన్ని విఘ్నాలు తొలగుతాయన్నారు. సుమారు 3వేల మందికి అన్నప్రసాదాన్ని అందించారు.

## జిల్లాలో కొత్తగా 33 సబ్‌స్టేషన్‌లకు రూ.108.90 కోట్లతో ప్రతిపాదనలు పంపించా

వంగర, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



జిల్లాలో రూ.108.90 కోట్ల అంచన వ్యయంతో కొత్తగా 33 సబ్‌స్టేషన్‌లు ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు విజయనగరం విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.లక్ష్మణరావు తెలిపారు. గురువారం స్థానిక సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన అనంతరం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఒక్కొక్క సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు రూ.3.3 కోట్ల రూపాయలు అన్ని రకాలుగా ఖర్చు కానున్నట్లు ఆయన చెప్పారు. ఈ విధంగా జిల్లాలో గల 27 మండలాల్లో 33 సబ్‌స్టేషన్‌లు కొత్తగా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కొత్తగా మీటర్లు కావల్సిన వారు కేటగిరి మీటర్లు, పేరు మార్పు, మీటర్ పని చేయకుండా ఆగినా, అదనపు లోడు పడినా, పోల్స్ మార్పు, కొత్త పోల్స్ కోసం లైన్ షిఫ్టింగ్, తదితర సేవలన్ని సచివాలయాల్లో చేసుకోవాలని ఆయన కోరారు. పని చేసేటప్పుడు భద్రత ప్రమాణాలు చూడాలన్నారు. వినియోగదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. అప్పుడప్పుడు విద్యుత్ నిలుస్తుందన్న ప్రశ్నకు ఏదో సమస్యలు వల్ల సరఫరా నిలుస్తుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడానికి సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఈఈ జి.సురేష్, డీఈ ఫణీంద్ర, వంగర ఏఈ వినయ్‌కుమార్, వంగర మండల విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.


## పేద కుటుంబానికి ఆర్థిక సాయమందించిన మెట్టూరు బిట్ 2 సర్పంచ్



కొత్తూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

కొత్తూరు మండలం నిర్వాసిత మెట్టూరు బిట్ 2 గ్రామంలో ఓ పేద కుటుంబానికి చెందిన లింగాల లోకమ్మ అనే మహిళ గురువారం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు ఆ కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఆ కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చి భరోసాగా ఉంటానని చెబుతూ 5వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు. సర్పంచ్ సాయంతో పాటు గ్రామస్తులు కూడా తమ వంతుగా ఆ పేద కుటుంబానికి మరో 5260 రూపాయలు సాయం చేసినట్లు తెలిసింది. వీటితో పాటు పేద కుటుంబానికి భోజన ఏర్పాట్లు చేయడం విశేషం. ఓ పేద కుటుంబానికి భరోసాగా ఉంటానని తెలిపి ఆర్థికసాయం అందించిన మెట్టూరు బిట్2 సర్పంచ్ యర్లంకి ధర్మారావుకు ఆ పేద కుటుంబ ఆర్థిక పరిస్థితులు పట్ల చలించి మానవతా ధృక్పదంతో ఆర్థిక సాయమందించిన గ్రామస్తులు పట్ల పలువురు ప్రశంసలు తెలియజేస్తున్నారు.

## అవగాహన లేని వాలంటీర్లతో ఈ-క్రాప్ నమోదు



### మాజీ జెడ్పీటీసీ ఆనేపు రామకృష్ణనాయుడు

బూర్జ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

అవగాహన లేని సచివాలయం వాలంటీర్లతో ఈ-క్రాప్ నమోదు చేయడం ఎంత వరకు సమంజస మని మాజీ జెడ్పీటీసీ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు ఆనేపు రామకృష్ణంనాయుడు వ్యాఖ్యానించారు. గురువారం పెద్దపేట పంచాయతీ కొండపేట గ్రామంలో వాలంటీర్లే ఈ-క్రాప్ నమోదు చేయడంతో రైతులు ఆయనకు ఫిర్యాదు చేశారు. వ్యవసాయశాఖ అధికారులు, అసిస్టెంట్లు, సిబ్బంది ఉండగా వారిని కాదని మండలం లోని పలు ప్రాంతాల్లో ఈ-క్రాప్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం వలన రైతులకు మేలు జరుగు తుందో లేదో కాని కీడు మాత్రం ఖచ్చితంగా జరిగి తీరుతుందని ఆయన స్పష్టం చేశారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ సెలవు పెడితే పక్కపంచాయతీలో ఉన్న అసిస్టెంట్ ద్వారా ఈక్రాప్ నమోదు చేయించాలి కానీ అలా ఎవరు దొరికితే వాళ్లని ఉపయోగించుకోవడం సరి కాదన్నారు. రైతన్న దేశానికి వెన్నెముకని సభలో సమావేశాల్లో గొప్పలు చెప్పుకుని అందరికీ అన్నం పెట్టే రైతన్న వెన్ను విరుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసలు వ్యవసాయ శాఖ అధికారి మండలంలో ఉన్నారా లేదో తెలియడం లేద న్నారు. ఏ రోజు కూడా పంటలపై రైతులకు అవగాహన కల్పించడం, చైతన్య పర్చడం వంటి కార్యక్రమా లను చేపట్టడంలోను, వారికి ఎరువులు, పురుగు మందులు అందించడంలో ఏఓ విఫలమయ్యా రన్నారు. ఇప్పటికీ రైతులకు తగిన ఎరువులు దొరకకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాటిపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఆయనతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీ రైతులు ఉన్నారు.



శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవాలలో భాగంగా పాతపట్నం మండల కేంద్రంలోని అచ్యుతాపురం నందు నిర్వహించిన అన్నప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. -ప్రభాతవార్త-పాతపట్నం

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## గ్రామానికి చెల్లించవల్సిన నష్టపరిహారం చెల్లించాలి

మెళియాపుట్టి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



రేగులపాడు ఆఫ్‌షోర్ రిజర్వాయర్ కొరకు అచ్చినాపురం మీదుగా ప్రధాన కాలువ పోతుంది. కాలువ కొరకు అర్చనాపురం గ్రామ రెవెన్యూ పరిధిలో గల భూములకు రిజర్వాయర్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు భూసేకరణ చేశారు. భూసేకరణలో భాగంగా ఎలాంటి గ్రామసభ, ఏ ఆర్థిక ప్రణాళిక సంవత్సరం ఆధారంగా నష్టపరిహారాలు చెల్లిస్తున్నారు వివరాలు తెలియజేయలేదు. పై అంశాలపై సవాల్ చేస్తూ ఆగస్టు 31న హైకోర్టుని సంప్రదించడం జరిగింది. రెవెన్యూ అధికారులు, కాలువకు సంబంధించిన అధికారులు వాస్తవ కాలువ మ్యాప్‌ను చూపించకుండా అరకొరగా చెల్లింపులు చేసి అవాస్త మ్యాప్‌ల ద్వారా ఆదివాసులమైన మాకు మాయమాటలు చెప్పి కాలం గడుపుతూ వస్తున్నారని ఆదివాసీ తన్య వేదిక మండల అధ్యక్షులు జర్నీ కూర్మారావు ఆరోపించారు. చట్టాలపై, జీఓలపై అవగాహన లేకపోవడం వల్ల ప్రభుత్వం నిర్దేశించిన వాస్తవిక అంచనాలను ఆదివాసులకు అందకుండా చేస్తున్నారని, ప్రభుత్వ అధికారులు చట్టబద్ధంగా ఆ గ్రామానికి చెల్లించవల్సిన నష్టపరిహారం చెల్లించాలని, లేకుంటే చట్టబద్ధమైన చెల్లింపులు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోర్టుకి కోరుతామని ఆదివాసి సేన ప్రధాన కార్యదర్శి వరహాల కృష్ణారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు సవర చొక్కారావు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, షన్ముఖరావు, సింహాచలం, సంజీవ్, గోపాల్, కళ్యాణ్, వి.సురేష్, ఆదివాసీ సేన, ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక సభ్యుల ఆర్థికసాయం



కొత్తూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

కొత్తూరు మండలం మెట్టూరు గ్రామానికి చెందిన దళిత మహాసభ సభ్యులు నౌపడ జగజ్జీవన్‌రావు ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందిన విషయం పాఠకులకు తెల్సిన విషయమే. ఈ మేరకు మండలానికి చెందిన అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక సభ్యులు గురువారం జరిగిన సంస్మరణ సభలో మృతుడు జగజ్జీవన్‌రావు కుటుంబానికి ఆర్థికసాయంగా 18వేల రూపాయలు అందించారు. అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక సభ్యులు అందించిన ఆర్థిక సాయం పట్ల మృతుని కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక సభ్యులు మాట్లాడుతూ జగజ్జీవన్‌రావు దళిత కార్యక్రమాల పట్ల చూపించిన ఆసక్తిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అంతకంటే ముందు గుర్రం జాషువా పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు ఆర్.ఆనందరావు, విశ్రాంత ఎంఈఓ బొడ్డేపల్లి శ్రీనివావసరావు, అధ్యక్షులు జర్జాన తిరుపతిరావు, కుప్పిలి నాగభూషణరావు, డిసుబ్బయ్య, బమ్మిడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణ, సల్ల మన్మధరావులతో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో భాగంగా ఫ్రీజర్ బాక్స్‌ను ప్రారంభించిన ట్రస్ట్ సభ్యులు

కొత్తూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



భగత్‌సింగ్ జయంతి సందర్భంగా కొత్తూరుకు చెందిన భగత్‌సింగ్ ట్రస్ట్ సభ్యులు పలువురు ఫ్రీజర్ బాక్స్‌ను గురువారం ప్రారంభించి పలువురికి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కొత్తూరు భగత్‌సింగ్ ట్రస్ట్ సభ్యులు స్థానిక విలేకర్లకు తెలిపారు. ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో భాగంగానే మండల ప్రజలకు మరియు అవసరార్ధం ఇతర ప్రాంతాల వారికి ఫ్రీజర్ బాక్స్‌ను మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఫ్రీజర్ బాక్స్ కోసం వచ్చే వారెవరైనా రవాణా ఖర్చులు భరించాలని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఫ్రీజర్ బాక్స్‌కి ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే మరిన్ని వివరాలకు 8106419489 మొబైల్‌నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కొత్తూరు భగత్‌సింగ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## రెండవరోజు పాతపట్నంలో లోతుగెడ్డ తులసన్న పాదయాత్ర



పాతపట్నం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ కోశాధికారి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు పాతపట్నం నియోజకవర్గం మొత్తం పల్లెపల్లెకు జగనన్న సంక్షేమ యాత్ర, పాతపట్నంలో స్థానిక నాయకత్వం దిశగా తులసన్న యాత్ర అనే కార్యక్రమంకు శ్రీకారం చుట్టి రెండవ రోజు పాదయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ప్రతి పల్లెలో తులసన్నకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మహిళలు పూలమాలలు వేసి హారతులిచ్చి తులసన్న వెంట నడిచారు. వృద్ధులు ఎండను సైతం లెక్క చేయకుండా తులసన్నతో కలిసి నడిచారు. స్థానికులే రావాలి స్థానిక నాయకత్వంతోనే పాతపట్నం అభివృద్ధి సాధ్యమని స్థానికులు ముక్తకంఠంతో నినాదాలు పలికారు. రుగడ నుంచి కొమనపల్లి, శోధ, గంగుపేట, సీది, చంద్రయ్యపేట, తామర, తీమర, కొరసవాడ, కాగువాడ, బూరగాం, పాతపట్నం లోకల్‌లో సైతం లోతుగెడ్డ తులసి వరప్రసాదరావుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పాతపట్నం హెడ్‌క్వార్టర్ ఆర్‌టీసీ కాంప్లెక్స్‌తో పాదయాత్ర ముగిసింది. వేలాది సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపుతోనే చంద్రబాబు అరెస్ట్

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ ముమ్మాటికి కక్ష పూరితమేనని పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, సీనియర్ టీడీపీ నాయకులు వెలమల కామేశ్వరరావులు అన్నారు. ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ టీడీపీ శ్రేణులు చేపడుతున్న రిలే నిరాహారదీక్షలో పోలినాటివెలమ సామాజికవర్గానికి చెందినవారు నిరాహారదీక్షలో పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారంతా చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసనలు తెలియజేస్తున్నారని దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు,సినీ ప్రముఖులు చంద్రబాబు అరెస్ట్‌ను ఖండి స్తున్నారన్నారు. ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు. ముఖ్యంగా బిసిలకు ఈ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలను అన్ని విధాలా ఆదుకోవడం జరిగిందన్నారు. అనంతరం కార్యాలయం ముందు మానవహారం ఏర్పాటు చేసి పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, తర్ర రామకృష్ణ, నాయకులు మెండ దమయంతి, మెండ అప్పారావు, చిన్నవాడు, బోర నాగభూషణరావు, నాళ్ల ఆదినారాయణ (చిన్ని), టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, తంగుడు సునీల్, గుండ లక్ష్మణరావు, హనుమంతు అప్పలరాజు, గొలివి ప్రభాకర్, కర్రి అప్పారావు, చల్ల సింహాచలం తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఘనంగా గణపతి నిమజ్జనోత్సవం

వంగర, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



మండలంలో కె.కొత్తలస గ్రామంలో గణపతి నిమజ్జనోత్సవాన్ని ఎంతో అంగరంగ వైభవంగా జరిపారు. గురువారం మహిళలు డాన్సులు, బాజాభజంత్రీలతో వీధివీధిన వినాయకున్ని ఎంతో భక్తిశ్రద్ధలతో గ్రామమంతా తిప్పారు. ఈ వేడుకలన్నీ ఒక ఎత్తయితే వినాయక చితి ఉత్సవాలు మరో ఎత్తు. అందులోను గణపతి నిమజ్జనోత్సవం అంటే చాలు చిన్నపిలలు నుంచి పండు ముసలి వరకు గ్రామమంతా పాల్గొన్నారు. డీజే పాటలు, డ్రమ్స్, డప్పు వాయిద్యాలతో ఎంతో సందడిగా ఇనాయకున్ని శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం నిమజ్జనం చేశారు. కార్యక్రమం గ్రామ యువత, పెద్దలు సమక్షంలో జరిపారు.

29-9Pg10:Layout 1 1/1/02 6:07 AM Page 1



# శంషాబాద్‌లో పాక్ క్రికెట్ జట్టుకు అపూర్వ స్వాగతం

**హైదరాబాద్:** ప్రపంచకప్ ఆడేందుకు భారత్‌గడ్డపైకి అడుగుపెట్టిన పాకిస్థాన్ జట్టుసభ్యులకు హైదరాబాద్‌లో ఘనస్వాగతం లభించింది. దాయాది పాకిస్థాన్‌కు చెందిన క్రికె టర్లకు మన గడ్డపై అద్భుతమైన అతిథి మర్యాదలు అందుతున్నా యి. వందలాదిమంది ఫ్యాన్స్ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో స్వాగ తలం పలికారు. బస్సులో ఎయిర్ పోర్టునుంచి హోటల్‌కు చేరుకున్నా క హోటల్ సిబ్బందిచప్పట్లతో వారికి స్వాగతం పలికారు. ఈ ఆతిథ్యానికి పాక్ క్రికెటర్లు ఫిదా అయిపోయారు. పాకిస్థాన్ అభిమా నుల సంగతైతే చెప్పనలవికాదు. పాక్‌క్రికెట్‌బోర్డుకూడా ట్విట్టర్ (ఎక్స్)లో ఒకవిడియో పోస్టు చేసిం ది. థ్యాంక్స్ ఇండియా అంటూ పాకిస్థానీలు స్పందిస్తున్నారు. పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్‌తోపాటు మరి కొందరు పాక్‌క్రికెటర్లకు కాషాయరంగులోని శాలువాలు కప్పి మరీ స్వా గతం పలకడం విశేషం. ఒక పర్యాటక జట్టుకు ఇంతగొప్ప స్వాగతం లభించడం నాజీవితంలో ఎప్పుడూ చూడలేదు. థ్యాంక్స్ ఇండియా 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు మాదేశానికి వచ్చినపుడు కూడా మీజట్టుకు ఇదే తరహాలో అంతే ఎనర్జీతో స్వాగతం అందిస్తాం. మేం ఇపుడు మీకు బాకీ పడ్డాం. మీరాకకోసం ఎదురుచూస్తున్నాం అం టూ ఒక పాక్‌జాతీయుడు ట్వీట్‌చేసారు. కొందరు మాత్రం బాబర్‌ను చూసి మోకరిల్లాలని, బాబరఖ్ పీల్చిన గాలినే భారతీయులంతా పీల్చే అదృష్టం వాళ్లకు వచ్చిందంటూ అతిగా ట్వీట్లుచేసారు. 2016లో టి20 ప్రపంచకప్‌కోసం భారత్‌కు వచ్చిరన పాకిస్థాన్ మళ్లీ ఏడేళ్ల విరామం తర్వాత భారత గడ్డపై ప్రవేశించింది. అక్టోబరు పదవ తేదీవరకూ హైదరాబాద్‌లో ఉంటుంది. శుక్రవారం ఆజట్టు ఉప్పల్ స్టేడియంలో న్యూజిలాండ్‌తో వార్మప్ మ్యాచ్ ఆడుతుంది. అక్టోబరు 3న హైదరాబాద్‌లోనే ఆసీస్‌తో పాక్‌జట్టు వార్మప్ మ్యాచ్ ఆడుతుంది. అలాగే ఆరవ తేదీ ప్రపంచకప్‌లో తొలిమ్యాచ్ ఇక్కడే నెదర్లాండ్స్‌తో తలపడుతుంది. పదవ తేదీ హైదరాబాద్‌లోనే శ్రీలంకతో తలప డుతుంది. అక్టోబరు 14న భారత పాకిస్థాన్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలోజరుగుతుంది.






## మార్పులు చేర్పులతో ఆసీస్ తుదిజట్టు రెడీ

**కాన్‌బెర్రా:** క్రికెట్ ఆస్ట్రేలియా ప్రపంచకప్‌లో పాల్గొనే తమజట్టును కొద్దిసేపటి కిందట అధికారికంగాప్రకటించింది. ఈజట్టులో ఊహించిన విధంగానే గాయం నుంచి పూర్తిగా కోలుకోని ఆస్టన్ అగర్‌కు చోటు దక్కలేదు. ఆతనిస్థానంలో మార్నస్ లబుషేన్ జట్టులోకి వచ్చాడు. గాయంనుంచి కోలుకుంటున్న ట్రావిస్ హెడ్ తన స్థానం దక్కించుకోగలిగాడు. మిగిలిన జట్టు మొత్తం గతంలోప్రకటించిన విధంగానే కొనసాగుతుందని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. వరల్డ్‌కప్‌లో ఆసీస్ తన తొలిమ్యాచ్‌ను అక్టోబరు 8న ఆడుతుంది. చెన్నైలో జరిగే ఈ మ్యాచ్‌లో ఆసీస్ టీమిండియాను ఢీకొంటున్నది. అంతకుముందు ఆసీస్ రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడుతుంది. సెప్టెంబరు 30న నెదర్లాండ్స్‌తోను, అక్టోబరు 3న పాకిస్థాన్‌తోను కమ్మిన్స్‌సేన తలపడుతుంది. ఆసీస్ తుదిజట్టులో కెప్టెన్‌గా ప్యాట్‌కమిన్స్, స్టీవ్‌స్మిత్, డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్, కేమరూన్ గ్రీన్, మిచెల్ మార్ష్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టొయినిస్, సీన్ అబ్బట్, మార్నస్ లబుషేన్, అలెక్స్ క్యారీ, జోష్ ఇంగ్లిష్, జోష్ హేజిల్‌వుడ్, ఆడమ్ జంపా, మిచెల్ స్టార్క్‌లు ఎంపికయ్యారు.




## వన్డే వరల్డ్‌కప్ జట్టులోకి అశ్విన్

### ఒకే ఒక్క మార్పుతో భారత్‌జట్టు ఫైనల్ టీమ్

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్‌కోసం తొలుత ప్రకటించిన భారత జట్టులో అశ్విన్‌కు చోటు దక్కలేదు. తదనంతరపరిణామాల్లో జట్టులో ఎంపికయన అక్షర్‌పటేల్ గాయపడటం, ఆసీస్‌తో సిరీస్‌కు అశ్విన్ భారత జట్టులోకి రావడం, వచ్చీరావడంతోనే చెలిరేగిపోయి రెండు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు తీసుకుని సంచలనం చేయడంతో వన్డేవరల్డ్‌కప్‌లో జట్టులోకి వచ్చాడు. అక్షర్‌కు ప్రత్యామ్నాయంగా అశ్విన్‌ను తెచ్చారు. వరల్డ్‌కప్‌లో భారత్ తన తొలిమ్యాచ్‌ను వచ్చేనెలువ తేదీ చెన్నైలో ఆడుతుంది. ఆసీస్‌జట్టుతో తొలిమ్యాచ్, 14న భారత్ పాకిస్థాన్‌తో పోటీపడుతుంది. వీటికిముందు భారత్ రెండు వార్మప్ మ్యాచ్‌లూడుతుంది. సెప్టెంబరు 30న ఇంగ్లండ్‌తోను, అక్టోబరు 3న నెదర్లాండ్స్‌తో రోహిత్ సేన తలపడుతుంది. ఇక భారత్ తుదిజట్టులో మార్పులుచేర్పులకు గురువారమే చివరి తేదీ కావడంతో అశ్విన్‌ను తీసుకువచ్చే ఒక్కమార్పుతోనే తుదిజట్టును వెల్లడించింది. కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్ పాండ్యా, రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్, కెఎల్‌రాహుల్; ఇషాన్‌కిషన్, శార్దూల్‌ఠాకూర్, జస్‌ప్రీత్‌బుమ్రా, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్‌లు ఉన్నారు.



19వ ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కలుసుకున్న దృశ్యం

## వార్మప్ మ్యాచ్‌లకు టీమ్‌కెప్టెన్ దూరం

**జోహాన్స్‌బర్గ్:** వన్డే ప్రపంచకప్‌కు ముందు దక్షిణాఫ్రికా జట్టుకు బిగ్‌షాక్ తగిలింది. వ్యక్తిగత కారణాలతో ఆ జట్టు కెప్టెన్ టెంబా బవుమా టీమ్‌ను వదిలి స్వదేశం వెళ్లిపోయాడు. ప్రపంచకప్ నేపథ్యంలోజరిగే రెండు వార్మప్ మ్యాచ్‌లకు కూడా టెంబా బవుమా అందుబాటులో ఉండటంలేదు. ఆతని గైర్హాజర్‌తో ఇపుడు ఎయిడెన్‌మార్‌క్రమ్ జట్టును నడిపిస్తున్నాడు. కుటుంబ పరమైన కారణాలతోనే బమవుమా జట్టును వీడినట్లు తెలుస్తోంది. ఆతని కుటుంబంలో ఎవరో తీవ్ర అనారోగ్యానికి గురయినట్లు తేలింది. ఇకప్రపంచకప్ తొలిమ్యాచ్‌లోపు టెంబా బవుమా జట్టుతో కలుస్తాడని క్రికెట్ దక్షిణాఫ్రికా చెపుతోంది. ఆఫ్ఘనిసానంతన్; న్యూజిలాండ్ తోజరిగే ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్‌లకు టెంబా బవుమా దూరం అయ్యాడు. శుక్రవారం ఆఫ్ఘన్‌తో ఆడే తొలి వార్మప్‌మ్యాచ్ రెండోతేదీ న్యూజిలాండ్‌తో రెండో మ్యాచ్ ఆడుతుంది. వరల్డ్‌కప్‌లో తొలి మ్యాచ్ ఢిల్లీ వేదికగా శ్రీలంకతో ఆడుతుంది. ఇప్పటికే భారత్‌చేరిన దక్షిణాఫ్రికా టీమ్ తిరువనంతపురంలో ముమ్మరసాధనచేస్తోంది. వన్డే కప్‌కోసం దక్షిణాఫ్రికా జట్టును ముందుగా టెంబా బవుమా, గెరాల్డ్ కోయిట్జీ, క్వింటన్ డీకాక్, రీజా హెన్రిక్స్, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, ఆండిలే పెహ్లుక్వాయో, కేశవ్‌మహరాజ్, ఎయిడెన్ మార్‌క్రమ్, డేవిడ్ మిల్లర్, లుంగి ఎంగిడి, లిజాడ్ విలియమ్స్, కగిసో రబాడా, టబ్రెజ్ షంసీ, రాసీవన్‌డర్‌డస్సెన్‌లు ఉన్నారు.




## ఈక్వెస్ట్రియన్‌లో భారత్‌కు మరో పతకం

**హ్యాంగ్‌ఝౌ(చైనా):** ఆసియా క్రీడల్లో ఈక్వెస్ట్రియన్‌లో భారత్‌కు మరోప తకం దక్కింది. వ్యక్తిగత డ్రెస్సేజ్ విభాగంలో అనుష్ గార్వాలా కాంస్యపతకంతో విజేతగా వచ్చాడు. ఆసియా క్రీడల్లో వ్యక్తిగత డ్రెస్సేజ్ ఈవెంట్‌లోభారత్‌కు ఇదే తొలిపటకం. ఈక్వెస్ట్రియన్‌లో ఇప్పటికే భారత్



బంగారుపతకం సాధించింద.ఇ సుదీర్తి హాజెలా, హృదయ్ విపుల్ అనూష్ గార్వాలా, దివ్యకృతి సింగ్‌లతోకూడిన భారత బృందం ఈక్వస్ట్రియన్‌లో డ్రస్సేజ్ ఈవెంట్‌లో గెలిచి పసిడిపతకం సొంతంచేసుకున్నారు. ఇక టెన్నిస్‌లో పురుషుల డబుల్స్‌లో భారత జోడీ సాకేత్ మైనేని, రామ్‌కుమార్ రామనాథన్‌లు స్వర్ణపతకానికి అడుగుదూరంలో నిలిచారు. సెమీఫైనల్‌లో కొరియా జోడీ సోనోన్‌వూ క్వాన్, సియోంచన్‌పై 6-1, 6-7,10-0 తేడాతో విక్టరీ నమోదుచేసి ఫైనల్స్‌కు దూసుకువెళ్లింది. కాగా ఆసియా క్రీడల్లో భారత్ ఆరుస్వర్ణపతకాలు సాధించింది. ఎనిమిది సిల్వర్, 11 రజతం పతకాలతో మొత్తం 25 పతకాలతో ప్రకాశిస్తే చైనా మొత్తం 167 పతకాలతోను, కొరియా 86 పతకాలు, జపాన్ 78 పతకాలతో మొదటిమూడుస్థానాల్లో నిలిచాయి.

# వాణిజ్యం

## కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, సెప్టెంబరు 28:** దేశీయంగా బంగారం రిటైల్ ధరలు గతంలో ఎన్నడూ చూడని విధంగా గురువారం తగ్గాయి. 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.600 తగ్గింది. చెన్నైలో రూ.54,100, ముంబైలో రూ.53,900, ఢిల్లీలో రూ.54,050, కోల్‌కతాలో రూ.53,900, కేరళలో రూ.53,900, వడోదరలో రూ.53,950, జైపూర్‌లో రూ.54,050, కోయంబత్తూరులో రూ.54,100, మధురైలో రూ.54,100, సూరత్‌లో రూ.53,950, నాసిక్‌లో రూ.53,930, బళ్లారిలో రూ.53,900, గురుగావ్‌లో రూ.54,050, నోయిడాలో రూ.54,050 వద్ద రిటైల్ మార్కెట్లలో విక్రయాలు జరిగాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర 10 గ్రాములకు రూ.650 మేర తగ్గింది. చెన్నైలో రూ.59,020, ముంబైలో రూ.58,800, ఢిల్లీలో రూ.58,950, కోల్‌కతాలో రూ.58,800, కేరళలో రూ.58,800, వడోదరలో రూ.58,850, జాపూర్‌లో రూ.58,950, కోయంబత్తూరులో రూ.59,020, మధురైలో రూ.59,020, సూరత్‌లో రూ.58,850, నాసిక్‌లో రూ.58,830, బళ్లారిలో రూ.58,800, గురుగావ్‌లో రూ.58,950, నోయిడాలో రూ.58,950 వద్ద ఉన్నాయి. ఎపి, తెలంగాణ నగరాలైన విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కడప, తిరుపతి, విశాఖ, విజయవాడ, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,900లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.58,800లుగా ఉంది. ఇదే క్రమంలో వెండి ధరలను పరిశీలిస్తే, కేజీకి రూ.500 తగ్గి 76,500 రూపాయలుగా కొనసాగుతున్నాయి.



## ఎవర్‌గ్రాండ్ షేర్ల ట్రేడింగ్ నిలిపివేత

**హాంకాంగ్, సెప్టెంబరు 28:** అప్పుల ఊబిలో కూరుకు పోయిన చైనా స్థిరాస్తి దిగ్గజం ఎవర్‌గ్రాండ్ షేర్ల ట్రేడింగ్‌ను గురువారం హాంకాంగ్ మార్కెట్లో నిలిపి వేశారు. మరో రెండు అను బంధ సంస్థల షేర్ల ట్రేడింగ్‌ను కూడా సస్పెండ్ చేసినట్లు హాంకాంగ్ స్టాక్ ఎక్ఛేంజ్ ప్రకటిం చింది. భారీ ఎత్తున పేరుకు పోయిన రుణ బకాయిలను కంపెనీ పునర్‌వ్యవస్థీకరించుకునే అవకాశాలు కన్నగిల్యానే విశ్లేషణలు వెలువడుతున్న తరుణంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం విశేషం. అయితే తాజా సస్పెన్షన్‌కు కారణమేంటనే విషయాన్ని మాత్రం కంపెనీ, స్టాక్ ఎక్ఛేంజ్ వెల్లడించలేదు. జూన్ ముగిసే నాటికి ఎవర్‌గ్రాండ్‌కు 328 బిలియన్ డాలర్ల రుణ బకాయిలున్నాయి. ఈ మేరకు ఆయా రుణదాతలతో జరుపుతున్నా, పునర్‌వ్యవస్థీకరణ చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. విదేశీ రుణదాతలతో జరుపుతున్న చర్చలు డోలాయమానంలో పడ్డాయని గత ఆదివారం కంపెనీ తెలిపింది. చైనాలో కంపెనీకి చెందిన ఓ ప్రధాన అనుబంధ సంస్థలపై ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించడమే అందుకు కారణమని వెల్లడించింది. 'చైనా ఎవర్‌గ్రాండ్ న్యూ ఎనర్జీ వెహికల్ గ్రూప్', 'ఎవర్‌గ్రాండ్ ప్రాపర్టీ సర్వీసెస్ గ్రూప్' షేర్ల ట్రేడింగ్ కూడా తాజాగా నిలిచిపోయాయి. రెండేళ్ల క్రితం ఎవర్‌గ్రాండ్ రుణ చెల్లింపులు చేయలేకపోయింది. దీనిపై ఇటీవలే చైనా పోలీసులు తొలిసారి కంపెనీపై క్రిమికల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇది జరిగిన కొన్ని వారాల్లోనే రెండోసారి ఎవర్‌గ్రాండ్ షేర్ల ట్రేడింగ్ నిలిచిపోవడం విశేషం. చైనాలో ఎవర్‌గ్రాండ్ ప్రధాన యూనిట్ అయిన హెంగ్డా రియల్ ఎస్టేట్ ఇటీవల 4 బిలియన్ యువాన్ల చెల్లింపులను చేయలేక చేతులెత్తేసింది. అయితే దీన్ని పరిష్కరించుకునేందుకు అన్ని పక్షాలతో కలిసి పనిచేస్తున్నట్లు సోమవారం కంపెనీ వెల్లడించింది. ఈ యేడాది తొలి అర్ధభాగంలో ఎవర్‌గ్రాండ్ నష్టాలు గణనీయంగా తగ్గినట్లు ఇటీవలే కంపెనీ ప్రకటించింది. దీంతో ఇన్వెస్టర్లు ఊపిరి పీల్చుకున్నారు. ఈ యేడాది ప్రారంభంలో చైనా స్థిరాస్తి విపణిలో వచ్చిన స్వల్పకాలం గిరాకీ వల్లే ఆదాయం పెరిగి నష్టాలు తగ్గాయని కంపెనీ తెలిపింది. కానీ నాటి నుంచి కంపెనీని మళ్లీ ప్రతికూల పరిణామాలు వెంటాడుతూ వస్తున్నాయి. రుణ పునర్‌వ్యవస్థీకరణ చర్చల్లో ఎలాంటి పురోగతి లేకపోవడం, ప్రభుత్వ దర్యాప్తులు వంటి పరిణామాల నేపథ్యంలో ఇన్వెస్టర్ల నుంచి ఒత్తిడి ఎక్కువైంది. కంపెనీ మనుగడ కోసం కొత్త ప్రణాళికలతో ముందుకు రాలేకపోతే, మూసివేయాలని వారంతా ఒత్తిడి చేస్తున్నారు.





## బ్యాంకింగ్ షేర్లు రయ్‌రయ్..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** గడచిన కొన్ని త్రైమాసికాలుగా దేశంలోని ప్రభుత్వ రంగబ్యాంకులు తమ పనితీరులో గణనీయమైన పురోగతిని సాధించాయి. ప్రైవేట్ బ్యాంకులతో పోటీపడుతూ తమ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తున్నాయి. షేర్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడం రిస్క్‌తో కూడుకున్నప్పటికీ, ప్రభుత్వ రంగంలోని బ్యాంకుల షేర్లు గత యేడాది కాలంలో 250 శాతం రాబడిని అందించాయి. ఈ క్రమంలో బ్యాంకు అత్యధిక వడ్డీ రేటును పరిశీలిస్తే 7-8శాతంగా ఉంది. అంటే ద్రవ్యోల్బణాన్ని పరిగణలోకి తీసుకుంటే వడ్డీ తర్వాత కూడా లక్ష రూపాయల వాస్తవ విలువ ఏ మాత్రం మారకుండా లక్షగానే ఉంది. గత యేడాది కాలంలో బ్యాంకు ఆఫ్ బరోడా షేర్లు 55శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి. మార్కెట్లో స్టాక్ రూ.214.75 వద్ద ముగిసింది. అంటే ఒక్క యేడాదిలో రూ.లక్ష పెట్టుబడి రూ.1,55,000గా మార్చింది. మరోవైపు బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాక్ యేడాదిలో 112 శాతం రాబడిని పెట్టుబడిదారులకు అందించింది. అంటే ఒక్క యేడాదిలో లక్ష రూపాయల పెట్టుబడి రూ.2.12లక్షలుగా మారిపోయాయి.





## సెల్లెకార్ గాడ్జెట్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబరు 28:** ఇటీవలి కాలంలో చిన్న చిన్న ఐపిఒలు కూడా ఊహించని రీతిలో మంచి లాభాలను అందిస్తున్నాయి. ఏకంగా తొలిరోజే తమ ప్రతాపం చూపిస్తూ ఇన్వెస్టర్లకు మంచి రాబడిని, విలువను తెచ్చిపెడుతున్నాయి. సెల్లెకార్ గాడ్జెట్స్ ఐపిఒ మార్కెట్లో గురువారం ఎంట్రీ ఇచ్చింది. మార్కెట్లో లిస్టింగ్ సమయంలో స్టాక్ ధర రూ.92గా నమోదైంది. అరంగేట్రం చేసిన కొద్ది సేపటికే ఇన్వెస్టర్లు కొనుగోలుకు ఎగబడడంతో స్టాక్ ధర 5శాతం పెరిగింది. ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో లిస్టింగ్ అయిన స్టాక్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ రూ.87-92గా ఉన్నాయి. ప్రస్తుతం స్టాక్ ధర రూ.96.60 వద్ద గరిష్టాన్ని నమోదు చేసింది. సెల్లెకార్ గాడ్జెట్స్ ఐపిఒ 15 సెప్టెంబరు 2023న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడి, సెప్టెంబరు 20న ముగిసింది. అంటే ఐపిఒలో పాల్గొనాలంటే పెట్టుబడిదారులు కనీసం రూ. 1,10,400 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.50.77 కోట్లను సమీకరించింది. ఐపిఒ కొనసాగిన తీరును గమనిస్తే, ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన రావడంతో 116 సార్లు ఓవర్ సబ్‌స్రైబ్ అయింది. సెల్లెకార్ గాడ్జెట్స్ ఐపిఒలో రిటైల్ కోటా 124.08 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 176.54 రెట్లు, క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 57.58 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. తాజా ఐపిఒ పూర్తయిన తర్వాత ప్రమోటర్ల వాటా కంపెనీలో 69.95 శాతం నుంచి ప్రస్తుతం 51.54 శాతానికి తగ్గింది.




## అమెజాన్‌కు 'అమెరికా ఎఫ్‌టిసి' షాక్..

**వాషింగ్టన్, సెప్టెంబరు 28:** ఇ-కామర్స్ దిగ్గజంగా అమెజాన్‌కు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుంది. అయితే అది కాస్తా ప్రత్యర్థులను అణగదొక్కుతూ గుత్తాధిపత్యాన్ని చలాయిస్తోందని ఆరోపణలు ఇచ్చాయి. ఈ వ్యవహారంపై అమెరికా యాంటీట్రస్ట్ రెగ్యులేటరీ కోర్టులో దావా వేసింది. 'ఆన్‌లైన్ ఇ-కామర్స్ ఇండస్ట్రీలో ఆధిపత్యం కోసం అమెజాన్ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతోంది. తన వ్యూహాలతో బలవంతంగా ప్రత్యర్థులను ఇబ్బంది పెడుతోంది. వీటికి సంబంధించిన వివరాలను మా ఫిర్యాదులో పేర్కొన్నాము' అని ఫెడరల్ ట్రేడ్ కమీషనర్ చైర్ లీనా ఖాన్ తెలిపారు. తమ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ అయ్యి, మరో చోట తమ ఉత్పత్తులను తక్కువ ధరకు విక్రయిస్తున్న కంపెనీల ర్యాంకింగ్‌ను అమెజాన్ డౌన్ గ్రేడ్ చేస్తోందని ఆమె ఆరోపించారు. ఆయా ప్రొడక్ట్స్‌ను ప్రైమ్ కస్టమర్లకు చూపించేందుకు ఖరీదైన ప్లాన్స్ కోసం సైనప్ చేయాల్సిందిగా విక్రేతలను బలవంతం చేస్తోందని ఎఫ్‌టిసి తన ఫిర్యాదులో వెల్లడించింది. 'యుఎస్ యాంటీట్రస్ట్ చట్టం చరిత్రలో ఒక్క కేసుతో ఎక్కువ మందికి మేలు చేసే సామర్థ్యం ఈ దావాకు ఉంది' అని ఎఫ్‌టిసికి చెందిన బ్యూరో ఆఫ్ కాంపిటీషన్ డిప్యూటీ డైరెక్టర్ జాన్ న్యూమాన్ అన్నారు. అయితే ఈ ఆరోపణలను అమెజాన్ తిరస్కరించింది. పోటీదారుల నుంచి వినియోగదారులను రక్షించాల్సిన తన లక్ష్యాన్ని ఎఫ్‌టిసి విస్మరించిందని అమెజాన్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ జపోల్స్కి కౌంటర్ ఇచ్చారు.




## ఇన్ఫోసిస్ 'ఫెర్ఫార్మెన్స్ రివ్యూ సైకిల్ అక్టోబర్ 2023' నేడే షురూ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** దేశంలోని రెండవ అగ్రగామి టక్ కంపెనీల్లో ఒకటి ఇన్ఫోసిస్. ఇందులో పనిచేస్తున్న లక్షల మంది ఉద్యోగులు కంపెనీ చెప్పిన మాట నిలబెట్టుకుంటుందా, లేదా అనే ఆందోళనలో ఉన్నారు. ఇన్ఫోసిస్ సెప్టెంబరు 29 నుంచి 'ఫెర్ఫార్మెన్స్ రివ్యూ సైకిల్ అక్టోబర్ 2023' ని ప్రారంభించబోతోంది. కంపెనీ మేనేజర్‌లకు అంతర్గతంగా పంపిన ఇ-మెయిల్ విషయం వెలుగులోకి వచ్చింది. ఉద్యోగుల పని తీరున నేటి నుంచి లెక్కించనున్నారు. దీనికి సంబంధించిన రేటింగ్‌లు డిసెంబర్ మొదటి వారంలోపు వ్యక్తిగత ఉద్యోగులకు తెలియ చేయబడతాయి. అయితే గడచిన త్రైమాసికానికి సంబంధించిన జీతాల పెంపులు ఇంకా చెల్లించలేదని కంపెనీకి చెందిన నలుగురు ఉద్యోగులు ఒక కథనంలో వెల్లడించారు. సెప్టెంబరుతో రెండవ త్రైమాసికం ముగుస్తూ కొత్త అప్రైజర్ సైకిల్ మొదలవుతున్నప్పటికీ, టెక్‌దిగ్గజం గతంలో ఇవ్వాల్సిన హైక్స్, ఇంక్రిమెంట్లను చెల్లించలేదని ఉద్యోగులు వాపోతున్నారు. అక్టోబరు 2021 నుంచి సెప్టెంబరు 2022 వరకు టెక్కీలు జీతం పెంపును పొందలేదు. ఇది కాకుండా పెండింగ్‌లో ఉన్న పెంపు నుంచి వచ్చే డబ్బు రాబోయే ఇంక్రిమెంట్ సైకిల్‌తో కలుపబడుతుందా, లేదా వదిలివేయబడుతుందా అనేదానిపై కూడా ఉద్యోగులకు స్పష్టతలేదు. సాధారణంగా జూన్-జులై నెలల్లో కంపెనీలు పనితీరు ఆధారంగా పెంచిన జీతాలను ఉద్యోగులకు అందిస్తుంటాయి. అయితే ఒక ఉద్యోగి వెల్లడించిన సమాచారం ప్రకారం, సెల్ఫ్ అచీవ్‌మెంట్స్, పర్ఫామెన్స్ త్వరలో అందించాల్సి ఉందని తెలిపారు. గత యేడాది కూడా ఈ ప్రక్రియ జరిగిందని, రేటింగ్స్ కూడా ఇచ్చారని చెప్పాడు. కానీ ఇప్పటి వరకు దానికి సంబంధించిన పెంచిన జీతాలు ఇప్పటి వరకు అందలేదని వెల్లడించాడు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వార్షిక వేతనాల పెంపును పరిశీలిస్తున్నట్లు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ నిలంజన్ రాయ్ తెలిపారు. వ్యాపార అనిశ్చితులు, సవాళ్లు కొనసాగుతున్న వేళ మరికొన్నాళ్లు ఐటి పరిశ్రమ ఒడుదుడుకుల్లో ఉంటుందని అన్నారు. కంపెనీల ఆదాయాలు, వ్యాపార మార్జిన్లు కూడా భారీగా ప్రభావితం కావడంతో వేతనాల పెంపులను కంపెనీలు తాత్కాలికంగా వాయిదా వేస్తూ వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఈసారైనా ఇచ్చిన మాట కంపెనీలు నిలబెట్టుకుంటుందో లేదో చూడాలి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.